# లోకానికి నేనే వెలుగు



## జీవన పరిశోధనా విధానాలు
## విశ్వాస నైతిక విలువలు

సంపుటి - 42 ఏప్రిల్ - జూన్ 2019 సంచిక - 2

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం, హైదరాబాదు

## ప్రచురణ

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయ ప్రచురణలు
రామాంతపురం, హైదరాబాదు.

## సంపాదక వర్గం

ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్
ఫాదర్ కొమ్మారెడ్డి లూర్దు మర్రెడ్డి
ఫాదర్ పిల్లి అంతోని దాస్
ఫాదర్ దాసి సురేష్ కుమార్

## గురువిద్యార్థుల బృందం

బ్రదర్ కత్తుల సునీల్ బాబు
బ్రదర్ అల్లం సాగర్ మనోజ్ కుమార్
బ్రదర్ మానూరి మార్కో
బ్రదర్ కల్లేపల్లి యేసుబాబు
బ్రదర్ సిగినం ప్రకాశ్
బ్రదర్ యానాద్రి బాలయేసు
బ్రదర్ కొప్పర డేవిడ్
బ్రదర్ గోన పీటర్
బ్రదర్ కంకిపాటి అనిల్

## చందా వివరములు

సంవత్సరానికి మీ చందాను రూ. 100/- యం.ఓ., డి.డి..ల ద్వారా
St. John's Regional Seminary Society, Hyderabad
పేరున పంపించి మమ్మల్ని ప్రోత్సహించమనవి. అన్ని సంప్రదింపులకు
మరియు మీ విరాళము పంపవలసిన అడ్రస్ :

**St. John's Regional Seminary**
Ramanthapur, Hyderabad - 500 013.
Ph : 040-27201427, 27200370, Fax : 27209505
e-mail : stjohnshyd2@gmail.com

Printed at : holycrossprinters 9848145417

# లోకానికి నేనే వెలుగు

సంపుటి-42 ఏప్రిల్ - జూన్ 2019 సంచిక-2

## జీవన పరిశోధనా విధానాలు
## విశ్వాస నైతిక విలువలు

**ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్**
**ప్రధాన సంపాదకులు**

**ఫాదర్ కొమ్మారెడ్డి లూర్దుమర్రెడ్డి**
**సంచిక సంపాదకులు**

భక్త యోహాను ప్రచురణలు, భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు-500 013.
ఫోన్ : 040-27201427, 27200370
e-mail : stjohnshyd2@gmail.com
website : stjohnseminaryhyd.org

# విషయసూచిక


సంపాదకీయం

**1. సాంకేతిక వైద్య విజ్ఞానశాస్త్రం – మానవ జీవితం ..................... 09**
*– ఫాదర్ కొమ్మారెడ్డి లూర్దు మర్రెడ్డి*

**2. గర్భ నిరోధకాలు** (Contraceptives) **................................. 18**
*– బ్రదర్ కల్లేపల్లి ఏసుబాబు*

**3. సంతాన నిరోధక శస్త్ర చికిత్స** (Sterilization) **...................... 37**
*– బ్రదర్ కట్టు ప్రభాకర్*

**4. గర్భస్రావం** (Abortion) **................................................ 49**
*– కుమారి కె. అనురాధ*

**5. ఫలదీకరణం ద్వారా సంతాన సాఫల్యం** (I.V.F) **...................... 66**
*– బ్రదర్ యస్.బి. వేళాంకణి నాయుడు*

**6. అద్దె గర్భం** (Surrogacy) **............................................. 77**
*– బ్రదర్ శీలం ప్రిన్స్ జెవియర్*

**7. అలైంగిక ప్రత్యుత్పత్తి** (Cloning) **..................................... 95**
*– బ్రదర్ సుసయ్ విన్సెంట్‌రాజ్*

**8. మనిషి మీద శస్త్ర ప్రయోగాలు** (Human experimentation)**.... 110**
*– బ్రదర్ మాదాను అజిత్ కుమార్*

**9. మానవ జన్యు శాస్త్రము – చికిత్సలు** (Human Gene Therapy) **121**
*– బ్రదర్ వాసుపల్లి రాజేష్*

**10. అవయవదానం – మార్పిడి** (Human organ donation) **........ 130**
*– బ్రదర్ మాదాను అజిత్ కుమార్*

**11. అనాయాస మరణం – సుఖ మరణం** (Euthanasia) **............. 151**
*– బ్రదర్ కంగారు రాజశేఖర్*

# సంపాదకీయం

ఏ దేశమైతే మనిషి ప్రాణాన్ని రక్షించాలనే ఒకే ఒక ఉద్దేశంతో, దానినే ప్రధానమైన ఉద్దేశంగా భావించి, లక్ష్యంగా చేసుకొని, మానవున్ని భక్షించే బదులుగా రక్షించినట్లయితే, అలాంటి పరిపాలనే ఎంతో అమోఘం" అని తోమాసు జెఫర్సన్ అన్నారు. అందుకే అంటారు ఒక సమాజం యొక్క ఔన్నత్యాన్ని నిర్ణయించాలంటే ఆ సమాజం అతి బలహీనమైన అండ దశలో ఉన్న ప్రాణిపట్ల ఎలా వ్యవహరిస్తుందో, అదే విధంగా అతి దుర్భలమైన, నిరుపయోగమైన వృద్ధ రోగి ప్రాణి పట్ల ఎలా వ్యవహరిస్తుందో, దానిని బట్టియే సమాజం యొక్క విలువ, గొప్పతనం మనకు అర్థమవుతుందని గొప్ప పండితులు తెలియజేస్తున్నారు.

ప్రియ పాఠకులారా! మనం 21వ శతాబ్ధంలో ఉన్నాము. ఎక్కడ చూసినా అత్యాధునికమైన పరికరాలు, సాంకేతిక అభివృద్ధి, వైద్య పరిశోధనల్లో దూసుకెళుతున్న సమాజం, ఇంకా ఎన్నో శాస్త్రీయ ప్రయోగాలు. ఇలా శాస్త్రీయపరంగా ఎంతో అభివృద్ధి చెందిన మానవుడు ఇలా భావిస్తున్నాడు – "నేనే దేవున్ని, నేను జీవాన్ని పొడిగిస్తున్నాను. కొంతవరకు మరణాన్ని ఆపివేసి ఆలస్యం చేస్తున్నాను. కొన్ని సందర్భాలల్లో నేనే అవయవ మార్పిడి చేస్తున్నాను" అని మానవుని ఆలోచనలు వస్తున్నాయి. ఇలా అండ దశ నుండి మరణం వరకు మానవుని మీద ప్రయోగాలు చేస్తూ ఒక వస్తువుగా భావిస్తున్న సమాజం. ఇది ఎంత అమానుషం. కొన్ని సందర్భాల్లో వృద్ధ ప్రాణిని తొలగించుకోవాలనే కఠోర నిర్ణయం. మనిషి ఏది చేసినా కూడా అతని ఆలోచన వాణిజ్యమయం. ఎంత లాభం, ఎంత నష్టం అనే ఊసులాటనే ప్రతి క్షణం. ఏమి చేస్తే నేను సంతోషంగా ఉంటాను అనే స్వార్థ ఆలోచనలతో బ్రతుకుతున్నాడు. నేను బాగుంటే చాలు, కొన్నిసార్లు నేనే బాగుండాలనే ఆలోచనలతో, ఎవరేమైపోతే నాకేమి అనే ఘోరమైన స్వార్థ భావాలతో, తలంపులతో మానవుడు మనుగడ సాగిస్తున్నాడు. ఇలా

ఆలోచించి మానవుడు మరొక మానవున్ని వస్తువుగా, మాధ్యమంగా చేసి స్వార్థ విషయాలకై వాడుకుంటున్నాడు. ఇలాంటి ధోరణిలోనే మానవుడు వ్యవహరిస్తే, ఇక సమాజంలో నైతిక విలువలకు తావు ఏది? ఆధ్యాత్మిక సుగుణాలను ఎవరు పట్టించుకుంటారు? దేవుడు అవసరమా అనే తలంపులు ఈ శాస్త్రయుగానికి వస్తాయి. ఇవి స్వార్థ పైశాచిక తలంపులు. ఎంత వాణిజ్యపరంగా ఆలోచించినా, ఎంత స్వార్థంతో తలంచినా, ఎంత ఆధునికపరంగా సాంకేతికరంగంలో ఎదిగినా, ఎంత వైద్య రంగంలో అభివృద్ధి సాధించినా, శాస్త్రీయ పరిశోధనల్లో ఎన్ని విజయ నాదాలు మ్రోగించినా, ఆధ్యాత్మిక, నైతిక విలువలు మారవు. ఈ విలువలు అనైతికాన్ని సవాలు చేస్తున్నాయి. సక్రమమైన మార్గంలో నడుపుతాయి. అందుకే క్రైస్తవ బోధనలు, విశ్వాసం ఇలా తెలుపుతుంది. ప్రతియొక్కరి జీవితంలో ఆధ్యాత్మిక, నైతిక విలువలు తప్పనిసరి. ఈ విలువలను గూర్చి లోకానికి చెప్పటం, బోధించడం మంచిలో మానవత్వంలో నడవటం ప్రతి కతోలికుని బాధ్యత. అందుకే ఎడ్మండ్ బుర్కె అంటారు, "ఈ సమాజంలో చెడు విజయకేతం ఎగురవేస్తుందంటే, మంచివారు తమ మంచితనాన్ని మనం మంచిగా, విలువలతో, సుగుణాలతో వ్యవహరించాలి. చెడును తగ్గించాలి, నైతిక విలువలను పెంచి, మానవున్ని సృష్టించిన దేవున్ని స్తుతించాలనేదే ఈ సంపుటి ముఖ్య ఉద్దేశం, ప్రయత్నం కూడాను.

ఈ సంచికలో అన్ని నూతనమైన అంశాలను వ్యాసరూపంలో రచించాము. వీటిని గురు విద్యార్థులు నా పర్యవేక్షణలో వ్రాసారు, ఎంతో శ్రమించారు. వీరి శ్రమకు నేనే ప్రత్యక్ష సాక్షిని. వీరి శ్రమ వృధాగా పోదని నేను భావిస్తున్నాను. వైద్యరంగంలో, ఈ ఆధునిక కాలంలో ఎన్నో ఆధునిక రోగాలు, వాటిని పోగొట్టటానికి ఎన్నో ఆధునిక వైద్య పరిశోధనలు. ఈ ఆధునిక పరికరాలు, పరిశోధనలు, ప్రయోగాలు నైతిక, విశ్వాస విలువలకు సవాళ్లు విసురుతున్నాయి. అందుకే ఈ సంపుటి అంశంను 'ఆధునిక పరిశోధనా చికిత్సలు – విశ్వాస నైతిక విలువలు'గా పేర్కొన్నాము. మొట్టమొదటిగా జీవం దేవునిదని, ఆయన రూపంలో చేయబడ్డామని తెలుసుకొని, మనం వస్తువులము, మాధ్యమాలము కాదని

నిర్ధారించుకోవాలి. ఈ పుస్తకం మానవ పిండ దశలో, ఇంకా దానికంటే ముందు అండ దశలో వైద్య పరిశోధనలు ఏ విధంగా నైతిక విలువలను దెబ్బ తీస్తున్నాయో తెలుపుతుంది. ఇంకా పిల్లలు కలుగటంలేదని నిరాశ చెందవద్దని, కృత్రిమ మార్గాలను, మాధ్యమాలను ఎన్నుకోవచ్చునని వైద్యశాస్త్రం తెలుపుతుంది కాని ఇవి ఆధ్యాత్మిక, నైతిక విలువలను ఎలా దెబ్బతీస్తుందో సైన్స్ పెదవి విప్పటం లేదు.

మనం ఈ సంచికలో అత్యాధునిక శాస్త్రీయ అంశాలను చూడవచ్చు. మొట్టమొదటిగా ప్రాణం దేవుని కృప అని తెలుసుకొని, దాని ఔన్నత్యాన్ని పొగడుతూ తెలియజేస్తుంది. ఇక ప్రాణ ఆరంభ దశలో పిల్లలు పుట్టకుండా గర్భనిరోధకాలను వాడుతూ, గర్భనిరోధక శస్త్ర చికిత్సలు చేసుకుంటూ, ఒకవేళ గర్భంలో జీవం ఏర్పడితే దానిని తీసివేయుటకు గర్భస్రావం చేయించుకుంటున్నారు. ఇవన్నీ చేస్తూ ఆధ్యాత్మిక, నైతిక విలువలను త్రోసిపుచ్చుతున్నారు. అందుకే ఈ సంచిక ఎన్నో గొప్ప నూతన విషయాలు నేర్పుతుంది. రెండవదిగా సహజంగా గర్భం కలగనట్లయితే ఐవిఎఫ్, అద్దె మాతృత్వపు పద్ధతుల్ని, క్లోనింగ్ శస్త్ర చికిత్సలను ఆశ్రయిస్తున్నారు. ఇలాంటి శస్త్రప్రయోగాల వెనుక ఎంతో అరిష్టం జరుగుతున్ననూ దానిని పరిగణలోనికి తీసుకోవటం లేదు. ఈ కారణం వల్లనే ప్రస్తుత సంచిక ఆధ్యాత్మిక, నైతిక విలువలను గూర్చి చక్కగా బోధిస్తుంది. మూడవదిగా శాస్త్ర పరిజ్ఞానం చాలా అభివృద్ధి చెందింది. కొన్నిసార్లు జన్యు చికిత్సల ద్వారా చెడిపోయిన డి.ఎన్.ఎ.లను, అంతర్ భాగములను సరిచేస్తుంది. శాస్త్ర జ్ఞానం అందరిని అవయవదానం చేయాలని కోరుతుంది. వీటిలో కూడా కొన్నిసార్లు నైతిక విలువలను, విశ్వాస సిద్ధాంతాలను పాటించటంలేదు కాబట్టి ఈ సంచిక గొప్ప దాన కార్యాలను చెయ్యాలని కోరుతుంది. చివరగా అనాయాస మరణం (సుఖ మరణం) గూర్చి తెలుపుతుంది. మరణ దశలో, వృద్ధాప్యంలో, అస్వస్థతలో కూడా ఏ మానవుడైనను తన గౌరవాన్ని కోల్పోకుండా జీవించేలా మన కతోలిక విశ్వాసం తెలుపుతుంది. మానవుని ఆరంభం నుండి అంతమయ్యే వరకు గౌరవించాలి. ఎప్పుడు కూడా మానవున్ని వస్తువుగా, మాధ్యమంగా తీర్చరాదని తెలియజేస్తుంది.

సెయింట్ జాన్స్ రీజనల్ సెమినెరి గురు విద్యార్థులు మరియు డిప్లోమా చేస్తున్న అనురాధ గారు తమ వ్యాసాల ద్వారా ప్రాణ విలువను, మానవ జీవిత గౌరవాన్ని, ఔన్నత్యాన్ని దృఢపరుస్తూ, మానవుడు ఒక వస్తువు కాదు, గమ్యానికి మార్గ మాధ్యమం కాదని, ఈ ప్రాణం దేవుని అనుగ్రహమని, అందరిని విజ్ఞానవంతుల్ని చేసినందుకు వారందరికి నా కృతజ్ఞతలు. పాండిత్యంలో దోషాలు లేకుండా, అచ్చుపరంగా తప్పులు లేకుండా తమ వంతు సహాయం చేసిన ఫాదర్ పసుపులేటి ఫ్రాన్సిస్ గారికి, బాలరాజు గారికి, శ్రీమతి కొమ్మారెడ్డి నజరేతు టీచరు గారికి, హోలిక్రాస్ ముద్రణా సంస్థకు నా హృదయపూర్వక వందనాలు.

ప్రియ పాఠకులారా, ప్రాణం దేవుని నుండి, దేవుని రూపంలో అనుగ్రహింపబడినది. శస్త్రచికిత్సలు, వైద్య ప్రయోగాలు, పరికరాలు ఎంత వరకు ప్రాణంపై ప్రయోగించాలని కతోలిక విశ్వాసం తెలుపుతుంది ఎంత విజ్ఞానం పెరిగినా, వైద్యం అధికమైనను, శస్త్ర చికిత్సలు ఎంత అభివృద్ధి చెందినా, మానవుడు ఇంకొక మానవున్ని వస్తువుగా చూడరాదు, మానవున్ని మాధ్యమంగా వాడుకోరాదని మన విశ్వాసం తెలుపుతుంది. ప్రతియొక్కరు కూడా మానవున్ని గౌరవిస్తూ, ఆ మానవుని ఔన్నత్యాన్ని పదిలపరచాలి. ఆధ్యాత్మిక, నైతికమైన ఘనకార్యాలు చేయటానికి దేవుడు అందరిని ఆశీర్వదించును గాక!

ఇట్లు ప్రభు సేవలో...

**ఫాదర్ కొమ్మారెడ్డి లూర్దు మర్రెడ్డి**

సంచిక సంపాదకులు

# 1. సాంకేతిక వైద్య విజ్ఞానశాస్త్రం - మానవ జీవితం

- ఫాదర్ కొమ్మారెడ్డి లూర్దు మర్రెడ్డి

### ఉపోద్ఘాతం



సాంకేతిక పరిజ్ఞానం, సాంకేతిక విజ్ఞానశాస్త్రం, జీవన వైద్య సాంకేతిక శాస్త్రాలన్ని కూడా దేవుని జ్ఞానంతోనే, దేవుని కనుసన్నులలో, దేవుని ఆధీనంలోనే జరుగుతున్నాయి, అభివృద్ధి చెందుతున్నాయి. కాని మానవుని స్వార్థం వల్ల, అహం వల్ల, వస్తు వ్యామోహంవల్ల, డబ్బుపై పిచ్చివల్ల ఈ సాంకేతిక శాస్త్రాన్ని పైశాచిక, చెడ్డ ఆలోచనలతో ఘోర ప్రయోగాలు చేస్తున్నారు. ఇలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అపాయకరరీతిలో వాడుకుంటున్న మనకు, క్రీస్తుప్రభువు ఒక గొప్ప శాశ్వత పరిష్కారం ఇస్తున్నారు. మానవ ప్రేమ సంబంధాలు ధృడంగా ఉండాలంటున్నారు. అంటే 'నిన్ను నీవు ఎలా ప్రేమించుకుంటున్నావో, ఇతరులు నిన్ను ఎలా ప్రేమించాలనుకుంటున్నావో అలాగే నీ పొరుగువాన్ని ప్రేమించాలని ప్రభువు సెలవిస్తున్నారు. ఇలాంటి ప్రేమ ఆజ్ఞను పాటిస్తే ఏ ప్రాణికిని సాంకేతిక జ్ఞానంతో కీడు, హాని చెడు చెయ్యలేము. కీడు నుండి వైదొలగి సాటి మానవునికి సేవలు చేస్తాము. బైబులు బోధిస్తున్న ప్రకారం మానవుడు నిజాయితీని, సమగ్రతను పాటిస్తాడు. న్యాయవ్యవస్థ, సుగుణాల పరిస్థితి, ఘనమైన సంస్కృతి ఈ నూతన సాంకేతిక యుగంలో క్షీణించిపోతుందంటే, కనుమరుగైపోతుందంటే కారణం మనం ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని స్వార్థానికి, స్వలాభానికి, ఇంకా హానికరంగా వినియోగిస్తున్నాము. క్రీస్తుప్రభువు బోధించి, పాటించిన ప్రేమను ప్రతి మానవుడు పాటిస్తే, ఇక సాంకేతిక

పరిజ్ఞానం, వైద్య సాంకేతిక శాస్త్రం, ఈ టెక్నాలజీ ఆశీర్వాదకరంగా ఉంటుంది, లేకుంటే అది ఒక దుష్టశక్తిగా మారి మానవుని పతనానికి నాంది పలుకుతుంది.

మానవుడు తన సృష్టి పునాదుల్ని తెలుసుకోవాలి. "దేవుడు, ఇక అప్పుడు మానవ జాతిని కలిగింతము మానవుడు మమ్ము పోలి, మావలే ఉండును.. దేవుడు మానవున్ని తన పోలికలో సృజించెను. తన పోలికలో దేవుడు మానవున్ని సృజించెను. స్త్రీ, పురుషునిగా వారిని సృజించెను (ఆది 1:26-27). ప్రియ పాఠకులారా దేవుడు మానవున్ని తన పోలికలో, మానవ సంగమ, కూడిక ద్వారా మనుషుల్ని సృష్టిస్తున్నారు. ప్రయోగాలు చేస్తు, శస్త్ర పరికరాలు ఉపయోగిస్తు, మానవునిపై సర్వవైద్య పరీక్షలో చేస్తు ఇక దైవ ప్రమేయం అక్కరలేదు, శాస్త్ర పరిజ్ఞాన, పరిశోధన జ్ఞానం గల వ్యక్తే ఇంకొక దేవునిగా భావిస్తున్నారు.

ఇంకా ఈ ప్రయోగాల వల్ల మానవున్ని ఒక వస్తువుగా, మాధ్యమముగా పరిగణిస్తున్నారు. కాబట్టి ఈ వ్యాసంలో మూడు ముఖ్య అంశాలను మీకు తెలియజేస్తున్నాను. మొదటిగా ప్రాణం దేవునిదని, రెండవదిగా మన మత విశ్వాస సత్యాలు సాంకేతికతల గూర్చి బోధన, చివరిగా మానవుడు ఒక మాధ్యమము, వస్తువుకాదని తెలియజేస్తున్నాను.

## 1. ప్రాణం దేవుని అనుగ్రహం, దేవుని బహుమానం

ప్రాణం దేవుని నుండి పొందిన ఒక గొప్ప కృప. దేవుడే సృష్టికర్త మరియు ఆదరణ కర్త. దేవుడు జీవన సంరక్షకుడు కాబట్టి ఆ దేవున్ని విశ్వసించువారందరు అలాగే ఉండాలి. ఆదికాండము ఒకటి, రెండవ అధ్యాయాల్లో చూస్తే, దేవుడు మానవున్ని ప్రత్యేకంగా సృష్టించారని, తన రూపంలో, పోలికలో, తన వలె సృష్టించారని తెలుపుతుంది (ఆది 1:26-27, 5:1, 9:6). ప్రభువైన దేవుడు యిర్మీయా ప్రవక్తతో ఇలా అంటున్నారు, "నిన్ను మాతృగర్భమున రూపొందించక మునుపే నేను నిన్ను ఎన్నుకొంటిని. నీవు పుట్టకమునుపే నేను నిన్ను అభిషేకించితిని (యిర్మీయా 1:5). అదే ప్రకారం 139వ కీర్తనలో ఎంతో గొప్పగా మానవుని జీవం, ప్రాణం దేవుని సంకల్పమని తెలుపుతుంది. "నాలోని ప్రతి అణువును నీవే సృజించితివి. మాతృగర్భమున నన్ను రూపొందించితివి. నీవు

రహస్య స్థలమున తాల్చినపుడు మాతృగర్భమున విచిత్రముగా నిర్మితుడనైనపుడు నీ కంటికి మరుగైయుండలేదు. నేను పిండముగా నున్నపుడే నీవు నన్ను చూసితివి. నాకు నిర్ణయింపబడిన రోజులన్నియును ప్రారంభము కాకమునుపే గ్రంథమున లిఖింపబడియున్నవి (కీర్తన 139:13, 15–16). మానవ ప్రాణం ఏ దశలో ఉన్నా దేవుడే రక్షిస్తారు, కాపాడుతారు. అది జన్మమునకు పూర్వదశయైనా, బాల్య, కౌమార దశయైనా, పరిణతి లేదా యవ్వన దశయైనా, మధ్యవయసైనా లేదా వృద్ధాప్యమైనా, దేవుడు సర్వదా కాపాడుతారు. మానవ ప్రాణి దేవుని సృష్టి కాబట్టి, ద్వితియోపదేశకాండం 5:17 అంటుంది, "నరహత్య చేయరాదని". పునీత పౌలుగారు అపోస్తులకార్యం 17:25లో, మొదటి తిమోతి 6:13లో ఇలా అంటున్నారు, "ప్రజలందరకు జీవమును, శ్వాసమును సమస్తమునిచ్చు ఆయన..." (అపో. 17:25), "సమస్త వస్తుజాలమునకు జీవమును ఇచ్చు దేవుని యెదుట..." (1 తిమోతి 6:13). అలాగే శ్రీసభ కతోలిక సత్యోపదేశం ఇలా అంటుంది, "మానవ జీవితం పవిత్రమైనది. ఎందుకంటే మొదటి నుండి మనిషి ప్రాణం దేవుని సృష్టికార్యంలో ముడిపడి ఉండుటయే కాకుండా, దాని అంతం వరకు దేవుడు మాత్రమే జీవేశ్వరుడు. ఒక నిరపరాధి ప్రాణాన్ని ప్రత్యక్షంగా తీసే హక్కు తనకుందని ఎట్టి పరిస్థితుల్లోను ఎవరు కూడా ప్రకటించుకోకూడదు" (శ్రీసభ కతోలిక సత్యోపదేశం, 2258). ఎన్ని ప్రయోగాలు చేసినా, జ్ఞానం పెంచుకున్నా, ప్రాణం దేవుని అనుగ్రహం అని భావించాలి.

అందరము కూడా మానవ ప్రేమ ప్రక్రియ ద్వారా దేవునిచే సృష్టింపబడాలని ఆశిస్తాము. ఎవ్వరు కూడా టెస్ట్‌ట్యూబ్‌ల ద్వారా, కృత్రిమ పరిశోధనల ద్వారా, సాంకేతిక మాధ్యమాల ద్వారా జీవం పోసుకోవాలని కోరుకోరు. జీవం, భావోద్వేగాలులేని, ప్రేమ అర్థంకాని, మనస్సు మమకారం లేని యంత్రాలలో నుండి తయారు చేయబడాలని ఆశించరు, కోరుకోరు. అందరు కూడా సాక్షాత్తుగా మానవుల నుండి జన్మించాలని ఎందుకు కోరుకుంటారంటే, వాళ్ల జీవనము ప్రేమతో అండ దశ నుండే ఆరంభమౌతుంది. వారు తల్లిదండ్రుల ప్రేమకు నిదర్శనాలు, తల్లిదండ్రుల ప్రేమను, ఆప్యాయతను పొందుతూ పెరుగుతారు, చివరివరకు పొందుతూనే ఉంటారు. కాబట్టి ప్రతి మానవ ప్రాణి

దేవుని కృపతో మానవ తల్లిదండ్రుల నుండి ఆరంభం కావాలి అని శ్రీసభ బోధిస్తుంది. ఈ విషయాన్నే మనం బైబిలు గ్రంథంలో కూడా చక్కగా చూడవచ్చు. ప్రతి ప్రాణి కూడా దేవుని అనుగ్రహమే, మానవుడు పొందే అమోఘమైన బహుమానమే.

## 2. సాంకేతికములు – మత విశ్వాసములు

శ్రీసభ వేదాంత పండితులైన టెర్టూలియన్‌గారు మతం పట్ల తత్వశాస్త్రానికి ఉన్న ఔన్నత్యాన్ని ప్రశ్నిస్తూ ఇలా అన్నారు, "ఏతెన్సుకు యెరుషలేములో పని ఏమిటి" అని అనేవారు: అంటే సాంకేతికతకి, మతానికి సంబంధంలేదని దీని భావన. ఆయన ఆలోచన రీతిలోనే నేడు మనం కూడా ప్రశ్నించవచ్చు. వేదాంత శాస్త్రానికి సాంకేతిక పరిజ్ఞానంతో పని ఏమిటి అని. ఇలాగే రోముకు, యెరుషలేముకు సిలికాన్ వ్యాలీతో పని ఏమని అడుగవచ్చు. ఈ అత్యాధునిక పరిస్థితిలో సాంకేతిక పరిజ్ఞానానికి, వేదాంత శాస్త్రానికి, విశ్వాసానికి, మతానికి సంబంధం లేదని చెప్పలేము. ఎందుకంటే ఇప్పుడున్నటువంటి సాంకేతికతలతో సర్వజగత్తునే క్షణంలో నాశనం చేయవచ్చు, మనల్ని మనమే మార్చివేసుకోవచ్చు. ఇంతకు ముందు ఏదైతే దేవుని పరిధి అనుకున్నామో అది సాంకేతిక పరిజ్ఞానంతో మానవునిదిగా భావింపబడుతుంది. అందుకే ఈ సాంకేతిక విజ్ఞానాన్ని మనం పట్టించుకోవాలి, దాని ఉపయోగ విధానాల్లో అనైతికతను ప్రశ్నించాలి, ఎదురించాలి, దైవ చిత్తమైన న్యాయాన్ని నిర్మించాలి. గతంలో చేసినట్లుగా, చేతులు ముడుచుకుని కూర్చుంటే సరిపోదు. ఈ సాంకేతిక శాస్త్రం అన్ని రంగాల్లో ప్రవేశించింది – మనిషి తయారి నుండి చనిపోయేవరకు మానవుని మీద ఏదో విధంగా ప్రభావం చూపుతుంది.

మానవుని మీద సాంకేతికముల ప్రభావం మూడు విధానాలుగా విభజింపవచ్చు. మంచి, అటు ఇటు కాని స్థితి (తటస్థ స్థితి), చెడు. మనం అనేక సాంకేతిక పరికరాలు తీసుకుంటే, పరిజ్ఞానాన్ని వాడితే ఈ మూడు విధానాలు మనకు కనిపిస్తాయి. శ్రీసభ ఆరంభ దశ నుండి, ఏ సాంకేతిక పరిజ్ఞానం అయితే మానవున్ని నశింపజేస్తుందో, దానిని ఖండిస్తునే వచ్చింది. 2015 సం॥లో ఫ్రాన్సిస్

పాపుగారు ఇలా అన్నారు, "వాటికన్ ఎప్పుడు కూడా, ఏ న్యూక్లియర్ ఆయుధమైనా సరే, ఇంకా ఇతర ప్రాణ హానికరమైన ఆయుధములైనా సరే, వాటి తయారీని ఖండించాలి, ఆపివేయాలని' అన్నారు. ఇలా ఆయుధ సాంకేతిక పరిజ్ఞాన పరికరాల తయారికి అనుమతిస్తే, ఎన్నో యుద్ధాలకు అనుమతి ఇచ్చినట్లే అవుతుంది. వాటిని ప్రోత్సహించినట్లు అవుతుంది. అందుకే శ్రీసభ ఇలాంటి మానవ నాశన ఆయుధాల తయారిని, వాడుకలను తీవ్రంగా ఖండిస్తుంది. ఈ పరికరాలు మానవ అండ దశలో, గర్భనిరోధక పరికరాల ద్వారా, మాత్రల ద్వారా, ఇంకా స్త్రీలో అమర్చే గర్భనిరోధక పరికరాల ద్వారా, దైవ సృష్టినే ధిక్కరిస్తున్నాము. కొందరు ఈ సాంకేతిక గర్భ పరికరాలను మెచ్చుకుంటే, కొందరు ఖండిస్తున్నారు. శ్రీసభ మట్టుకు ఈ సాంకేతి పరిజ్ఞానం, పరికరం మానవుని జీవనాన్ని ప్రోత్సహించునో వాటిని స్వాగతిస్తుంది, లేనట్లయితే వాటిని తరిమెయ్యాలి. ఏ సాంకేతిక పరికరాలైనా నైతిక విలువలకు, ఆధ్యాత్మిక సుగుణాలకు అడ్డుగా నిలిస్తే, వాటిని శ్రీసభ తిరస్కరిస్తూనే వస్తుంది. ఇలాంటి సందర్భాలలో పునీత అక్వినాస్‌గారు ఇలా అంటున్నారు, "మంచిని చేసి, ప్రబోధించాలి, వ్యాప్తి చేయాలి కాని చెడును మట్టుకు నిరాకరించాలి". ద్వితీయో 30:19లో చూస్తే, "నేడు నేను... జీవమును, మరణమును, లేదా ఆశీస్సును, శాపమును మీ ఎదుట నుంచితిని, కనుక జీవమును ఎన్నుకొని మీరు, మీ సంతానము బ్రతికిపొందు: అందుకే మంచి సాంకేతికతలను ఆదరించాలి, చెడ్డ వాటిని విస్మరించాలి. ఇంకొన్నిసార్లు కొన్ని సాంకేతికతలను ఎటూ తేల్చుకోలేని పరిస్థితిలో మానవుడు తన విచక్షణ జ్ఞానంతో వ్యవహరించాలి.

1981లో పునీత జాన్‌పాల్ పాపుగారు, సాంకేతిక పరిజ్ఞాన పరికరాల అభివృద్ధిని గమనిస్తూ ఇలా అన్నారు: "శాస్త్ర విజ్ఞానం, సాంకేతిక విజ్ఞానం దేవుడు మానవునికిచ్చిన అద్భుతమైన ప్రక్రియ". 2015లో ఫ్రాన్సిస్ పాపుగారు, "సాంకేతికంగా వైద్య, ఇంజనీరింగ్ మరియు సంభాషణలో (వాణిజ్యంలో) ఎంతో అభివృద్ధి చెందినాము కాబట్టి దేవున్ని స్తుతించి, ధన్యవాదాలు తెలపాలి" అని అన్నారు (లౌదాతో సి( ప్రేస్ బి టు యు), మీకే స్తుతి అను శ్రీసభ అధికార లేఖలో, సంఖ్య 102లో చెప్పారు). మరియొక సందర్భంలో ఫ్రాన్సిస్ పాపుగారు,

సంఖ్య 103లో ఇలా అన్నారు, "సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు మంచికే ఉపయోగించినప్పుడు, అవి మంచివిగా కనిపిస్తాయి. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఎంత పొగిడినను, దానిలో చెడు లక్షణాలు లేకపోలేదు అని పాపుగారు వాపోయారు. ఈ సాంకేతికాలన్ని ఎప్పుడు అయితే మనిషి అనుభవించే సమస్యలను దూరం చేస్తుందో, మానవ ఔన్నత్యాన్ని పెంచుతుందో, మానవ బాధలను తక్కువ చేస్తుందో, అప్పుడే ఈ సాంకేతిక పరిజ్ఞానం అమోఘమని ఫ్రాన్సిస్ పాపుగారు, లౌదాడో సి. సంఖ్య 112లో తెలిపారు.

సాంకేతిక పరికరాలను మంచికైనా, చెడుకైనా ఉపయోగించుకోవచ్చు కాబట్టి మానవుడు తన పరిజ్ఞానంతో, విచక్షణ జ్ఞానంతో, నైతిక విలువలను హానిపరచక వాడుకోవాలి. ఫ్రాన్సిస్ పాపుగారు 2015లో, లౌదాతో సి, సంఖ్య 136లో ఇలా అన్నారు, "ఎప్పుడైతే సాంకేతిక విజ్ఞానం నుండి, పరికరాల అభివృద్ధి నుండి నైతిక విలువలను వేరు చేస్తామో, అప్పుడు సాంకేతిక విజ్ఞాన నష్టాన్ని ఎవ్వరును అదుపు చెయ్యలేరు, ఆపలేరు". అందుకే అంటారు, "సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు మనిషిలోని మానవత్వాన్ని పెంచి, మంచి మనుషులను తయారు చేయాలి. ఈ సాంకేతిక జ్ఞానాన్ని ఎవ్వరు కూడా దైవంగా భావించరాదు. అది ఒక విగ్రహారాధన అవుతుంది. అంటే దేవునికి బదులుగా చిన్న చిన్న వాటిని, దేవుని సృష్టినే పొగడటం తగదని 9వ భక్తినాథ పాపుగారు 1930లో తన లేఖ 'కాస్తి కన్నోభి'లో ప్రస్తావించారు. ఆరవ పౌలు పాపుగారు తను వ్రాసిన పోపులోరుమ్ ప్రొగ్రెస్సియో (ఆన్ డెవలప్‌మెంట్ ఆఫ్ పీపుల్స్ – మానవ అభివృద్ధి) అను లేఖలో 1967లో, సంఖ్య.25,65లో ఇలా అన్నారు, "ఈ నైతిక, ఆర్థిక అభివృద్ధిలో సాంకేతిక జ్ఞానం కూడా భాగంగా ఉంది. సాంకేతిక అభివృద్ధి చెంది, నైతిక, ఆధ్యాత్మిక, న్యాయ, దైవీక విలువలను, సుగుణాలను పక్కనపెట్టేస్తే, అది అభివృద్ధి కాదు, అలాంటి అభివృద్ధి వినాశనాన్ని ఎవ్వరు కూడా ఆపలేరు. కాబట్టి మానవ పుట్టక నుండి గిట్టుట వరకు ఉండే సాంకేతిక పరిజ్ఞానాన్ని, పరికరాలను మానవ, దైవీక సుగుణాలను, విలువలను కాపాడే దిశగా నడిపించాలి, ఉపయోగించు కోవాలి.

## 3. మానవ జీవం పదార్థము, మాధ్యమము కాదు

మనం కొయ్య బొమ్మలాట, తోలుబొమ్మలాట, ప్లాస్టిక్ బొమ్మలాట, పప్పెట్ షోలు ఎన్నో చూసాము. అవి ఆడవు, మనం ఆడించినటుల ఆడుతాయి. వాటిలో ప్రాణం లేదు, ఇక స్వేచ్ఛ గురించి ఆలోచన చెయ్యనక్కరలేదు. మానవుడు ఇలా కాదు. మానవున్ని ఒక పదార్థంగా, వస్తువుగా, నిర్జీవంగా ఉన్న ఒక పని ముట్టుగా, మాధ్యమముగా వాడుకోరాదు. ఎందుకంటే వాటికన్ రెండు మహాసభల్లో, 'ఆధునిక ప్రపంచంలో శ్రీసభ' అనే అధికార పత్రంలో సంఖ్య 63లో మానవుని గూర్చి తెలుపుతుంది. "సృష్టికి మకుటం వంటివాడు మానవుడు. మానవుడే లౌకిక జీవన రంగాలన్నింటికి మూలకారకుడు, రూపశిల్పి, కేంద్రబిందువు, అన్నింటా మానవుడికే అగ్రపీఠం దక్కాలి, గౌరవనీయమైన స్థానముండాలి, మానవుడు జీవన పరమార్థాన్ని సాధించడానికి అవి దోహదం చేయాలి".

శ్రీసభ కతోలిక సత్యోపదేశం మానవుని గూర్చి ఇలా అంటుంది, "దేవుని పోలికలో మనిషి ఊపిరి పోసుకున్నాడు. అందుకే అతనికి 'వ్యక్తి' హోదా లభించింది. అందువల్ల అతడు పదార్థం కాదు. ఒక వ్యక్తి అతడు. ఆత్మ జ్ఞానం, ఆత్మదీనం గల వ్యక్తి అతడు. స్వచ్ఛందంగా తనను తాను ఇతరులకు ఇచ్చుకోగలడు... ఇతనికి బదులుగా దేవునికి అనుగ్రహ సమాధానం ఇచ్చే శక్తి సామర్థ్యం సృష్టిలో దేనికీ లేదు (శ్రీసభ కతోలిక సత్యోపదేశం, 357). అంటే మానవుని ప్రత్యేకత గూర్చి చెపుతూ, ఎవ్వరును, ఏదియును కూడా అతని ప్రత్యేకతను వేరే వాటితో పోల్చలేము ఎందుకంటే మనిషి ఒక పదార్థం కాదు, స్వేచ్ఛగలిగిన జీవి. ఈ కోణంలో ఫ్రాన్సిస్ పాపుగారు ఇలా అన్నారు, 'ప్రతి వస్తువుకు కొంత వెల ఉంది అందుకే వాటిని అమ్మటం, కొనటం జరుగుతుంది. కాని మనిషిని వెలకట్టలేనంత ఔన్నత్యం, గౌరవం ఉంది కాబట్టి వ్యక్తిని వస్తువుతో పోల్చలేము. ఎందుకంటే అతని/ఆమె గొప్పతనం, విలువ, అర్హత, యోగ్యత మానవ జీవంలోనే ఉంది కాబట్టి.

2014 సం॥ ఏప్రిల్ 11న, ఫ్రాన్సిస్ పాపుగారు 'మానవ జీవాన్ని సంరక్షించి కాపాడే ఇటలీ సభ్యుల ఉద్యమం (ఇటాలియన్ ప్రొ-లైఫ్

మూవ్‌మెంట్)తో సంభాషిస్తూ ఇలా అన్నారు, “మానవ జీవం ఎంతో పవిత్రమైనది, ఎలాంటి హానికి గురికాకూడనిది. ఈ ప్రాణికి ఉన్న పౌరహక్కులు, ఇతర హక్కులన్ని కూడా ప్రధానమైన ప్రాణ హక్కు మీదనే ఆధారపడి ఉన్నాయి. మానవుని ఔన్నత్యము అతడు సాధించిన వాటి మీద కాదు, ఇంకా అతని ఆర్థిక స్థితి మీద ఆధారపడదు. ఇలా మానవుని ఔన్నత్యాన్ని, గౌరవాన్ని ఆర్థిక వ్యవస్థతో పోల్చి, మానవున్ని ఒక ‘వాడుక వస్తువు’తో జమకడుతున్నాము. ఇలా వస్తువుతో జమకట్టి మానవున్ని వస్తువులా వాడుకుంటున్నాము, పారేస్తున్నాము. ఇలాంటి తలంపులతో మనం ‘పారవేసే సంస్కృతిని ఏర్పర్చుకుంటున్నాము. నేటి కాలంలో ఏ కార్యానికి వెళ్లినా, అందరు ప్లాస్టిక్ ప్లేట్లు, గ్లాసులు వాడి పారేస్తున్నారు. ఈ విధంగానే మానవున్ని కూడా చూస్తున్నారు. మానవునికి వెల కడుతున్నారు.

ఏ మానవుడైతే యవ్వనంగా ఉండి, కొంత సంపాదిస్తుంటే అతనికి విలువ ఇస్తున్నాము. కాని ఎవ్వరైతే దివ్యాంగ స్థితిలో, వృద్ధాప్య స్థితిలో ఏదీ సంపాదించనట్లయితే, వారిని ఒక వ్యర్థ వస్తువుగా పరిగణిస్తున్నాము, వారిని పారేయాలనే ఆలోచనలు మనకు వస్తున్నాయి. అందుకే ‘సుఖ మరణం’ అనే ఒక మంచి పేరుతో ‘వృధాగా’ అనిపించిన వారిని హతం చేయటానికి పూనుకుంటున్నాము.

మానవుడు సుఖాన్నే కోరుకుంటున్నాడు. శారీరక సుఖానికి అలవాటుపడి, దానిలో బాధ్యతలు మరిచిపోతున్నాడు. ప్రేమ ప్రక్రియలోంచి వచ్చిన ‘నూతన జీవాన్ని’ అంతం చేయాలని ప్రయత్నిస్తున్నారు. అభం శుభం తెలియని పిండాన్ని గర్భకోశం ద్వారా చంపేస్తున్నారు. మానవ జీవాన్ని వస్తువుగా భావిస్తున్నారు కాబట్టే, గర్భస్రావాలు చేస్తున్నారు.

ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో, పరికరాలతో మానవుని అండాల్ని, వీర్య కణాల్ని పరిశోధన చేసి, ఎన్నో పిండాల్ని తయారుచేసి, బలహీనమైన పిండాల్ని పారేస్తున్నాము. ఇలా సాంకేతిక పరిశోధన పరీక్షలు చేసి, ఎన్నో ప్రాణుల్ని బలి చేస్తున్నారు స్వార్థ మానవులు. అందుకే దేవుడు ఉద్దేశించిన ప్రకారం నూతన జీవం లోకంలోనికి రావాలి. అంటే ఒకే లింగ సంపర్కం దేవుని సృష్టికి విరుద్ధం.

నూతన ప్రాణం స్త్రీ, పురుషుల కలయిక ద్వారానే ఆరంభం కావాలి. ఈ సాంకేతిక పరిజ్ఞానం ద్వారా మానవ ప్రాణంతో చలగాటం ఆడరాదు. అందుకే మానవ ప్రాణం వస్తువులా వాడి పారేయరాదు. ఇంకా మానవ ప్రాణాన్ని ఒక మాధ్యముగా వాడరాదు.

**ముగింపు**

పునీత రెండవ జాన్‌పౌలు పాపుగారు, తను వ్రాసినటువంటి ఇవాంజేలియుమ్ వీతె అను శ్రీసభ అధికార పత్రంలో ఇలా అన్నారు, "ప్రతి మానవ ప్రాణిని శ్రీసభ సంరక్షణకు అప్పగింపబడింది. ఆ ప్రాణి జీవానికి, గౌరవానికి భంగం కలిగితే, అది శ్రీసభ హృదయాన్ని గాయపరుస్తుందని తెలుసుకోవాలి. అందుకే శ్రీసభ మానవ జీవిత సువార్తను బోధించాలని పూనుకుంది (సంఖ్య 3).

ప్రాణం దేవుడిచ్చిన వరం, అనుగ్రహం. ఈ ప్రాణానికి గౌరవం బాహ్యరూపాన్ని, సంపాదించుకున్న డబ్బును, వస్తువును బట్టి కాదు. మరి ఈ మానవ ప్రాణానికి ఎన్నో అపాయాలు ఎదురౌతున్నాయి. సాంకేతిక పరిజ్ఞానంతో, పరికరాలతో, ప్రాణికి ముప్పు వచ్చింది. ఈ ఆధునిక వైద్య, సాంకేతిక పరికరాలతో మానవ ప్రాణాన్ని ఒక వస్తువుగా చూస్తున్నాము. అవసరంలేదని పారేస్తున్నాము. అందుకే మనం ఈ వ్యాసంలో ప్రాణం దేవుని వరమని, ప్రాణం వస్తువుకాదని, మాధ్యముకాదని తెలుసుకున్నాము. అదేలాగున ఈ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రాణాన్ని, కాపాడాలని, సంరక్షించాలని శ్రీసభ తన లేఖల్లో పాపుగార్లు తెలియజేశారు. కాబట్టి సాంకేతిక పరిజ్ఞానం, పరికరాలు మానవ జీవితాన్ని, దాని ఔన్నత్యాన్ని పరిరక్షించాలి.

❋ ❋ ❋ ❋

# ౨. గర్భనిరోధకాలు

- బ్రదర్ కల్లేపల్లి ఏసుబాబు

**ఉపోద్ఘాతము**



మున్ముందుగా మీ అందరికి క్రీస్తు నామములో శుభాభివందనములు. మిమ్మందర్ని క్రీస్తు ప్రభువు రక్షించి కాచికాపాడునుగాక. ఈ గర్భనిరోధకాలు అను అంశమును చదివే ముందు, మీలో ఉన్న సిగ్గును, లైంగిక అంశాలపై ఉన్న వ్యతిరేఖ దృక్పథము తీసివేసి, ఈ అంశము మీ జీవితాలలో ఏలా ఉపయోగపడుతుందో, క్రైస్తవులుగా మనం ఏయే పద్ధతులను అనుసరించాలో, ఇతరులను ఎలా మంచి మార్గంలో నడిపించాలో వారికి ఏవిధంగా తోడ్పాడాలో తెలుపుతుంది. మరి ముఖ్యంగా మన శ్రీసభ గర్భనిరోధమును గురించి ఏమని భోదిస్తుందని క్లుప్తంగా తెలుసుకుందాము.

## 1. గర్భనిరోధకము – నిర్వచనము

సహజంగా స్త్రీ పురుషులు, వారి యొక్క లైంగిక చర్య ద్వారా సంతానమును ఉత్పత్తి చేయగలరు. కాని గర్భనిరోధకము అంటే కృత్రిమ మరియు సహజ పద్ధతులను అనుసరించి గర్భమును నిరోధించడాన్నే గర్భనిరోధకము అని అంటారు. ఈ గర్భనిరోధకమును ఉపయోగించి కుటుంబ నియంత్రణ మరియు కుటుంబ నిర్మాణానికి మనం వాడే విధానాన్ని బట్టి అమలు పరచుకోవచ్చును.

ముందుగా మనం గర్భనిరోధకమును వాటి పద్ధతులను క్లుప్తంగా చూచే ముందు, గర్భం ధరించడానికి కారణమైన స్త్రీ, పురుష లింగాల గురించి వాటి

పునరుత్పత్తి గురించి, కలయికలో వాటి ప్రాభల్యాన్ని గురించి క్లుప్తంగా తెలుసుకుందాము.

### 1.1. పురుషాంగము

పురుషుడు లైంగిక ప్రక్రియలో పాల్గొనాడానికి చాలా ఉపయుక్తమైనది. వృషణాల ద్వారా శుక్రకణాలకు సంతానోత్పాత్తి శక్తిని ఇవ్వడానికి "టెస్టో స్టెరాన్" అనే హార్మోను సరిగా పనిచేయ్యడం ద్వారా జరుగుతుంది.

### 1.2. స్త్రీ అంగము

వీర్యకణాలను గర్భాశయంలోకి పంపించడం ద్వారా అవి అండాశయమును చేరి ఫలదీకరణం చెంది గర్భం ధరిస్తారు. స్త్రీ లైంగిక హార్మోనులు : 1. ఎస్ట్రోజన్ మరియు 2. ప్రోజెస్టరాన్ అనే హార్మోనుల ద్వారా రొమ్ముకట్టుకు మరియు పెరుగుదలకు, ఓవులేషన్ సందర్భాలలో జిగురు పదార్థాలను (బహిస్థు) అండాశయం విడుదలకు చాలా ఉపయోగపడతాయి.

## 2. కుటుంబ నియంత్రణ పద్ధతులు – వాటి విభాగాలు

### 1. కుటుంబ నియంత్రణ పద్ధతులు

కుటుంబ నియంత్రణలో రెండు పద్ధతులు ఉన్నాయి. 1. సహజపద్ధతులు మరియు 2. కృత్రిమ పద్ధతులు.

### 2.1.1. సహజ పద్ధతులు

సహజ పద్ధతిని తాత్కలికంగా గాని, శాశ్వతంగా గాని దంపతులు తమ ఇష్ట ప్రకారం అవలంభించవచ్చును. సహజ పద్ధతులలో 16 కంటే ఎక్కువ పద్ధతులు ఉన్నాయి. పరిశోధనలవల్ల ఇంకా అనేక పద్ధతులను కనుగొంటున్నారు.

### ఎ. మంచి ఫలితానిచ్చే పద్ధతులు

**1. ఫలదీకరణ పద్ధతి** : దీనినే డాక్టర్ బిల్లింగ్ పద్ధతి లేదా మ్యూకస్ పద్ధతి అంటారు. ఇది చాల మంచి పద్ధతి.

**ఎ.2.** ఫలదీకరణం జరిగే రోజున శరీర వేడిమి కొంచెం పెరుగుతుంది. అందుకే దీన్ని టెంపరేచర్ పద్ధతి అంటారు.

**ఎ.3.** పై రెండు పద్ధతులు కలసినదీ, ఫలధీకరణం జరిగే రోజును గురించి ఇంకా గుర్తుల్ని ముందుగానే చూపేది అయిన పద్ధతిని సిమ్‌టో ధెర్మిక్ పద్ధతి అంటారు.

**బి.కంప్యూటర్ పద్ధతులు**

**1. బయోకాల్‌క్యలేటర్ పద్ధతి :** ఇది కంప్యూటర్ సహాయంతో ఫలదీకరణం జరిగే రోజుల్ని తెలుసుకోవడానికి ఉపయోగపడుతుంది.

**2. బయో సెల్ఫ్ 101 పద్ధతి :** ఇది శరీర వేడిమి కొలచి ఫలదీకరణం జరిగిందా లేదా అనేది ఎరుపు, ఆకకుపచ్చ రంగులతో తెలియజేస్తుంది.

**3. ఓవు టెస్ట్ పద్ధతి :** ఒక సన్నని కడ్డీవంటి దానిని డయల్ మీద ఉన్న పాయోటర్ ఫలదీకరణం జరిగే రోజుల్ని, జరగని రోజుల్ని తెలియజేస్తుంది. పుట్టబోయే బిడ్డ ఆడ, మగ అని కూడా తెలియజేస్తుంది.

**సి. బయో కెమికల్ పద్ధతి**

**1. పేపరు పద్ధతి :** లిట్మసు పేపరును స్త్రీ శరీరంలో ప్రవేశ పెట్టినట్లయితే ఆమె క్రమంలో ఫలధీకరణం జరిగే రోజును తేలియజేస్తూ ఈ పేపరు రంగు మారుతుంది.

**2. మీకు మీరే చేసుకొనే పద్ధతి :** సొల్యుషనులో కొన్ని మూత్రపు చుక్కలు కలిపితే రంగు మారి ఫలదీకరణ రోజును తెలియజేస్తుంది.

**డి.ఇతర పద్ధతులు**

**1. కిప్లే చెప్పిన సెర్వికల్ పాల్పిటేషన్ పద్ధతి :** ఇవి నాలుగు విభాగాలుగా చెప్పబడ్డాయి.

1. సెర్కిక్సు (గర్భసంచి యొక్క ముఖ భాగం) యొక్క కొలతలతో ఎక్కువ - తక్కువలు.

2. సెర్విక్సు తెరవబడి ఉందా? మూసుకొని ఉందా అని పద్ధతి

3. గర్భ కోశమును ముందుకు, నీలువుగా లేక వెనుకకు వంచి ఒక్కో కోణములో కదిలించి చూచే పద్ధతి.

**2. రిథమ్ పద్ధతి :** దీనినే కేలండర్ పద్ధతి అంటారు. ఇది అంతా సులువైనా పద్ధతికాదు. దీనికి అదుపు చాల అవసరం.

**3. తనను తాను అదుపు చేసుకోనే పద్ధతి :** మనల్ని మనం అదుపులో ఉంచుకోవాలి. ఇది మహాత్మా గాంధీ మరియు అనేక మంది మహర్షులు చెప్పిన పద్ధతి. ఇది కొంచెం కఠినమైనదే కాని చాల సురక్షితమైనది.

**డి. ఈ క్రిందివి మరికొన్ని పద్ధతులు**

**1. బయోలాజికల్ పద్ధతి**

1. ఇది వరకు జరిగిన ఋతు చక్రాన్ని బట్టి లెక్కించుకునే పద్ధతి.
2. గర్భకోశ స్థితిని బట్టి నిర్ణయించుకునే పద్ధతి.
3. ఫలధీకరణం జరిగేటప్పుడు వచ్చే నొప్పిని బట్టి నిర్ణయించుకునే పద్ధతి.

**2. బయోకెమికల్ పద్ధతి**

మార్పులను బట్టి నిర్ణయించుకునే పద్ధతి.

1. ప్లాస్మా హార్మోనులను బట్టి నిర్ణయించుకునే పద్ధతి.
2. మూత్రానికి సంబంధించిన హార్మోనులను బట్టి నిర్ణయించుకునే పద్ధతి.
3. లాలాజాలానికి సంబంధించిన ఎంజైములు, ఎలక్ట్రోలైట్లు, గ్లూకోజుల హార్మోనులను బట్టి నిర్ణయించే పద్ధతి.
4. త్వరగా హరించిపోయే యాసిడ్లు, యూరియా ప్రోటినులకు సంబంధించినవి ఏ విధంగా ఉన్నాయో పరిశీలించే పద్ధతి.

**3. బయోఫిజికల్ మార్పులు**

1. శరీర వేడిమిని బట్టి ఫలదీకరణాన్ని నిర్ణయించే రోజు.
2. గర్భకోశ ద్రవములోని జిగురుతనము, న్యూక్లియర్ మేగ్నిటిక్ శబ్దాలను బట్టి నిర్ణయించుట.
3. అల్ట్రాసౌండ్ సహాయములో ఫోలిక్యులర్ మార్పిడిని కనుగొనుట.
4. రక్త స్రావమును, వేడిమిని బట్టి నిర్ణయించుట.
5. కొమ్ము యొక్క వేడిమినిబట్టి నిర్ణయించుట.

ఇవి అన్నియు వైద్య పరిశోదనాలలో స్త్రీల ఋతుక్రమాన్ని అనుసరించి ఫలధీకరణాన్ని గురించి తెలుసుకునే పద్ధతి. ఈ అన్ని పద్ధతులలోను డాక్టర్ బిల్లింగ్ చెప్పిన పద్ధతి చాల మంచిది, ఉపయోగపరమైనది మరియు ఫలవంతమైనది.

### 2.1.2. కృత్రిమ పద్ధతులు

కుటుంబ నియంత్ర పద్ధతులలో ఇది రెండవ పద్ధతి. ఈ పద్ధతులు కృత్రిమంగా (శస్త్ర చికిత్స) అనుసరించే పద్ధతులు.

### ఎ. శాశ్వత పద్ధతులు

ఈ శాశ్వత పద్ధతులను ఒకసారి చేయించుకుంటే జీవితంలో మరల గర్భం రాదు. ఇవి పురుషులు మరియు మహిళలు కూడా చేయించుకోవచ్చు. కాని కతోలిక సిద్ధాంతాల ప్రకారం మనం వీటిని అనుసరించకూడదు.

### 1. పురుషులకు శాశ్వత గర్భనిరోధకము వాసెక్టమి

పురుషులకు వీర్యం బయటకు రాకుండా చేసే శస్త్ర చికత్సను 'వాసెక్టమి' అని అంటారు. ఈ శస్త్ర చికిత్స జరిగిన తర్వాత వీర్యం బయటకు రాదు. మరల పిల్లలు కావాలి అనుకునే వారు చేయించుకోకూడదు. ఈ పద్ధతిని కతోలిక శ్రీసభ అనుసరించవద్ధని తెలియయజేస్తుంది.

### 2. మహిళలకు శాశ్వత గర్భనిరోధకము ట్యూబెక్టరీ

ప్రతినెల మహిళలలో ఋతుక్రమము జరుగు విధమున, ఫలాదీకరణ జరుగు విధమున, ఫలాధీకరణ దినములో అండాశయాన్ని కలిస్తే అండాశయ ఫలాధీకరణం జరుగుతుంది. అయితే ఇక్కడ ఆ అండాశయాన్ని వీర్యాన్ని కలువకుండా ఫలోపియన్ ట్యూల్‌ను కత్తిరించడం జరుగుతుంది. లేదా దానికి రింగు తొడగటం గాని, ముడివేయటం గాని జరుగుతుంది.

### 2.1. ట్యూబెక్టమి వాటి రకాలు

ఎ. గర్భమును కోసి ట్యూబ్‌ను ముడివేయడము (టి.ఎ.టి)

బి. ట్రాన్స్ వాజైనల్ ట్యూబెక్టమి

సి. ప్రసవమైన తర్వాత శస్త్ర చికిత్స చేయుట

డి. లేప్రోస్కోప్ అనే సాధానం ద్వారా పిల్లలు కలుగకుండా చేసే శస్త్ర చికిత్స.

ఈ. లేసర్ సాధానతో ఆపరేషన్ చేయుట.

**బి. తాత్కలిక గర్భనిరోధక పద్ధతులు**

తాత్కలిక పద్ధతులు వీర్యకణాలు వెళ్ళకుండా నిర్భందించే పద్ధతులు వీటిని అప్పటికప్పుడు వాడుకునేవి. ఇవి అనేక రకాలున్నాయి. వాటి గురించి క్లుప్తంగా తెలుసుకుందాము.

**1. కండోమ్ – సురక్ష కవచం**

కండోమ్‌ని కలయిక జరిపే సందర్భంలో వాటిని ధరించి గర్భం రాదు. ఈ నిరోధులు ముఖ్యంగా రెండు రకాలు ఎ. పురుషుల నిరోధులు బి. మహిళల నిరోధులు. ఈ నిరోధులు 100% సురక్షితం కాదు. వాడుకలో ఈ నిరోధులు చిరిగితే మన జీవితాలను చింపుతాయి. ఇవి వాడితే గర్భం రాదు కాని మన కతోలిక శ్రీసభ వాడవద్దని బోధిస్తుంది. ఎందువలనంటే భార్యభర్తల కలయిక పిల్లలు పుట్టాడానికి కాబట్టి దైవశాసనానికి వ్యతిరేఖం కాబట్టి వాడకూడదు.

**1.1. పురుషుల నిరోధులు**

పురుషుల నిరోధులు చాల వరకు అందరకు తెలుసు. ఇవి 6 సెం॥మీ ఉంటాయి. దీనిని ధరించి లైంగిక చర్యలో పాల్గొంటే గర్భం రాదు.

**1.2. మహిళల నిరోధులు**

పురుషులకు నిరోధులు తయారు చేసిన విధంగా మహిళలకు కూడా తయారుచేయడం జరిగింది. వీటి వాడుక సరిగా జరగకపోతే చాలా ప్రమాదం జరుగుతుంది.

ఈ రెండు రకాల నిరోధులు సుఖ వ్యాధుల నుండి మరియు గర్భం దాల్చకుండా ఉండటానికి తోడ్పడుతాయి.

**2. లోన అమర్చుట లేదా ఇంప్లాంట్**

ఈ లోన అమర్చుట అనేది ఒక అగ్గి పుల్ల అంత వెడల్పు మరియు పోడవు ఉంటుంది. ఈ లోన అమర్చుట అనేది ప్రోగెస్టిలైన్ అనే రసాయనిక

గ్రంథిని కలిగి తయారుచేయబడుతుంది. దీనిని మానవ శరీరంలో అమర్చుట ద్వారా ముఖ్యంగా మహిళలకు శరీరంలో అమర్చుట ద్వారా గర్భం రాకుండా చేస్తుంది. దీనిని మోచేయి క్రింది భాగాంలోనికి, మోచేయి పై భాగంలోనికి, వీపు మీదగాని పొట్ట క్రింది భాగంలోగాని వేయించవచ్చు. దీని ద్వారా 75% మాత్రం గర్భం రాదని చెప్పగలము. ఈ లోన అమర్చుట ద్వారా అండాశయం వీర్యకణాలు కలువక ముందే యాసిడ్‌ను పంపి చంపేస్తుంది.

**ఇప్లాంట్ వాడటం ద్వారా కలిగే నష్టాలు**

ఋతుక్రమము సరిగా రాదు మరల మధ్యమధ్యలో రక్తం రావటం జరుగుతుంది. కొన్ని కొన్ని సార్లు బహిష్టు రాకుండా కూడా చేస్తుంది. ఇలా మార్పులు రావడం ద్వారా అకస్మాత్తుగా బరువు పెరగడం, తలనొప్పి రావడం, తరచుగా నొప్పి రావడం జరుగుతుంది.

**3. టోపి లేదా డయాఫ్రమ్**

టోపి ఒక మూతవలె ఉంటుంది. ఈ డయాఫ్రమ్‌కి వీర్యాన్ని సంహరించే ద్రవపు పదార్ధంతో పూసి లోపల పెడతారు. మూడు గంటల కంటే ఎక్కువసేపు లైంగిక చర్యలో పాల్గొనాలనుకుంటే ఎక్కువ స్పెర్మిసైడ్ పూసి పెట్టవలయును. తద్వారా పురుషుడు విడుదల చేసే వీర్యకణాల వలన గర్భంరాకుండ పనిచేస్తుంది. ఈ డయాఫ్రమ్ వందమంది వాడితే వారిలో 8-9 మందికి గర్భం ధరించగలరు. అనగా ఇది 90% మాత్రమే పనిచేస్తుంది. కాని ఈ డయాఫ్రమ్ ఎస్.డి.ఐ (సుఖవ్యాధుల) నుండి కాపాడలేదు. దీనిని వాడటం వలన అంతగా ఆరోగ్యా ప్రమాదాలు ఉండవు. కాని డయాఫ్రమ్‌లను జాగ్రత్తగా పరిశీలించి తీసుకొని వాడాలి.

ఈ డయాఫ్రమ్ సాఫ్ట్ సిలికన్ కలిగి ఉండి విడుదల అయిన వీర్యాన్ని గర్భంలోనికి పోకుండా అడ్డుకట్టుగా పనిచేస్తుంది. డయాఫ్రమ్ పైన పూసిన స్పెర్మిసైడ్ వీర్యకణాలను సంహరిస్తుంది. లైంగిక కార్యం జరిగిన తరువాత ఆరు గంటల వరకు దీనిని ఉంచవలయును.

**డయాఫ్రమ్‌ని వాడటం వలన కలిగే నష్టాలు**

ఇతర కుటుంబ నియంత్రణ పద్ధతుల వలె సరిగా పనిచేయదు. సుఖవ్యాధుల నుండి రక్షణ లేదు. దీనిని వాడటం నేర్చుకోవాడానికి చాల సమయం

వృథ అవుతుంది. యోనిలో పెట్టుకోవడం ద్వారా లైంగిక చర్యకు ఇబ్బందిగా ఉంటుంది. గర్భాశయ ఆటంకాలు రావచ్చును. స్పెర్మిసైడ్ సరిగా పనిచేయక పోయినా డయాఫ్రమ్‌కు రంధ్రాలు ఉన్నా గర్భం రావచ్చును.

గమనిక : ఇటువంటి పద్ధతులు శ్రీసభ నిరాకరిస్తుంది. కారణం ఇది సహజమైనవి కావు. వాడే వారు చెడు తలంపులతో వాడుతున్నారు.

### 4. అత్యవసర గర్భనిరోధకపు మందుబిళ్ళలు

భార్య భర్తల మధ్య లైంగిక కలయిక జరిగిన 5 రోజులలోగాని 24 గంటలలోగా గర్భనిరోధక కోసమై వాడే మందుబిళ్ళను అత్యవసర గర్భనిరోధ మందు బిళ్ళలు అంటారు. ఈ మందు బిళ్ళల యొక్క కొన్ని పేర్లను మనం తెలుసుకుందాం.

### 1. పోస్టోకోయిటల్ కంట్రీస్పెషన్

దీనినే ఉదయం తర్వాత మాత్ర అని అంటారు. ఈ మందుబిళ్ళ మహిళల హార్మోనులపై ప్రభావం చూపి గర్భాన్ని నిరోధిస్తుంది.

### 2. ఎఫ్.డి.ఎ కొన్ని మందుబిళ్ళలను వాడవచ్చని నిర్ణయించింది అవేమనగా

మొదటిగా ప్రోజోస్టిన్ మాత్రమే కలిగే బిళ్ళలు మరియు రెండోవదిగా హీట్రోజన్ హార్మోన్లు కలిగిన మందుబిళ్ళలు అంతేకాక ప్రోజోస్టిన్ మీద వ్యతిరేఖంగా పనిచేసే మందుబిళ్ళలు : ఉలిప్రిస్టల్ ఎసిటేట్, ఆర్.వి-486 ఈ మందు బిళ్ళలన్ని వీర్యకణాలను అండాశయంలో ప్రవేశించకముందే వాటిని సంహరిస్తాయి. తద్వారా గర్భం రాదు. వీటిలో మరిముఖ్యమైన మందుబిళ్ళ : ది యాన్టి ప్రోజోస్టిన్ పిల్ ఎల్లా. ఇది చాలబాగం శరీరంపై ప్రభావాన్ని చూపి గర్భం రాకుండా చేస్తుంది. కాని ఇది చాలా ఖరీదు. ఇవి వాడటం వలన కలిగే నష్టాలు : తల త్రిప్పడం, వాంతులు రావడం, డోస్ ఎక్కువగా వాడటం వలన అనేక ఉదర సమస్యలకు దారి తీస్తాయి.

**గమనిక :** ఈ పద్ధతులన్నిటిని శ్రీసభ సమర్థించదు.

### 5. ఐయుడి (ఇంట్రా యుట్రీన్ డివైస్) (టి)

ఇది (టి) ఆకారంలో ఉండే ఒక కాఫర్ రాడ్. సహజంగా కాఫర్ వేడిమిని పెంచుతుంది. కాబట్టి కణాలను చంపేస్తుంది. తద్వారా గర్భం రావడమనేది

జరగదు. యుఐడి ని లైంగిక చర్య జరిగిన తర్వాత 6 గంటల వరకు దీనిని ఉంచాలి.

**6. ఉంగరం**

ఉంగరమును సహజంగా నువ్వరింగ్ అంటారు. కారణమేమనగా నువ్వరింగ్ మందుల సంస్థలో తయారు చేయబడుతుంది. ఈ ఉంగరము చాలా చిన్నగా దశదిశలను మార్చడానికి వీలుగా వంగుతూ ఉంటుంది. ఈ ఉంగరమును ప్రోజస్టరాన్ అనే హార్మోనుని ఎక్కువగా విడుదల చేయడానికి ఉపకరిస్తుంది. దీనిని మూడు వారములు ఉంచవలయును. ఈ ఉంగరం ఉండటం ద్వారా లైంగిక కలయికకు ఎటువంటి ఇబ్బందులు ఉండవు మరియు ఈ ఉంగరము వలన ఋతుస్రావం కూడా ఆగిపోతుంది. ఈ ఉంగరము ఉల్వను లావుగా, గట్టిగా చేస్తుంది. తద్వారా వీర్యకణాలు అండశయమును కలువకుండా ఆపేస్తుంది.

**ఉంగరము వలన కలిగే నష్టాలు**

వాంతులు రావడం తలత్రిప్పడం జరుగుతుంది. ఋతుస్త్రావం అదుపు తప్పడం జరుగుతుంది. దురదలు రావడం, లైంగిక కోరికలు తగ్గిపోవడం, రక్తప్రసరణలో మార్పులు, రక్తాన్ని సరిగ్గా కిడ్నీలకు, లంగ్స్‌కు మరియు హృదయానికి సరిగా చేరవేయడం జరగదు. గుండెపోటు, రక్తహీనతలాంటి ఇబ్బందులు తలెత్తుతాయి.

శ్రీసభ ఏమంటుంది : ఈ రింగ్ కూడా క్రైస్తవ విలువలకు, విశ్వాసానికి వ్యతిరేకం కాబట్టి వాడొద్దని గంటాపదంగా బోధిస్తుంది.

గమనిక : ఈ యోనిరింగ్ 99% గర్భనిరోధిగా పని చేస్తుంది. కాని అనేక ఆరోగ్య సమస్యలకు దారి తీస్తుంది.

**7. గర్భనిరోధక సూదిమందు**

డి.యం.పి.ఎ లేదా ఎన్.ఈ.ఐ.ఈ.ఎన్ అనే ద్రవపదార్థ సూదిమందులను గర్భనిరోధకములను వాడుతారు. ఈ సూదిమందు ప్రిజిస్టేన్ అనే హార్మోనుని విడుదల చేసి గర్భంరాకుండ ఆపివేస్తుంది. ఇది ఎక్కువగా అండాశయముపై పనిచేస్తుంది. దీనిని కేవలం మహిళలకు మాత్రమే వేస్తారు. కారణమేమనగా ఈ

సూదిమందు అండాశయముపై మరియు ఋతుస్రావం రాకుండా ఆపివేస్తుంది. కాని ఈ సూదిమందుల ద్వారా సుఖవ్యాధులను ఆపివేయలేము. ఈ మందును ఒకసారి వేయించుకుంటే ఒక నెలవరకు గర్భం రాకుండా ఆపివేస్తుంది. ఇది 98% గర్భ నిరోధిగా పనిచేస్తుంది.

**సూదిమందులను వాడటం వలన కలిగే నష్టాలు**

- ఋతుస్రవంలో భారీ మార్పులు తలెత్తడం
- ........................ రోగాల నుండి కాపాడుకోలేం.
- ఫంగస్ వ్యాధులు, సుఖవ్యాధులు వస్తాయి.
- హార్మోనులలో హెచ్చుతగ్గులు తలెత్తుతాయి.

గమనిక : ఇది సృష్టికర్తకు, కారణసృష్టికి వ్యతిరేకం శ్రీసభ దీనిని వ్యతిరేకిస్తుంది. నిరోధిస్తుంది, నిరాకరిస్తుంది. ఇటువంటివి చెయ్యోద్దని అధికారికంగా భోదిస్తుంది.

**8. వీర్యకణాలను చంపేసే రసాయనం (స్పెర్మిసైడ్)**

స్పెర్మిసైడ్‌ను వీర్యకణాలను చంపేదిగా వాడుతున్నారు. ఈ గర్భనిరోధకముగా వాడే వాటిలో ఇదొకటి. విడుదల చేయబడిన వీర్యాకణాలను మరణింపజేసే రసాయనము. ఈ మందును అనేక విధాలుగా వాడుకోవచ్చు. టోపి వాడేటప్పుడు ఈ రసాయానాన్ని దానిపై పూసి పెట్టుకుంటారు. కాని ఈ స్పెర్మిసైడ్ వాడే వారు యోనిలో ఎటువంటి గాయాలు లేకుండా చూసుకోవాలి. మరి ఇతర వ్యాధులను వ్యాప్తి జేసే పరిస్థితులు లేకుండా చూసుకోవాలి.

**గమనిక :** భార్య భర్తల కలయిక సంతానాన్ని పొందటానికి అదే దైవ ప్రణాళిక దానికి వ్యతిరేఖంగా ఉండే ప్రతి కార్యాన్ని శ్రీసభ నిరాకరిస్తుంది. అది అవినీతి కార్యంగా, పాపంగా భావిస్తుంది మరియు బోధిస్తుంది.

**సంక్షిప్తము :** ఇక్కడ మనము కృత్రిమ మరియు సహజ పద్ధతులను క్షుణ్ణంగా తెలుసుకున్నాము. అయితే ఇక్కడ నేను కావాలనే వాటి లాభాలకన్నా వాటి నష్టాల గురించి ఎక్కువగా తెలియజేయటం జరిగింది. కారణమేమంటే ఈ పద్ధతులు ముఖ్యంగా కృత్రిమ పద్ధతులు సృష్టికి సృష్టించినా భగవంతునికి వ్యతిరేఖ పద్ధతులు. సత్య నిబంధనలు అనుసరించి నడవాలంటే శ్రీసభ భోదానాల ప్రకారం బైబిలు వాక్యాన్ని అనుసరించి మన జీవితాలను మంచిగా మలచుకోవాలి.

**గమనిక :** భార్యభర్తల మధ్య మంచిగా అర్థం చేసుకోగలిగే ఆత్మన్యోన్యత ఉంటే సహజపరమైన కుటుంబ నియంత్రణ చాల మంచిది.

**3. శాస్త్రీయ (ఎ.ఎఫ్.పి) :** మరియు ప్రకృతి లేదా సహజ సిద్ధపరమైన కుటుంబ నియంత్రణలను పోల్చి అధ్యయనము చేయుదము.

ఈ అధ్యయనము ద్వారా ఏ పద్ధతి మంచిది అని తెలియజేస్తుంది. ఈ రెండు రకాల పద్ధతుల యొక్క లాభనష్టాలను తెలుసుకుని ఏ పద్ధతిని అనుసరించాలో నేర్చుకోవాలి.

**3.1 శాస్త్రీయ లేదా కృతిమపరమైన కుటుంబ నియంత్రణము :**

| లాభములు | నష్టములు |
|---|---|
| 1. శాశ్వత పద్ధతి | 1. కృత్రిమమైనది, ప్రకృతి విరుద్ధమైనది. |
| 2. తప్పనిసరిగా ఫలించునది | 2. శస్త్ర చికిత్స (ఆపరేషన్) అవసరం ఇది అభిలషింపదగినది కాదు. |
| 3. అశాశ్వత ప్రయోజనము | 3. 2 లేక 3 నెలలు మాత్రమే లాభించునది. |
| 4. జీవితాంత శాశ్వతమైన గొడ్డుతనము | 4. 37 మంచి 48 వయస్సు వరకు ఆనారోగ్యం పాలవుతారు. |
| 5. పరికరాలు గాని బార్జీలు గాని ఉండవు. | 5. కొవ్వు అధికముగా పెరుగుతుంది. |
| 6. క్రమ బద్ధమైన మనోనిగ్రహం లేదు | 6. వ్యక్తిత్వంలోనే మార్పు కలుగుతుంది. |
| 7. ఖర్చు ఏమి ఉండదు | 7. ఎడతెగని నీరసం |
| 8. థర్మామీటరు అక్కరలేదు | 8. పుట్టిన పిల్లలు చనిపోతే లేక ధీర్ఘకాల వ్యాధిబారిన పడితే మరల పిల్లల్ని పొందలేరు. |
| 9. పామరులకు కూడ అనుసరించుటకు సులభతరమైనది. | 9. మానసిక ఒత్తిడి పెరుగుతుంది. |
| 10. ఇప్పటికాలంలో ఇదొక ప్యాషనుగా మారింది. | 10. గొడ్డతనము మానసికమైన వేదన కలిగిస్తుంది. |

**అదనపు నష్టాలు**

11. భార్యభర్తల మధ్య అనుమానాలు పెరుగుతాయి. గొడవలు తలెత్తుతాయి సంసారంలో.
12. సందేహాల వలన జగడాలు తద్వారా విడాకులకూ హత్యలకు, ఆత్మహత్యలకు దారితీస్తాయి.
13. కీళ్ళవాపులు రక్తం గడ్డకట్టడం వంటివి సంభవిస్తాయి.
14. వంగినప్పుడు పొత్తికడుపులో నొప్పి, నడుము నొప్పి, తుంటి నొప్పులు వస్తాయి.
15. శరీరము లావెక్కి లావుగా తయారవుతారు.
16. పొత్తి కడుపులో కణతులు పెరిగే అవకాశం
17. హెర్నియా జబ్బులు తలెత్తుతాయి.
18. పెద్ద ఆపరేషన్ల ద్వారా స్త్రీలకు అనేక ఇబ్బందులు వస్తాయి.
19. దాంపత్య వాంఛలు నశిస్తాయి.
20. క్రమం తప్పిన ఋతుస్రావములు జరుగుతాయి.
21. అధిక రక్తస్త్రావం వలన గర్భసంచి తొలగించాల్సి వస్తుంది.
22. వాంతులు అవుతాయి.
23. ఏదో నేరం చేసినట్లు మనస్సు బాధగా ఉంటుంది.
24. సంప్రదాయానికి, మతాలకు,విశ్వాసానికి వ్యతిరేఖం
25. ఎలర్జీ వ్యాధులు అధికమవుతాయి.
26. అధిక మూత్రం వస్తుంది.
27. కిడ్నీలో రాళ్ళు ఏర్పడుతాయి.
28. మరణములు పెరుగుతాయి.

## 3.2 ప్రకృతి లేదా సహజ సిద్ధపరమైన కుటుంబ నియంత్ర పద్ధతులు :

| లాభములు | నష్టములు |
|---|---|
| 1. ఇది సహజమైనది, సులభమైనది. | 1. మంచిగా నేర్చుకోకపోతే అనర్థాలే. |
| 2. సహజంగా విజయవంతమైనది. | 2. నిగ్రహం చాల అవసరం |
| 3. దీనికి ఏ ఖర్చు ఉండదు. | 3. చార్టు వేసుకోని క్రమం తప్పకుండా అనుసరించాలి లేదంటే విఫలమవుతాం. |
| 4. దీని వలన శరీరక వ్యాధులు తలెత్తవు. | 4. ఋతు క్రమాన్ని జాగ్రత్తగా గమనించాలి. |
| 5. మరే ఇతర వ్యాధులు రావు. | 5. ఈ పద్ధతిని నేర్చుకోవడం కొంచెం కష్టమే, కాని సరిగా నేర్చుకుంటే మంచిగా పాటించవచ్చు. |

**అదనపు లాభాలు**

1. ఉన్న సంతానం మరణించినా, లేక మరొకరు కావాలనుకున్నా మళ్ళీ సంతానాన్ని పొందే అవకాశముంది.
2. శస్త్ర చికిత్సలు ఏమి అవసరం లేదు.
3. దంపతుల మధ్య పరస్పరాకర్షణ, ప్రేమ అవగాహనాలు పెరుగుతాయి.
4. మనస్సునూ, శరీరాన్ని అదుపులో ఉంచుకొనే శక్తి కలుగుతుంది.
5. ఆరోగ్యం, మనశ్శాంతి అభివృద్ధి చెందుతాయి.
6. దాంపత్య భందం భావనలు నశింపవు.
7. సంభోగం లేదా సంయోగం వాంఛ అధికమౌతుంది.
8. శరీర మార్పులేవి ఉండవు.
9. శరీరము లావెక్కదు, రక్తంలో మార్పులుండవు.
10. గర్భనిరోధములు వాడటం వలన వచ్చే వ్యాధులు రావు.

**అందుచేత అన్ని పద్ధతులు కూడా సమానంగా అనుసరించాలి కదా?**
జవాబు : 1. నిస్సందేహముగా అన్ని కుటుంబ నియంత్రణ పద్ధతుల లక్ష్యమూ ఒక్కటే. ముఖ్యముగా గర్భమును నిరోధించడము దానికి నేను అంగీకరిస్తాను. కానీ అనుసరింపబడే పద్ధతులలో తేడా ఉంది. కృత్రిమ పద్ధతులు నీతికి విరుద్ధముగా ఉన్నాయి. అందుచేత అవి అనుమతించుట మంచిది కాదని శ్రీసభ ఉద్దేశము. వాటివలన వచ్చే ఫలితము వాటిని సమర్థించేటట్టు లేదు.

2. దంపతుల కలయిక అనేది ప్రేమకు, జీవానానికి, స్నేహనికి, దాంపత్యానికి మరొక జీవిని భూమిపైకి తీసుకొని రావాడానికి చిహ్నం. ఇవిలేని కలయికలన్ని నిదింపబడేవే. దాని ఫలితము పాడై పోయేటట్టు చేసేది. ఏదైనా అవినీతి కార్యమవుతుంది.

వేదాంత శాస్త్రం ప్రకారం మరియు శ్రీసభ బోధన అధికారం ప్రకారం యన్.ఎఫ్.పి పద్ధతిని మాత్రమే అనుసరించమని శ్రీసభ పిత్రాదులు ప్రబోధించారు.

## 4.2 ద్వితీయ వాటికన్ మహసభ అధికార పత్రాలు

వివాహమూ కుటుంబ జీవనమూ పవిత్రమైనవి, ఎందుకంటే వాటిని పరమ పావనుడైన భగవానుడే స్థాపించాడు. తాను సృష్టించిన స్త్రీ పురుషుల మధ్య అత్యంత సన్నిహితమైన ప్రగాఢమైన అనురాగ బంధాన్ని వైవాహిక సంబంధాన్ని సృష్టికర్త భగవానుడే ఏర్పరచాడు. కాని ఈ ఆధునిక ప్రపంచంలో ఒక ప్రక్క వివాహ కుటుంబ వ్యవస్థల వికాసానికి దోహదం చేసే శుభ పరిణామాలు సంభవిస్తుంటే మరొప్రక్క మానవ మనుగడకు మూలకం వంటి ఈ వ్యవస్థలను చిన్నాభిన్నం చేస్తోన్న వికృత చర్యలు, దుష్ట సంప్రదాయాలు కూడా యదేచ్ఛగా కొనసాగుతూనే ఉన్నాయి. ఉదా: బహుభార్యత్వం విచ్చల విడిగా సాగే విడాకుల పర్వం, ప్రేమ పేరుతో కొనసాగే స్వేచ్ఛా శృంగారం – మొదలగునవి పవిత్రమైన వివాహ వ్యవస్థకు గొడ్డలి పెట్టు లాంటివి. వీటికి తోడు దాంపత్య జీవితంలో చొరబడే స్వార్ధపరత్వం, ఆనందవాదం, చట్టవిరుద్ధమైన కుటుంబ నియంత్రణ విధానాలు గర్భనిరోధక పద్ధతులు – దాంపత్య బంధానికి గల గౌరవాన్ని మంటగలుపుతున్నాయి.

గురువులుగా మనం వివాహ వ్యవస్థపై అవగాహణ కలిగి మన ప్రసంగాల్లో బోధిస్తూ, క్రైస్తవులను ధృడపరచాలి. దంపతుల మనోభావలను సానుభూతితో అర్థం చేసుకోవాలి. సంక్షోభాల్లో చిక్కుకున్న కుటుంబాలను చక్కదిద్దుడంలో గురువులు చిత్తశుద్ధిని ప్రదర్శించాలి, ప్రేమతో వారిని చేరదీయాలి సేవాభావంతో వారిని ఓదార్చి నేర్పుతో వారిని సన్మార్గాంలోకి మళ్లించాలి.

సంతాన నియంత్రణ విషయంలో క్రైస్తవ దంపతులు – శ్రీసభ ఆమోదించిన విధానాలనే పాటించాలి, దైవా చట్టానికి భాష్యం చెప్పే అధికారం శ్రీసభకు మాత్రమే ఉంది గనుక, శ్రీసభ ప్రబోధాలకు విశ్వాసులంతా విధేయులుగా జీవించాలి; శ్రీసభ ఆదేశాలకు భిన్న మార్గాలలో సంతాన నిరోధానికిగానీ కుటుంబ నియంత్రణకు గానీ ప్రయత్నించరాదు. దీనిని అర్థం చేసుకోవాలంటే ముందుగా మనం తెలుసుకోవాలసింది, మానవుడికి అంతిమ గమ్యం – పరలోకం. కనుక పారాలౌకిక దృష్టితో చూస్తేనే తప్ప మానవ జీవితానికి సంతానం ద్వారా మానవ జీవితం నిరంతరాయంగా కొనసాగించడానికి దీని వెనుకగల పరమార్థం బోదపడదు.

## 4.3 క్రైస్తవ – విశ్వాసము

లైంగిక వ్యవస్థలో క్రొత్త నైతిక విభేదాలు ఎదురవుతున్నాయి. ఇవి మానవ విశ్వాసాలను కూడ మభ్యపెట్టే విధాంగా ఉన్నాయి. కాబట్టి భార్యభర్తల మధ్య అనేక భేదాలు తలెత్తుతున్నాయి. ఈ క్రైస్తవ విశ్వాసంలో లైంగిక విధానాలను క్లుప్తంగా తెలియపరిచాయి.

నెం. 2229 : పెళ్లి కాక ముందు లైంగికకార్యాలు చట్టనేరం

నెం. 2211 : వివాహంలో జరుపుకునే లైంగిక కార్యాలు

చట్టపరమైనవి వాటిని ఆనందంగా జరుపుకోవచ్చు. కాని మితంగా చేసుకోవడం – ఒకరినొకరు అర్థం చేసుకుంటూ జీవించాలి 2212.

నెం. 2201/49 : హస్త ప్రయోగం సహజంగా, నైతికంగా దైవ ప్రణాళిక విరుద్ధం.

నెం. 2217 : కుటుంబ నియంత్రణ ఏ విధంగా ఉండాలో తెలియజేస్తుంది.

గమనిక : వివాహేతర సంబంధాలు పెట్టుకోకూడదు.

కృత్రిమ కుటుంబ కట్టుబాటు పద్ధతులను చాల మంది వివాహేతర సంబంధాలు పెట్టుకొనేవారు వాడుతున్నారు.

## 4.4 మానవ జీవిత విలువ – లైంగిక విధానము

మానవ జీవితం చాలా పవిత్రమైనది. కారణమేమనగా పవిత్రమైన ప్రభువు ప్రసాదించిన జీవితం గనుక. ఆది 1:27 మనం చూస్తాం ; మానవ జీవితం దైవాశీస్సులతో తన శ్వాసనే మనకు నాశిక రంధ్రాలలో పోయడం చూశాము. ఇంత పవిత్రమైన మానవ జీవిత విలువ లేనిపోని లైంగింక కార్యాల ద్వారా దానిని నాశనం చేయకూడదు. ఈ పవిత్రమైన లైంగిక కలయికను రకరకాల గర్భరహిత పరికరాలకు వాడి నాశనం చెయ్యొద్దు.

### 1. ఆరవ పౌలు పాపుగారు (గిఫ్ట్ ఆఫ్ లైఫ్) 1968

జీవన బహుమానం అనే ఈ అధికార పత్రం మానవ జీవన విధి విధానలు గురించి తెలియజేస్తుంది. భార్యభర్తలు కలయిక ఒక నూతన సృష్టిని, పవిత్రమైన జీవిని నెలపై తీసుకురావడానికై జరుపుకోవాలి. ఈ సందర్భంగా మాట్లాడుతూ లైంగిక కలయికలో సంతానాన్ని నిర్భందించే ఏ పరికరాలను వాడకూడదని సృష్టంగా తెలియజేశారు. (సి.ఎఫ్ 1841). మరియు తల్లిదండ్రుల భాద్యతలను తెలియజేయవలయును తద్వారా వారు పిల్లల భవిష్యత్తును న్యాయబద్ధంగా నిర్ణయించగలరు (వ్యాట్ 2 2214).

### 2. తొమ్మిదవ ఇన్నోసెంట్ పాపుగారు (1679)

1. వివాహంలో కూడా మోహపూరితంగా ప్రవర్తించకూడదు.
2. వ్యభిచారాన్ని చట్టం వ్యతిరేఖిస్తుంది అని కాదుగాని అసలు వ్యభిచారం అనే విషయమే మానవ సహజ లైంగిక వ్యవస్థకు ఆటంకమైనది.
3. భర్త దగ్గర అనుమతి తీసుకొని, భార్య ఇతరులతో లైంగిక సంబంధం పెట్టుకోవడం కూడా విరుద్ధమే.
4. హస్త ప్రయోగం సహజ చట్ట వ్యతిరేకం కాదు కాబట్టి చేసుకోవచ్చు అనుకునే వాళ్ళకి దైవ చట్ట వ్యతిరేఖమని తెలుసుకోవాలి.

### 3. పునీత రెండోవ జాన్‌పౌల్ పాపుగారు

ఈ రెండవ జాన్‌పౌల్ పాపుగారు గాస్పల్ ఆఫ్ లైఫ్ అనే అధికార పత్రంలో మానవ జీవిత విలువలను గురించి స్పష్టంగా తెలియజేశారు. మానవ జీవితం చాల విలువైనది. గర్భ నిరోధముల ద్వారా పిల్లలను ఆపటం ఏమాత్రం సమంజసం కాదని ఈ పాపుగారు తెలియజేశారు.

### 4. పన్నెండవ భక్తినాధ పాపుగారు 1958

గర్భనిరోధకములైన కండోమ్‌లు, శస్త్రచికిత్సలను జరిపి దైవ కార్యానికి అడ్డురావద్దని ప్రబోధించారు. గర్భనిరోధకము వాడటం వలన సామాన్య వ్యక్తిగత ఫలదీకరణ శక్తిని మానవుడు కోల్పోతాడని తెలియజేశారు.

### 5. బైబులు బోధనలు – గర్భనిరోధము

పవిత్ర గ్రంథములో అనేకమార్లు మానవ జీవిత విలువల గురించి చెబుతూనే ఉంది. ఈనాటి శ్రీసభ పెద్దల ద్వారా, మేత్రాణుల ద్వారా, గురువుల ద్వారా మరియు మఠ కన్యల ద్వారా బైబిలులో దాగియున్న మానవత విలువలను గురించి బోధిస్తూనే ఉన్నారు. పవిత్రగ్రంథము మరియు ఇతర మతాల పవిత్ర బోధానాలు కూడ గర్భనిరోధమును నిరాకరిస్తున్నాయి. గర్భనిరోధము పవిత్ర గ్రంథములో అతిపెద్ద పాపముగా పరిగణించబడుతుంది. మానవ జీవిత విలువలను గురించి బైబిలు గ్రంథము ఏమని బోధిస్తుందో క్లుప్తంగా తెలుసుకుందాము.

**ఆదికాండము 1:27-28ఎ** దేవుడు మానవ జాతిని సృజించెను. తన పోలికలో మానవుని చేసెను. స్త్రీ పురుషులనుగా మానవుని సృష్టించెను. దేవుడు వారిని దీవించి" సంతానోత్పత్తి చేయుడు" అని చెప్పెను.

కాని నేటి మానవుడు సృష్టి కర్తకే వ్యతిరేకంగా మారాడు కారణమేమనగా గర్భనిరోధములు వాడి "సంతానోత్పత్తిని" కించపరచడమే.

**సి.ఎఫ్ ఆదికాండము 2:18-25** స్త్రీ పురుషులిద్దరు ఒకరినొకరు సృష్టింపబడ్డారు. సగభాగమైన ఆమెనుభర్త ప్రేమతో స్వీకరించి తన ప్రేమను పంచుతూ ఇద్దరు

ఐక్యమత్యంగా జీవించాలి. తద్వారా సంతానాన్ని అభివృద్ధి చెయ్యాలని తెలియజేస్తుంది.

**తోబితు 8:7-9ఎ** తోబితు ఈ విధముగా ప్రార్థించెను. నేను కామతృప్తి కొరకు కాక దైవాజ్ఞకు లొంగి ఈ సారాను స్వీకరించితిని. నీవు మమ్ము కరుణతో జూచి, ముసలిప్రాయము వరకు మేమిరువురము తోడునీడగా జీవించునట్లు దయచేయుము. ప్రార్థన ముగిసిన తర్వాత వధూవరులు ఇరువురు ఆమెన్ అని జవాబు చెప్పిరి. ఆ రేయి యిరువురు కలసి శయనించిరి.

ఇక్కడ భార్యభర్తల కలయిక కామతృప్తి కొరకు గాదు అని తెలియజేస్తుంది. దైవాజ్ఞలకు ఈ లొంగియుండుమని ప్రబోధిస్తుంది.

**ఆదికాండము 38:8-10** ఈ గ్రంథములో ఓనాను, అన్న పిల్లలు లేక చనిపోతాడు. ఒక సహోదరుడు పిల్లలు లేక మరణిస్తే ఆ సహోదరుని భార్య ఉన్న సహోదరులలో ఎవరితోనైనా వదినకు ఓనాను సంతానాన్ని కలుగజేయాలి. కాని లైంగికంగా కలసిన ప్రతిసారి రేతస్సును (వీర్యకణాలను) భూమిపై విడిచెడివాడు. తద్వారా దేవుని శాపానికి గురై చనిపోయినాడు. మరి మన జీవితాలలో వీర్యాన్ని వ్యర్థపరచి ఓనాను వలె పాపం కట్టుకోకూడదు. వీర్యకణాల నుంచి జీవం పుడుతుంది కావున ఇష్టమొచ్చినట్లు హస్తప్రయోగం చేయకూడదు.

**1 కొరింతీ 7:3** భర్తభార్యకును, అలాగునే భార్య భర్తకును వారివారి వివాహ ధర్మములను నెరవేర్పవలయును.

ఇక్కడ ఒకరికొకరు మరొరు జీవిస్తూ, సంతానాన్ని పొంది వారిని ధర్మ పద్ధతులలో పెంచమని, అలైంగిక చర్యలు చెయ్యవద్దని పునీత పౌలుగారు తెలియజేస్తున్నారు.

**1 తిమోతి 2:9-15** ఇక్కడ పునీత పౌలుగారు స్త్రీలు ఏ విధంగా మెలగవలయునో తెలియజేస్తూ, అణుకువతో విశ్వాసము, ప్రేమ, పవిత్రతయను వాని యందు సుస్థిర బుద్ధితో ఉన్నచో స్త్రీలు బిడ్డలను కనెడి ధర్మము వలన రక్షింపబడుదురు

అని తెలియజేస్తున్నారు. కావున ప్రియ బిడ్డలారా మీరు తల్లులుగా వర్ధిల్లడం దైవాజ్ఞ, దానిని గర్భనిరోధకములు వాడి నాశనం చెయ్యొద్దని తెలియజేస్తున్నారు.

**1 కొరింతీ 11:12** ఏలయన స్త్రీ పురుషుని నుండి రూపొందింపబడినట్లే ఇప్పుడు పురుషుడు స్త్రీ నుండి జన్మించుచున్నాడు. ఇవి అన్నియు దేవుని నుండి వచ్చినవే. కావున ప్రియ దైవ సంఘమా స్త్రీ పురుషులుగా మీరు దైవాజ్ఞలను పాటించమని ప్రాథేయపడుతున్నాను.

**ముగింపు**

క్రీస్తునాధునియందు ప్రియ క్రైస్తవ సంఘమా! మనం క్రీస్తు బాటలో పయనిద్దాం ఇతరులను నరకం నుండి రక్షిద్దాం. గర్భనిరోధములు వాడటం వలన అనేక రోగాలు తెచ్చుకోవడం మంచిదా? సహజ కుటుంబ నియంత్రణను అనుసరిస్తూ దేవునికి మరింత దగ్గరవ్వడం మంచిదా? మనసత్య శ్రీసభ నిత్యం క్రీస్తు వాక్కుపై ఆధారపడి మానవ లైంగిక కలయిక ఏ విధంగా ఉండాలో బోధిస్తుంది. వీటినన్నింటిని తెలుసుకొని పెడచెవిన పెట్టక వాటిననుసరించమని మంచిని మాత్రమే గ్రహించమని తెలియజేస్తున్నాను. ప్రియ ప్రజలారా! మీకు తెలియకపోతే విచారణ గురువుల యొద్దకు వెళ్ళి తెలుసుకొని సన్మార్గాంలో నడవండి. దుష్టశక్తులు ఈనాడు గర్భనిరోధకములుగా పనిచేస్తున్నాయి. అయితే ఈ దుష్టశక్తులను జయించాలంటే పవిత్రగ్రంథాన్ని శ్రీసభ అధికారపత్రాలను అనుసరిస్తూ క్రీస్తులో విశ్వాసంతో నిలబడగలగాలి.


మీరందరూ మంచిని మాత్రమే పాటిస్తూ చెడును తక్షణమే విడిచిపెడతారని ఆకాంక్షిస్తూ క్రీస్తు ప్రేమలో మీ గురు విద్యార్థి బ్రదర్ కె. ఏసుబాబు.

❊ ❊ ❊ ❊

# 3. సంతాన నిరోధక శస్త్ర చికిత్స

– బ్రదర్ కట్టు ప్రభాకర్

**ఉపోద్ఘాతము**



ఈ ఆధునిక కాలంలో మనం ఎదుర్కొంటోన్న ప్రధాన సమస్యలు రెండు 1. జనాభా పెరుగుదల సమస్య 2. పేదరికం. జనాభా సంఖ్య ఎక్కువ ఉన్నందువల్లే, పేదరికం ఉంటోంది. అలాగే పేదరికం కారణంగానే జనాభా సంఖ్య కూడా ఎక్కువగా ఉంటోందని చెప్పవచ్చు. ఎందుకంటే కుటుంబంలో భార్యాభర్తలిరువురికి లైంగిక పరిజ్ఞానం సరిగా లేనందువల్లనే, ఎక్కువ మంది పిల్లల్ని కనటం, దానివల్ల పేదరికంతో సతమతమవటాన్ని మనం ప్రత్యక్షంగా చూస్తున్నాం.

ఈ జనాభా సంఖ్యను అరికట్టేందుకు ప్రభుత్వాలు ప్రతి దేశంలో ఎన్నో ఆధునిక పద్ధతులను ప్రచారం చేస్తూ ప్రోత్సహిస్తోంది. ఆపరేషన్లు, మాత్రలు, కృత్రిమ గర్భనిరోధక పద్ధతులు ఇలా ఎన్నో ప్రవేశపెడుతున్నాయి. ఇందులో సంతాన నిరోధక శస్త్ర చికిత్స కూడా ఒక పద్ధతి, అయితే సంతాన నిరోధక శస్త్ర చికిత్స అంటే ఏమిటి, అది ఎలా చేస్తారు. దాని గురించి చివరికి కతోలిక శ్రీసభ ఏమి చెబుతుందో ఇందులో వివరించబడుతుంది.

**సంతాన నిరోధక శస్త్ర చికిత్స అంటే ఏమిటి?**

సంతాన నిరోధక శస్త్ర చికిత్స అనేది వ్యక్తి లేదా జంతువులలో సంతానం పొందకుండా చేసేది ఇది ఆడవారికి మరియు పురుషులకు కూడా ఈ యొక్క శస్త్ర చికిత్సను చేయవచ్చును. ఈ చికిత్స శాశ్వతంగా పిల్లలను పుట్టకుండా

చేస్తుంది. ఒకవేళ మరల పిల్లలు కావాలి అని అనుకుంటే పూర్వపు స్థితికి తీసుకురావాడం కష్టం అవుతుంది. ఇది చాలా సార్లు విఫలం అయ్యే అవకాశం ఉంది. కాని ఈ చికిత్స చాలా సురక్షితమైనది, అత్యంత ప్రభావవంతమైనది, శాశ్వతమైనది మరియు అనుకూలమైన గర్భనిరోధకం. మనం ఈ సంతాన నిరోధక శస్త్ర చికిత్సను ఇతర గర్భనిరోధక పద్ధతులు అనగా, మాత్రలు, కృత్రిమ గర్భనిరోధక పద్ధతులలో పోల్చుకుంటే చాలా సురక్షితము. ఆడవారికి చేసే శస్త్ర చికిత్సను అండవాహికాచ్ఛేదనం అని పురుషులకు చేసే దానిని వంధ్యాకరణ చికిత్స అని అంటారు. వీటిని ఇప్పుడు వివరంగా చూద్దాం.

## అండవాహికాచ్ఛేదనం

అండవాహికాచ్ఛేదనం అనేది స్త్రీలకు చేసే శస్త్ర చికిత్స దీనిలో మహిళల యొక్క అండనాళాలను (ఫలోపియన్ ట్యూబ్స్‌ను) కత్తరించడం, నిరోధించడం, మొత్తానికి మూసివేయడం, కాల్చడం ద్వారా అండాశయంలోని అండాన్ని గర్భాశయంలోకి రాకుండా నిరోధిస్తుంది. దీని ద్వారా పిల్లల్ని పుట్టకుండా చేస్తుంది. ఇది శాశ్వత పద్ధతిగా పరిగణించబడుతుంది.

## అండవాహికాచ్ఛేదనం చేసే పద్ధతి

గర్భాశయ నివారణ ప్రధాన చికిత్సగా పరిగణించబడుతుంది. ఈ యొక్క చికిత్స చేసేటప్పుడు సాధారణంగా రోగి స్థానిక లేదా ఎన్నుపాము దగ్గర మత్తుమందు ఇస్తారు. ఒక వేళ మహిళలకు మూత్రాశయం క్యాన్సర్ ఉంటే ఈ శస్త్ర చికిత్స చేయకూడదని సూచిస్తారు. అయితే మత్తుమందు ఇచ్చిన తరువాత శస్త్ర వైద్యుడు రోగి నాభిక్రింద భాగంలో చిన్నగాటును తయారు చేస్తాడు. ఎందుకంటే రెండు స్త్రీ భీజ వాహకలు (లేదా) అండ నాళాలు అక్కడ మాత్రమే వీలుగా దొరుకుతాయి. అందుచేత వైద్యుడు నాభిక్రింద గాటు చేసి గొట్టాలను బయటకు తీసి వాటిని కట్టడం, లేదా కత్తిరించడం ఇలా అనేక రకాల పద్ధతులను వాడి గర్భాశయం అండాన్ని ప్రయాణించకుండా అడ్డుతారు. ఇది సాధారణంగా ఆసుపత్రి అపరేషన్ గదిలో మాత్రమే చేస్తారు.

**అండవాహికాచ్ఛేదనం చేసే పద్ధతిలో రకాలు**

**క్లిప్ పద్ధతి – (నాళాలను పరికరంతో వొత్తి వేయడం)**

క్లిప్ పద్ధతిలో వైద్యులు క్లిప్‌నులోనికి పంపించి ఫలోపియన్ ట్యూబ్స్‌ను గట్టిగా పట్టుకొనేలా చేస్తారు. అది కొన్నాళ్ళకు శాశ్వతంగా శరీరంలో కలిసిపోతుంది. ఇది అండాశయం నుండి గర్భాశయం వరకు అండాన్ని ప్రయాణించకుండా చేస్తుంది.

**రింగ్ పద్ధతి – అండాలు పయనించే నాళాలకు గుండ్రాటి ఉంగరం తొడగడం**

ఇది కూడా క్లిప్ పద్ధతివలె ఉంటుంది. ఇక్కడ రింగును పంపించి గొట్టాలను రింగ్ మధ్యలోనికి లాగి బాగా బిగుసుగా చేస్తారు. ఇలా అనేక రకాల పద్ధతులు అనగా పోమిరోమ్, అడిడానా, పింఢ్రిక్టోమి ఉన్నాయి. ఇందులో ముఖ్య ఉద్ధేశం అండాన్ని గర్భాశయానికి వెళ్ళకుండా చేయడమే.

**అండవాహికాచ్ఛేదనం, గురించి సాధారణంగా అడిగే ప్రశ్నలు**

**ఈ శస్త్ర చికిత్స చేసికొన్న స్త్రీలకు బాధగా ఉంటుందా?**

అవును అనే చెప్పాలి. అందుకే నొప్పిని నివారించడానికి మత్తు పదార్ధాన్ని ఇస్తారు. కొన్ని ప్రత్యేక సందర్భాలలో మినహ వారు మేలుకొని ఉంటారు. కొన్ని సందర్భాలలో స్త్రీ తన గర్భాశయం మరియు అండనాళాలు కదిలి వారికి అసౌక్యంగా ఉంటుంది. వారికి నాభిక్రింద కొస్తారు కాబట్టి అది తగ్గడానికి సమయం పడుతుంది. అది కూడా వారికి ఇబ్బందిగానే ఉంటుంది.

**శస్త్ర చికిత్సకు ఎంత సమయం పడుతుంది?**

దాదాపుగా ఆపరేషనుకు 30 నిమిషాలుపడుతుంది. ఇక్కడ సాధారణంగా సర్జన్ స్త్రీ కడుపుదగ్గర ఒకటి లేదా అంతకంటే ఎక్కువ చిన్న కోతలు చేస్తారు. ఈ శస్త్ర చికిత్స సమయంలో మేల్కొని ఉండవచ్చు. కాని ఏ బాధకు సంబంధించిన అనుభూతి ఉండదు. ఎందుకంటే వారికి ఆపరేషన్ చేయనున్న భాగానికి మత్తుమందుని ఇస్తారు కాబట్టి.

**(టుచెక్ట్మి) అండవాహికాచ్ఛేదం చేసిన తర్వాత పిరియడ్స్ జరుగుతాయా?**

ఫలోపియన్ ట్యూబ్స్ ముడిపడిన తరువాత, లేదా కత్తిరించిన తరువాత కూడా ఒక స్త్రీ యొక్క అండాశయాలు ప్రతి నెల ఒక అండాన్ని విడుదల చేస్తాయి. కాబట్టి ఋతుస్రావం మామూలుగానే జరుగుతుంది. ఎప్పుడు అయితే అండం విడుదల జరగడం ఆగిపోతుందో అప్పుడే ఋతుస్రావం ప్రక్రియ కూడా ఆగిపోతుంది. దానినే రుతువిరతి అని అంటారు.

**ఈ శస్త్ర చికిత్స లైంగిక సంక్రమ వ్యాధుల నుండి కాపాడుతుంది?**

ఈ చికిత్స కేవలం గర్భనిరోధానికి మాత్రమే. ఇది ఏవిధంగాను కూడా ఇతర రోగాలనుండి (ఎస్.టి.డి) కాపాడలేదు. కాబట్టి హెచ్.ఐ.వి. నుండి లేదా ఇతర లైంగికంగా సంక్రమించే వ్యాధుల నుండి కాపాడుకోవాలి అని అనుకుంటే పురుష లేదా స్త్రీల కండోమ్లును వాడాలి.

**అండవాహికాచ్ఛేదం శస్త్ర చికిత్స వలన వచ్చే దుష్ప్రభావాలు ఏమిటి?**

- ఉదరం లోపల రక్తస్రావం అవడం
- కొన్ని సార్లు ఇన్ఫెక్షన్ రావడం
- ఉదరం లోపల ఇతర అవయవాలకు నష్టం
- మత్తు మందునుండి సైడ్ ఎఫక్ట్స్ రావాడం వంటివి జరుగుతాయి.

**అండవాహికాచ్ఛేదనం వల్ల ప్రయోజనాలు**

మహిళలకు ఎవరికి అయితే శాశ్వతంగా పిల్లలు వద్దు అని అనుకుంటారో అటువంటి వారికి ఇది చాలా సమర్ధవంతమైనది మరియు శాశ్వతమైన నియంత్రణ. ఇది దాదాపు మహిళలందరకు సురక్షితంగా మరియు చాలా తక్కువ వైఫల్యం రేటుగా ఉంది. ఇతర పద్ధతులు అనగా జనన నియంత్రణ మాత్రలు, కండోమ్స్, లేదా గర్భాశయ పరికరం (ఐ.యు.డి) వంటి పద్ధతులకి దారి తీయకుండానే అండవాహికాచ్ఛేదనం శస్త్ర చికిత్స ప్రభావవంతంగా పనిచేస్తుంది. ఇంకా ఇది హార్మోన్లను, ఋత్రుస్రావం లేదా లైంగిక కోరికలను యథావిధిగానే ఉంచుతుంది.

### అండవాహికాచ్ఛేదనం వల్ల నష్టాలు ఏమిటి?

ఈ పద్ధతి శాశ్వతం కాబట్టి స్త్రీలు భవిష్యత్తులో మళ్ళీ గర్భవతి అవ్వాలి అని అనుకుంటే ఇది వాళ్ళకు సరైన ఎంపికకాదు. కొన్నిసార్లు దీన్ని పునర్వినియోగ పరచుకోవచ్చు, కాని అన్ని సందార్భంలో ఇది పనిచేయదు. మహిళలు మరల గర్భం మీద ఆశపెట్టుకోకూడదు. ఎందుకంటే ఆపరేషన్ లేకుండా అండవాహకాచ్ఛేదనం పునర్వినియోగ ఏర్పరచబడదు. ఏదైన జరిగి భవిష్యత్తులో పిల్లలు కావాలి అని అనుకుంటే వారికి అండవాహికచ్ఛేదనం సరియైన పద్ధతికాదు. ఇతర పద్ధతుల కొరకై వైద్యులను సంప్రదించితే మంచిది. ఇటువంటి వారికి (ఐయుడి) టి కాపర్ కడ్డి మంచి ఎంపిక కావచ్చు. ఇది 10 సంవత్సరాలు వరకు వదిలి వేయవచ్చు మరియు తొలిగించి సంతానోత్పత్తి పొందవచ్చు.

### తిరోగమనము

ఫలోపియన్ ట్యూబులకు ముడివేయుపద్ధతులు శాశ్వతముగా చేయబడవు. ఇవి తాత్కాలిక జనన నియంత్రణగా పరిగణించబడును. అండవాహికాచ్ఛేదనం మరల తిరోగమనము చేసుకోవచ్చు. కాని ఇది అన్ని సార్లు ఫలితాన్ని ఇవ్వదు. ఒక గొట్టం ముడివేయుట ప్రక్రియ తర్వాత ఫలోపియన్ ట్యూబులను సరిచేయడానికి మైక్రోసర్జిరి చేస్తారు. దీనిని తిరోగమనము చేయడం చాలా ఖర్చుతో పని. సాధారణంగా రెండు ఫలోపియన్ ట్యూబులను మరల కత్తిరించి మధ్యలో ఒక చిన్న గొట్టాలను అమర్చి, ట్యూబులను దగ్గరికి లాగి కుట్టులు వేస్తారు. ఇలా తిరోగమనం చేస్తారు.

### వంధ్యాకరణ చికిత్స

వంధ్యాకరణ అనేది పురుషులకు చేసే ఒక శస్త్ర చికిత్స. దీని ద్వారా పురుషులు శాశ్వతంగా పిల్లలను కనడానికి వీలువుండదు. ఈ ప్రక్రియలో పురుషుల యొక్క శుక్లవాహకను కత్తిరించి రెండు వైపుల దారంతో కడతారు లేదా కత్తిరిస్తారు. క్లిప్ పెట్టడం లేదా రింగ్ పద్ధతి ఇలా అనేక పద్ధతులను ప్రయోగిస్తారు. చివరికి వీర్యాన్ని ప్రవేశించకుండా నిరోధించడం మరియు తద్వారా లైంగిక సంపర్కం ద్వారా స్త్రీని ఫలదీకరణం చేయకుండా నిరోధించడం జరుగుతుంది. సాధారణంగా దీనిని ఒక వైద్య క్లినిక్ ఆసుపత్రిలో జరుపుతారు.

శస్త్ర వైద్యుడు వంధ్యాకరణ చికిత్సను పూర్తి చేయడానికి అనేక పద్ధతులు ఉన్నాయి. రోగికి సౌకర్యాన్ని పెంచడానికి, ఆందోళనను తగ్గించడానికి మరియు నయం అయ్యే సమయాలను వేగవంతం చేసేందుకు అనస్థీషియా యొక్క “నో నీడిల్” పద్ధతిని, ఓపెన్ ఎండ్ పద్ధతులను ఉపయోగిస్తారు. శస్త్ర చికిత్స సరళంగా పూర్తి చేయడానికి ముప్పై నిమిషాలు కంటే తక్కువ సమయం పడుతుంది. రోగి చికిత్స తరువాత గంట తరువాత ఇంటికి పోవచ్చును. ఈ ప్రక్రియ అతి తక్కువ సమస్యలు ఉండడం, చాలా బాగా పని చేయడం వలన అనేక మంది వాసెక్టిమీకారులు ఒక వారంలోనే తమ సాధారణ లైంగిక ప్రవర్తనను ప్రారంభిస్తారు.

ఈ విధంగా శాశ్వత పద్ధతిగా పరిగణించబడింది. కాబట్టి ఇది తెలికగా తిరోగమనము చేయబడదు. ఒక్కరు లేదా అసలు పిల్లలు లేకపోతే ఈ శస్త్ర చికిత్స చేయరు. ఎందుకంటే తరువాత వాళ్ళకి పిల్లలు కావాలని భవిష్యత్తులో అనుకుంటే చాలా కష్టం అవుతుంది. ఇది గర్భం నివారించడానికి చాలా ప్రభావవంతమైనప్పటికిని ఇది ఇతర రోగలను నిరోధించలేదు. అనగా (ఎస్.టి.డి) ఇతర లైంగిక సంక్రమణ వ్యాధులను వ్యతిరేఖంగా రక్షణను అందించదు.

**వంధ్యాకరణ చికిత్స చేసే విధానం**

ఏవిధంగా అయితే స్త్రీలకు నాభిక్రింద కత్తిరిస్తారో అదేవిధంగా వంధ్యాకరణ చికిత్సలో మగవారికి అండకోశనికి మత్తుమందు ఇచ్చి శుక్రవాహకాలను బయటకు తీయడానికి చిన్న రంధ్రాలను చేస్తారు. తరువాత శుక్రవాహకాన్ని కత్తిరించడం, లేదా కాల్చడం అనే పద్ధతులతో చికిత్స చేస్తారు. తరువాత తిరిగి మూసివేస్తారు.

**వంధ్యాకరణ చికిత్సపై సాధారణ ప్రశ్నలు**

**వంధ్యాకరణ చికిత్స తరువాత స్కలనం జరుగుతుందా?**

అవును, వీర్యం సెమినల్ వెసికిల్స్ మరియు ప్రోస్టేట్ గ్రంధిలో తయారు చేయబడుతుంది. ఇది వంధ్యాకరణం ద్వారా ప్రభావితం కావు. కాబట్టి వీర్య స్కలనం యొక్క పరిమాణంలో ఎటువంటి మార్పు గమనించలేము.

### వంధ్యాకరణ చికిత్స తరువాత వీర్యం ఎక్కడకు వెళ్తుంది?

వృషణాలలో తయారు చేయబడిన వీర్యం అవి కత్తిరించిన తరువాత శుక్రవాహనం గుండా వెళ్ళలేవు. అందుచేత అవి శరీరంలో తిరిగి కలిసిపోతాయి.

### లైంగిక సామార్థ్యాలను కోల్పోతారా?

వంధ్యాకరణ చికిత్స తర్వాత కూడా పురుషుల ముందు ఏవిధంగా లైంగిక క్రియలో పాల్గొన్నారో అలాగే ఇప్పుడు జరుగుతుంది. మరియు వీర్యం యొక్క స్కలనం కూడా పూర్వం విధాంగానే ఉంటుంది.

### సంతాన నిరోధక శస్త్ర చికిత్స చరిత్ర

మొట్టమొదట సంతాన నిరోధక చికిత్స 1823 కుక్కమీద ప్రదర్శించినట్లు చరిత్రలో నమోదు అయ్యింది. ఆ తరువాత కొంతకాలం, లండన్‌లోని ఆర్. హరిసన్ మొట్టమొదటి మానవ సంతాన నిరోధిక శస్త్ర చికిత్స ప్రదర్శించారు. కొన్ని సందార్భలలో జాతిక్షీణతకు సంబంధించిన విషయంపై కూడా ఈ శస్త్ర చికిత్సలు జరిగాయి. 1902లో ఇండియానా సంస్కరణ వద్ద సర్జన్ హ్యారీ సి.షార్ప్ 42 మంది ఖైదీలను క్రిమిరహితం చేసినట్లు నివేదించాడు. ఆ వ్యక్తులలో నేర ప్రవర్తనను తగ్గించి, భవిష్యత్తులో నేరస్థులు పుట్టుకను నివారించడానికి ప్రయత్నం చేశాడు. ఇది 1954లో భారతదేశంలో ప్రారంభించారు.

### సుజనన (వంశవృద్ధి) సంతాన నిరోధక శస్త్ర చికిత్స

యూజనిక్ అనే ఆధునిక పదాన్ని ఫ్రాన్సిస్ గాల్టాన్ 1883లో కనుగొన్నాడు. అతడు 1907లో యూజనిక్ ఎడ్యుకేషన్ సోసైటిని స్థాపించాడు మరియు అంధత్వం, చెవుడు మరియు ఇతర శారీరక వైకల్యాలు, జన్యుపరమైన లోపాలు, జన్యుపరంగా ఒకతరం నుండి మరొక తరానికి బదిలీ చేయబడతాయి అని అతడు గట్టిగా నమ్మాడు. ఇటువంటి అవాంఛనీయ అనారోగ్యకరమైన వాటిని తొలగించడానికి ప్రతికూల యూజనిక్ సూచించారు. అంతేకాక యూజనిక్ ప్రచారం తన మిషన్ మరియు అతని అసోషియేషన్ సభ్యుల బాధ్యత అని అతడు భావించాడు. యుజెనిక్ స్టెరిలైజేషన్ యొక్క అత్యంత ముఖ్యమైన శకం 1907

మరియు 1963ల మధ్య జరిగింది. అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 64,000 మందికిపైగా యుజెనిక్ చట్టం క్రింద బలవంతంగా క్రిమిరహితం చేయబడినారు.

యుజెనిక్, మానవ జనాభా యొక్క జన్యుపరమైన లక్షణాన్ని మెరుగు పర్చడాన్ని ఉద్దేశించిన నమ్మకాలు మరియు అభ్యాసాల సమితి, రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొనే ముందు అమెరికా సంయుక్త రాష్ట్రాల యొక్క చరిత్ర మరియు సంస్కృతిలో ముఖ్యమైన పాత్ర పోషించింది. 19వ శతాబ్దం చివర్లో మరియు ఇరవైయవ శతాబ్దం ప్రారంభంలో ప్రపంచం అభివృద్ధి చెందుతున్న సమయంలో జనాభాలో ఆధిపత్య సమూహాలను కాపాడటం మరియు మెరుగు పర్చడానికి యూజనిక్‌ను మంచి పద్ధతిగా భావించారు. ఎందుకంటే తెలివి తక్కువగా ఉన్నవారిని, మందు త్రాగే వారిని తమలోపాలను తగ్గించి మంచి తరాన్ని సృష్టించాలి అనేది వారి కోరిక.

**భారతదేశంలో సంతాన నిరోధకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?**

భారత దేశంలో జనాభా అధికంగా పెరుగుతుందని గమనించిన ప్రభుత్వం 1975 మరియు 1977 మధ్య ఖచ్చితంగా కుటుంబ నియంత్రణ చేయించుకోవాలని నిబంధనను ప్రకటించింది. దీని ద్వారా జనాభాను తగ్గించాలని ప్రభుత్వం భావించింది. ఇలా కుటుంబ నియంత్రణకు అంగీకరించిన వారికి, భూమి, గృహము, డబ్బు లేదా రుణాలు ఇచ్చింది. ఈ కార్యక్రమం కారణంగా, వేల మంది పురుషులు వాసెక్టమీని స్వీకరించారు. ఇంకా ఎక్కువమంది మహిళలు ట్యూబెక్టమీని పొందారు. ఈ కార్యక్రమంలో పురుషులు కంటే స్త్రీలకే క్రిమిసంహారిని జరిగినట్లు నమోదు చేయబడింది. 2002-2003లో భారత దేశంలో 114, 426 వాసేక్టమీలు మరియు 4.6 మిలియన్ల ట్యూబెక్టిమీలు జరిగాయి.

**అశ్రద్ధ శస్త్ర చికిత్స కారణంగా భారతదేశంలో దాఖలైన కేసులు**

2012లో, బీహర్లోని ఒక పాఠశాలలో తాత్కాలిక శిభిరంలోని రెండు గంటల సమయంలో ఒకే వైద్యుడు 53 మంది స్త్రీలకు శస్త్ర చికిత్స చేసాడు. ఆ పాఠశాల బెంచీల పైనే వారికి వైద్యం చేశారు. భవనంలో విద్యుత్ లేకుండానే

ఆఫరేషన్ నిర్వహించారు. ఆ శిభిరం పై తదుపరి పరిశోధనలు ఈ భవనంలో నీటిని కలిగిలేవని మరియు సర్జన్ రోగులకు ఆఫరేషన్ చేసేటప్పుడు చేతి తోడుగులు కూడా ఉపయోగించలేదు అని వెళ్ళడి అయ్యింది. మహిళలకు గడువునకు సరిపడిన మందులు కూడా ఇవ్వలేదు. అపరిశుభ్ర పరిస్థితులలోన, దయనీయ పరిస్థితిలో వారికి ఆఫరేషనులు చేసినందుకుగాను వారిపై కేసులు నామోదు చేసారు.

జార్కండ్లో మరొక శిబిరంలో విద్యుత్, పడకలు, స్ట్రెచర్లు కూడా లేవు. వారికి నేలమీదనే వైద్యం నిర్వహించారు. వారు రాత్రి అంతా నొప్పితోనే నేలమీద పడుకొని బాధను అనుభవించారు. సాధారణంగా ఒక వైద్యుడు స్టెరిలైజేషన్ చేయాలి అంటే 30 నిమిషాలు కేటాయించాలి అటువంటిది రెండు గంటల్లో 53 స్త్రీలకు ఆపరేషన్ చేశాడు అంటే అది ఎంత ఘోరమో, ఎంత దయనీయ పరిస్థితో మనము ఆలోచించాలి.

**భారతదేశంలో మాస్ స్టెరిలైజేషను సుప్రీంకోర్టు నిషేధించింది.**

సుప్రీంకోర్టు భారతదేశంలో సామూహిక స్టెరిలైజేషన్ను నిషేధం ఆదేశించింది. డిసెంబరు 14వ తేదీన దేవికా బి శ్వాస్ వర్మ కేసును సుప్రీం కోర్టు విన్న తరువాత ఈ నిర్ణయానికి వచ్చింది. అనేకమంది ఆరోగ్య, మహిళల హక్కుల కార్యకర్తలు పదే పదే చేసిన డిమాండుకి సామూహిక స్టెరిలైజేషన్ ఈ శిభిరాలు ఆపడానికి కోర్టు, కేంద్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దేవికా బిశ్వాస్ దాఖాలు చేసిన 4 సంవత్సరాల కేసులో ఈ తీర్పు ముగిసింది. బీహార్లోని అర్రియా జిల్లాలోని 53 మంది మహిళలకు శస్త్ర చికిత్స చేయడం అతికిరాతకంగాను, దయనీయంగాను, ఎటువంటి సౌకర్యం కల్పించకుండా నిర్వహించడం వలన దానికి వ్యతిరేకంగా దాఖాల చేసారు. అదేవిధంగా చత్తీస్గడ్ నవంబర్ 2014లో 13 మంది మహిళలు మరణించారు. ఈ కారణాల వలన సుప్రీంకోర్టు సామూహిక స్టెరిలైజేషన్ నిషేధించింది.

**కతోలిక శ్రీసభ సంతాన నిరోధక శస్త్ర చికిత్స గురించి ఏమి చెబుతుంది?**

ఆదికాండము 1:28 దేవుడు వారిని దీవించి బిడ్డలను పెక్కుమందిని కని వృద్ధి చెందుడు. భూ మండలము నందంతట నివసించి, దానిని వశము చేసికొనుడు. పెళ్ళి అనేది భార్యభర్తల మధ్య అన్యోన్యమైన ప్రేమను

పంచుకోవడానికి, మరియు పిల్లలను కని వారిని వృద్ధి చేయడానికి, అంతేకాని శారీరకమైన, లైంగిక వాంచనలను తీర్చుకోవడానికి కాదు. అందుకు కతోలిక శ్రీసభ అసహజమైన ఈ కృత్రిమ పద్ధతులను సంతాన నిరోధక శస్త్ర చికిత్సను ఖండించి, ప్రకృతి సిద్ధమైన సహజ కుటుంబ నియంత్రణ పద్దతులను ప్రోత్సహిస్తోంది. భార్య భర్తలు సంభోగక్రియలు అన్యోన్యమైన ప్రేమను పెంపొందించుకోవడానికి మరియు సంతాన ఉత్పత్తికి అని తెలుసుకోవాలి. పైన చెప్పిన విధముగా దేవుడు పాత నిబంధనలో చాలాసార్లు బిడ్డలను పెక్కుమందిని కనడం, వారు ఇసుకరేణువుల వలే, ఆకాశంలోని నక్షత్రముల వలే వృద్ధి చెందును అనే వాక్యాలు చాలా సార్లు మనం చూస్తాము. కాబట్టి రెండవ వాటికన్ మహసభ దీని గూర్చి ఏమి చెబుతుందో మనం తెలుసుకుందాం.

**వాటికన్ - 2**

**జులై 25, 1968 లో రెండవ వాటికన్ మహాసభలో చర్చించిన పిల్లలు నియంత్రీకరణ అనే శ్రీసభ అధికార పత్రం ఆరవ పౌలు పాపుగారు రచించారు. ఇందులో 16-17 సంఖ్యలో గర్భ నిరోధకాల గూర్చి ఉంది.**

చాలా మంది శ్రీసభను ఎన్నో విధాలుగా ప్రశ్నించారు. ఎందుకు సంతాన నిరోధక శస్త్ర చికిత్సలు చేయించుకోకూడదు. దాని వలన మేము సంతానాన్ని అదుపులో ఉంచుకుంటాము. తద్వారా మాది చిన్న కుటుంబంగా, సంతోషంగా, శాంతియుతంగా, పిల్లలకు మంచి చదువును ఇవ్వగలం, వారిని బాగా చూచుకోగలం అని వాక్యానించారు. ఇవి వాడకపోవడం వల్ల మేము చాలా ఇబ్బందులు పడతాము అని అంటున్నారు.

ఈ ప్రశ్నలకు శ్రీసభ ఇస్తున్న జవాబు, దేవుడు సృష్టించిన సృష్టిలో, సృష్టికర్తకు అతి చేరువులో ఉన్నది కేవలం మానవుడు మాత్రమే. దేవుడు అతనిని తన రూపులో సృష్టించాడు. అతనికి తేలివి తేటలను ప్రసాదించాడు. అతడు ఆ తేలివి తేటలతో చాలా విషయాలను, పద్ధతులను కనుగొన్నాడు. ఎన్నో ఆధునిక పద్ధతులను కనుగొన్నాడు. అటువంటి వాటిలో సంతాన నిరోధక శస్త్ర చికిత్సకూడా ఒక్కటి. ఇవన్నీ మంచివే, మానవుడు అభివృద్ధి చెందడం దేవునికి సంతోషమే. కాని దీని అర్థము దేవుని ఆలోచనలకు, వ్యతిరేఖంగా వెళ్ళమని కాదు. ఏమిటి దేవుని ఉద్దేశం? పిల్లా పాపలలో దేవుని మహిమను చాటడం మరి మనం ఇటువంటి పద్ధతులను ఉపయోగించి దేవునికి వ్యతిరేఖంగా వెళ్తున్నాము.

అందుకు శ్రీసభ దేవునికి వ్యతిరేఖంగా వెళ్ళకుండా సహజ సిద్ధమైన కుటుంబ నియంత్ర పద్ధతులను ప్రోత్సహిస్తుంది. వీటిలో ప్రధానంగా స్త్రీల ఋతుచక్రం లక్షణాలను పరిశీలిస్తూ గర్భాన్ని నిరోధించమంటున్నారు. బాధ్యతగల ప్రతి పురుషుడు ఈ సమస్యపై చర్చించి సిద్ధాంతాలను మరింత లోతుగా ఆలోచించి ఈ కృత్రిమ పద్ధతులకు దూరంగాఉంటారు. కొన్ని సార్లు మానవ బలహీనత వలన మరీముఖ్యంగా ప్రస్తుత యువత ఈ ప్రాపంచిక శోధనలో పడి శ్రీసభ ఇచ్చిన ఆజ్ఞలను, ఆచారాలను, పద్ధతులను అదుపు తప్పే ప్రమాదం ఉంది. మరియు ఇటువంటి శస్త్ర చికిత్సలను చేయించుకోవడం వల్ల కేవలం లైంగిక వాంఛలపైనే ధ్యాస పెడతారు. వాళ్ళమధ్య అన్యోన్య ప్రేమ ఉండదు. దీని వలన స్త్రీలను గౌరవించక పోవడం వాళ్ళను కేవలం లైంగిక వస్తువులా చూడడం జరుగుతుంది అని తెలియజేస్తుంది.

**మార్చి 13, 1975లో విశ్వాస సిద్దాంతాలను కాపాడే పవిత్ర సభ, కతోలిక వైద్యశాలల్లో గర్భనిరోధకాల గూర్చిన శ్రీసభ అధికార పత్రంలో సంఖ్య 1-3లో చెప్పబడుతుంది.**

పన్నెండవ భక్తినాధ పాపగారు ఈ విధంగా అంటున్నారు. స్టెరిలైజేషన్ ద్వారా ఒక శక్తిని పిల్లలను పుట్టకుండ చేస్తుంది. ఇది దేవునికి, సృష్టికి విరుద్ధం ఇది పూర్తిగా నిషేదించబడింది. కనీసం భవిష్యత్తులో రాబోయే ప్రమాధాలను గురించి ఆలోచించి మంచి మనస్సుతో కొన్ని అనారోగ్యకరమైన విషయాలను గూర్చి, మానసిక విషయాలను గురించి కూడా గర్భనిరోధ శస్త్ర చికిత్సకు వెళ్ళకూడదు అని తల్లి శ్రీసభ మనకు తెలియజేస్తుంది. ఇతర గర్భనిరోధక వస్తువులతో పోల్చుకుంటే ఇది ఇంకా ఎక్కువ పాపం. ఎందుకంటే అది ఒక్కసారి ఉపయోగించి మరల మనస్సు మార్చుకునే అవకాశం ఉందికాని స్టెరిలైజేషన్ అయితే ఇంక తిరోగమనం కూడా ఉండదు. ప్రభుత్వనికి సంబంధించిన అధికారులు కూడా స్టెరిలైజేషన్ చేయించుకోవాలని బలవంత చేయడం లేదా అవకాశం ఇవ్వడం కూడ జరగకూడదు అని తెలియజేస్తున్నారు.

కతోలిక ఆసుపత్రిలో కూడా దీని గురించి చాలా జాగ్రత్త పడాలి అని తెలియజేస్తుంది. దీనిని కతోలిక ఆసుపత్రిలో శాశ్వతంగా నిషేధించాలి. ఇలాంటి

పాపకార్యానికి మనం సహాయం చేయకూడదు అని చెబుతుంది. ఒకవేళ వాళ్ళకు సహకరిస్తే వారు శ్రీసభ బోధనకు వ్యతిరేఖంగా వెళ్ళిన వారు అవుతారు. ఏవిధంగాను శ్రీసభకు వ్యతిరేఖంగాను, విశ్వాసుల విశ్వాసానికి భంగంగాని, కలిగించకూడదు అని తెలియజేస్తుంది.

**ముగింపు**

మనమందరము మొదటగా గుర్తించుకోవలసిన విషయం ప్రతి మానవుడు దేవుని దృష్టిలో చాలా విలువైనవాడు. ఎందుకంటే మనము అతని రూపులోను, పోలికలోను సృష్టింపబడిన వారము. అందుకే అతన్ని మంచి కాపరి అంటారు. అందుకని మన శరీర సుఖాల కొసం, లైంగిక వాంచలకోసం మనం ఎటువంటి సంతాన నిరోధక శస్త్ర చికిత్సలకు వెళ్ళకూడదు. ఎందుకంటే పైన చెప్పిన విధంగా భార్యభర్తల మధ్య లైంగిక సంభోగం కేవలం అన్యోన్య ప్రేమను పెంచుకోవడానికి, సంతాన ఉత్పత్తికి కావాలనుకుంటే కేవలం సహజ కుటుంబ నియంత్రణ ప్రక్రియను మాత్రమే ఉపయోగించాలి. చివరిగా పునీత పౌలుగారు కొరింతీయులకు వ్రాసిన మొదటి లేఖతో 6:19 ముగిస్తాను. "మీ శరీరము మీయందు వసించు పవిత్రాత్మకు ఆలయమని మీకు తెలియదా? ఆత్మ దేవునిచే ఒసగబడినదే కాదా? మీరు మీకు చెందినవారు కారు, దేవునికి చెందిన వారు".

❊ ❊ ❊ ❊

# 4. గర్భస్రావం (అబార్షన్)

- కుమారి కె. అనురాధ

## ఉపోద్ఘాతం



'నేను పుట్టకముందే నా మీద హత్యాయత్నం జరిగింది' అని మొదలవుతుంది ఒక నవల. ఇవాళ దేశంలో పుడుతున్న చాలామంది ఆడపిల్లలు ఆ హత్యాయత్నాన్ని తప్పించుకుని భూమిమీద పడ్డవారే. అమ్మయ్య అని ఊపిరి పీల్చుకున్న వారే. జన్మించాక రాజ్యాంగం చాలా హక్కులు ఇచ్చింది. కాని జన్మించే హక్కు ఉన్నా ఆడపిల్లలకు పెద్ద గండం వచ్చిపడుతుంది. మరొక మాటలో చెప్పాలంటే 'పుడితే కదా బతికేది' అన్నట్లుగా ఉంది.

ఈ ఆధునిక ప్రపంచంలో జీవిస్తున్న మనమందరం ఎన్నో చెడు సంఘటనలకు గురి అగుతూ, మరిముఖ్యముగా క్రైస్తవ దంపతులు అనేక ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. దేవుడు తమకు నిర్దేశించిన దాంపత్య ధర్మాలను స్వేచ్ఛగా సజావుగా నిర్వర్తించే అవకాశాలను కోల్పోతున్నారు. తమ దాంపత్య ప్రేమను వ్యక్తీకరించడంలోను, సంతాన ఫలాన్ని పొందడంలోను అనేక అవరోధాలను ఎదుర్కొంటున్నారు. అందులో మరి ముఖ్యమైనది గర్భస్రావం (అబార్షన్). సృష్టికర్త భగవానుడు, జీవన ప్రధాత భగవానుడు, జీవానికి సకల జీవకోటికి సర్వాధికారి భగవానుడు. అలాంటి సర్వశక్తిశాలి భగవానుడు మానవ జాతిని నమ్మి తాను ప్రసాదించే జీవాన్ని పదిలంగా కాపాడే బాధ్యతను, మానవ జాతి మనుగడను కొనసాగించే బాధ్యతను మానవుల చేతికే అప్పగించారు. కనుక,

దేవుడు ప్రసాదించే జీవాన్ని పెంచి పోషించే బాధ్యత మాత్రమే మానవులది తప్ప, ప్రాణాలు తీసే హక్కు ఎవరికి లేదు. శిశువు తల్లి కడుపున పడిన క్షణం నుండి ఆ పసి ప్రాణం అపురూపమైనది, అమూల్యమైనది. కనుక, గర్భస్థ శిశువుల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత తల్లిదండ్రులు మీద, సమాజం మీద ఉంటుంది. ఇందుకు విరుద్ధంగా జరిగే గర్భస్రావాలు, శిశుహత్యలు మహాపాతకాలు, ఘోరమైన నేరాలు. ఇవి అన్ని తెలిసిన మనం మానవుని ప్రాణానికి ఎటువంటి విలువను, మర్యాదను ఇవ్వకుండా గర్భములో ఉండగానే చంపివేస్తున్నాము.

**2. గర్భస్రావం లేదా అబార్షన్ అనగా..**

గర్భధారణ తర్వాత కాన్పయ్యేలోపు పిండం ఏ కారణాలతోనయినా నిలబడకుండా వెలుపలికి పడిపోవటాన్ని గర్భస్రావం (అబార్షన్) అని అంటారు.

**3. గర్భస్రావంలో రకాలు** (Types of Abortion)

**(ఎ) అబార్షన్ అయ్యే ప్రమాదమున్న అబార్షన్** (Threatened Abortion)

గర్భస్థ పిండం పోయే అవకాశముండటం. అప్పుడప్పుడు కడుపు నొప్పి, ఎప్పుడో ఒక్కసారి మైలకొద్దిగా కావటం (స్పాటింగ్) అంటారు. దీన్ని నేచురల్ ప్రొజెస్టిరాన్, రిటోడ్రిన్ లాంటి మందులు వాడి గర్భాన్ని కాపాడటానికి డాక్టర్లు ప్రయత్నం చేస్తారు.

**(బి) తప్పనిసరిగా అయ్యే అబార్షన్** (Inevitable Abortion)

ఎక్కువ గర్భస్రావం, తీవ్రంగా పొత్తి కడుపులో నొప్పి ఉంటుంది. ఇక్కడ గర్భాన్ని నిలపగలిగే సమస్యే లేదు. మందులతో గానీ, ఒ(డైలటేషన్) మరియు సి(క్యూరటేజ్) ఆపరేషన్‌తోగాని గర్భాన్ని తొలగించాలి.

**(సి) అసంపూర్తిగా అయ్యే అబార్షన్** (Incomplete Abortion)

ఎనిమిది వారాల తర్వాత అయితే పిండం, దాని చుట్టూ ఉండే "లైకరు యామినై ద్రవం" బయటకు వస్తాయి. పొరలు లోపల ఉండిపోతాయి. మాయ పూర్తిగా ఎదగదు. కనుక అది బిడ్డ సంచి నుండి వేరుపడక అలా అంటుకునే ఉంటుంది. దాన్ని అసంపూర్తిగా అయ్యే అబార్షన్ అంటారు.

### (డి) పూర్తిగా అయ్యే అబార్షన్ (Complete Abortion)

గర్భానికి సంబంధించిన అన్ని భాగాలు పూర్తిగా పడిపోతాయి. గర్భసంచి ముడుచుకొని రక్తస్రావం ఆగిపోతుంది.

### (ఇ) గర్భం పోయినట్లు తెలియకపోవటం (Missed Abortion)

గర్భం వచ్చిన లక్షణాలుంటాయి. 3 నెలలప్పుడు కొద్దిగా రక్తస్రావం ఉంటుంది. వెంటనే తగ్గిపోతుంది. గర్భం కొనసాగినట్లే అన్పిస్తుంది. కాని గర్భం లక్షణాలుండవు. పిండం చనిపోయుంటుంది. ఆ తర్వాత ఎప్పుడో పిండం దానంతట అదే పడిపోవచ్చు. కొన్ని సందర్భాల్లో డి(డ్రైలటేషన్) మరియు సి(క్యూరటేజ్) ఆపరేషన్ అవసరం రావచ్చు.

### 4. గర్భస్రావం కావటానికి కారణాలు

అబార్షన్ కావటానికి అనేక కారణాలున్నాయి. అబార్షన్ అయ్యే సందర్భాల్లో సగానికి పైగా గర్భం వచ్చిన రెండు, మూడు నెలల్లోపే అవుతాయి. "సంయుక్త బీజం" (జైగోట్) గర్భకోశాన్ని చేరి, దాని లోపల గోడల పొరలలో స్థావరం ఏర్పాటు చేసుకునే సందర్భాలలో తరచుగా గర్భస్రావం జరుగుతుంది. ఆ తర్వాత గర్భధారణ సమయంలో 10-12 వారాల మధ్యకాలంలో గర్భంపోయే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### (ఎ) పిండ నిర్మాణ లోపాలు / క్రోమోజోముల లోపాలు

నెల తప్పిన రెండు, మూడు వారాలలోనే గర్భం పోవటానికి ప్రధానమైన కారణం "పిండ నిర్మాణ లోపం" జన్యులోపాలతో ఇలా పిండ నిర్మాణంలో లోపాలు ఏర్పడతాయి. ఇలా ఏర్పడిన పిండం గర్భసంచిలో సక్రమముగా స్థానం ఏర్పాటు చేసుకోలేదు. పిండం పెరుగుదలలో కూడ లోపం కన్పిస్తుంది. అందుకని దానంతట అదే అబార్షనవుతుంది. దీనిని సరిదిద్దడానికి మందులు లేవు.

ఎక్కువగా మగపిల్లలు ఇలాంటి అబార్షన్లకు లోనవుతుంటారు. ఎందుకంటే, మగ పిల్లల్లోని "వై" క్రోమోజోమ్స్ సరిగ్గా పెరగనందువలన ఈ పరిస్థితి వస్తుంది. మేనరికపు సంబంధాల్లో ఇలాంటి పరిస్థితి ఉండే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి.

### (బి) హార్మోనుపరమైన కారణాలు

పిండ రక్షణకు, గర్భాన్ని నిలబెట్టటానికి ప్రొజెస్టిరాన్ ప్రధాన పాత్ర వహిస్తుంది.

గర్భకోశంలో మాయ ఈ హార్మోనును ఉత్పత్తి చేసి పిండ రక్షణ చేపట్టే వరకు అండాశయాలే ఈ పనిని నిర్వర్తిస్తాయి.

అండాశయంలో ప్రొజెస్టిరాన్, ఈస్ట్రోజెన్ అనే హార్మోన్లు, గర్భం నిలిచిన మొదటి మూడు నెలల్లోను ఎక్కువ మోతాదులో తయారవుతాయి.

అండాశయంలో హార్మోన్లు తయారయ్యేలోగా ఇన్‌ఫెక్షన్‌కి గురై హార్మోన్లు తగిన మోతాదులో తయారు కాకపోయినా; అండాశయానికి, గర్భసంచికి హార్మోన్ల తయారీ విషయంలో సమన్వయం లోపించినా పిండానికి ప్రమాదం సంభవించి అబార్షన్ అవుతుంది.

థైరాయిడ్ గ్రంథి సరిగ్గా పనిచేయనట్లయితే శరీర ధర్మాలు యావత్తూ మందకొడిగా సాగుతాయి. సంయుక్త బీజకోణం గర్భాశయంలో స్థావరం ఏర్పాటు చేసుకొనే సమయంలో ఈ కారణం జతయితే గర్భస్రావం జరగవచ్చు.

### (సి) గర్భసంచి లోపాలు

కొందరిలో గర్భసంచి రెండుగా చీలిగాని, గర్భాశయం మధ్య ఒక పొర అడ్డుగా గాని ఉండటం వల్ల అబార్షన్ అవుతాయి.

### (డి) గర్భసంచి ముఖద్వారం

గర్భసంచి ముఖద్వారం వదులుగా ఉండటం వల్ల 4-5 నెలలు నిండేటప్పుడు పిండం జారిపోయి అబార్షన్ కావచ్చు. దీన్ని ముందుగానే గుర్తించి సర్విక్స్‌ని నైలాన్ దారంతో కుట్టి ముడివేస్తారు. కాన్పు నొప్పులు మొదలు కాకముందే 37వ వారంలోనయినా ఈ నైలాను దారం తీయించుకోవాలి. వేసినవారు ఆ విషయాన్ని తప్పక గర్భిణికి, వారి బంధువులకు చెప్పి ఉంచాలి.

### (ఇ) గర్భాశయంలో కణుతులు

గర్భాశయంలో కొందరికి కణితి/కణుతులు (ఫైబ్రాయిడ్స్) ఉంటే గర్భస్రావం అయ్యే అవకాశం ఉంటుంది. అయితే కణుతులున్న అందరిలో ఇలా జరుగకపోవచ్చు. అదే విధంగా "మాయ"కు సంబంధించిన లోపాలున్నా అబార్షన్లు అవుతాయి.

## 5. గర్భాన్ని తీసేయటానికి వైద్య పద్ధతులు

వివిధ దశల్లో, వివిధ పద్ధతుల్లో ఉన్న సౌకర్యం, ఇబ్బంది, ప్రమాదం, ఖర్చు వీటన్నింటి గురించి తెలుసుకోవటం అవసరం. గర్భం తీసేయటమంటే పిండాన్ని (ఫీటస్) మాయని (ప్లసెంట), ఉమ్మనీటి సంచిని లేదా ఉల్బక సంచిని (అమ్నియోటిక్ సాక్) అన్నింటినీ "తొలగించడం" అని అర్థం. దీనికి రకరకాల పద్ధతులున్నాయి.

### (ఎ) మందుల వాడకంతో అబార్షన్

ఈ పద్ధతిని డాక్టరు పర్యవేక్షణలోనే చేయాలి. మందు అసలు పేరు: "మిసోప్రొస్టాల్".

**మోతాదు:** 200 మైక్రోగ్రాముల మాత్రని గర్భసంచికి వెనుక భాగాన ఉంచాలి. మూడు. నాలుగు గంటల తరువాత గర్భస్రావం మొదలవుతుంది. అలా కాకపోతే ఒక మాత్రని నోటిద్వారా మ్రింగించాలి. అప్పటికీ కాకపోతే మరొక మాత్రని గర్భసంచి వెనుక, మరొక మాత్రని నోటి ద్వారా మ్రింగాలి. అలా ఆరు మాత్రల దాకా చూడొచ్చు.

**ప్రమాదాలు:** గర్భసంచి స్పందించకపోవటం, గర్భసంచి ముఖద్వారం తెరుచుకోకపోవటం, అసంపూర్తి గర్భస్రావం, ఎక్కువ రక్తస్రావం.

### (బి) సక్షన్ ఇవాక్యుయేషన్ లేదా వ్యాక్యూమ్ సక్షన్‌తో పాటు డి మరియు సి

మొదటి మూడు నెలల్లో అయితే "సక్షన్ ఇవాక్యుయేషన్" + "డి మరియు సి" లేదా "కేవలం డి అండ్ సి" ఉపయోగించడం జరుగుతుంది. దీనికి స్థానికంగా

కానీ, శరీరం మొత్తంగా కానీ మత్తుమందు ఇచ్చి చేస్తారు. ఈ పద్ధతి కూడా కొంత సులభం.

**పరీక్షలు:** రక్తం ఎంతుంది? రక్తం కారే లక్షణం, రక్తం గ్రూపు లాంటి ఆపరేషనుకు ముందు చేసే పరీక్షలు చేయాలి. ఆపరేషనుకు ముందు చేసే "Hb%, B.T., C.T. Grouping"

వగైరా "Pre-op" పరీక్షలన్నీ చేస్తారు. హెచ్.ఐ.వి. పరీక్ష, హెపటైటిస్ బి పరీక్ష, హెపటైటిస్-సి పరీక్ష, మూత్ర పరీక్ష, గర్భసంచి స్కానింగ్.

**ఉపయోగాలు:** ఈ పద్ధతిలో గర్భస్రావం సులభంగా, త్వరగా చేయవచ్చు. ఇతర ఇబ్బందులు తక్కువ. నొప్పి కూడా ఎక్కువగా ఉండదు. మిగతా పద్ధతుల కంటే చౌక. అనేక చోట్ల అందుబాటులో ఉంటుంది.

### (సి) డైలటేషన్ అండ్ క్యూరటేజ్

7 నుంచి 12 వారాల మధ్య గర్భం ఉంటే, డి అండ్ సి పద్ధతిని ఉపయోగించవచ్చు.

ఇందులో గర్భసంచి ముఖద్వారాన్ని "వెడల్పు చేసి" (డైలటేషన్) క్యూరెట్ (గెంటె లేక తోడే) అనే సాధనాన్ని గర్భసంచిలోనికి పంపి లోపలున్న పిండానికి సంబంధించిన భాగాలన్నీ తోడేస్తారు. గర్భసంచి ముఖద్వారం తెరచుకోవటానికి "మిసోప్రాస్టాల్" మాత్ర మందుగా ముఖద్వారం దగ్గర పెట్టవచ్చు.

**ప్రమాదాలు:** గర్భాశయానికి రంధ్రం పడటం, చీము చేరటం (సెప్టిక్ అబార్షన్), అధిక రక్తస్రావం కావటం, అసంపూర్తిగా గర్భస్రావం జరగటం (ఇన్‌కంప్లీట్ అబార్షన్), చీము చేరటం వలన అండవాహికలు పూడిపోయి, భవిష్యత్తులో పిల్లలు పుట్టకపోవచ్చు.

### (డి) ఆలస్య గర్భస్రావం (లేట్ అబార్షన్)

12-20 వారాల మధ్య గర్భం ఉంటే ఈ పద్ధతిని ఉపయోగిస్తారు. గర్భం పెరిగే కొద్దీ గర్భసంచి గోడ సాగటం వలన పలచబడుతుంది. పిండం

సైజు పెరుగుతుంది. క్యూరెట్‌లో రంధ్రం పడే అవకాశం ఎక్కువ. పిండం సైజు కూడా పెద్దగా ఉన్నందున మనము చేసే వెడల్పు (డైలటేషన్) పిండం, మాయ వగైరా పదార్థాలు బయటకు రావటానికి చాలదు.

గర్భసంచిలోనికి మూత్రం గొట్టం (క్రిమిరహితం చేయబడిన గొట్టం) ఎక్కించి అలానే ఉంచాలి. పరాయి వస్తువు ప్రభావం (ఫారిన్ బాడీ ఎఫెక్ట్) వలన నొప్పులు రావటం మొదలవుతుంది. ఈ గొట్టం గుండా "సైలైన్" ఎక్కించినా, "ఎథాక్రిడిన్ లాక్టేట్" అనే మందు ఎక్కించినా ఫలితం ఒకటే! ఈ పద్ధతి కంటే మెరుగైన పద్ధతులు వచ్చాయి.

**(ఇ) "హిస్టెరాటమి" ఆపరేషన్**

నెలలు పెరిగి పై పద్ధతులన్నీ అలవి కానప్పుడు ఈ పద్ధతిని ఉపయోగించాలి. పొత్తి కడుపుకి ఆపరేషను చేసి గర్భసంచిని కోసి, పిండాన్ని తీసేయటాన్ని "హిస్టెరాటమి" అనే పద్ధతిని వాడవచ్చు. ఈ రోజలలో దీనిని అవసరం రావటం లేదు. అయితే చిట్ట చివరి ప్రయత్నంగానే ఆలోచించాలి.

పెద్ద ఆపరేషన్‌కు ఉండే ఇబ్బందులన్నీ దీనికి ఉంటాయి.

ఒకసారి హిస్టెరాటమీ చేశాక కాన్పుకు అవకాశముండదు.

**(ఎఫ్) ఇండక్షన్**

సిరలోకి (ఐ.వి.) సెలైన్ కట్టి అందులో "ఆక్సిటోసిన్" అనే మందును 5-10 యూనిట్లు కలిపి నెమ్మదిగా చుక్కలు చుక్కలుగా సిరలోకి పోయేటట్లు చేస్తారు.

ఈ మందుతో కృత్రిమంగా నొప్పులు వచ్చి గర్భస్రావం జరుగుతుంది. 8-15 గంటలు నొప్పులు పడాల్సి ఉంటుంది.

మందు అసలు పేరు "ఆక్సిటోసిన్"

**జాగ్రత్తలు:** గర్భస్రావం పూర్తయ్యాక ఇన్‌ఫెక్షన్ రాకుండా యాంటీబయాటిక్ మందులు వాడాలి. గర్భస్రావం ప్రయత్నం మొదలుకాకముందే యాంటీబయాటిక్ మందులు మొదలుపెట్టాలి. తర్వాత కనీసం 3 నెలలు మధ్య మధ్యలో పరీక్ష

చేస్తూ గమనిస్తూ ఉండాలి. గర్భసంచి చుట్టూ చీము చేరి జబ్బు రాకుండా ఉండటానికే ఈ పరిశీలన అవసరం.

## 6. సహజ పద్ధతుల్లో అబార్షన్‌కు కారణం అయ్యే ఆహారాలు

గర్భస్రావం జరగడానికి ఆహార పదార్థాలు అని అనుకుంటాము. కొంత వరకు ప్రభావితం చేయవచ్చు. కొంత వరకు అపోహలు, కొంతవరకు నిజం కాదు. డాక్టర్ సలహా తీసుకోవటం మేలు.

**విటమిన్ సి:** గర్భం దాల్చడం ఇష్టంలేనివారు మరియు గర్భం ఇప్పుడు వద్దు అనుకునేవారు, విటమిన్ సి ఆహారాలను ఓవొలేషన్ మరియు మీ పీరియడ్స్ దగ్గరపడుతున్నపుడు విటమిన్ సి ఆహారాలు ఎక్కువగా తీసుకోవటం వల్ల, సహజంగానే మీకు రుతుక్రమం మొదలవుతుంది. గర్భధారణ ప్రారంభ దశలో ఎక్కువ మోతాదు విటమిన్ సి ఆహారాలు తీసుకోవటం వల్ల అబార్షన్ జరిగే అవకాశం ఉండవచ్చు.

**పైనాపిల్:** పైనాపిల్ తినడం వల్ల గర్భస్రావం జరుగవచ్చునని చెప్పుతారు. ఎందుకంటే పైనాపిల్‌లోని ప్రోటీన్ ఎంజైమ్ బ్రొమోలైన్, బొప్పాయలోని పెపెయిన్‌తో సమానం. కనుక బ్రొమోలైన్ సర్విక్‌ను సాఫ్ట్‌గా చేయటం వల్ల గర్భస్రావానికి దారితీసే అవకాశముంది.

**నువ్వులు:** వేగించిన నువ్వులను ఒక టేబుల్ స్పూన్ తేనెతో తీసుకోవడం వల్ల సహజంగానే గర్భస్రావానికి గురి చేసే అవకాశాలు అనేకం.

**సిట్రస్ పండ్లు:** చాలా వరకు సిట్రస్ పండ్లు, ఆరెంజ్, కమల పండు, బత్తాయి, (టాంగరైన్స్) మొదలగునవి, విటమిన్-సి అధికంగా ఉండటం వల్ల సహజ పద్ధతుల్లోనే గర్భస్రావం జరుగవచ్చునని భావిస్తారు.

**మెట్లు ఎక్కడం:** మెట్లు ఎక్కడం మరియు స్టైరినెస్ మరియు ఫిజికల్ యాక్టివిటి, శారీరక శ్రమ మరియు ప్రెగ్నెన్సిని ఆపి వేస్తుంది.

**గ్రీన్ టీ:** గ్రీన్ టీ అధికంగా తీసుకోవడం వల్ల కూడా ప్రత్యుత్పత్తి సమస్య ఏర్పడుతుంది. ఇది కూడా గర్భస్రావానికి దారితీసే అవకాశముండొచ్చు.

**క్యాన్డ్‌ఫిష్:** ప్యాక్ చేసిన మాంసాహారం లేదా భద్రపరచిన ఆహారంలో సలీన్ మరియు కెమికల్స్ ఎక్కువగా కలిగి ఉండి, రక్తపోటును పెంచుతుంది మరియు శరీరంలో నీటిశాతాన్ని తగ్గించి గర్భస్రావానికి దారితీసే అవకాశముంది.

## 7. గర్భస్రావం - దాని పర్యవసానాలు

తల్లి కావడమనేది ఒక స్త్రీకి ప్రపంచంలో అత్యుత్తమమైన ఆనందం. కానీ కొంతమంది స్త్రీలు ఈ అదృష్టానికి నోచుకోలేరు. దీనికి వివిధ రకాల కారణాలు ఉంటాయి. ఒక స్త్రీ శరీరంలో బిడ్డకు జన్మనివ్వడానికి వీలుగా నిర్మితమై ఉంటుంది. కానీ కొన్ని క్లిష్టమైన సందర్భాల్లో ఈ గర్భం, తల్లి ప్రాణాలకు గండంగా మారవచ్చు. అటువంటి సందర్భాల్లో ఆమె ప్రాణాన్ని రక్షించడానికి గర్భస్రావం చేస్తారు. సాధారణంగా గర్భస్రావం అనేది వైద్యపరమైన కారణాల వలన తల్లి ఆరోగ్యానికి హాని కలిగే అవకాశాలున్నా లేదా ఎటువంటి ప్రణాళిక లేకుండా గర్భం కలగడం వంటి ఇతర కారణాల వలన, గర్భానికి బలవంతంగా ముగింపు పలికే ప్రక్రియ. నేటి మహిళలు ఏ నిర్ణయాన్ని అయినా కూడా స్వతంత్రంగా తీసుకునే స్థాయిలో ఉన్నారు. ఎటువంటి ప్రణాళిక లేకుండా, వారు ఊహించని సమయంలో గర్భం ధరిస్తే, ఆ బాధ్యత తలకెత్తుకోవడానికి వారు ఇష్టపడటం లేదు. అటువంటి పరిస్థితులలో వారు గర్భస్రావం చేయించుకోవడానికి కూడా వెనుకాడటం లేదు. గర్భస్రావానికి పలు కారణాలు ఉన్నప్పటికీ, మన దేశంలో ఇప్పటికీ అది బహిరంగంగా చర్చించలేని సున్నితమైన అంశమే. అయితే, మన పూర్వీకులు ఈ పదాన్ని ఉచ్చరించడానికి కూడా అసహ్యించుకునేవారు. ఎందుకంటే ఇది స్త్రీల శారీరక మరియు మానసిక ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం చూపిస్తుంది. వైద్యపరమైన కారణాల వలనైన కాని, లేదా కావాలని చేయించుకున్నా కానీ గర్భస్రావం సరైన పద్ధతిలో జరుగకపోతే అది స్త్రీలకు ప్రమాదకరంగా మారుతుంది. గర్భస్రావం అనేక క్లిష్ట పరస్థితులతో, సమస్యలతో కూడుకుని ఉంటుంది. ఇవి స్త్రీలను శారీరక మరియు మానసికంగా కృంగదీస్తాయి. గర్భస్రావానంతరం తలెత్తే మార్పుల నుండి కోల్పోడానికి శరీరానికి సమయం కావాలి. గర్భస్రావం చేయించుకున్న తరువాత తలెత్తే పర్యవసానాలు గురించి కొంత అవగాహన కలిగి ఉండటం ఉత్తమం.

### (ఎ) రక్తస్రావం

గర్భస్రావ ప్రక్రియను డాక్టర్ ప్రారంభించగానే ముందుగా రక్తస్రావం మొదలువుతుంది. రక్తస్రావ పరిమాణం పూర్తిగా గర్భవిచ్ఛిత్తి ఎన్ని నెలలకు లేదా గర్భమేర్పడిన ఎంత సమయం తరువాత జరిగిందనే దానిపై ఆధారపడి ఉంటుంది. గర్భధారణ జరిగిన పదివారాలలోపే గర్భస్రావం జరిగితే రక్తస్రావం తక్కువ ఉంటుంది. డాక్టర్ సూచించిన పిల్, మన శరీరం ప్రొజెస్టెరాన్‌ను ఉత్పత్తి చేసే సామర్థ్యాన్ని అడ్డుకుంటుంది. కనుక మన శరీరం గర్భాన్ని కొనసాగించలేదు. గర్భసంచిలో సంకోచ వ్యాకోచాలు మొదలవుతాయి.

### (బి) పొత్తికడుపులో తీవ్రమైన నొప్పి

గర్భస్రావం జరిగినప్పుడు గర్భాశయంలోని కణజాలు రాలడం మొదలై, గర్భాశయం తిరిగి తన సాధారణ పరిమాణానికి చేరుకొనే ప్రకియ మొదలవుతుంది. దీని వలన నెలసిర సమయంలో కలిగే నొప్పులు వంటివి ప్రారంభమవుతాయి. మూడవ లేదా నాల్గవ రోజు ఈ నొప్పి అధికమవుతుంది. ఈ రక్తస్రావంలో రక్తం గడ్డకట్టడాన్ని గమనించవచ్చు. ఇది గర్భస్రావం సజావుగా జరుగుతుందని తెలిపే సంకేతం.

### (సి) ఇన్ఫెక్షన్లు

గర్భస్రావానంతరం వివిధ రకాల ఇన్ఫెక్షన్లు సోకే అవకాశం ఉంది. ఎందుకంటే గర్భస్రావ సమయంలో తెరుచుకున్న సర్విక్స్ కనీసం రెండు వారాలపాటు అలాగే ఉంటుంది. ఈ సమయంలో వివిధ ఇన్ఫెక్షన్లు మన శరీరంలోనికి ప్రవేశించే అవకాశం ఉంటుంది. వీటిలో కొన్ని ఇన్ఫెక్షన్లు, సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ప్రాణాంతకంగా కూడా మారవచ్చు. ఇలాంటి సమస్యలు తలెత్తకుండా డాక్టర్ సూచించిన యాంటీబయాటిక్‌లను తప్పక తీసుకోవాలి.

### (డి) హార్మోన్ల అసమతుల్యత

గర్భస్రావం జరిగిన తరువాత మానవ శరీరంలోని హార్మోన్ వ్యవస్థ గందరగోళానికి లోనవుతుంది. ఈ ప్రక్రియ జరిగిన తరువాత, స్త్రీలు ఒత్తిడికి గురవడం, బాధపడుతుండటం లేదా ఎంతో ఉపశమనం పొందినట్లు భావించడం

జరుగుతుంది. ఇదంతా హార్మోన్ల మాయే! ఈ హార్మోన్ల మూలంగా, గర్భం తొలగించినప్పటికి, గర్భధారణ సమయంలో కలిగే, కడుపులో తిప్పడం, తలనొప్పి, వికారం, తల తిరగడం వంటి భావనలు కలుగుతాయి. గర్భస్రావం జరిగినప్పటికీ, మన హార్మోన్ వ్యవస్థ ఈ విషయాన్ని గ్రహించి సాధారణ స్థితికి రావటానికి కొంత సమయం అవసరమవుతుంది.

### (ఇ) గర్భసంచి గోడలు దెబ్బతినే అవకాశం ఉంది

గర్భస్రావ సమయంలో ఉపయోగించే పరికరాల వలన గర్భసంచికి రంధ్రం పడి దాని గోడలు దెబ్బతినవచ్చు. దీనిని "యుటిరైన్ ప్రొలిఫరేషన్" అంటారు. దీని వలన కొన్నిసార్లు తీవ్ర రక్తస్రావం జరుగుతుంది. సరైన సమయంలో దీనిని నివారించకపోతే ప్రాణాంతక సమస్యగా మారుతుంది. ఒక స్త్రీలో తిరిగి ఋతుచక్రం మొదలయ్యే సరికి గర్భసంచి పూర్తిగా కోలుకోవాలి. కనుక గర్భస్రావం కొరకై, గర్భసంచికి ఎటువంటి నష్టం కలుగజేయకుండా ప్రక్రియ పూర్తి చేయగల సామర్థ్యం కలిగిన అనుభవజ్ఞులైన వైద్యులను సంప్రదించాలి.

## 8. భారతదేశ రాజ్యాంగంలో అబార్షన్‌పై ఉన్న చట్టాలు – దాని దృష్టికోణంలో అవగాహన

2017–2018 సంవత్సరంలో మన దేశం కోల్పోయిన ఆడ శిశువుల సంఖ్య దాదాపు 7 కోట్లు అని ఒక అంచనా (సాక్షి దినపత్రిక – మార్చి 3,2019). మొదటి కాన్పులో అబ్బాయి పుడితే, లేదా గర్భంలో ఉన్నది అబ్బాయి అని తేలితే తల్లిదండ్రులు సంతోషంగా ఆ గర్భాన్ని ఆహ్వానిస్తారు. తర్వాతి కాన్పులో అమ్మాయిని అంగీకరించే అవకాశం ఉంది. కాని తొలి కాన్పులో అమ్మాయి ఉందని తేలి, గత సంవత్సరం అటువంటి గర్భాల్ని రాల్చేసిన సంఖ్య దాదాపు రెండున్నర కోట్లు. సాంకేతిక పరిజ్ఞానం (టెక్నాలజీ) మనిషికి మేలు చేస్తుందని అనుకుంటాము కానీ అది చేసే చెడు కూడా ఉంటుంది. స్కానింగ్ సెంటర్లు రాకపూర్వం గర్భంలో ఉన్న శిశువులకు వచ్చే సమస్యలను తెలుసుకోవడం, పిండ ఆరోగ్యాన్ని గమనించడం కష్టంగా ఉండేది. మరి ఈ స్కానింగ్ సెంటర్లు వచ్చాక పిండ ఆరోగ్య ప్రాధాన్యం వెనక్కు వెళ్లి ఆ పిండం అబ్బాయా, అమ్మాయా తేలడం

ముఖ్యం అయిపోయింది. లింగ నిర్ధారణ పరీక్ష ఫలితం విచక్షణ లేకుండా బయటపెట్టడం వల్ల దేశంలో కోట్లాది అబార్షన్లు జరిగాయి, జరుగుతున్నాయి. అవన్నీ చాలా వరకు ఆడశిశువును వద్దనుకున్నవే. దీనిని గమనించిన ప్రభుత్వం 1994లో "ప్రీ కన్సెప్షన్ ప్రీనేటల్ డయాగ్నస్టిక్ యాక్ట్" (పిసిపిఎన్‌డిటి యాక్ట్) తీసుకు వచ్చింది. దీని ప్రకారం స్కానింగ్ సెంటర్లలో లింగ నిర్ధారణ చేయటం నేరం. కాని ఈ చట్టం వచ్చాక కూడా పరిస్థితి పూర్తిగా మెరుగవలేదని సర్వేలు చెబుతున్నాయి. 2016 "సెక్స్ రేషియో ఎట్ బర్త్" (ఎస్‌ఆర్‌బి) లెక్కల ప్రకారం ఆంధ్రప్రదేశ్‌లో ప్రతి 1000 మంది అబ్బాయిలకు ఉన్న అమ్మాయిల సంఖ్య 806. ఇది జాతీయ సగటు 877 కంటే తక్కువ. తెలంగాణలో ఈ సంఖ్య కొంత మెరుగ్గా 881గా ఉంది. అయితే రాష్ట్ర ప్రభుత్వాలు "సివిల్ రిజిస్ట్రేషన్ సిస్టమ్" ప్రకారం 2016కు ప్రకటించుకున్న సంఖ్యలు ఆంధ్రప్రదేశ్ 947గా, తెలంగాణ 917గా ఉన్నాయి.

## 9. కతోలిక శ్రీసభ సత్యోపదేశ బోధనలు మరియు ముఖ్యాంశములు

మొదటిగా, మనం కతోలిక శ్రీసభ సత్యోపదేశం దృష్టికోణం నుండి లోతుగా తెలుసుకుందాం. గర్భస్థ పిండం ఏ దశలో ఉన్నప్పటికీ గర్భస్రావం చేయించుకోవడానికి శ్రీసభ ఆమోదించదు (సిసిసి: 2270-2274,2322). దేవుడు ప్రసాదించిన మానవ జీవం దేవుని సొత్తు. తల్లిగర్భంలో పడిన క్షణం నుంచి మానవ జీవం పవిత్రమైనది. అది ఏ దశలోను మానవమాత్రుల ఆధీనంలో ఉండదు. "నిన్ను మాతృగర్భమున రూపొందింపక మునుపే, నేను నిన్ను ఎన్నుకొంటిని. నీవు పుట్టకమునుపే నిన్ను పవిత్రపరచితిని" (యిర్మీయా 1:5). మానవ జీవితానికి మరణానికి కూడ దేవుడే ప్రభువు. "నా" జీవితం కూడ నిజానికి నాది కాదు. తల్లి కడుపున పడిన క్షణం నుంచి జీవించే హక్కు ప్రతి శిశువుకు ఉంటుంది.

అత్యంత ప్రాథమిక దశ నుంచి గర్భస్థ శిశువు స్వతంత్ర ప్రతిపత్తి గల ఒక వ్యక్తి. ఆ వ్యక్తి హక్కులను ఉల్లంఘించే అధికారం - ప్రభుత్వానికి గానీ, వైద్యులకుగానీ, చివరికి తల్లికిగాని ఉండదు. ఈ విషయంలో శ్రీసభకు స్పష్టత

ఉంది. గర్భస్రావాల వలన మరణిస్తోన్న అసంఖ్యాక శిశువులకు, వారి తల్లిదండ్రులకు, మొత్తం సమాజానికి జరుగుతున్న హాని ఎంత తీవ్రమైనదో శ్రీసభ ప్రపంచానికి వెల్లడిస్తోంది. అభం శుభం ఎరుగని శిశువుల ప్రాణాలు కాపాడటం ప్రభుత్వం నిర్వర్తించవలసిన పవిత్ర ధర్మం. ఒకవేళ ప్రభుత్వాలు ఈ ధర్మాన్ని విస్తరించి నట్లయితే, అది ప్రభుత్వం పునాదులనే బలహీనపరుస్తుంది. అదే విధముగా, గర్భస్థ శిశువులు వికలాంగులైతే గర్భస్రావం చేయకూడదని తేటతెల్లముగా శ్రీసభ తెలియజేస్తుంది. అంగవైకల్యం గల శిశువును గర్భస్రావం ద్వారా తొలగించడం తీవ్రమైన నేరం. ఒకవేళ – అంగవైకల్యంతో పుట్టబోయే బిడ్డను రేపు అతడు అనుభవించబోయే బాధల నుండి కాపాడాలనే ఉద్దేశ్యంతో గర్భస్రావానికి పాల్పడినా అది నేరమే. ఎందుకంటే – అంగవైకల్యం గల జీవితాలను సైతం దేవుడు సమానంగా ఆదరిస్తాడు, ప్రేమిస్తాడు. అదీగాక ఈ లోకంలో గల స్త్రీ పురుషులెవరైనా తాము శారీరకమైన లోపాలుగానీ ఆధ్యాత్మికమైన లోపాలుగానీ లేకుండా బతుకుతున్నామని చెప్పగలరా? ప్రియులారా! మనం ఎల్లప్పుడు ఒకటి గుర్తుంచుకుందాం. ఒక మనిషికి తల్లి గర్భంలోనే భద్రత లేకపోతే, ప్రపంచంలో మరెక్కడ భద్రంగా బ్రతకగలుగుతాడు?

రెండవదిగా, కతోలిక శ్రీసభ చట్టం 1314వ నిబంధన ఈ విధంగా తెలియజేస్తుంది. “ఎవరైతే ఉద్దేశపూర్వకంగా సంపూర్ణ గర్భస్రావానికి పాల్పడతారో, అలాంటి వాళ్ళు ఆ నేరం వల్లనే బహిష్కరణకు గురి అవుతారు. తద్వారా, శ్రీసభ చట్టం విధించు షరతులకు లోబడి శిక్షకు గురవుతారు”. అలా అని శ్రీసభ క్షమాభిక్షను కుదించటం లేదు. కాని చేసిన ద్రోహం ఎంత తీవ్రమైందో తెలుపుతుంది. మరణానికి గురి చేయబడిన నిర్దోషికి, తన అమ్మానాన్నలకు, వెరసి సమాజం మొత్తానికి జరిగిన హాని సరిచేయలేనిదని తెలియబరుస్తుంది. గర్భస్రావం లేదా అబార్షన్‌ను తల్లి శ్రీసభ ఎప్పుడు సహిస్తుంది అంటే తల్లి, బిడ్డ ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు, ఇద్దరిలో బిడ్డను లేదా తల్లిని రక్షించడానికి ఈ గర్భస్రావం చికిత్సను ‘ప్రిన్సిపల్ ఆఫ్ ది బుల్ఇఫేక్” ద్వారా నిర్వహిస్తారు. ఇక, మిగతా సమయములలో ఇది విరుద్ధము మరియు అనైతికం.

**10. పరిశుద్ధ గ్రంథములో ఉన్న అబార్షన్ సంఘటనలు మరియు ఆధారాలు**
యిర్మియా గ్రంథము 1:5 – నిన్ను మాతృగర్భమున రూపొందింపక మునుపే నేను నిన్ను ఎన్నుకొంటిని. నీవు పుట్టకమునుపే నిన్ను పవిత్రపరచితిని.

కీర్తన 139:15-16 – నేను రహస్య స్థలమున రూపము దాల్చినపుడు మాతృ గర్భమున విచిత్రముగా నిర్మితుడనైనపుడు నీ కంటికి మరుగై యుండలేదు. నేను పిండముగా నున్నపుడే నీవు నన్ను చూచితివి. నాకు నిర్ణయింపబడిన రోజులన్నియు యింకను ప్రారంభము కాకమునుపే నీ గ్రంథమున లిఖింపబడియున్నది.

మూడవదిగా, ద్వితీయ వాటికన్ మహాసభ రెండవ సంపుటిలో ఇవ్వబడిన (డిక్లరేషన్ ఆన్ ప్రొక్యూర్డ్ అబార్షన్) "ఉద్దేశపూర్వకముగా చేయబడిన గర్భస్రావం" మీద తిరుసభ పత్రం నుంచి, శ్రీసభ వేదపండితులు మరియు జగద్గురువులు చెప్పిన బోధనలను పరిశీలించుదాం.

**డిడాకె (అపోస్తులుల బోధనలు)**: గర్భస్థ పిండమును గర్భస్రావము చేత చంపరాదు. పుట్టిన శిశువుల ఉసురు తీయరాదు.

**అతనాగోరస్**: ఏ స్త్రీ అయినా ఉద్దేశపూర్వకముగా గర్భస్రావం జరగడానికి మందులు వాడినట్లయితే అట్టి స్త్రీని శ్రీసభ హంతకురాలుగా పరిగణిస్తుంది.

**తెర్తూలియన్**: ఎవరైనా ఉద్దేశపూర్వకముగా జీవాన్ని గర్భస్థ పిండములోనే నియంత్రిస్తే అది హత్యకు సరిసమానం.

**మేయిన్జ్ మొదటి మహాసభ**: ఏ స్త్రీ అయితే గర్భములో ఉన్న తన శిశువును చంపివేయటానికి కారకురాలు అయినట్లయితే, ఆమెను శ్రీసభ చాలా కఠినముగా శిక్షిస్తుంది.

**5వ స్టీఫెన్ జగద్గురువులు**: ఎప్పుడైతే శిశువు గర్భములో రూపము దాల్చిన తరువాత, ఆ శిశువుని నశింపచేసిన వ్యక్తి నిజమైన హంతకుడు.

**పునీత తోమాస్ ఆక్వినాస్**: గర్భస్రావం ప్రకృతి ధర్మమునకు వ్యతిరేకంగా ఉన్న చావైన పాపం.

**5వ సిక్స్‌తుస్ జగద్గురువులు**: గర్భస్రావాన్ని తీవ్రమైన నేరముగా ఖండించారు.

**12వ భక్తినాథ జగద్గురువులు**: గర్భస్రావం అనేది దాని అంతట అది చర్యకు అంతమైన లేదా సాధనమైనదిగా ఉన్న సరే అది నేరముగా పరిగణించాలి.

**23వ జాన్ జగద్గురువులు**: జీవితమనేది సృష్టికర్త అయిన దేవుని అనుగ్రహం నుండి ఒసగబడినది. కనుక దీనిని కాపాడే బాధ్యత ప్రతిఒక్కరి మీద ఆధారపడి ఉంది.

**ఆరవ పౌలు జగద్గురువులు**: శిశువు తల్లి కడుపున పడిన క్షణం నుంచి ఆ పసిప్రాణం అమూల్యమైనది. కనుక, గర్భస్థ శిశువుల ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద, సమాజం మీద ఉంటుంది. ఇందుకు విరుద్ధముగా జరిగే గర్భస్రావాలు ఘోరమైన నేరాలు.

**యెషయా 49:1**: ద్వీపములారా! నా మాట వినుడు. దూర ప్రాంతపు జాతులారా! నా పలుకు లాలింపుడు. నేను తల్లి కడుపున పడినప్పటి నుండియు ప్రభువు నా నామము జ్ఞాపకము చేసికొనెను.

**లూకా 1:43-44**: నా ప్రభువు తల్లి నా యొద్దకు వచ్చుట నాకు ఏలాగు ప్రాప్తించెను? నీ వందన వచనములు నా చెవిని సోకగనే నా గర్భమందలి శిశువు ఆనందముచే గంతులు వేసెను.

**యోబు 31:15**: దేవుడు నన్ను పుట్టించినట్లే వారిని కూడా పుట్టించెను. అతడే అందరిని మాతృగర్భము నుండి పుట్టించుచున్నాడు.

**ఆమోసు 1:13**: ప్రభువు ఇట్లనుచున్నాడు: అమ్మోను ప్రజలు మూడుమార్లు, నాలుగుమార్లు చేసిన దోషమునకు నేను వారిని శిక్షించి తీరుదును. ఏలయనగా వారు తమ పొలిమేరలను విస్తరింప చేసికొనుటకు సల్పిన యుద్ధములలో గిలాదు గర్భవతుల కడుపులు చీల్చివేసిరి.

**కీర్తన 22:9**: తల్లి కడుపు నుండి నన్ను సురక్షితముగా బయటికి కొనివచ్చినది నీవే. నేను మాతృ స్తన్యము గ్రోలి భద్రముగా మనునట్లు చేసినది నీవే.

**యోబు గ్రంథము 3:16**: తల్లి కడుపు నుండి చనిపోయి పుట్టి వెలుగు కాంచజాలని మృత పిండముతో కలిసి నిద్రించుచుండెడివాడనే కదా!

## 11. ముగింపు

**పునీత కలకత్తాపురి థెరిస్సాగారి మాటల్లో**: "దేవా! తల్లి కడుపులో ఉన్న ప్రతి శిశువును కాపాడే ధైర్యాన్ని మాకు ప్రసాదించండి. పుట్టే శిశువు తన కుటుంబానికి, దేశానికి, ప్రపంచానికి దేవుడు ప్రసాదించే అపురూపమైన వారంగా భావించే సహృదయాన్ని మాకు దయచేయండి". ప్రియులారా! ఆ దేవాది దేవుడు నిన్ను నన్ను మనలందరిని తన యొక్క అపురూపమైన పోలికలో సృష్టించి, ఈ సృష్టిలో గొప్ప వ్యక్తులుగా మలిచెను. అదే విధముగా, ఈ సృష్టిలో మన మానవ మనుగడకు కావలసిన అన్ని సదుపాయాలను కల్పించి, మంచి తల్లిదండ్రులను, ఆత్మీయ బంధువులను ఒసగి ఒకరికొకరు అన్యోన్య ప్రేమానురాగాలతో, పరస్పర బంధాలతో మెలగాలని మనలను ప్రతి నిత్యం ఆహ్వానిస్తున్నాడు. కాని ఈ లోకములో జీవిస్తున్న చాలామంది మానవులు దేవుని సృష్టికి వ్యతిరేకముగా పోయి, ఆయన ప్రసాదించిన అమూల్యమైన ప్రాణాన్ని, జీవాన్ని కడుపులోనే పిండముగా ఉన్నప్పుడే చిదిమేస్తున్నారు. అంతేకాకుండా, మరియొక మహా ఘోరమైన విషయమేమంటే కడుపులో చిదిమేయడమే కాదు.. పుట్టాక నీళ్లల్లో, చెత్తకుప్పలలో విసిరేస్తున్నారు. అందుకే, ఆదికాండము 1:27 ఈ విధముగా తెలియజేస్తుంది, "దేవుడు మానవజాతిని సృజించెను. తన పోలికలో మానవుని చేసెను. స్త్రీ పురుషులనుగా మానవుని సృష్టిచెను." మరి సాక్షాత్తు ఆ దేవాదిదేవుడే మానవుని తన పోలికలో సృష్టిస్తే, మరి మనమెవరం! అటువంటి దేవుని పోలికలో సృష్టింపబడిన శిశువును చంపివేయటానికి! తల్లి కడుపున పడిన క్షణం నుంచి జీవించే హక్కు ప్రతి శిశువుకు ఉంది. ఆ హక్కును కాపాడుదాం. గర్భస్థ పిండమును గర్భస్రావము చేత ఇంకా ఏ విధంగానైనా చంపరాదు, పుట్టిన శిశువుల ఉసురు తీయరాదని గ్రహించి, తెలుసుకుందాం. తద్వారా, ఈ లోకములో నీవు నేను మనమందరం మానవ జీవాన్ని గర్భమునందలి పిండములో ఉన్నప్పుడే పవిత్రీకరించుదాం. దేవునితో నిరంతరం నూరంతలుగా ఆశీర్వదింపబడదాం.

సహజంగా, మానవ ప్రమేయం లేకుండా గర్భస్రావం జరుగుతే అది నీతి, అవినీతి కోసంలో ఆలోచించక, దేవుని ప్రణాళికగా భావించాలి. దీనికి అతీతంగా మానవ ప్రమేయంతో గర్భస్రావం జరిగితే అది అవినీతికార్యం, ఘోరపాపం, దేవుడు మెచ్చనికార్యం.

❋ ❋ ❋ ❋

# 5. ఫలదీకరణం ద్వారా సంతాన సాఫల్యం (ఐ.వి.ఎఫ్)

- బ్రదర్ యస్.బి. వేళాంకణి నాయుడు



**ఉపోద్ఘాతం**

వివాహమంటే రెండు శరీరాల కలయిక మాత్రమే కాదు. రెండు మనస్సుల, రెండు హృదయాల, రెండు ఆత్మల ఐక్యత. వివాహంలో గొప్ప బహుమతి, సంతానం, వారసత్వం (ఆది 1:25). సంతానం దేవుడు ఆది తల్లిదండ్రులకు ఇచ్చిన దీవెన మరియు ఆజ్ఞ కూడాను. ఈ ఆజ్ఞను నెరవేర్చే బాధ్యత కలిగిన తల్లిదండ్రులు దేవుని సృష్టికార్యంలో భాగస్వాములు అవుతున్నారు. తద్వారా దేవున్ని మహిమపరుస్తున్నారు (ద్వితీయ వాటికన్ మహాసభ, ఆధునిక కాలంలో శ్రీసభ సంఖ్య - 50). సంతానంలో ఆడబిడ్డకన్నా మగబిడ్డ కనడంలో దంపతులు చాలా జాగ్రత్తపడే కాలం ఇది. మరి ఈ ఆధునిక కాలంలో సంతానం కలుగకపోతే దురదృష్టముగా భావిస్తామా? దేవుని శాపముగా వాపోతామా? ఇవి పూర్వపు రోజుల ఆలోచన, కాని ఆధునిక కాలంలో మనిషి దినదిన అభివృద్ధి చెందుతున్న రోజులివి. సంతానం లేకపోతే ఫలదీకరణం అనే ఆధునిక పద్ధతి ద్వారా సంతానం కలిగేటట్టు చేస్తున్నారు. సంతానం భార్యభర్తల యొక్క ప్రేమపూర్వక కలయిక ద్వారా వచ్చే ఫలం. అదీ దేవుని యొక్క ఆజ్ఞ. మనిషిలో ఉన్న శరీరక లోపాల వలన ఆధునిక విధానాలలో సంతానం కలిగేటువంటి విధానాలు పాటిస్తున్నారు. మరి ఎంతవరకు దేవుని ఆజ్ఞకు శ్రీసభ బోధనను నిజముగా ఆచరిస్తున్నాము అనే దాన్ని ఈ అంశంలో మనం తెలుసుకుందాం.

## ఐ.వి.ఎఫ్. అంటే ఏమిటి?

"టెస్ట్ ట్యూబ్ బేబీ" యొక్క విధానాన్నే ఐ.వి.ఎఫ్. అని పిలుస్తారు. దీన్ని కొన్ని దశాబ్దాల క్రితం కనుగొనడం జరిగింది. చాలామంది సెలబ్రిటీలు నేటి రోజులలో ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ లేదా టెస్ట్ ట్యూబ్ ఫలదీకరణలు చేయించు కుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. గర్భం ధరించాలనుకునే జంటలకు టెస్ట్ ట్యూబ్ ఫలదీకరణ తేలిక పరిష్కారముగా భావిస్తుంటారు. కాని మోసపోకండి టెస్ట్ ట్యూబ్ బేబికి జన్మనివ్వడం చాలా క్లిష్టమైనది, వ్యయంతో కూడినది కూడాను. కాని కొన్ని ఐ.వి.ఎఫ్. కేంద్రాలు, మీరు గర్భవతి సహజంగా అయ్యే అవకాశాలున్నప్పటికి వారి వ్యాపారం కోసం మిమ్మల్ని టెస్ట్ ట్యూబ్ ఫలదీకరణలకు ప్రోత్సహిస్తారు. మరి ఈ టెస్ట్ ట్యూబ్ ఫలదీకరణ ఎప్పుడు లేదా ఏఏ పరిస్థితులలో చేయించుకోవాలి? మీరు ఎప్పటి నుండి గర్భానికి ప్రయత్నిస్తున్నారు? కనీసం రెండు సంవత్సరాల నుండైనా గర్భం కొరకు ప్రయత్నం చేస్తుండాలి. రెండు సంవత్సరాలు కూడా కాకుండా టెస్ట్ ట్యూబ్ ఫలదీకరణకు వెళ్లకండి. మీలోని ఫెలోపియన్ ట్యూబులు బ్లాక్ అవ్వడం లేదా వీర్యకణాలు తక్కువగా ఉండటం, ఉంటే తప్ప రెండు సంవత్సరాలు వేచి ఉండటం మంచిది. రోజుకాకపోయినా, ఏదో ఒకరోజు తప్పక గర్భం సహజంగా రావచ్చు. వయస్సు ఇరవైలలో ఉంటే ఈ నిర్ణయం తీసుకునేందుకు చాలా సమయం ఉన్నట్లే. టెస్ట్ ట్యూబ్ బేబీని ఇరవైలలో పొందాల్సిన అవసరం లేదు. సాధారణంగా ముప్పైలలో మాత్రమే ఫలదీకరణ సమస్యలు వస్తాయి. కాని అవి కూడా ముప్పైలో చివరి భాగంలోనే అనేవి గుర్తుంచుకొండి. ముప్పైలో చివరి భాగంలో నుండి నలభై ఐదులోపు త్వరపడాల్సిందే. ఎందుకంటే ఋతుక్రమం ఆగిపోయే లేదా మెనోపాజ్ దగ్గర పడే అవకాశాలుంటాయి. కృత్రిమ స్కలనం కూడా ప్రయత్నిస్తున్నారు. కృత్రిమ స్కలనం అంటే, వీర్యాన్ని స్త్రీ గర్భసంచిలోకి తేలికగా, ఐ.వి.ఎఫ్. కంటే కూడా తక్కువ వ్యయంతో ప్రవేశపెట్టి గర్భం పొందేలా చేయటం. భార్యకు తక్కువ వీర్య కణాలుంటే తప్ప ఈ ఐ.వి.ఎఫ్. చికిత్స అవసరం లేదు. టెస్ట్ ట్యూబ్ ఫలదీకరణ ప్రక్రియ గర్భం పొందడానికి చేసే చివరి ప్రయత్నంగా వుండాలి. వేరే మార్గాలు ఏవి లేనపుడే, టెస్ట్ ట్యూబ్ ప్రక్రియలో బిడ్డకు జన్మనివ్వాలి అని డాక్టర్‌లు చెబుతున్నారు.

## ఐ.వి.ఎఫ్. విధానం

ఫలోపియన్ ట్యూబ్స్ సమస్యలతో బాధపడుతున్నా మహిళలకు ఈ చికిత్స అవసరమవుతుంది. హార్మోన్ చికిత్స ఈ మొత్తం ప్రక్రియలో ఒక భాగం. ఈ విధానం అండాశయములను గుడ్లను ఉత్పత్తి చేయటానికి సహాయపడుతుంది. ఫలదీకరణం ప్రక్రియ కొరకు అండాలను ఒక గాజు పళ్లెము లేదా పరికరంలో ఉంచబడుతుంది. గర్భాశయం నుంచి అండాలను ఒక ఇంక్యుబేటర్ పంపడం జరుగుతుంది మరియు రెండు రోజుల తరువాత గర్భాశయంలోకి బదిలీ చేయబడుతుంది. గర్భం విఫలమైతే గర్భధారణ విజయవంతం అయ్యేంత వరకు మరొక పిండం ఉంచబడుతుంది మరియు ఈ ప్రక్రియ పునరావృతమవుతుంది. ఐ.వి.ఎఫ్. ఒక బాధాకరమైన పద్ధతా? ఐ.వి.ఎఫ్. ఒక బాధాకరమైన ప్రక్రియే! ఇంకా చెప్పాలంటే ఇది సులభమైన ప్రక్రియ కూడా కాదు. ఈ ప్రక్రియ గురించి తెలియని కొన్ని విషయాలు ఉన్నాయి. ఐ.వి.ఎఫ్. ట్రీట్‌మెంట్‌తో గర్భం పొందిన తరువాత "అబార్షన్ జరుగకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు" ముందు ఐ.వి.ఎఫ్. విధానం అనేది మందులతో మొదలవుతుంది. ఆ ఔషధాలు అండాశయాలను ప్రేరేపించడం, అలా అండాశయమును ఉద్దీపన చేసినప్పుడు గుడ్ల ఉత్పత్తి చేయడానికి సహాయపడుతుంది. ఇది అనేక రకాల పరిణతి చెందిన గుడ్లను ఉత్పత్తి చేస్తుంది. ఈ ప్రక్రియ మొదటి దశలో ఫలదీకరణ అవకాశాలు పెంచడంలో కూడా సహాయపడుతుంది. చేయకూడని పనులు ఈ ప్రక్రియలో ఉన్నపుడు, కొన్ని చర్యలను ఖచ్చితంగా చేయకూడదు. అవి పరుగెత్తడం, వాహనం నడపడం, ఏవైనా బరువైన భారీ వస్తువులను మోయడం వంటి ఇతర కార్యకలాపాలు పూర్తి ప్రక్రియను తొలగిస్తాయి. మరియు నాశనం చేస్తాయి. సంతానోత్పత్తిని పెంచడానికి సహజమార్గాలు. గుడ్లు వెలికితీత కొన్ని రోజుల తరువాత, గుడ్లని తిరిగి పొందడం అనే ప్రక్రియ జరుగుతుంది. ఇంజెక్షన్లు మరియు గుడ్డు తిరిగి పొందే ప్రక్రియలో మానసిక కల్లోలం మరియు నొప్పి కూడా రావచ్చు. నొప్పి మరియు గడ్డ మధ్య విభాగంలో కొంచెం ఉబ్బినట్లు ఉండటం వలన గర్భవతిగా కనిపించేలా చేస్తుంది. అసలైన గుడ్డు తొలగింపు ప్రక్రియలో అండాశయానికి గాయం కూడా అవవచ్చు. అది ద్రవాలు మరియు రక్తం చుట్టూ ప్రవహిస్తుంది. ద్రవములు డయఫ్రాగామ్

వైపుకు ప్రవహించినపుడు పడుకున్నపుడు ఛాతిలో నొప్పి రావచ్చు. అంతేకాకుండా, మొత్తం ప్రక్రియలో రక్త పరీక్షలకు, ఇంజెక్షన్లకు మరియు అల్ట్రాసౌండ్ స్కానింగ్ లాంటి పరీక్షకులకు అనేకసార్లు క్లినిక్‌ని సందర్శించాలి. టెస్ట్ ట్యూబ్ బేబీ పుట్టాలంటే మందుగా అన్ని విధాలుగా ఆలోచించుకోవాలి.

## ఐ.వి.ఎఫ్. యొక్క దుష్ప్రభావాలు

ఐ.వి.ఎఫ్. ప్రక్రియ యొక్క దుష్ప్రభావాలు ఏంటంటే దీని వలన బహుల గర్భాలు ఏర్పడవచ్చు. అలాగే, కొందరు మహిళలకు ఈ హార్మోన్ మందులు మరియు గుడ్డు తొలగింపు ప్రక్రియ వంటివి సహించలేకపోవచ్చు. ఈ విధంగా ఐ.వి.ఎఫ్. విధానం అనేది సులభమైన పద్ధతి కాదు మరియు దానిని ఎంపిక చేసుకునేవారు ఆ దశలో వెళ్ళడానికి సిద్ధంగా ఉండాలి. ఇంకా, సూది మందులు, మానసిక కల్లోలం, నొప్పి మరియు వేడి ఆవిర్లను భరించడానికి కుటుంబము, తోటివారి తోడ్పాటు చాలా అవసరం.

మరి పైన తెలిపిన విధంగా ఈ ఆధునిక పద్ధతులతో తల్లిదండ్రిగా పిలిపించుకోడానికి అనేక విధివిధానాలు ఎలా ఉన్నాయో మనం తెలుసుకున్నాము. మరి అది ఎంతవరకు సమంజసం. మానవ నైతిక విలువలకు ఐ.వి.ఎఫ్. విరుద్ధమా లేదా న్యాయమైనదా అనేవి ఈనాటి ఆధునిక ప్రపంచంలో ఒక పెద్ద సవాలు మరియు సమస్య. ఇప్పుడు ఐ.వి.ఎఫ్. అనేది ఒక నూతన ప్రక్రియగా కాకుండా ఫ్యాషన్‌గా తయారయింది. దేవుడు స్త్రీ పురుషుడిని సృజించి సృష్టికార్యం ద్వారా పిల్లలను కలిగి సృష్టిని అభివృద్ధిపరచండి అని అంటే మనం సూదులు, గాజు గ్లాసులలో పిల్లలను కలిగేటట్లు చేస్తున్నాము. ఇవి ఎంతవరకు సమంజసం. అందుకే కతోలిక శ్రీసభ ఆధునిక ప్రపంచంలో చెలామని అవుతున్న దేవుని బోధనలకు వ్యతిరేకంగా ఉన్నవాటిని ఎంతో లోతైన విలువైన భావాలతో ఎప్పటికప్పుడు ప్రజలకు బోధించి చైతన్యవంతుల్ని చేస్తుంది. ఐ.వి.ఎఫ్. పద్ధతి మీద శ్రీసభ ఎంతో వివరణ ఇచ్చింది. అది దేవుడు మానవులకు చెప్పిన సృష్టికార్యం సజావుగా జరుగకుండా దాని ద్వారా పిల్లలను కలుగకుండా సులభమైన పద్ధతిలో పిల్లలను కలగడం దేవునికి మరియు సృష్టికి వ్యతిరేకం. ఇప్పుడు శ్రీసభ బోధనలు వివరంగా తెలుసుకుందాం.

## ఐ.వి.ఎఫ్. గురించి శ్రీసభ బోధన

శ్రీసభ కృత్రిమంగా పిల్లలను కలిగించే విధానాలను వ్యతిరేకిస్తుంది మరియు ఖండిస్తుంది. ఫలదీకరణం ద్వారా సంతాన సాఫల్యమును దాని యొక్క విధానాలను శ్రీసభ వ్యతిరేకించడానికి ముఖ్యమైన కారణం ఏమిటంటే ఈ విధానంలో అనేకమైన మానవ జీవితాలను నాశనం చేస్తుంది. ఈ విధానం ద్వారా రెండు లేదా మూడు పిండాలను ఫలదీకరణం చేసి ఒక పిండంను మాత్రమే తీసుకొని గర్భంలోకి పంపుతారు, మిగతా ఫలదీకరణం అయిన పిండాలను శీతల పరికరాల్లో దాచుకోవడం లేదా పాడుచేయడం లేదా పరిశోధనలకు ఉపయోగిస్తారు. ఈ విధానం ద్వారా పిండాలను నాశనం చేయడం కూడా మానవ జీవితమును చంపివేసి నాశనము చేయడమే. ఎందుకంటే ప్రతి మానవుడు దేవుని యొక్క రూపంలో మరియు పోలికలో సృష్టింపబడినవాడు. ప్రతి మానవుని జీవితం పవిత్రమైనది, ప్రముఖమైనది.

మెడికల్ సైన్స్ ఏమి వివరిస్తుంది అంటే మానవ జీవితం మొదలైనది ఎప్పుడంటే మొట్టమొదటిగా గర్భం ధరించినప్పటి నుండే తండ్రి యొక్క శు క్రకణాలు తల్లి యొక్క అండంలోకి ప్రవేశించినప్పుడు క్రొత్త జీవితం లేదా క్రొత్త జీవం పురుడు పోసుకుంటుంది. ఒకవేళ మనిషి లేదా పరిస్థితులు బాగోలేక ఆ శిశువును జన్మించడం ఇష్టంలేకపోతేనే తప్ప 9 నెలలు సమయానికి జన్మనివ్వడం సృష్టి విధానం.

ఈ రోజుల్లో మానవులను మానవున్ని ఒక వ్యాపార వస్తువుగాను మరియు పరిశోధనా వస్తువుగా ఉపయోగిస్తున్నారు. వస్తువుగా మనిషిని పరిగణిస్తున్నారు. ఇలా చేస్తే మనిషి యొక్క పవిత్రమైన, విలువైన జీవితాన్ని నాశనం చేసినవారమవుతాం. మనిషిగా జీవించడం అనేది దేవుడు ఇచ్చిన జీవితము యొక్క విలువ ఉద్దేశం. మానవ పిండాలు ఈ కాలంలో వదలివేయడం, దాచుకోవడం, పరిశోధించడం, ఇవి అన్ని పరిశోధనలకు ఒక వరంగా మారుతుంది.

పిండాలను పాడుచేయడం, నాశనం చేయడం. ఇది దేవుని యొక్క అమూల్యమైన ప్రేమకు వ్యతిరేకంగా చేసెడి క్రియ. దేవుని యొక్క ప్రేమ ప్రతి మానవుని రూపంలో తెలుసుకోగలుగుతాం. అలానే పిండాలను నాశనం చేయడం సృష్టికి విరుద్ధమైన పని. అది మానవుని యొక్క విలువను దిగజారుస్తుంది. మానవునికి బ్రతకడం ఒక హక్కు, మరి ఆ హక్కును మొదటిగా నాశనం చేసేది ఎక్కడంటే తల్లి గర్భం ధరించినప్పుడు ఇంకా తల్లి గర్భంలో ఇది మానవ జీవితానికే ఒక మాయని మచ్చ. అన్ని విషయాలలో జీవితం మొట్టమొదటి స్థానం కలిగియున్నవి. అలాంటి జీవితమునకు వ్యతిరేకంగా చేసెడి కార్యాలు అన్యాయం, మరియు సంఘమునకు వ్యతిరేకంగా చేసినట్లే. సంఘమునకు ఎప్పుడు అన్యాయం జరుగుతుంది అంటే ఆ సంఘంలో జీవించే మనిషిని చంపినప్పుడే, అది కూడా ప్రాణం తల్లి గర్భంలో ప్రారంభమయినప్పుడు. ఇలాంటి కార్యాలు నైతిక విలువలను మరియు మానవత్వాన్ని నాశనం చేస్తాయి, ఎందుకంటే మనుష్యులందరు ఒకే కుటుంబముగా, దేవుని తండ్రిగా పరిగణిస్తున్నారు.

శ్రీసభ గర్భస్థ పిండాలను దాచుకోవడం అనే విధానాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తుంది. ఎందుకంటే అది మానవ జీవితమునకు చాలా పెద్ద శిక్ష వేసినట్లే, చనిపోయేటట్లు చేసేందుకు వీలౌతుంది. పిండంలో జీవం ఉంది. అవి మానవ జీవం. దాన్ని దాయడం లేదా నాశనం చేయడం మానవత్వ విలువలను తుంగలో తొక్కినట్లే.

భూమి మీదకు వచ్చే ప్రతి శిశువును దేవుని యొక్క బహుమానంగా, దైవానుగ్రహంగా స్వీకరించాలి. ప్రేమలో వారిని పెంచి పెద్ద చేయాలి. అలాంటి విలువైన జీవమును అనేకమంది బలిపశువులను చేస్తున్నారు. మానవ జీవితం అనేది దేవుని యొక్క ప్రేమకు చిహ్నం. ఏమి అధికారముందని దేవుని ప్రేమను స్వార్థం కోసం నాశనం చేస్తున్నాము. శ్రీసభ జీవించేది ఇదే ప్రాణం గూర్చియే, అది దేవుని అనుగ్రహమని ఈ ఆధునిక కాలంలో నేర్పుతుంది.

## ఐ.వి.ఎఫ్. యొక్క ఫలితం

జూలై 25, 1978లో మొట్టమొదటి టెస్ట్‌ట్యూబ్ బేబీ "లూయిస్ బ్రౌన్" అనే ఓల్ట్‌హమ్ అనే ప్రాంతం ఇంగ్లండ్ దేశంలో జన్మించింది. బ్రిటిష్ శాస్త్రవేత్తలైనటువంటి ప్యాట్రిక్ స్టెప్‌టో మరియు రాబర్ట్ ఎడ్వర్డ్ వారి యొక్క పరిశోధన ఫలం ఈ బిడ్డ. అలానే 67 రోజుల తరువాత భారతదేశంలో కలకత్తా ప్రాంతంలో అక్టోబర్ 13, 1978న డా॥ సుభాష్ ముకోపాధ్యాయ్ యొక్క కృషికి ఫలితం "దుర్గ" అను "ప్రియ అగర్వాల్" అనే బిడ్డ ఐ.వి.ఎఫ్. ద్వారా జన్మించింది. అప్పటి నుండి ప్రపంచ నలుమూలలా ఈ విధానం ద్వారా అనేకమంది పిల్లలు జన్మించారు. ఇప్పుడు ఈ విధానం ఫలదీకరణం కేంద్రాలలో అందుబాటులో ఉంది.

ఈ ఐ.వి.ఎఫ్. విధానం విజయవంతమైన తరువాత దంపతులు ఇంక పిల్లల కోసం ఈ విధానంలో అనేక దారులలో బిడ్డలు కలగాలని ముందుకు వెళ్తున్నారు. అంటే వీర్యకణాలను కొనుక్కోవడం, పిండములను లేదా అండాలను దాత నుండి స్వీకరించడం ఈ విధానాన్ని హెట్రోలోగస్ ఫలదీకరణం అని అంటారు. ఈ విధానంతో విధవరాలు నపుంసకులు లేదా ఒంటరి స్త్రీలు కూడా తల్లి కాగలదు. తద్వారా బిడ్డలు వేరువేరు తండ్రులకు జన్మించవచ్చు. అంటే వీర్యకణాలు, దాతల ద్వారా భర్త చనిపోయిన తరువాత కూడ స్త్రీ బిడ్డకు జన్మనివ్వచ్చు. ఇంకా పిండం శీతల పరికరాలలో దాచినవి లేదు అంటే వేరేగా ఉంచిన దాని ద్వారా జన్మించవచ్చు.

## సంప్రదాయ ఐ.వి.ఎఫ్.

ఈ విధానంలో స్త్రీ యొక్క అండాలను, భర్త యొక్క వీర్యకణాలను సేకరించి బయట పరిశోధన కేంద్రంలో ఫలదీకరణం అయిన తరువాత గుడ్లను స్త్రీ గర్భంలోనికి ప్రవేశపెడతారు. ఈ ఫలదీకరణం జరగడానికి 3 నుంచి 5 రోజులు పడుతుంది. ఇది ఎక్కువగా తీసుకోవడానికి వెళ్లినవారు ఎవరంటే మగవారిలో ఫలదీకరణం యొక్క అవకాశాలు తగ్గి ఉండడం లేదా శస్త్ర చికిత్స విఫలమవడం, స్త్రీలలో ఫలోపియన్ ట్యాబ్‌లు బ్లాక్ అవడం జరిగితే ఈ విధానాన్ని ఆశ్రయిస్తారు.

ఇంకొక విధానం ఏమిటంటే వీర్యకణాన్ని మందుల సూదితో తీసుకొని స్త్రీ యొక్క గుడ్డులో ప్రవేశపెడతారు. అది కూడా ఒక వీర్యకణంనే. తద్వారా అది ఫలభరితమైన తరువాత పిండంగా తయారవుతుంది. ఈ విధానం మగవారలో వీర్యకణాలు తక్కువ శాతం ఉన్నవారు వీర్యకణాలను తగినంత ఇవ్వలేని వారికి ఇది చాలా ఉపయోగపడుతుంది.

## నీతిపరంగా ఐ.వి.ఎఫ్. విధానం ఏమిటి?

ఐ.వి.ఎఫ్. విధానం విడదీస్తుంది లేదా వేరు చేస్తుంది. సృష్టికార్యం మరియు బిడ్డలు కలుగడం. ఇది ఒక కంటితుడుపు విధానం సహజపరంగా బిడ్డలు కలుగలేని వారికి ఇది ఒక విధానం. ఒక దాతను ఆశ్రయించినపుడు ఐ.వి.ఎఫ్. విధానంలో అంటే ఆ దాత వీర్యకణాలు ఇవ్వచ్చు. అండాలు ఇవ్వవచ్చు. పిండాలను ఇవ్వవచ్చు. అద్దె గర్భం కావచ్చు ఈ విధానంతో వివాహం యొక్క ఔన్నత్యాన్ని తుంగలో తొక్కుతూ సృష్టికార్యం ద్వారా బిడ్డలకు జన్మనివ్వడానికి విడదీస్తుంది. వివాహ బంధంతో కాకుండ బయట బిడ్డలకు జన్మనిచ్చేటట్లు చేస్తుంది. కేవలం ఆధునిక పద్ధతుల ద్వారా వివాహ జీవితంలో కొంతమందికి ఉన్న నపుంసకత్వాన్ని అధిగమించేటట్ల చేస్తుంది ఈ విధానం. కాని ఈ విధానంతో మానవ నైతిక విలువలే ముప్పుతలెత్తుతుంది.

## సంప్రదాయ ఐ.వి.ఎఫ్.ను గురించి శ్రీసభ బోధన

1956లో 12వ భక్తినాధ పోపుగారు ఐ.వి.ఎఫ్. ద్వారా జరుగుతున్న పరిశోధనలను ఖండించారు. దాని యొక్క విధానాన్ని తిరస్కరించారు, పూర్తిగా అవి తప్పుడు విధానం. ఎందుకంటే జైగోట్స్ (పిండాలను) కేవలం పరిశోధనలకు ఉపయోగపడే వస్తువులుగా మరియు చాలా వరకు నాశనం చేస్తున్నారు. ప్రతి పిండంలో ప్రాణం ఉంది.

సృష్టికర్త భగవానుడు. జీవ ప్రదాత భగవానుడు. జీవానికి సకల జీవకోటికి ఆదినాధుడు భగవానుడు. అలాంటి సర్వశక్తిశాలి భగవానుడు మానవ జాతిని నమ్మి తాను ప్రసాదించే జీవాన్ని పదిలంగా కాపాడే బాధ్యతను, మానవ జాతి మనుగడను కొనసాగించే బాధ్యతను మానవుల చేతికి అప్పగించాడు. గనుక –

దేవుడు పోసే జీవాన్ని పెంచి పోషించే బాధ్యత మాత్రమే మానవులది తప్ప ప్రాణాలు తీసే హక్కు వారికి లేదు.

శిశువు తల్లి కడుపున పడిన క్షణం నుంచి ఆ పసిప్రాణం అపురూపమైంది, అమూల్యమైనది. గనుక గర్భస్థ శిశువు ప్రాణాలు కాపాడవలసిన బాధ్యత తల్లిదండ్రుల మీద సమాజం మీద ఉంటుంది. ఇందుకు విరుద్ధంగా జరిగే గర్భస్థ శిశు హత్యలు మహాపాతకాలు, ఘోరమైన నేరాలు. మానవులు తమ దాంపత్య జీవితంలో పాటించే లైంగిక విధానాలు గౌరవప్రదంగా ఉండాలి, పవిత్ర భావనతో వాటిని ఆచరించాలి. దాంపత్య ప్రేమకు సంతాన ప్రాప్తికి సమానమైన ప్రాధాన్యమివ్వాలి, సమతుల్యాన్ని పాటించాలి. ఈ విషయంలో కేవలం మన మనోభావాలు, మన ఉద్దేశాలు మంచివైతేనే చాలదు; ఇందుకు మనం పాటించే ప్రమాణాలు – మానవ సహజ ధర్మాలకు, మానవ చేష్టలకు అనుగుణ్యమైనవిగా ఉండాలి. దంపతులు పరస్పరం పూర్ణంగీకారంతో ఒకరికొకరు ఆత్మ సమర్పణం కావించుకోవడానికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలి, యదార్థమైన దాంపత్య ప్రేమ ఫలితంగానే సంతానాన్ని పొందాలి. ఇవన్నీ సక్రమంగా జరగాలంటే క్రైస్తవ దంపతులు తమ లైంగిక జీవితాలలో పవిత్రతను నియమనిష్ఠలతో పాటించాలి, ఒకరికి ఒకరు కట్టుబడి ఉండాలి. (జి.ఎస్. 51).

దోనుమ్ వీతె 114 సంఖ్యలో ఇలా బోధిస్తున్నాయి, "బిడ్డలు తండ్రి తల్లియొక్క ప్రేమపూర్వక కలయికలో నుండి పుట్టాలిగాని; సూదులు, మందులతో పుట్టినవాళ్లు ప్రేమతో పుట్టరు. యంత్రాల ద్వారా పుడతారు. బిడ్డయొక్క నైతిక హక్కు, "తల్లిదండ్రుల యొక్క ప్రేమకు చిహ్నంగా లోకంలో జన్మించాలిగాని యంత్రాల ద్వారా కాదు" ఐ.వి.ఎఫ్. పద్ధతిలో భార్యభర్తల యొక్క ప్రేమపూరిత కలయిక కొరవడుతుంది. అందులో దంపతుల యొక్క అవినాభావ సంబంధాన్ని, బిడ్డను ప్రేమపూరిత కలయికలో జన్మనివ్వడానికి ఆస్కారం లేదు. ఐ.వి.ఎఫ్. ద్వారా జన్మించిన బిడ్డ ఒక యంత్రం ద్వారా తయారు చేయబడిన వస్తువుతో సమానము. కాబట్టి ఐ.వి.ఎఫ్. విధానం ఒక అనైతిక పద్ధతిగా పరిగణించి తృణీకరించాలి.

## అనేక పద్ధతులతో - విధానాలతో కూడిన ఫలదీకరణం

వివాహబంధంలో ఒకే విధానంలో అంటే భర్త - భార్య యొక్క వీర్యకణం లేదా అండం వల్ల కూడ ఐ.వి.ఎఫ్. పద్ధతిలో బిడ్డకు జన్మనివ్వకపోతే, అనేక పద్ధతులతో కూడిన ఐ.వి.ఎఫ్. ద్వారా జన్మనివ్వవచ్చు అని చెబుతుంది. దీనినే హెట్రోలోగస్ ఐ.వి.ఎఫ్. అంటారు. భర్త భార్యల నుండి తగినంత ఫలదీకరణం లేకపోతే ఒకటే మార్గం వీర్యస్కలనాలను లేదా అండాలను దాతల నుండి తీసుకోవడం ఒక్కటే ఉత్తమమార్గం. అద్దె గర్భం కూడ అక్కరకు వస్తుంది, ఎందుకంటే ఒక స్త్రీ గర్భం ధరించలేని స్థితిలో ఉంటే అద్దె గర్భాన్ని కూడ ఆశ్రయిస్తారు. కొన్నిసార్లు స్త్రీ తన యొక్క అనారోగ్య సమస్యల వలన గర్భసంచిలో ఉన్న సమస్యల వలన కూడ గర్భం దాల్చడానికి చాలా తక్కువ అవకాశాలు ఉన్నాయి. ఈ విధంగా సైన్స్ అనేక వింత విధానాలతో బిడ్డను కనడం ఒక సులభమైన పద్ధతిగా చూపిస్తుంది. మరి ఎంతవరకు అనేకమైన పద్ధతులు న్యాయపరమని ఒప్పుకోగలం. వీటి గూర్చి శ్రీసభ బోధిస్తున్న అనేక పద్ధతులలో కూడిన ఐ.వి.ఎఫ్. విధానం గురించి మనం ఇప్పుడు తెలుసుకోవాలి.

## అనేక పద్ధతులు, విధానాల యొక్క ఐ.వి.ఎఫ్. గురించి శ్రీసభ బోధన

12వ భక్తినాథ పాపుగారు పూర్తిగా నిక్కచ్చిగా మూడవ వ్యక్తిని సృష్టికార్యములో లేదా బిడ్డలు కలగడానికి ప్రయత్నించే విధానాన్ని తిరస్కరించారు, తృణీకరించారు. కేవలం భార్యభర్తలకు మాత్రమే ఒకరి శరీరం పట్ల ఒకరికి అధికారం ఉంది బిడ్డలకు జన్మనిచ్చి జీవం పోయడానికి ఈ అధికారం వేరే వ్యక్తులకు లేదు, యంత్రాల ద్వారా బిడ్డలను కనేటట్లు చేయడం అనైతికం.

దోనుమ్ వీతె అనే శ్రీసభ అధికారపత్రంలో మనం చూడవచ్చు. శ్రీసభ ఎంత నిక్కచ్చిగా నిరాకరిస్తుందో మూడవ వ్యక్తిని కలుగజేసుకుని యంత్రాల ద్వారా బిడ్డకు జన్మనివ్వడం అంటే వీర్యస్కలనం, అండాలు, పిండాలు మరియు అద్దె గర్భంను పాటించడం శ్రీసభ వ్యతిరేకిస్తుంది. ఈ విధానాల ద్వారా వివాహం యొక్క ప్రాముఖ్యత, ఏకత్వంకు వ్యతిరేకం, బిడ్డ యొక్క నైతిక హక్కు తల్లి సహజకార్యంలో గర్భం దాల్చి వివాహ జీవితం నుండి, వివాహ జీవితం ద్వారా బిడ్డను ప్రపంచంలోనికి తీసుకుకోవాలి.

శ్రీసభ ఎందుకు ఈ విధానాన్ని తిరస్కరిస్తుందంటే, ఒకసారి ఆమోదిస్తే పెళ్లికాని అమ్మాయి, విధవరాలు, నపుంసకులు, తల్లి అయ్యే అవకాశాలు చాలా ఎక్కువ; కాని నైతికంగా ఇది సృష్టికి విరుద్ధం. అద్దె గర్భం కూడ నైతికంగా వ్యతిరేకంగా నిరాకరించబడుతుంది. ఎందుకంటే ఈ విధానంలో దంపతుల యొక్క అవినాభావ ప్రేమను సృష్టికార్యమును, వివాహబంధం ద్వారా తల్లి అయ్యే అవకాశం అద్దె గర్భం ధరించిన స్త్రీకి ఉండదు. ఇది బిడ్డయొక్క నైతిక హక్కును, గౌరవాన్ని త్రొక్కివేసినట్లవుతుంది. బిడ్డ యొక్క నైతిక హక్కు ఏమిటంటే తల్లి గర్భం ధరించి, 9 నెలలు మోసి ప్రపంచంలోకి తీసుకువచ్చి తల్లిదండ్రులు పెంచి పెద్ద చేయాలి (దోనుమ్ వీతె 113).

**ముగింపు**

కతోలిక దైవశాస్త్ర పండితులు ఏక కంఠంతో ముక్కుసూటిగా బోధిస్తున్నారు అనేక శాస్త్రీయ పద్ధతులైనా లేక ఒక పద్ధతి అయిన ఐ.వి.ఎఫ్.ను అనైతికంగా పరిగణిస్తున్నారు. ముఖ్యమైన ఉద్దేశం ఏమిటంటే మొట్టమొదటిగా వివాహం యొక్క ప్రాముఖ్యత, ఏకత్వం, బిడ్డకు వివాహంలో జన్మనివ్వడమును వివాహమును విడదీస్తుంది. వివాహబంధం యొక్క విలువలను, ప్రాముఖ్యతను దిగజార్చేటట్లు చేస్తుంది. మానవుని యొక్క నైతిక గౌరవమును హీనంగా చూపిస్తుంది. గర్భం ధరించడం వివాహ బంధంలోనే జరగాలి అది సరియైన నైతికంగా మూడవ వ్యక్తి ప్రవేశించాలి. యంత్రం, మందులతో పరిశోధనతో బిడ్డలకు జన్మనిచ్చేటట్లు చేస్తే అది మానవ నైతిక విలువలకు వివాహ బంధమునకు, కుటుంబమునకు వ్యతిరేకం. ఏ దైవశాస్త్ర పండితుడు కూడా ఐ.వి.ఎఫ్.ను నైతికంగా ఆమోదించటములేదు. గర్భం ధరించడం, బిడ్డకు జన్మనివ్వడం అనేది కేవలం వివాహం, వివాహ బంధమునకు చెందినది. వివాహ బంధమునకు బయట బిడ్డలను కంటే అది దేవుని సృష్టికి, మనిషి గౌరవమునకు, ముఖ్యంగ బిడ్డ యొక్క నైతిక హక్కుని వ్యతిరేకించినట్లే. దాంపత్య జీవితం యొక్క ప్రేమకు చిహ్నం బిడ్డలు.

❊ ❊ ❊ ❊

# ౬. అద్దె గర్భం (సరోగసీ)

**- బ్రదర్ శీలం ప్రిన్స్ జెవియర్**



**పరిచయము**

ఎ. సరోగసీ అంటే ఏమిటి ?

బి. సరోగసీ లో రకాలు

సి. సరోగసీ ప్రక్రీయ కార్యక్రమం

డి. బైబిల్‌లో సరోగసీ గూర్చి

ఇ. సరోగసీ సంబంధించిన నైతిక సమస్యలు

ఎఫ్. మతంలో సరోగసీ గూర్చి

జి. తిరుసభలో సరోగసీ గూర్చి

హెచ్. సరోగసీ వ్యతిరేకంగా ఉద్యమాలు దాని ప్రాముఖ్యత మరియు చట్టం.

**పరిచయము**

మహిళ జీవితంలో మాతృత్వం అత్యంత గౌరవనీయమైన మరియు ఉత్తమమైన దశగా చెప్పవచ్చు. వివాహం ఒక సంసారిక అంతస్థు, ఇందులో ప్రతి దంపతులకు పిల్లలను కలిగి ఉండాలనే కోరిక ఉంటుంది. అయినప్పటికీ, వంధ్యత్వం వలన ఈ కోరిక నెరవేరకపోవచ్చు. అతిస్టెడ్ రిప్రోడక్టివ్ టెక్నాలజీ (రెగ్యులేషన్) బిల్లు 2010 ప్రకారం, ప్రపంచ వ్యాప్తంగా 15 శాతం జంటలు వంధ్యత్వానికి గురైయ్యారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ (డబ్ల్యూ.హెచ్.ఓ) ప్రపంచ ఆరోగ్య సంస్థ వంధ్యత్వాన్ని వ్యాధిగా ప్రకటించింది మరియు భారతదేశం అంచనా 19-20 మిలియన్లు పిల్లలు కనలేని జంటలుగా నివేదిస్తుంది. అందువలన, వంధ్యత్వం అత్యంత సాధారణ వైద్య మరియు సామాజిక సమస్యలలో ఒకటిగా

మారింది. వివాహం కూలిపోవడం, విడాకులు తీసుకోవడం, విడిపోవడానికి, వంధ్యత్వం కారణం అయ్యింది మరియు భారి మానసిక పరిణామాలకు కూడా కారణమైయింది. పురాతన కాలం నుంచి పిల్లలని కలిగి ఉండాలి అనే కోరిక దత్తత ద్వారా సంతృప్తి చెందింది, కానీ, నేడు పాశ్చాత్య దేశాలలో దత్తత చట్టం సార్వత్రికం కాదు.

విజ్ఞాన మరియు సాంకేతిక పరిశ్రమలలో అపారమైన మార్పులు చోటు చేసుకోవటం వలన సరోగసీలో వివిధ ఆర్ట్ పద్ధతులు అందించడం జరిగింది. అవి ఏమనగా పురోగతి కృత్రిమ ప్రమేయం, ఇన్ విట్రో (గాజు పరికరంలో) ఫెర్టిలైజేషన్ (ఐవిఎఫ్) మరియు ఇంట్రాసైటో ప్లాస్మిక్ స్పెర్మ్ ఇంజెక్షన్ (ఐసియస్ఐ) లేదా సరోగసీ. ఈ మధ్య సరోగసీ వంధ్యత్వ జంటలకు, ఒకే వ్యక్తి మరియు స్వలింగ, లెస్బియన్ వ్యక్తులకు వారి యొక్క సృజన పిల్లలను పొందటానికి ఎంపికగా మారింది.

నేను ఈ విషయాలను ఎనిమిది భాగాలుగా విభజించి వాటి యొక్క సంపూర్ణ దృష్టికోణం ఇవ్వాలని ప్రయత్నం చేసాను. ఐహికమైన వ్యక్తులు ఈ పద్ధతులను సృష్టి పై ఒక విజయంగా భావిస్తారు. ఎందుకంటే ఒక స్త్రీ పిల్లలను కనటం ద్వారా పరిపూర్ణం అవుతుంది. కానీ తిరుసభ భోధనలు ఐహికమైన వ్యక్తుల ఆలోచన నుండి మారుతుంది. ఆమె వంధ్యత్యం “ఒక క్లిష్టమైన విచారణ” అని పిలుస్తుంది మరియు “పిల్లలను కలిగి ఉండాలనే భార్యల బాధను గ్రహించి సానుభూతిని వ్యక్తపరుస్తుంది. అదే విధంగా శారీరక వంధ్యత నిజానికి వివిధ ప్రముఖ సేవలకు దారి చూపుతుంది. అవి దత్తత, మరియ ఇతర కుటుంబాలకు విద్య సహాయం లేదా పేదలకు, వికలాంగ పిల్లలకు సేవ చేసే అవకాశమును ఇస్తుంది.

**సరోగసీ అంటే ఏమిటి?**

సరోగసీ అనే పదము లాటిన్ పదం 'సరోగాటుస్' (సూపర్ ఓవర్ + రోగారె అడుగు) సర్రోగేర్ అనే గత పాత్రలో నుండి వచ్చింది. దీని అర్థం 'ప్రత్యామ్నాయంగా ఎంపిక, ఇది 15వ శతాబ్దానికి చెందినది. సాధారణంగా

దీని అర్థం ప్రత్యామ్నాయం, ముఖ్యంగా ఒక వ్యక్తి ఒక నిర్ధిష్ట పాత్రలో మరొకరికి ప్రాతి నిధ్యం వహించుట. ఆధునిక వాడుకలో ఈ పదం యొక్క అర్థం సాధారణంగా కృత్రిమ గర్భధారణ ద్వారా గర్భిణిగా మారడం లేదా ఫలదీకరణ అండం చికిత్స ద్వారా మరోక స్త్రీకి పిండమును మోయుటను గూర్చి ఉంటుంది.

కృతిమ ప్రమేయంలో పురుషుని వీర్యాన్ని స్త్రీ సాధారణ సాంగత్యము లేకుండా ప్రవేశపెట్టడం, (ఎ.ఐ.హెచ్.) హోమోలోగస్, అనగా భర్త వీర్యం ద్వారా ఫలధీకరణ (ఎ.ఐ.డి.) హెటోరోలోగస్ లేదా దాత వీర్యం ద్వారా ఫలధీకరణ సహాయం చేయు ప్రమేయం లో సెర్వికల్ చెంచా మరియ సిరంజి ద్వారా సాధారణ సాంగత్యము జరిగెట్లుగా చర్యలు తీసుకుంటారు.

సాధారణంగా సరోగసీ ఒక స్త్రీ, వైద్యపరంగా లేదా శారీరక కారణాల వల్ల పిల్లలను కనలేని స్త్రీ కోసం గర్భాన్ని దాల్చి శిశువును ఇస్తుంది. ఇది చాలా చెల్లింపుతో కూడిన విషయం. ఇందులో ఇన్‌విట్రో ఫలదీకరణం ద్వారా గర్భధారణ సాధించవచ్చు. దీనిలో ప్రయోగశాలలో ఉంచబడిన గుడ్డును స్త్రీ గర్భంలోకి ప్రవేశపెడుతారు. ఎవరైతే ఒక్క స్త్రీ లేదా ఒక్క జంట కోసం గర్భధారణ మోస్తారో వారిని 'సరోగెట్' అని అంటారు. ఒక్క సరోగట్ స్త్రీకి అందించిన పిల్లలలో సృజన సంబంధం ఉండొచ్చు, ఉండకపోవచ్చు. పిల్లల తల్లిగా పిలువబడ్డానికి సాధారణంగా ఒక్క సరోగెట్ ఇష్టపడదు.

**ఉద్దేశించిన తల్లిదండ్రులు**

- ❖ ఉద్దేశించిన తల్లిదండ్రులు సరోగసే ద్వారా జన్మించిన పిల్లల చట్టపరమైన తల్లిదండ్రులు
- ❖ ఉద్దేశించిన తల్లిదండ్రులు పిల్లలను కలిగి ఉండకపోవడం వలన సరోగసీ మార్గాన్ని ఎంపిక చేసుకొని తల్లిదండ్రులు అవ్వాలి అని కలలు కంటారు.
- ❖ వీరు భిన్నలింగ లేదా స్వలింగ జంటలు కొందరు వివాహం చేసుకొన్న వాళ్లు లేదా సహజీవన చేయువారు.

- ఒక తల్లిదండ్రులు క్రమం (ఇది తల్లిదండ్రుల సర్రోగేటి నుండి ఐ.పి. లకు బదిలీ చేయబడిన మార్గం) కోసం దరఖాస్తు చేసుకోవటానికి, ఒక జంటలో, ఐ.పిలలో కనీసం ఒక్కరు సరోగసీ ద్వారా జన్మించిన బిడ్డ యొక్క జన్యు మాతృత్వం అయి ఉండాలి.
- ఐ.పిలు సాధారణంగా పిల్లల తల్లిదండ్రులని సూచించటానికి ఇష్టపడతారు.

**ఎందుకు ప్రజలు సరోగసీ ఏర్పాటులలో పాలుగొంటారు**

పురుషులు లేదా మహిళలు ఒక సరోగసీ ఏర్పాటులోకి ప్రవేశించడానికి సంభావ్యంగా చెల్లుబాటు అయ్యే కారణాలు.

- ఒక మహిళ గర్భవతిగా కాలేని పక్షాన లేదా వైద్య కారణాల వల్ల ఆమె గర్భవతి అయినట్లయితే ఆమెకు లేదా పిల్లవాడికి హాని కలిగించే ప్రమాదం ఉన్నటైతే.
- ఒక అకాల మెనోపాజ్ (ఋతుక్రమం ఆగిపోవటం) తరుచుగా క్యాన్సర్ చికిత్స కారణంగా.
- ఒక గర్భాశయాన్ని లేదా అసాధారణ గర్భాశయం వలన స్వలింగ జంటలు (పురుషులు లేదా స్త్రీ) లేదా వ్యక్తులు వారి సొంత వీర్యం లేదా గుడ్లు, లేదా దాత  వీర్యం, గుడ్ల ద్వారా ఒక బిడ్డ ఉండాలని కోరుకున్నపుడు.
- ఎవరికైతే మరల ఐ.వి.ఎఫ్. ప్రయత్నాలు విఫలమయ్యామో
- ఒక ఐ.వి.ఎఫ్. చికిత్సా కార్యక్రమానికి చేరిన ఒక జంట, సిల్వలో పిండాలను కలిగి ఉండవచ్చు మరియు ఆ స్త్రీ మరణించినట్లయితే, పురుషుడు భాగస్వామి ఒక సరోగేటు నియమించి, ఒక బిడ్డకు/పిల్లవాడిని జన్మ నివ్వడానికి ఏర్పాట చేసుకోవచ్చు.
- స్త్రీలు ప్రసవ వేదన అనుభవించకుండా అదేవిధంగా వాళ్ళ సౌందర్యాన్ని కొల్పోకుండా ఉండుటకు మరియు సి. సెక్షన్ చికిత్సకు పొందకుండా ఉండటానికి సరోగసీ విధానాన్ని ఆశ్రయిస్తారు.

**సరోగసీ ద్వారా శిశువులను కలిగే అవకాశం ఏమిటి?**

ఇది అనేక అంశాలపై ఆధారపడి ఉంటుంది, వాటిలో :

❖ గుడ్డు లేదా వీర్యం అందించే వ్యక్తి యొక్క వయస్సు

❖ సర్రోగేట్ వయస్సు

❖ సర్రోగేట్ మరియు గుడ్డు లేదా వీర్యం ఇచ్చువారి జీవనశైలి.

❖ గర్భాశయం సర్రోగేట్‌కు బదిలీ అయినప్పుడు అభివృద్ధి దశ. (2–3 రోజులు లేదా 5 రోజుల పిండం).

**సరోగసీ ఆరంభం**

మొదటి “అధికారక” చట్ట బద్ధమైన సరోగసీ ఒప్పందం 1970 లో యూ.ఎస్. లో బేబి యం గా పిలవబడే చిడ్డతో రూపొందించబడింది. అదే సమయంలో సరోగసీ ప్రపంచంలో మొట్టమొదటి “టెస్ట్ ట్యూబ్” బిడ్డ లూయిస్ జాయ్ బ్రౌన్ తో జాతీయ మరియు అంతర్జాతీయ వార్తగా వెలుగులోకి వచ్చాయి. ప్రపంచ రెండవ మరియు భారత దేశం యొక్క మొట్టమొదటి ఐ.వి.ఎఫ్ (ఇన్‌విట్రో ఫెటిలేషన్) శిశువు, కనుప్రియ అలియాస్ దుర్గ అక్టోబర్ 3, 1978న కలకత్తాలో జన్మించింది.

**సరోగసీ లో రకాలు**

సరోగసీ లో నాలుగు రకాలు ఉన్నాయి.

1. సాంప్రదాయ
2. గర్భధారణ
3. వ్యాపారిక (వాణిజ్య)
4. ఆల్ట్రుయిస్టిక్

**1. సాంప్రదాయ సరోగసీ (స్ట్రెయిట్ సరోగసీగా పిలువబడుతుంది)**

గర్భధారణ సాధించడానికి సరోగేట్ తన సొంత గుడ్లను అందించిన్నపుడు సాంప్రదాయ సరోగసీ అంటారు. ఉద్దేశించిన తండ్రి, ఒక భిన్న లింగ లేదా పురుష స్వలింగ సంపర్క సంబంధమైన, వ్యక్తులు ఇంట్లో స్వీయ – వీర్యం సేకరించడం ద్వారా లేదా గర్భధారణ క్లీనిక్ సహాయంతో కృత్రిమ వీర్యం సేకరించె పద్ధతి ద్వారా గర్భధారణ కోసం ఒక వీర్యం నమూనాను అందిస్తారు.

ఒక మనిషి భార్య గుడ్ల ఉత్పత్తి చేయలేక పోవటం వలన సాంప్రదాయ సరోగసీలో పిల్లవాని జీవ సంబంధమైన తల్లి అవుతుంది. ఎందుకంటే పుట్టిన పిల్లవాడు అమె యొక్క గుడ్డు మరియ తండ్రి యొక్క వీర్యం సహాయంతో పుట్టాడు.

**2. గర్భదారణ సరోగసీ (హోస్ట్ సరోగసీ అని కూడా పిలుస్తారు)**

గర్భదారణ సాధించడానికి సరోగేట్ తన స్వంత గుడ్డును అందించనప్పుడు గర్భ సంబంధమైన సరోగసీ అవుతుంది. అటువంటి గర్భాలలో, పిండాలను గాజు పరికరంలో (విట్రోలో) సృష్టించి, సరోగేట్ యొక్క గర్భాశయంలోకి బదిలీ చేయబడుతాయి.

1. ఉద్దేశించిన తండ్రి లేదా దాత యొక్క వీర్యం ద్వారా ఉద్దేశించిన తల్లి గుడ్లు ఫలవంతం చేయబడుతుంది.

2. ఉద్దేశించిన తల్లి తన సొంత గుడ్లను వాడని పక్షాన లేదా ఐపి (ఐ.పి)లు స్వలింగ సంపర్క జంటలు ఉన్నపుడు, ఉద్దేశించిన తండ్రి యొక్క వీర్యం, ఫలవంతమైన దాత యొక్క గుడ్లను చేసుకొని ఫలదీకరన చేస్తారు.

**3. వ్యాపారిక (వాణిజ్య) సరోగసీ**

ఇది సర్రోగేట్ తల్లికి బహుమానమివ్వడం, ఆమె సరోగసీ విధానములో పాల్గోన్నందుకు పరిహార జీతం ఇవ్వబడుతుంది. ఈ చెల్లింపు వైద్యపరమైన వ్యయాలు కాకుండా ప్రమాణ సదుపాయాలతో సహా గర్భంకు సంబంధించిన, ఆమె సమయం మరియు నిస్వార్థ ప్రయత్నాలతో పాటు ఇతర ఖర్చులు కూడ కలిగి ఉంటుంది.

**4. ఆల్ట్రూయి స్టిక్ సరోగసీ**

గర్భిణిగా మారడానికి మరియు ఉద్ధేశించిన తల్లిదండ్రులకు శిశువును ఏ విధమైన బహుమానం ఆర్థిక పరిహారం లేకుండా పంపిణీ చేయడంలోనూ సరోగేట్ తల్లిని దాచిపెట్టవలెను అని ఇది సూచిస్తుంది. కానీ, ఈ సందర్భంలో సరోగేట్ తల్లి ఇప్పటికి గర్భ సంబంధిత ఖర్చులకు పరిహారం పొందవచ్చు. ప్రపంచంలోని కొన్ని ప్రదేశాలలో, వాణిజ్యం సరోగసీ చట్ట విరుద్ధం మరియు ఇతర ప్రాంతాలలో గర్భ సంబంధమైన సరోగసీ నిషేదించబడింది.

## సి. సరోగసీ ప్రక్రియ కార్యక్రమం

సరోగసీ పని మరియు ప్రక్రియ ఎలా కలిగి ఉంటుంది? ప్రజలు కలుసుకున్న క్లినిక్ మరియు నిపుణుల ఆధారంగా కొంత సౌలభ్యత ఉంటుంది.

### మొదటి మెట్టు

సరోగసీ పద్ధతికి సిద్ధపడే వ్యక్తులు ప్రారంభ సంప్రదింపులు అనేక మార్గాల ద్వారా చేయవచ్చు.

- ❖ వీరి స్థానిక సాధారణ వైద్యునితో చర్చించినపుడు, వారిని సంతానోత్పత్తి నిపుణుడితో ప్రత్యక్ష సంప్రదింపుల కొరకు పంపవచ్చు.
- ❖ వీరి గతంలో (ఎఆర్‌టి) అర్ట్‌ను ప్రయత్నించినట్లేతే మీ ప్రస్తుత సంతానోత్పత్తి నిపుణులను సంప్రదించాలి.

### రెండవ మెట్టు

సరోగసీతో ముందుకు వెళ్ళటానికి మీరు ఒక సరోగేటుగా వ్యవహరించడానికి సిద్ధమైన వ్యక్తిని కనుగొనవలసి ఉంటుంది. సరోగేట్ కోసం ప్రకటనల పై పరిమితులు ఉన్నాయి. మరియు సూచించిన ధర కంటె ఎక్కువగా సరోగేట్‌కు చెల్లించటానికి అనుమతి లేదు. సరోగేట్ మరియు ఆమె భాగస్వామి, ఏవరైన ఉంటే వారి పూర్తి ప్రమేయంతో కొన్ని విషయములు చర్చించడం ముఖ్యం.

### మూడవ మెట్టు

సంతానోత్పత్తి నిపుణుడు ఉద్దేశించిన తల్లి దండ్రులకు మరియు సరోగేట్‌కు, సరోగసీ విధానం కోసం, కొన్ని వైద్య అంచనాలు చేస్తారు. హెపటైటిస్ మరియు హెచ్.ఐ.వి. సహాసంక్రమణ కోసం తనిఖీ చేయటానికి అన్ని పార్టీల నుండి తోలి రక్త పరీక్షలు తీసుకోబడతాయి. ఈ సంప్రదింపులో అన్ని పార్టీల వైద్య సమస్యల సంక్షిప్త వివరణ కూడా చర్చించబడవచ్చు.

### నాలుగవ మెట్టు

ఉద్దేశించిన తల్లిదండ్రులు మరియు సరోగేట్ అర్ట్ (ఎఆర్‌టి) క్లినిక్లో నమోదు చేయబడుతారు.

**ఐదవ మెట్టు**

సరోగసీ పూర్తి సమాచారంతో కూడిన నిర్ణయంగా ఉండాలి. ఉద్దేశించిన తలిదండ్రులు మరియు సరోగేట్ భాగస్వామి (ఎవరైన ఉంటె) సహా అన్ని పార్టీలకు ప్రత్యేక మరియు ఉమ్మడి సలహాలు మరియు స్వతంత్ర మానసిక అంచనాకు నిర్వహించబడుతుంది. సంభవ్య సరోగేట్ మంచి శారీరక ఆరోగ్యం, ఆర్థిక, స్థిరత్వం, స్థితిస్థాపకంగా బాధ్యత మరియు సానుభూతితో ఉండాలి మరియు తన స్వంత కుటుంబాన్ని కలిగి ఉండాలి.

**సరోగసీ యొక్క వైద్య సమస్యలు ఏమిటి**

❖ అర్ట్ (ఎఆర్టి) యొక్క అన్ని పద్ధతుల్లోనూ సారూప్యమైన కొన్ని సూత్రాలు ఉన్నాయి. వీటిలో ఇవి ఉంటాయి.

❖ చికిత్స ఫలితంగా జన్మించిన పిల్లలపై ప్రభావాలు –4ఎవ్ చికిత్స ద్వారా శిశువుకు ముందుగా జన్మించినందుకు ఎక్కువ అవకాశం ఉంది. మరియు అందువల్ల సాధారణ బరువు కంటె తక్కువ బరువుతో పిల్లలు ఉంటారు.

❖ గుడ్డు అందించెవారి మీద ప్రభావాలు – హాట్ ఫ్లాషిస్ డి ప్రెషన్ లేదా చికాకు, తలనొప్పులు మరియు విశ్రాంతి లేకపోవడంతో సహా సూచించిన సంతానోత్పత్తి మందులకు ప్రతి స్పందనలు కడుపు నొప్పి, వికారం, వాంతులు, శ్వాస మరియు మణికట్టుకు కారణమవుతుంది. ఇది అండాశయ హైపర్ స్టీమ్యులేషన్ సింట్రోమ్ యొక్క చిన్న ప్రమాదం కూడా ఉంటుంది.

❖ **సరోగేట్ మీద ప్రభావాలు :** హెచ్.ఐ.వి మరియు హెపటైటిస్ యొక్క అరుదైన ప్రమాదం కూడా ఉంది. ఈ ప్రమాదాన్ని తొలగించడానికి సరోగసీలో పాల్గొన్న అందరి యొక్క తప్పనిసరి స్క్రీనింగ్ అవసరం. భద్రతను పెంపొందించడానికి, పిండాలను కూడ ఆరు నెలల పాటు నిర్ధేశిస్తారు. ఈ సమయంలో క్లినిక్ నుండి క్లినిక్ వరకు మారవచ్చు. అంతిమంగా, పిండం బదిలీతో ముగిసేముందు, ఏవైన జబ్బులు లేదా వ్యాధులు రెండవసారి పరిక్షించబడతాయి.

## బైబిల్‌లో సరోగసీ గూర్చి

బైబిలులోని చట్టం మరియు సంప్రదాయం పురాతన కాలం నుండి తెలిసిన ఒక ఆచారంలో దంపతులు మరొక మహిళను ఏర్పాటు చేసి, పురుషుడు ఆమె ద్వారా తన భార్యకు పిల్లలను కనవచ్చును. ఈ విధంగా పుట్టిన బిడ్డను ఆ దంపతులు పెంచుతారు, విడాకులు నివారించడానికి ఒక గొడ్రాలు స్త్రీ ఈ అభ్యాసాన్ని ఉపయోగించుకోవడచ్చు. ఔషధం, సాంఘిక ఆచారాలు మరియు చట్ట విరుద్ధాలలో అనేక పురోగమనాలు ఆధునిక వాణిజ్య సరోగసీ అభివృద్ధికి దారి తీశాయి. పిల్లలకు జన్మనివ్వ గల స్త్రీని ఉపయోగించి, వృద్ధాప్యంలో పిల్లలు కనలేని అబ్రహాము మరియు సారాకు పిల్లవాడు కలుగుతాడు అని ఆదికాండము 16వ అధ్యాయంలో చుస్తాము. సారా పిల్లలను కనలేకపోయింది. అందువల్ల ఆమె తన సేవకురాలైన హాగరును అబ్రహామునకు ఇచ్చి, ఆమె పిల్లలను కలిగి ఉంది. ఆ రోజులలో ఇది ఒక సాధారణ ఆచారంగా ఉండేది. ఎందుకంటే పిల్లల్లేని స్త్రీ తన స్నేహితులు మరియు కుటుంబ సభ్యుల మధ్య సిగ్గుపరుచబడేవారు.

వివాహం రెండు వ్యక్తుల మధ్య రూపొందించబడింది, మరియు పిల్లలు ఆ అన్యోన్యత ద్వారా జన్మిస్తారు. (ఆదికాండము 1:28,2:24). రెండు వ్యక్తుల మధ్య మూడవ వ్యక్తిని తీసుకురావడం మూడవ తల్లిదండ్రులను కలిగి ఉంటుందా?

## సరోగసీకి సంబంధించిన నైతిక సమస్యలు

ప్రతి సరోగసీ విధానం గుడ్లను/అండాలను సంపాదించి వాటిని శరీరం బయట ఫలదీకరణం చెందిస్తుంది. ఇవి సూక్ష్మ ప్రాణులుగా లేదా సూక్ష్మ మానవులుగా ఉండటం చేత, చాలామంది యవ్వనస్థులు పెద్దవారు, వీనిని కొనడానికి మొగ్గుచూపుతున్నారు. కాని సరోగసీ విధానం అందరిని కించపరచే ప్రక్రియ అని తెలుసుకోలేకపోతున్నారు.

1. సరోగసీ చట్టాన్ని, పిల్లల్ని తయారుచేసే ప్రక్రియగా లాగివేస్తుంది. ఏదైతే సాధారణంగా, రహస్యంగా మరియు ప్రేమ పోరలలో జరగాల్సిన ప్రక్రియ, ఈ సరోగసీ విధానం ద్వారా వీర్యంను మరియు అండాన్ని శరీరం బయట ఫలీదికరణం చేయడం ద్వారా, ఇది ఒక వాణిజ్య పరమైన మరియు చట్ట పరిధిలోకి వచ్చింది.

ఈ సరోగసీ విధానంలో ఐదుగురు వ్యక్తులు వేరువేరుగా పరీక్షించబడతారు ఈ విధానంలో వారు వేరువేరుగా ప్రత్యేక భూమిక పోషిస్తారు. అండదాత, వీర్యదాత, గర్భం ధరించే వాళ్ళు మరియు ఒకటి లేదా అంతకంటే ఎక్కువ ఉద్దేశించిన తల్లిదండ్రులు.

**2. తల్లిదండ్రులు మరియు పిల్లల మధ్య కృత్రిమ స్థితిని కల్పించి వేరుపరుచుట**
తొమ్మిది నెలలు మోసిన స్త్రీకి, చట్ట పరంగా తల్లిగా గుర్తించబడవల్సిన అవసరం లేదు. తను చట్టపరంగా తల్లి కూడా కాదు. తల్లి భాద్యత ఆమెది కాదు. అలాగే ఈ చట్టం ప్రకారం అండం మరియు వీర్యదాతలు పుట్టిన బిడ్డకు "చట్టబద్ధమైన అపరిచతులే".

**3. మానవుల మధ్య ఒక సంతను సృష్టిస్తుంది :** ఈ సరోగసీ విధానం ప్రజలు ఇతరులను కొనుటకు, అమ్ముటకు బాటలు వేస్తుంది. చిన్నవారు మరియు యవ్వనులైన కూడా ఇలాంటి విధానాన్ని అమలు పరుస్తుంది.

**4. గర్భస్రావం :** ఈ సరోగసీ విధానం కొన్నిసార్లు "ఎంపిక చేసి తగ్గించు అనే కాంట్రాక్టు విధానాన్ని అనుసరిస్తుంది. అందువలన కొన్ని ఫలధీకరణం చెందిన పిల్లలను చంపటం జరుగుతుంది. అలాగే వైద్యుడు, అండాలను ఎక్కువ మోతాదులో చొప్పించి, ఎక్కువ అండాలను ఫలధీకరించుటకు కృషి సల్పుతుంది.

**5. ఘనీభవించి పిండములు :** అదనపు పిండములు సృష్టించబడి అవి ఉపయోగించబడనట్లయితే లేదా అమర్చబడనట్లైతే అవి నిరవధికంగా స్తంభింపచేయబడతాయి లేదా తక్షణమే నాశనం చేయబడతాయి లేదా పరిశోధనకు "విరాళంగా" ఇవ్వబడతాయి.

యుజెనిక్స్ సర్రోగేట్స్ కొన్నిసార్లు ఉద్దేశించిన తల్లిదండ్రుల వివరణ ప్రకారం పిల్లలు లేనిచో నిర్ధేశాలకు అనుగుణంగా కొందరి పిల్లలను గర్భస్రావం చేయటం (లేదా చంపటం) చేయాల్సి వస్తుంది.

**బంధాలు విడగొట్టుట :** గర్భస్థ శిశువుకు గర్భం ధరించిన తల్లికి, మధ్య బంధాన్ని గర్భధారణ సమయంలో ముఖ్యమైనదిగా పరిగణించి తరువాత వారి బంధాన్ని త్రెంచేస్తారు.

**స్త్రీని బాహ్యమైనదిగా పరిగణించడం :** గర్భం ధరించిన తల్లి కేవలం తను గర్భందాల్చడానికి మాత్రమే సహాయపడుతుంది. ఆమెకు ఆ బిడ్డకు ఎలాంటి చట్టపరమైన మరియు మానసికోద్వేగ సంబంధం ఉండదు.

**గర్భం ధరించిన తల్లి పిల్లవానికి దగ్గరైనచో :** గర్భం ధరించిన తల్లి బిడ్డ జన్మించిన తర్వాత, పిల్లవానికి దగ్గరై బిడ్డను ఇచ్చుటకు నిరాకరించుటకు ఆస్కారం ఉంది. కాని కాంట్రాక్టు ప్రకారం, ఆమెకు ఆ బిడ్డకు మధ్య ఎటువంటి సంబంధం ఉండదు. ఇది చూచుటకు చాలా అమానుషంగానే ఉంటుంది.

**శిశువులకు మానసిక ప్రమాదం :** శిశువులు గర్భంలో వారి తల్లులకు దగ్గరౌతారు. కాని సరోగేట్ తల్లి పిల్లవానిని అప్పగించినప్పుడు, ఉద్దేశించిన తల్లిదండ్రులు దగ్గరవుతారా?

**శిశువులకు వైద్యపరంగాను ప్రమాదం :** ఇన్ విట్రో ఫలిధీకరణం ద్వారా పుట్టిన పిల్లలలో శిశువు ఊహించిన సమయం కన్న ముందే పుట్టడం, తక్కువ బరువుతో జన్మించడం మస్తిష్కపక్షవాతం మరియు ఇతర సమస్యల ప్రమాదం ఉంటుంది. ఈ సరోగసీ విధానంలో ఇన్‌విట్రో లాంటి (ఐవిఎఫ్) పద్ధతులు చాలా అవసరము.

**అపరిపూర్ణత మన పిల్లలు, తిరస్కరణ :** ఉద్దేశించిన తల్లిదండ్రులు, అపరిపూర్ణత కారణంగా, పిల్లవానిని గర్భం ధరించిన తల్లి యెదుటనే వదలి వేసే ప్రమాదం ఉంది.

**ఆర్థికపరమైన దోపిడి :** ధనవంతుల ప్రయోజనాల వల్ల సరోగసీ విధానాలలో పేద మహిళలకు, అన్యాయం జరుగుతుంది. వారి ప్రత్యుత్పత్తి లక్ష్యాలను సాధించడానికి ఈ మహిళలను వాడుకుంటారు.

శిశువుల తయారీలో లాభ ప్రేరణను పరిచయం చేయడం : ఈ సరోగసీ విధానంలో 30 బిలియన్ డాలర్ల, ఆర్థిక లావాదేవీలు జరుగుతున్నట్టు అంచనా వేయబడింది.

**మతంలో సరోగసీ గూర్చి :** ప్రపంచంలో వివిధ సంస్కృతుల, సంక్లిష్టమైన మరియు వివాదాస్పదమైన నైతిక సమస్య సరోగసీ అధ్యాత్మిక చట్టం మానవాళిపై ప్రభావం

చూపుతుంది. కనుక ప్రతి మతం ఫలధీకరణ పై దృష్టి కలిగిస్తుంది. కొన్ని మతాలు సరోగసీ పద్ధతిని అమలు చేస్తాయి. కాని కొన్ని మతాలు పూర్తిగా తిరస్కరించాయి.

**క్రైస్తవ మతం :** క్రైస్తవులు సరోగసీపై వారి అభిప్రాయం ఏకగ్రీవం కాదు. కథోలిక శ్రీసభ సత్యోపదేశం, ఒక శిశువు, బహుమతి కాని హక్కు కాదు మరియు సరోగసీ ఘోరమగు అనైతిక మైనది అని తెలియపరచుచున్నది. ఎందుకంటె భర్త మరియు భార్యను కలిపి ఒక శరీరం అనే వివాహ సూత్రం మధ్య 3వ వ్యక్తి వస్తున్నాడు; అని తెలియజేస్తుంది. ప్రొటెస్టెంట్ సంఘాలలో దీనిని గూర్చి తక్కువగా చర్చించబడుతుంది. సాధారణంగా ఈ కోవకు చెందిన క్రింద ఉన్న సంఘాలు (చర్చిలు) వంధ్యత్వ చికిత్సలు మరియు సరోగసీ పైన ఉదార వైఖరిని కలిగి ఉంటున్నాయి. కాని ఇలాంటి పిల్లలకు భవిష్యత్తుల్లో మానసిక, సమస్యలు మరియు ఆ పిల్లవాడు ఎవరికి చెందినవాడు అనే ప్రశ్నలు, సమస్యలు తలెత్తుతాయి.

**యూదామతం (జుడాయిజం) :** యూదామతం కూడ సరోగసీపై సూత్రప్రాయాల దృక్పథం కలిగి ఉంది. సాంప్రదాయక మరియు సంప్రదాయవాద బోధకుల, అభిప్రాయం ప్రకారం, ఒక వ్యక్తిని ఈనేక్యుబెటర్ గా ఉపయోగించడం అవమానకరమైనదిగా మరియు మాతృత్వ విలువలను తగ్గించడటమే!అంతేకాక సంపన్న తల్లిదండ్రులు మరియు బలహీనమైన సరోగేట్ ఉండటము కూడా దృష్టి సల్పవలసిన విషయాలు అలాగే సంతానంలేని కారణంగా, భార్యభర్తలు కూడా బాధకు లోనౌతారు. కావున జుడాయిజం ప్రకారం, ఈ సరోగసీ ప్రక్రియ ఎవరికి హాని కలిగించనంత వరకు వారి బాధను తొలగించడానికి ఉపయోగించవచ్చు అని తెలియజేస్తుంది.

**ఇస్లాం మతం :** ఇస్లాం మతంలో కూడ వంధ్యత్వ చికిత్సలు మరియు సరోగసీ పై భిన్న అభిప్రాయాలు ఉన్నాయి. ముస్లిం, పండితులు/బోధకులు షరియా చట్ట దృక్పథం నుండి దీనిని సమీక్షిస్తారు. కొందరు ముస్లిం పండితులు అది వ్యభిచారంతో సమానమని భావిస్తారు. ఎందుకంటే అది ఒక భర్తకు చట్ట పరమైన భార్యకాని ఒక స్త్రీకి సంబంధాన్ని ఏర్పరుస్తూ, ఆ స్త్రీ అతని నుండి ఫలదీకరణం చెందిన అండంను ఆమె కలిగి ఉంటుంది. అలాగే ఆ బిడ్డకు ఎటువంటి

చట్టపరమైన వారసత్వం కాని లేకుండా, ఆ బిడ్డను ధర్మ విరుద్ధమైన అక్రమమైన వానిగా చూస్తుంది అని అర్థం అలాగే ఇస్లాం వాదనలో సరొగెట్ శిశువును ఇవ్వడం నిరాకరిస్తే ఏమవుతుంది అనే సమస్యను కూడా సూచిస్తుంది. అయినప్పటికి కొందరు ఇస్లాం ఆలోచనాపరులు సరోగసీని స్వాగతిస్తారు, అనుమతిస్తారు. ఎందుకంటే మానవులకు మానవ జాతులకు కాపాడే బాధ్యత ఉన్నది కనుక ప్రజల కోరిక ఆసక్తి ప్రకారం సంతానం లేని దంపతులకు సరోగసీ అనుమతించాలి అని వాధిస్తున్నారు.

**బౌద్ధమతం మరియు హిందు మతం :** బౌద్ధమతం పూర్తిగా సరోగసీని అంగీకరిస్తుంది. ఎందుకంటే, బౌద్ధమతం జుడాయిజం ఇస్లాం మరియు క్రైస్తవమతాల మాదిరిగా నైతిక విధిని పెంపొందించడం లేదు. జంటలు వివాహం చేసుకోవాలని లేదా పిల్లలను కలిగి ఉండాలని ఒత్తిడి లేదు. కనుక వంధ్యత్వ చికిత్సలు లేదా సరోగసీ సూత్రప్రాయంగా అనైతికం అనే చెప్పే బౌద్ధ బోధనలు ఏమి లేవు. ప్రత్యేక పరిస్థితులలో హిందూమతం వంధ్యత్వానికి చికిత్సను అందిస్తుంది. పిల్లలు హిందు కుటుంబాలలో చాలా ముఖ్యమైనటువంటి వారు. కనుక దంపతులకు సంతానం లేకపోతే వారు వైద్య సహాయం పొందవచ్చు. భర్త యొక్క వీర్యంను ఉపయోగించి కృత్రిమ గర్భధారణను హిందువులు అనుమతిస్తారు. కాని అది తెలియని దాతయై ఉండకూడదు. ఎందుకనగా పిల్లలకు వారి వంశావళి గూర్చి తెలియకుండా ఉండటం జరుగుతుంది. కనుక హిందువులు సరోగసీని అరుదుగా ఉపయోగిస్తారు.

**సరోగసీ పై శ్రీసభ కోణం (వీక్షణ) దృష్టి :** శ్రీసభ కతోలిక సత్యోపదేశం, ప్రకారం దంపతులు గాక మరోవ్యక్తి చేరబాటు (వీర్యాన్ని, అండాన్ని, కిరాయి గర్భాశయాన్ని) దానం చేయుట, భార్యభర్తలను వేరుచేయు సాంకేతిక విధానాలు తీవ్రంగా అనైతికం వివాహం ద్వారా ఒకరినొకరు అంకితమై, తనకు తెలిసిన అమ్మానాన్నల నుండి జన్మించే బిడ్డ హక్కును, ఈ సాంకేతిక విధానాలు అతిక్రమిస్తాయి. దంపతులు ఒకరినొకరు అంకితమై, తనకు తెలిసిన అమ్మానాన్నల నుండి జన్మించే బిడ్డ హక్కును, ఈ సాంకేతిక విధానాలు అతిక్రమిస్తాయి. దంపతులు ఒకరి ద్వారా

మరొకరు అమ్మా నాన్నలయ్యే హక్కును ఇది పెడదారి పట్టిస్తాయి. అందువల్ల వివాహం యొక్క ఐక్యతకు మరియు పిల్లలను మానవ బాధ్యతకు విరుద్ధంగా ఉంటుంది.

– కథోలిక శ్రీసభ జీవన వైద్యంలో (జీవశాస్త్ర) సమస్యల గురించి 1987లో పునీత పోపు జాన్‌పాల్‌గారు వ్రాసిన దోనుమ్ వీతే అనే పత్రం సరోగసీని వ్యతిరేకించారు. సురోగెట్ మాతృత్వం యథార్థముగా తప్పిదం ఏలన మాతృత్వం ప్రేమకు తగిన బాధ్యత/కర్తవ్యము ఉండదు. అని శ్రీసభ అధికార పత్రం వివరిస్తుంది. ఇంకా ఇది కుటుంబాలు కలిగి ఉన్న భౌతిక, మానసిక మరియు నైతిక అంశాల నుండి ఈ చర్య ద్వారా విడాకులు పొందడం మరియు ఈ అలవాటు అలాంటి కుటుంబాలకు ఎంతో హానికరం మరియు ప్రమాదకరం అని వివరిస్తుంది.

– ఫలిదీకరణంలో ఇన్‌విట్రో మరియు సరోగేట్ తల్లిని ఉపయోగించడాన్ని శ్రీసభ ఖండిస్తుంది. దీనికి ప్రధానకారణం ఇవి బిడ్డ యొక్క హక్కును హరించివేస్తాయి. ఎందుకంటే పిల్లలు తల్లిదండ్రుల ప్రేమవలన మరియు కలయిక వలన, అలాగే వివాహబంధం యొక్క గౌరవం ద్వారా పుట్టడం వారి హక్కు.

– కాని కొంత మంది దంపతులు పిల్లలు కలుగడం/పొందడం వారి హక్కు, కనుక ఏ విధానం ద్వారానైన పొందవచ్చు. అనే అపోహలతో ఉంటారు ఇది తప్పు.

– కాని ఐ.వి.ఎఫ్. మరియు సరోగేట్ మాతృత్వం యొక్క నైతిక అంశాల గూర్చి తెలియకుండా ఉన్న జీవిత భాగస్వాములు వారి అజ్ఞానం కారణంగా తక్కువ అపరాధం కలిగి ఉండవచ్చు. కాని ఈ చర్యలు నైతికంగా సమర్థించబడవు. కనుక వారు ముందుగానే నైతిక భావాలను దర్యాప్తు చేయాలి.

– గర్భంనందలి పిండాల సమస్య అలాగే మిగిలి పోతుంది. ఇక్కడా పరిస్థితులు ఎక్కువగా కష్టతరంగా ఉంటాయి. భార్యభర్తలు ఇరువురు ఇంకా పిల్లలు కావాలి అనుకుంటారు. ఈ పిండాలు వారిరువురి శరీరాలకు సంబంధించినవి కాని

యెడల, వాటిని ఆమె గర్భంలో ప్రవేశపెట్టబడలేదు మరియు వెరొక స్త్రీ గర్భంలో ప్రవేశపెట్టాలన్న ఆ పిండం ఆమె శరీరానికి సంబంధించినదై ఉండాలి.

– ఈ విషయంలో అంత సులభతరమైన సమాధానాలు లేవు. అనేక మంది నైతిక వేద శాస్త్రజ్ఞులు, (కణములను) అండాలను దానం చేసేవారు వాటికి ఎటువంటి హాని కలగకుండా చుసుకోవాలి. అనగా అండాన్ని ఇచ్చిన స్త్రీ వాటిని ఆమె గర్భము నందు ప్రవేశపెట్టుటకు సమ్మతించాలి. వాటికి జీవం పోయాలి. ఇక్కడ ఆమె ఆలోచన తన బిడ్డను రక్షించడం కాబట్టి ఇది ఐ.వి.ఎఫ్ కానీ సరోగసీ కానే కాదు.

**సరోగసీ వ్యతిరేకంగా ఉద్యమాలు, దాని ప్రాముఖ్యత మరియు చట్టం :** అంతర్జాతీయ స్థాయిలో : మూడు యూ.కె. (యునైటెడ్ కింగ్‌డమ్) సరోగసీ సంస్థలు అవి సరోగసీ సంస్థలు సరోగేట్స్, ఐపీలు పొందుటకు సహాయపడతాయి. ఒక సంస్థలో చేరడం ద్వారా సరోగసీకి సంబంధించి లోటు పాటులను తగ్గించడానికి కూడా సహాయపడతాయి. పైన పేర్కొన్న సంస్థలు కొత్త సభ్యుల కోసం వివిధ తనిఖీలు (డి.బి.ఎస్) మరియు సరోగసీ ప్రక్రియంలో మొత్తం మద్ధతు అందించె లక్ష్యంలో ఉంటాయి. ప్రతి సంస్థ కూడా సరోగసీకి ఊతమివ్వడానికి తమ స్వంత ప్రక్రియలు కలిగి ఉంటాయి.

– కాని కెనడా మరియు సంయుక్త రాష్ట్రాలలో అధిక భాగం ఈ ఆచారం చట్ట బద్ధమైనప్పటికి, కొన్ని నిబంధనలు వాటి రాష్ట్రాలపై ఆధారపడి ఉంటాయి. ఫ్రాన్స్, స్పెయిన్, స్వీడన్ మరియు ఇటలీలతో సహా దాదాపు అన్ని పశ్చిమ ఐరోపాలో సరోగసీ నిషేదింపబడినది. ఇంగ్లాండ్ వంటి కొన్ని దేశాలు సరోగేట్ కాంట్రాక్టులను అమలు చేయవు మరియు మహిళలు వారు కన్న బిడ్డలను మూడవ వ్యక్తికి ఇవ్వడానికి చట్ట పరమైన షరతులు ఏమి లేవు, తీసుకోవాల్సిన అవసరం లేదు. ఐక్యరాజ్య సమితి పార్లమెంటు (చట్టసభలో) 2015లో సరోగసీని ఖండించింది. ఎందుకనగా స్త్రీ యొక్క శరీరం మరియు దాని పునరుత్పాదక చర్యలను ఒక వస్తువుగా ఉపయోగించినప్పటి నుండి మహిళ యొక్క మానవ గౌరవాన్ని అది తగ్గిస్తుంది అని పేర్కొంది. అలాగే ప్రపంచ నాయకులు ఈ సరొగెట్ తల్లులు

వెనకబడిన దేశాలు పేద మహిళలలు అని గుర్తించారు. చాలా మంది స్త్రీ వాదలు సరోగసీపై వాక్యాసిస్తూ, ఈ సరోగసీ మహిళలను దరిద్రులుగా చేయడమే కాకుండా అనారోగ్యలకు కూడా గురిచేస్తుంది అని వారు వ్యక్తపరచారు.

– ఎంతోమంది మేధావులు, వైద్యులు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న పండితులు, యూరోపియన్‌వారు సరోగేట్ తల్లులను సేకరించేందుకు విదేశాలకు వెళ్ళరాదని ఐక్యరాజ్య సమితితో పాటు విజ్ఞప్తి చేశారు. కొంతమంది స్త్రీవాద సంఘాలు “మానవ హక్కులకు మరియు మహిళల గౌరవానికి సరోగసీ విరుద్ధమైనదని పిలుపునిచ్చారు.

మన దేశంలో భారతదేశ సరోగసీ పరిశ్రమ, మహిళ లేదా స్త్రీవాద సంఘాల ద్వారా దూషించబడింది. వారు ఈ వంధ్యత్వ చికిత్సలకు సంబంధించిన ఆసుపత్రులను, ధనికుల బిడ్డల కర్మగారంగా అభివర్ణించారు. ఆనంద్‌లోని ఆకాంక్ష (క్లీనిక్) ఆసుపత్రి భారతదేశంలో మరియు పశ్చాత్యదేశాల్లో భాగా ప్రాచుర్యం చెందింది. గుజరాత్ రాష్ట్రంలో ఉన్న చిన్న పట్టణాన్ని భారతదేశంలో సరోగసీ కపటెలలిగా చేసి కొందరు జంటలు 30,000 నుండి 50,000 వసూలు చేస్తున్నది.

– 2002 లో సరోగెట్ తల్లి ప్రేమెల వాగాలా (30) గుజరాత్‌లో ఒక అమెరికా జంట కోసం ఒక బిడ్డను కని, కొన్ని రోజుల ఆనంతరం తను మరణించింది. కాని దీనిని పోలిసులు “ప్రమాదవశాత్తు మరణం”గా నమోదు చేశారు.

– ఆగష్టు 5, 2009 న భారతదేశం యొక్క అసిస్టెడ్ రిప్రోడక్టివ్ టెక్నాలజీ క్లీనిక్స్‌తో పాటు సరోగసీ పార్టీల హక్కులు మరియు భాధ్యతలను నియంత్రించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పింది. కాని భారతదేశం సరళంగా కేవలం మార్గ దర్శకాలను మాత్రమే కలిగి ఉంది. కాని సూత్రాలను పాటించే చట్టం లేదు. ఎప్పుడైతే భారతదేశం సరోగసీకి కేంద్రంగా మారిందో విదేశాంగ వ్యవహారాల మంత్రిత్వశాఖ ప్రకారం సరోగసీ బీల్ – 2016 అవసరమైంది.

– సరోగసీ (రెగ్యులేషన్) బిల్లు (2016) భారతదేశంలో జాతియ సరోగసీ బోర్డు, జాతియ, కేంద్ర స్థాయిలో మరియు, రాష్ట్రాల్లో, కేంద్రపాలిత ప్రాంతల్లో

అధికారులను బోర్డు మరియు రాష్ట్రాల్లో, కేంద్ర పాలిత ప్రాంతల్లో అధికారులను ఏర్పాటు చేయడం ద్వారా భారత దేశంలో సరోగసీని నియంత్రించవచ్చు అని ఈ బిల్లు ప్రతి పాదించింది. ఈ ప్రతి పాదిత చట్టం సరోగసిని సమర్ధవంతంగా నియంత్రిస్తూ, వాణి జ్యపరమైన సరోగసీని నిషేదిస్తూ మరియు అనవసరమైన నీచమైన సరోగసీని నియంత్రిస్తూ భారతీయ జంటలకు నైతిక సరోగసికి అనుమతిస్తుంది.

**ఈ చట్టంలో పొంద పరిచినవి :** ఇది వాణిజ్యపరమైన సరోగసీని నిషేదిస్తుంది. విదేశీయులు భారతదేశపు సరోగెట్ తల్లులను పొందలేరు. ఇది సంతానములేని భారతీయ దంపతులకు సరోగసిని చట్ట బద్ధం చేస్తుంది. కాని వివాహం యొక్క కాలం పై కూడా ఆధారపడి ఉంటుంది. అలాగే సరోగసీ కోసం కేవలం బంధువులను మాత్రమే ఎంపిక చేసుకోవాలి. ఉద్దేశిత తల్లిదండ్రులు మరియు సరోగేట్ హక్కులను కాపాడినప్పుడే, సరోగసీ నైతికమైనదని కొందరి అభిప్రాయం కాని కొందరి మధ్యవర్తులు పేదరికం యొక్క పరిస్థితిని ఆసరాగా చేసుకొని, సరోగసీ ద్వారా లాభాలు పొందుతారు. ఇది చాలా అనైతికమైనది. ఇప్పటి ప్రతి పాదిత చట్టంలో, ప్రస్తుతం సరోగేట్‌గా ఉన్న మహిళల గూర్చి ఏమి ప్రతిపాదించలేదు/ప్రస్తావించలేదు.

**ముగింపు :** ఒక శిశువు వివాదాస్పద మార్గాల్లో కావాలంటే సరోగసీ ఒక మార్గం. సరోగసీ గూర్చిన వివిధ విషయాలను ఒక (తాటి పై తెచ్చి క్రమ పద్ధతిలో ఆ అంశాలను మీకు అందించ ప్రయత్నించాను. ఈ విషయంపై వివిధ వ్యక్తులు, సంఘాలు, మతాలు మరియు ప్రాంతాలు వివిధ అభిప్రాయాలతో ఉన్నారు. ఒక కతోలికునిగా మరియు గురువిద్యార్థిగా నేను శ్రీసభ భోదనల ప్రకారం, సరోగసీని ప్రోత్సహించను. అంతేకాకుండా కృత్రిమ పునరుత్పత్తి పద్ధతులను, గర్భసంబంధమైన మరియు సాంఘీక తల్లిదండ్రులు విడాకులు, పొందడం స్త్రీ, పురుషులు ఒకరినొకరు వస్తువులుగా చూసుకొని వారే గౌరవాన్ని తగ్గించుకోవడం, వంటి వాటిని నేను ప్రోత్సహించను.

– సరోగసీ చెడు ప్రభావాలను రెండు పరిష్కారాలు మార్గాలున్నాయి. మొదటిగా సరోగసి యొక్క సంక్లిష్ట స్వభావాల కారణంగా సరోగసీ కన్నా పిల్లలను దత్తత తీసుకొనుట ఉత్తమము సంతానం లేక పోవడం చెడు విషయమేమి కాదు, ఎందుకంటే ఇది, నిరాకరించబడిన పిల్లలను పెంచుకోవడం, విడిచి పెట్టబడిన మరియు తల్లిదండ్రుల ప్రేమ పొందని వారిని హక్కున చేర్చుకోవడం వంటి గొప్ప భాద్యతకు పిలుపునిస్తుంది. రెండవదిగా నాప్రోటెక్నాలజీ (Natural Procreative Technology) వంటి వాటిని సహజ పరిష్కారంగా చెప్పవచ్చు అలాగే ఇది వంధ్యత్వానికి పరిష్కారం చూపే ప్రక్రియ అని చాలామందికి తెలియదు. నాప్రోటెక్నాలజీ ఒక మహిళ యొక్క పునరుత్పత్తి మరియు స్త్రీ జననేంద్రియాల ఆరోగ్యాన్ని పర్యవేక్షిస్తుంది. ఇది పునరుత్పత్తి వ్యవస్థతో పూర్తిగా సహకరించె వైద్య మరియు శస్త్ర చికిత్సలను అందిస్తుంది.

– ఋతుస్రావం మరియు సంతానోత్పత్తి చక్రాలపై సాధారణ మరియు అసాధారణ రాష్ట్రాల ముప్పై సంవత్సరాల శాస్త్రీయ పరిశోధన అధ్యయనంలో వారి రహస్యాలను బయలు పరచారు. సహసంబంధ మరియు గైనోకాజికల్ వ్యవస్థలతో సహకరించుకుంటుంది. ఈ వ్యవస్థలు అసాధారణంగా పని చేస్తున్నపుడు నాప్రోటేక్నాలజీ సమస్యలను గుర్తించి ఋతు మరియు సంతానోత్పత్తి చక్రాలతో సహకరిస్తూ, పరిస్థితిని సరిదిద్దుతూ, మానవ జీవావరణ వ్యవస్థను కాపాడుతూ సంతానోత్పత్తిని కొనసాగిస్తుంది. మహిళలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు కారణాలను, లక్షణాలను తెలుసుకొని అర్థం చేసుకోడానికి ఇది ఒక గొప్ప అవకాశం. కనుక అందరుకూడా, పిల్లలు దేవుడిచ్చిన బహుమానమని, కోరిక గల వస్తువు కాదని తెలుసుకోవాలి.

❃ ❃ ❃ ❃

# 7. అలైంగిక ప్రత్యుత్పత్తి

- బ్రదర్ సుసయ్ విన్సెంట్‌రాజ్



## ఉపోద్ఘాతం

క్లోనింగ్ అనేది ప్రపంచ నలుమూలలలా చర్చనీయాంశంగా మారింది. సైన్స్ పరిజ్ఞానాన్ని ప్రక్కనపెడితే ఈ క్లోనింగ్ అనేది ఎంతవరకు నైతికం అనే వాదోపవాదాలు అటు శాస్త్రవేత్తలు నుండి, ఇటు మతనాయకుల నుండి మరియు న్యాయవ్యవస్థల నుండి ఎప్పుడూ వినిపిస్తూనే ఉన్నాయి. అయితే ఈ క్లోనింగ్ గురించి క్షుణ్ణంగా తెలుసుకుని అది ఏ విధంగా మానవ విలువలను తగ్గించి ప్రజలకు, సమాజానికి హాని చేస్తుందో అన్న విషయాలను కనుగొనాలన్న నా ఆసక్తే నన్ను ఈ అంశాన్ని ఎంచుకునేలా చేసింది.

## 2. క్లోనింగ్ యొక్క నిర్వచనం

సహజంగా లేదా కృత్రిమముగా ఒక జీవి యొక్క జన్యువులను ఉపయోగించి అదే రకమైన మరొక జీవిని తయారు చేయడాన్ని క్లోనింగ్ పద్ధతి అంటారు. ఈ జన్యుపరమైన క్లోనింగ్ పద్ధతిలో స్త్రీలోని ఫలదీకరణం చెందని అండాన్ని తొలగించి దానికి బదులుగా వేరొక కేంద్రిక కణాన్ని అమరుస్తారు. ఈ కణం ఖచ్చితంగా లైంగిక కణమే అవ్వాల్సిన అవసరం లేదు ఈ విధమైన అమరిక వలన అండం అదే రకమైన మరొక కవల వ్యక్తిని తయారు చేస్తుంది. ఈ పద్ధతి పూర్తిగా అలైంగికం.

### 3. క్లోనింగ్ యొక్క పదచరిత్ర

జె.బి.ఎస్. హాల్‌దేన్ అనే శాస్త్రవేత్త ఈ క్లోనింగ్ పద్ధతిని కనిపెట్టారు. ఈ క్లోనింగ్ అనే పదం గ్రీకు పదమైన ట్విగ్ నుండి వచ్చింది. ట్విగ్ అనగా చిన్న కొమ్మ లేదా మొలక అని అర్థం. వృక్షశాస్త్రంలో ఈ కొమ్మల ద్వారా చెట్లను పెంపొదిస్తారు. అలా మొదట వృక్షశాస్త్రంలో పరిశీలించిన ఈ పద్ధతిని, తరువాత మనుష్యులపై వాడారు.

### 4. క్లోనింగ్ యొక్క చరిత్ర/పుట్టుపూర్వోత్తరాలు

1944లో అణు శాస్త్రవేత్తలు అణువును విభజించే పద్ధతిని కనుగొన్నారు. ఈ అణువిభజనే ప్రపంచము యొక్క ప్రధాన శక్తిగా పేర్కొన్నారు. శరీరంలో ఊడా డి.ఎన్.ఎ. అనేది ప్రధానమైన శక్తి. ఈ డి.ఎన్.ఎ.ని కూడా విభజించవచ్చని 1973లో కనుగొన్నారు. ఇలా శాస్త్రవేత్తలు డి.ఎన్.ఎ.లను విడదీసి వానిలోని కేంద్రికాలను వేరే కణాలతో కలపడం చేశారు. ఈ విధంగా క్లోనింగ్ ప్రారంభమైంది. 1977లో డాలీ అనే ఒక గొర్రెపై ఈ క్లోనింగ్ ప్రయోగం చేసి ఈ పద్ధతి విజయవంతమైందని ప్రకటించారు.

### 5. క్లోనింగ్‌లో రకాలు

ప్రధానంలో క్లోనింగ్ రెండు రకాలు:

ఎ) సహజ క్లోనింగ్

బి) కృత్రిమ క్లోనింగ్

### ఎ) సహజ క్లోనింగ్

ప్రకృతిలో కొన్ని మొక్కలు మరియు బ్యాక్టీరియాలాంటి ఏక కణ జీవులు అలైంగిక పునరుత్పత్తి ద్వారానే వాటిలాంటి ఒకే రకమైన మరొక జీవులను లేదా మొక్కలను ఉత్పత్తి చేస్తాయి. ఈ సహజ క్లోనింగ్ అనేది ఇటు మనుష్యులలో మరియు ఇతర క్షీరదాలలో జరుగుతుంది.

### బి) కృత్రిమ క్లోనింగ్

ఈ కృత్రిమ క్లోనింగ్ మూడు రకాలు

1) జన్యు క్లోనింగ్

2) పునరుత్పత్తి క్లోనింగ్
3) చికిత్స క్లోనింగ్

## జన్యు క్లోనింగ్

ఈ క్లోనింగ్‌ని డి.ఎన్.ఎ. క్లోనింగ్ అని కూడా పిలుస్తారు. ఈ జన్యు క్లోనింగ్ మిగిలిన పునరుత్పత్తి క్లోనింగ్ మరియు చికిత్స క్లోనింగ్‌లకు భిన్నమైనది.

## పునరుత్పత్తి క్లోనింగ్

ఈ రకమైన క్లోనింగ్ ఎస్.సి.ఎన్.టి. (సోమాటిక్ సెల్ న్యూక్లియర్ ట్రాన్స్‌ఫర్) పద్ధతిని ఉపయోగిస్తారు. ఈ పద్ధతిలో మహిళ నుండి కణము కలిగిన అండాన్ని తీసుకుంటారు. తరువాత ఆ అండములోని కణాన్ని తీసివేస్తారు. అప్పుడు ఆ అండం ఎన్యుక్లీఎటెడ్ ఎగ్గ్‌గా మారుతుంది. క్లోన్ చేయబడుతున్న వ్యక్తి సోమాటిక్ సెల్ దాతగా ఉంటాడు. ఈ సోమాటిక్ సెల్‌లో డి.ఎన్.ఎ. అనేది జన్యుపదార్థంగా ఉండాలి. ఆ తరువాత ఈ సోమాటిక్ సెల్‌ని ఎన్యుక్లీఎటేడ్ ఎగ్గ్‌తో విద్యుత్‌లో కలుపుతారు. ఫలితంగా పిండం ఏర్పడుతుంది. దీనినే పునరుత్పత్తి క్లోనింగ్ అంటారు.

## చికిత్స క్లోనింగ్

క్లోన్ చేయబడిన పిండాల ద్వారా స్టెమ్ సెల్స్ అభివృద్ధి చేసి వాటిని అనేక వ్యాధుల చికిత్సకు వాడడమే చికిత్స క్లోనింగ్ యొక్క ప్రధాన ఉద్దేశం. ఈ చికిత్స క్లోనింగ్ అంగమార్పిడిలలో ఎంతో ఉపయోగపడుతుంది.

## 6. జంతు క్లోనింగ్

మొట్టమొదటిగా ఈ క్లోనింగ్‌ను జంతువుల మీద ఉపయోగించారు. జంతువుల నుండి శాస్త్రవేత్తలు మనుష్యులపై క్లోనింగ్ అభివృద్ధి చేశారు. కాబట్టి మొదటిగా జంతు క్లోనింగ్ గురించి చూద్దాం.

### ఎ) జంతు క్లోనింగ్ యొక్క పద్ధతి

శాస్త్రవేత్త ముందుగా వారు క్లోన్ చేయదలచుకున్న జంతువు నుండి ఒక ఫలవంతమైన కణాన్ని తొలగిస్తారు. తరువాత ఆ కణాన్ని ఎన్యుక్లీఎటేడ్

ఎగ్‌లోకి పంపిస్తారు. ఇది రెండు విధాలుగా జరుగుతుంది. మొదటి పద్ధతిలో సూది ద్వారా ఆ కణాన్ని తీసిన తరువాత ఇంజెక్ట్ చేస్తారు. రెండవ పద్ధతిలో పెద్ద వొల్టేజి విద్యుత్‌ని ఉపయోగించి ఎన్యూక్లీఎటేడ్ ఎగ్గ‌ను మరియు సోమాటిక్ సెల్‌ను కలుపుతారు. ఈ రెండు పద్ధతులలోను అండాన్ని పరిశోధన గాజు నాళికలో ఉంచి పిండాన్ని అభివృద్ధి చేసి ఆ తరువాత ఆ పిండాన్ని ఆడ జంతువు యొక్క గర్భాశయంలో అమరుస్తారు.

## బి) ఏఏ జంతువులపై క్లోనింగ్ చేశారు

గత 50 సంవత్సరాలలో శాస్త్రవేత్తలు అనేక రకాలైన క్లోనింగ్ పద్ధతులను చాలా జంతువులపై ప్రయోగించారు. 1979లో శాస్త్రవేత్తలు మొట్టమొదటిసారిగా జన్యు ఎలుకను చేశారు. ఎలుకలోని కణాన్ని తొలగించి పరిశోధన నాళికలో ఉంచి ఆ తరువాత ఎలుక గర్భాశయంలో ఉంచి ఈ ఎలుకను తయారు చేశారు. అది ఫలితాలను చూసిన తరువాత ఇదే పరిశోధనకు ఆవులు, గొర్రెలు మరియు కోళ్ళపై చేశారు. అయినా కేవలం 1996లోనే శాస్త్రవేత్తలు జంతువు నుండి తీసుకొనిన కణము నుండి మొదటి క్షీరదాన్ని (మ్యామెల్)ని చేసి విజయం సాధించారు. అదీ 276 సార్లు ప్రయోగం చేసిన తరువాతే డాలీ అనే ఒక గొర్రెపై స్కాట్‌లాండ్ శాస్త్రవేత్తలు క్లోన్ చేయడంలో విజయులయ్యారు. కేవలం ఆవులు, గొర్రెలు మాత్రమే కాకుండా పిల్లి, కుక్క, గుర్రం, గాడిద, ఎద్దు, కుందేలు మరియు ఎలుకలపై ప్రయోగాలు జరిగాయి. డాలీ క్లోనింగ్ విజయం తరువాత శాస్త్రవేత్తలు మానవ క్లోనింగ్ వైపు మొగ్గు చూపారు.

## 7. మానవ క్లోనింగ్

జన్యుపరంగా ఒక మనిషిలాంటి మరొక మనిషిని తయారు చేయడాన్ని మానవ క్లోనింగ్ అంటారు. ఈ పదాన్ని మామూలుగా మానవ కణాలను మరియు కణాల పునరుత్పత్తికి ఉపయోగిస్తారు. ఇది ఏ విధంగానూ (జ)సహజంగా జన్మించిన కవలలను సూచించదు. మానవ క్లోనింగ్ అనేది అనేక వివాదాలకు దారితీసింది. ఈ నైతిక ఆందోళనల వలన అనేక దేశాలు మానవ క్లోనింగ్ మరియు దాని చట్టబద్ధత గురించి చట్టాలు తీసుకొచ్చారు.

## మానవ క్లోనింగ్ రెండు రకాలు

చికిత్సా క్లోనింగ్ మరియు పునరుత్పత్తి క్లోనింగ్ చికిత్సా క్లోనింగ్‌లో మానవుని నుండి కణాలు సేకరించి ఆ కణాలను చికిత్సలో అంగ మార్పిడిలలో వాడతారు. పరిశోధనలలో ఈ చికిత్సా క్లోనింగ్ కణాలు ఎంతో అవసరం. కాని ఏప్రిల్ 2017 నుండి ప్రపంచంలో ఎక్కడా కూడా కణాలతో వైద్య చికిత్సలు జరపడం లేదు. చికిత్స క్లోనింగ్‌లోని రెండు పద్ధతులు: 1) సోమాటిక్ సెల్ న్యూక్లీర్ ట్రాన్స్‌ఫర్ మరియు 2)ఫ్లురీపోటెంట్ స్టెమ్‌సెల్ ఇన్‌డక్షన్.

పునరుత్పత్తి క్లోనింగ్‌లో కేవలం ఒక కణం లేదా కణజాలాలను క్లోన్ చేయకుండా సంపూర్ణ మానవుని క్లోన్ చేస్తారు.

## 8. మానవ క్లోనింగ్ చరిత్ర

2004 మరియు 2005 సంవత్సరాలలో సీయెల్ జాతీయ కళాశాలలో ప్రొఫెసర్ అయిన వాంగ్ ఊ సుక్, 'సైన్స్' అనే పత్రికలో రెండు కథనాలను ప్రచురించారు. ఆ కథనాలలో ఆయన సోమాటిక్ సెల్ న్యూక్లిర్ ట్రాన్స్‌ఫర్ ద్వారా క్లోన్డ్ హ్యూమన్ బ్లాస్టోసిస్ట్‌ని ఉపయోగించి ఏవిధంగా ఫ్లురీపొటెంట్‌లో విజయమయ్యారో తెలిపారు. వాంగ్ దీని ద్వారా పదునొకండు వేరువేరు పెట్టెంట్ – స్పెసిఫిక్ స్టెమ్ సెల్ లైన్స్‌ని ఉత్పత్తి చేసినట్లు తెలిపారు. మానవ క్లోనింగ్‌లో ఇదే ఘనమైన మెట్టు. కాని 2006లో "సైన్స్" పత్రిక ఆ పరిశోధనల వివరాలు కేవలం కల్పితాలు మాత్రమే అని ఆ రెండు కథనాలను వెనుకకు తీసుకుంది.

జనవరి 2008లో డాక్టర్ ఆండ్రూ ఫ్రెంచ్, బయోటెక్నాలజీ కంపెనీకి చెందిన సామ్యేల్ ఉడ్ మరియు స్టెమాజెన్ అనేవారు ఎస్.సి.ఎన్.టి. పద్ధతి ద్వారా వారు విజయవంతంగా మొదటి ఐదు మానవ పిండాల నుండి మానవులను క్లోన్ చేసినట్లు తెలిపారు. ఈ ప్రక్రియలో, ప్రతి ఒక్క పిండం చర్మకణం నుండి తీసిన కేంద్రకంని ఎన్యూక్లీఎటేడ్ ఎగ్గ్‌తో చర్యజరిపారు. బ్లాస్టోసీస్ట్ దశకు మాత్రమే అభివృద్ధి చేశారు. ఆ పరిశోధన సభ్యులు వారి తదుపరి లక్ష్యం ఎమ్‌బ్రీయెస్క్ స్టెమ్ సెల్ లైన్స్‌ని ఉత్పత్తి చేయడంగా పేర్కొన్నారు. ఇది చికిత్స మరియు పునరుత్పత్తి క్లోనింగ్‌కు ఉపయోగపడుతుంది.

2011లో న్యూయార్క్స్ స్టెమ్ సెల్ ఫౌండేషన్ వారు విజయవంతంగా ఎమ్బ్రీయెనీక్ స్టెమ్ సెల్ లైన్స్‌ని ఉత్పత్తి చేశామని కాని వారి ప్రయత్నంలో ఓసైట్స్ న్యూక్లీయస్ ట్రైఫ్లోడ్ సెల్స్ అయ్యాయని అవి క్లోనింగ్‌కు పనికిరావని పేర్కొన్నారు.

2018లో డాలీ గొర్రెను ఉపయోగించిన అదే ఎస్.సి.ఎన్.టి. పద్ధతిని ఉపయోగించి ఇద్దరు క్లోన్డ్ మహిళలను చేసినట్లు తెలిపారు. కాని దానిని నిర్ధారించలేకపోయారు.

## 9. జంతు క్లోనింగ్ మరియు మానవ క్లోనింగ్‌లోని నైతిక సమస్యలు

### ఎ) జంతు క్లోనింగ్

జంతువులలో సహజ క్లోనింగ్ పద్ధతులు ఉన్నప్పటికీ, ఆర్థికత కోసం మరియు సౌలభ్యం కోసం వాటిని ప్రక్కన పెడుతున్నారు. మనము ఖచ్చితంగా ఫ్యాక్టరీ ఫామ్‌లలో జంతువులపై జరుగుతున్న హింసను ఖండించాలి. ఉదాహరణకు అమెరికా మరియు ఇతర పారిశ్రామిక దేశాలలో ఆహారం కోసం ఫ్యాక్టరీఫామ్‌లలో జంతువులను పెంచే విధానం. చాలా జంతువులు నాలుగు గోడల మధ్యలోనే పెంచబడుతున్నాయి. ఆ జంతువులకు సూర్యరశ్మి కానీ సహజమైన చల్లని గాలి గానీ, తిరగడానికి వీలుకూడా లేకుండా ఉంటాయి. ఇలా ఫ్యాక్టరీ ఫామ్‌లో జంతువులను పెంచడం యొక్క ముఖ్య ఉద్దేశం ఆ జంతువులను తక్కువ సమయంలో తక్కువ ఖర్చుతో ఎక్కువగా వృద్ధి చేయడమే.

క్రైస్తవత్వం చాలాసార్లు మానవులకు మాత్రమే విలువ ఉందనీ, మిగిలిన జీవులన్నిటికి విలువలేదని చెబుతారు (అనుకుంటారు). కానీ మనము బైబిలు కోణంలో క్షుణ్ణంగా పరిశీలిస్తే జంతువులు కూడా దేవుని ద్వారానే సృష్టింపబడ్డాయని మరియు ఆయన వాటిని చూసి ఆనందపడ్డారని తెలుస్తుంది. అందువలననే నోవా కాలములో జరిగిన ప్రళయ సందర్భంలో జంతువులు అంతరించిపోకుండా ఉండాలని వాటిని పడవలో ఉంచి రక్షించారు.

క్లోనింగ్ ద్వారా జంతువులను చేయడం అనేది దైవాజ్ఞకు వ్యతిరేకం ఎందుకంటే దేవుడు వాటిని ఆదిలో సహజంగా వృద్ధి చెందమని చెప్పారు.

సహజ జంతువులలో కొన్ని ఔషధ విలువలు ఉంటాయి. క్లోనింగ్ చేయడం వలన జంతువులు ఈ సహజ ఔషధ గుణాలను కోల్పోతాయి. కాబట్టి క్లోనింగ్‌ను ప్రోత్సహించరాదు.

### బి) మానవ క్లోనింగ్

మానవ క్లోనింగ్ పురుషుని పాత్ర పూర్తిగా ఏమీ ఉండదు. పురుషుని వీర్యం కొత్త జీవిని కలిగించలేకపోతుంది. క్లోనింగ్‌లో కణం అనేది మహిళ యొక్క కణం నుండి తీసుకుంటారు దానికి అవసరమైన అండ కణాన్ని కూడా స్త్రీ నుండే తీసుకుంటారు. ఇలా జీవిని పుట్టించడంలో పురుషుని పాత్రను పూర్తిగా తొలగించారు.

ఈ మానవ క్లోనింగ్ జీవితం యొక్క విలువను తగ్గిస్తుంది. జీవితాన్ని ఇలా తయారు చేయడం ద్వారా మానవ జన్మ చాలా చులకనగా మారుతుంది. అటువంటి సమాజంలో చంపడం మరియు చనిపోవడం అనేవి పెద్ద తప్పుగా అనిపించదు.

ఈ క్లోనింగ్ అనేది కేవలం సంపన్నులకే సాధ్యమవుతుంది. జంతు క్లోనింగ్‌కే 75,000 డాలర్లు ఖర్చవుతుంది. అటువంటిది మనుష్యులను క్లోన్ చేయడానికి ఎంతవుతుందో ఊహించవచ్చు.

మానవ క్లోనింగ్ కుటుంబ జీవితాలలో దుష్ప్రభావం చూపుతుంది. ఎందుకంటే ఈ పద్ధతి వలన తలిదండ్రులలోని పరస్పర ప్రేమ మరియు కలయికలు దూరమౌతాయి కనుక.

కేవలం డాలీ అనే గొర్రెను క్లోన్ చేయడానికి 277 ప్రయత్నాలు జరిగాయంటే మానవ క్లోనింగ్ ఇంకెంత క్లిష్టం అనే ఆలోచన ప్రతి ఒక్కరిని సంకోచంలో పడవేస్తుంది.

నిరంకుశులు ఈ క్లోనింగ్ ద్వారా మానవులను చేసి వారి ద్వారా అరాచకాలు సృష్టించవచ్చు అన్న భయాలు కూడా ప్రజలలో ఉన్నాయి. ప్రపంచంలోని వివిధ మతాలు నాయకులు అందరూ కూడా ఈ క్లోనింగ్‌కు

వ్యతిరేకంగా నిలబడ్డారు. చికిత్సల కోసం పిండాలను వాడడాన్ని తిరుసభ తీవ్రంగా ఖండించింది.

మానవ క్లోనింగ్ సాధ్యత అనేది ఎన్నో వివాదాలకు దారితీసింది. ఇందువలననే అనేక దేశాలు మానవ క్లోనింగ్ మరియు దాని చట్టబద్ధత గురించి చట్టాలు తీసుకొచ్చారు.

**అర్జెంటీనా**

7 మార్చి 1997, 200/97 ప్రెసిడెంటల్ ఆదేశం క్రింద మానవ క్లోనింగ్‌ను నిషేదించారు.

**ఆస్ట్రేలియా**

ఆస్ట్రేలియా మానవ క్లోనింగ్‌ని నిషేదించింది కానీ డిశంబరు 2006 బిల్లు ప్రకారం చికిత్స క్లోనింగ్ మరియు ఎస్.సి.ఎస్.టి. ద్వారా మానవ పిండాలను తయారు చేయడాన్ని ఆమోదించింది. కొన్ని షరతులు మరియు రాష్ట్ర శాసనానికి లోబడి ఉండాలన్న ఆకాంక్షలతో చికిత్స క్లోనింగ్ అనేది ఆస్ట్రేలియాలోని కొన్ని ప్రదేశాలలో చట్టబద్ధమైనది.

**కెనడా**

మానవులను క్లోన్ చేయడాన్ని, స్టెమ్ సెల్స్ క్లోన్ చేయడాన్ని, మానవ పిండాలను పరిశోధన కోసం వృద్ధి చేయడాన్ని, పిండాన్ని అమ్మడాన్ని లేదా కొనడాన్ని, వీర్యాన్ని, అండాన్ని లేదా ఏదైనా మానవ పునరుత్పత్తి పదార్థాన్ని అమ్మడాన్ని పూర్తిగా నిషేదించింది. మానవుల డి.ఎన్.ఎ.లలో మార్పులు చేయడాన్ని కూడా నిషేదించింది. మనుష్యులలో జంతువుల డి.ఎన్.ఎ.ను వాడడాన్ని నిషేదించింది. పునరుత్పత్తి కోసం అద్దె గర్భాలను అనుమతించింది. పరిశోధన కోసం మానవ పిండాన్ని మరియు స్టెమ్ సెల్‌ను అనుమతించింది.

**కొలంబియా**

కొలంబియా చట్ట శాసనం ఆర్టికల్ 133 ప్రకారం మానవ క్లోనింగ్ నిషేదించబడింది.

## యూరోపియన్ యూనియన్

యూరోపియన్ కన్వెన్షన్ హ్యూమన్ రైట్స్ మరియు బయో మెడిసిన్ మానవ క్లోనింగ్‌ను పూర్తిగా నిషేదించింది. కాని ఆ నిషేధాన్ని గ్రీసు, స్పెయిన్ మరియు పోర్చుగల్ దేశాలు మాత్రమే అమలులో ఉంచాయి.

## ఇండియా

ఇండియాలో క్లోనింగ్ గురించి ఎటువంటి చట్టాలు లేవు కానీ మానవ క్లోనింగ్‌ని ప్రోత్సహించరాదనే మార్గదర్శకాలు ఉన్నాయి. ఇండియా చికిత్స క్లోనింగ్‌ను మరియు పరిశోధనలను ఎమ్‌బ్రీయెనిక్ స్టెమ్ సెల్‌ను ఉపయోగించడాన్ని అనుమతిస్తుంది.

## రష్యా

ఏప్రిల్ 19, 2002లో ఫెడరల్ అసెంబ్లీ ఆఫ్ రష్యా ఎన్ 54-ఎఫ్2 “మానవ క్లోనింగ్‌పై తాత్కాలిక నిషేధం” అనే చట్టాన్ని తీసుకొచ్చింది. 2002 మే 20న రష్యా ప్రెసిడెంట్ అయిన పుతిన్ దీనిని అమలు చేస్తూ సంతకం చేశారు. 2010 మే 29న ఫెడరల్ అసెంబ్లీ దీనిని నూత్నీకరించి దానికి సమయ పరిమితి లేకుండా చేసింది.

## యు.ఎస్.ఎ

యు.ఎస్.ఎ.లో మానవ క్లోనింగ్‌ను నిషేధించే చట్టాలు ఏమీ లేవు.

# 11. క్లోనింగ్ యొక్క ప్రయోజనాలు

## 1. క్లోనింగ్ పూర్తిగ ఒక క్రొత్త వ్యక్తిని చేయనవసరం లేదు

ఒక వ్యక్తికి పాడైపోతున్న కాలేయం ఉంది అనుకోండి. అప్పుడు క్లోనింగ్ ద్వారా క్రొత్త కణాలను తయారు చేసి ఒక క్రొత్త కాలేయాన్ని తయారు చేసి పాడైపోతున్న దానికి బదులుగా అమర్చవచ్చు కదా! ప్రస్తుతం ఉన్న అవయవ కొరత సమస్యను పరిష్కరించడానికి ఇది సులభమైన మార్గం. ఈ క్లోనింగ్ ప్రక్రియ ద్వారా నూతన కణాలను పెంపొందించి లేదా పాడైపోయిన వాటిని బాగుచేసి వాటని వినియోగించుకోవచ్చు. ఇది అనారోగ్యం మరియు జన్యుపరమైన రుగ్మతల చికిత్సకు ఉపయోగపడుతుంది.

## 2. ఇది వంధ్యత్వం యొక్క అవరోధం తొలగిస్తుంది

ఇది ఒక ప్రక్రియ దీని ద్వారా ఎవరైన గాని జీవసంబంధమైన వారి స్వంత పిల్లలను కలిగి ఉండటానికి అనుమతిస్తుంది. ఒక వ్యక్తికి సంతానోత్పత్తికి మద్దతు ఇవ్వని పునరుత్పాదక వ్యవస్థ ఉంటే, వైద్యులు వారి సోమాటిక్ కణాలను తీసికొని పిండంలో అమర్చి నూతన జీవిని సృష్టించవచ్చు. లైంగికంగా ఈ ప్రక్రియ సక్రమంగా లేనప్పటికి, ఈ సాంకేతికత వల్ల ప్రతిఒక్కరు తల్లిదండ్రులు అయ్యే అవకాశం కల్పిస్తుంది.

## 3. జీవసంబంధిత పిల్లలు ఒకే - లింగ సంపర్కులకు జన్మించగలరు

ఒక పిండమును సృష్టించడానికి శుక్ర కణాలు లేదా బ్యాంకుల్లో ఉన్న అండమును వాడటానికి బదులుగా, క్లోనింగ్, ఒకే లింగ దంపతులకు జీవసంబంధమైన తమ స్వంత పిల్లలు కలిగి ఉండటానికి దోహదపడుతుంది. మహిళలకు, అండాన్ని తయారు చేసే ప్రారంభ ఫలదీకరణ ప్రక్రియకు మినహా, వియోజన శారీరక కణాల యొక్క ప్రత్యక్ష ఇంప్లాంటేషన్‌కు మగదాత కూడా అవసరం లేదు. పురుషులలో కూడా ఈ ధోరణి నిజం కావచ్చు.

## 4. ఇది కుటుంబాలలో సమతుల్యత పునరుద్ధరించగలదు

జీవితంలో సంభవించే గొప్ప విషాదాలలో ఒకటి పిల్లలు మరణం యునైటెడ్ స్టేట్స్ ప్రతి 1000 మందిలో అయిదు సంవత్సరాల కన్నా క్రింద ఉన్నవారే. సి.ఎన్.ఎన్. చేత ప్రచురించబడిన సమాచారం ప్రకారం, ప్రతి సంవత్సరం అక్కడ మందు సామాగ్రి ఆయుధాలు దాదాపు 1,300 మంది పిల్లలను చంపేస్తున్నాయి. కొన్నిసార్లు ఇది వ్యాధి ద్వారా గాని, అనారోగ్యం కారణంగా లేక ప్రమాదాలు మరియు ఊహించలేని సంఘటనల ద్వారా గాని సంభవించవచ్చు. క్లోనింగ్ ద్వారా తల్లిదండ్రులకు ఇంకొక బిడ్డను సృష్టించడం ద్వారా వారి శోకాన్ని కొద్దిగా భర్తి చేయవచ్చు.

# 12. క్లోనింగ్ యొక్క ప్రతికూలతలు

## 1. సమాజంపై ఫలితాలు అనూహ్యమైనది

తల్లిదండ్రులు నిర్ధిష్ట జన్యు ప్రొఫైల్స్‌ను తయారు చేయడం ద్వారా, జన్యు వైవిధ్యం తగ్గిపోయే అవకాశం ఉంది. కొన్నిసార్లు ఇది మానవాళి వ్యాధికి

మరియు అంగవైకల్యానికి గురి చేస్తాయి, ఎందుకంటే చివరికి మనం మనలో సంతానోత్పత్తి అవుతాము.

## 2. ధనవంతుడు ఇంకా ధనవంతుడు ఐతే పేదవాడు మాత్రం అదృశ్యమవుతాడు

జన్యుపరమైన ఎంపిక సాధ్యమయ్యే సమాజంలో ప్రతి వ్యక్తి యొక్క సాంఘిక – ఆర్థిక మార్గాల మీద ప్రభావం కనబడుతుంది. క్లోనింగ్‌ను కొనుగోలు చేయగలవారు తప్పనిసరిగా వారి స్వంత తెగవర్గాన్ని సృష్టించుకోగలుగుతారు. అయితే ఈ ప్రక్రియను కొనుగోలు చేయనివారు బహుశా మిగిలిన సమాజం ద్వారా విస్మరింపబడవచ్చు.

## 3. మనకు అంతుపట్టని పరిణామాలు కూడా దీనిలో ఉన్నాయి

శాస్త్రీయపరంగా ముందుకు వేసే ప్రతి అడుగులో కొన్ని ప్రయోజనాలు వున్నాయి మరియు వాటికి సమానంగా కొన్ని ప్రతి కూలతలు కూడా వున్నాయి. దీనిలో విజయం ఎంత గొప్పగా ఉంటుందో దాని ద్వారా ఎదుర్కొనే సమస్య కూడా అంతే పెద్దదిగా ఉంటుంది. మానవ కణాలలో మార్పులు చేయడం ద్వారా మనం ఊహించని ప్రమాదాలతో పాటు మన జీవన విధానాన్ని కూడా మార్పు చేయొచ్చు. క్లోన్ చేయబడిన వ్యక్తులు వారి జీవితంలో ఏదో ఒక సమయంలో తీవ్రమైన అనారోగ్య సమస్యలను ఎదుర్కోవచ్చు.

## 4. క్లోన్ చేయబడిన వ్యక్తులను, పశువులుగా పరిగణించే అవకాశం ఉంది

ఒకవేళ, క్లోన్ చేయబడిన వ్యక్తి దాత యొక్క ప్రతిరూపం అయితే, పిండాన్ని అమర్చేటప్పుడు దానిని వానికి ప్రతిరూపంలానే చూస్తారుగాని అది ఒక మనిషిలాగా, అన్ని వాక్కులను కలిగివుందని మర్చిపోయే ప్రమాదం ఉంది. పిండోత్పత్తి మూల కణాలు క్లోన్ ద్వారా ఫలదీకరణం చేయబడవచ్చు. క్లోనింగ్‌ను సార్వత్ర అవయవ దాతలుగా వినియోగించుకోవచ్చు. ఈ రకమైన సాంకేతికతతో సంభవించే దుర్వినియోగ స్థాయిలు అపారమైనవి.

## 5. పిల్లలు అసంబద్ధ పరిస్థితిలోనే ఉండే ప్రమాదం ఉంది

“ఎవ్రి చైల్డ్ మాటర్స్ ఎడ్యుకేషన్ ఫండ్ అధినేత అయిన మైఖెల్ పెటిట్ ప్రకారం, సుమారు 2,000 పిల్లలకు పైగా తమ కుటుంబంలోని వ్యక్తుల ద్వారా

చంపబడుతున్నారు. యూ.ఎస్.లో పిల్లల దుర్వినియోగ మరణాల రేట్లు కెనడాలో 3 రెట్లు ఎక్కువ మరియు ఇటలిలో 11 రెట్లు ఎక్కువగా కనబడుతున్నాయి. కుటుంబ సక్రమ నిర్మాణానికి మార్పులు చేయలేకపోవడం ద్వారా క్లోనింగ్ ద్వారా ఎక్కువమంది పిల్లలను కలిగి ఉండే సామర్థ్యం ఈ మరణ రేట్లను పెంచడానికి దోహదం చేసేలా మారుతుంది. యూ.ఎస్. ఇప్పటికే సగటున రోజుకు నలుగురు పిల్లలు ఈ దుర్వినియోగం మరియు నిర్లక్ష్యం ద్వారా చనిపోవడం చూస్తుంది.

## 13. జగద్గురువులు బోధన

### రెండవ జాన్ పౌలు పాపుగారు: "ప్రజల మధ్య స్నేహం" ఒకటవ సదస్సు యొక్క సందేశం (ఆగష్టు 2004)

పరిశుద్ధ పాపుగారు "నేను హత్య, ఆత్మహత్య, గర్భస్రావం అనాయాస కలిగి ఉన్న మరణం యొక్క విషాద సంఘటనలను గురించి మాట్లాడుతున్నాను". ఈ జాబితాకు మనం జన్యు రూపకల్పనల ద్వారా సంభవించే క్లోనింగ్‌ను మరియు మానవ పిండాన్ని పరిశోధనలకు వాడటం అనే బాధ్యతారహితమైన పద్ధతులను బోధించాలి. ఎందుకంటే వీటిని చట్టవిరుద్ధమైన పద్ధతులను బోధించాలి. ఎందుకంటే వీటిని చట్టవిరుద్ధమైన స్వేచ్ఛకు మానవ పురోగతికి, సాంస్కృతిక పురోగతికి అన్వయిస్తారు కాబట్టి. ఎప్పుడైతే సమాజంలో బలహీనమైన మరియు అత్యంత హానిగల సభ్యులు ఈ దురాగతాలకు లోబడతారో, అప్పుడు ఆ వ్యక్తి యొక్క విలువపై నమ్మకంపై గౌరవం మరియు పరస్పర సహకారంపై నిర్మితమైన ఒక మానవ కుటుంబం అన్న ఆలోచన ప్రమాదానికి గురవుతుంది.

### 2. వాటికన్ పత్రాలు

కొన్నిసార్లు పునరుత్పత్తి మరియు తెరాప్యూటిక్ క్లోనింగ్ మధ్య వచ్చే వ్యత్యాసం విచిత్రమైనదిగా కనిపిస్తుంది. రెండూ కూడ ఒకే విధమైన క్లోనింగ్ ప్రక్రియను కలిగి ఉంటాయి కాని వాటి లక్ష్యంలో మాత్రమే వేరుగా ఉంటాయి. వాస్తవానికి, నైతికపరమైన మానవ దృష్టి కోణంలో చూస్తే, మానవ పిండం తయారీలోనే దాని వినాశనముంది. అది సాధ్యపడని తల్లిదండ్రులకు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నా, క్లోనింగ్ మానవుని వ్యక్తిత్వ విలువలకు సరితూగలేదు.

## 14. ముస్లిం మత దృక్పథం

ముస్లిం మత ధర్మశాస్త్ర నియమాల ప్రకారం, అనగా స్వీయ సంరక్షణ నియమం, మానవుల పట్ల గౌరవం కలిగి ఉండాలనే నియమం, లాధరర్ వాలా ధీరర్ నియమం (తమకు మరియు ఇతరులకు హాని కలిగించకుండా ఉండే నియమం) మరియు ఉస్ వా హరజ్ నియమం ప్రకారం, మానవ క్లోనింగ్‌ని నిషేధించారు, ఎందుకనగా ఇది కుటుంబ అస్థిరతకు, అవ్యక్త స్థితికి దారి తీస్తుంది. అదే విధంగా ఈ క్లోన్ కుటుంబంలోని, కుటుంబసభ్యుల సంబంధాలను దెబ్బ తీసి, మానసిక మరియు శారీరక వ్యాధులకు దారి తీస్తుంది. మానవ క్లోనింగ్ మరియు క్లోనింగ్ కణాల నుండి చికిత్సా ప్రయోజనాల కోసం ఇది ఆమోదయోగ్యమైనది.

## 2. హిందు మత దృక్పథం

హిందు మతనాయకులు, అమెరికా అధ్యక్షుడు, మానవ క్లోనింగ్ ఇబ్బందులకు సంబంధించిన ఒక ఆధ్యాత్మిక దృక్పథానికి ఇచ్చిన పిలుపును స్వాగతించి ఆయనను అభినందించారు. దీనిని విజ్ఞానం లేదా రాజకీయాలు పరిష్కారం చేయలేవని, ఇది సంక్లిష్ట సమస్యలపై లోతైన అవగాహనను చూపిస్తుందని పిలుపునిచ్చారు. మంచి వ్యక్తులు, మంచి వాగ్దానాల ఫలితం. అలానే హిందూమతం విజ్ఞాన శాస్త్రాన్ని ఖండించదు అని అమెరికా అధ్యక్షుడికి తెలపడం మన చేతుల్లోనే ఉంది. దైవ ఉద్దేశాన్ని మరియు స్పృహతో చేస్తే, అది ప్రయోజనం పొందవచ్చు; కాని స్వార్థం, దురాశ మరియు అధికార సేవలో చేస్తే, అది తీవ్ర ప్రతికూల కర్మ ఫలితాలను చూపిస్తుంది.

## 3. బౌద్ధుల దృక్పథం

చాలామంది బౌద్ధులు సాధారణంగా క్లోనింగ్ ఆలోచనను నిషేధించారు. పిల్లలు ప్రపంచంలోకి ప్రవేశపెట్టిన ప్రక్రియ గురించి వారు పట్టించుకోరు. బౌద్ధ బోధనలు "వ్యక్తులు తమ జీవితాలను అనేక విధాలుగా ప్రారంభించవచ్చు అని ప్రబోధిస్తాయి. అయితే పిల్లలు 9 నెలలు తర్వాత స్త్రీ నుండి జన్మించాలని గాని లేదా సాంకేతిక పరిజ్ఞానం ద్వారా పుట్టకూడదు అని ప్రత్యేకంగా ఏమి ప్రస్తావించవు.

అయితే కొత్త మానవ జీవితాన్ని సృష్టించే ప్రత్యామ్నాయ పద్ధతిగా క్లోనింగ్‌కు అనుమతి ఉంది. చాలామంది బౌద్ధులు ఈ పద్ధతిని సమర్ధిస్తారు. దంపతులు పిల్లలు కావాలని ఆశ కలిగి ఉన్నపుడు, ఈ ప్రక్రియ వారికి ఎటువంటి కష్టం మరియు హాని కలిగించనంత వరకు ఇది వారికి సముచితమే. కాని కొన్నిసార్లు, సృజనాత్మకత మరియు వైవిధ్యానికి భంగం కలిగిస్తుండటం వల్ల కొందరు బౌద్ధులు దీనిని వ్యతిరేకిస్తారు. అయితే కొన్ని పరిస్థితులలో బౌద్ధులు క్లోనింగ్ ప్రక్రియకు అనుమతిస్తారు. అలానే క్లోనింగ్ నిర్మూలించుటకు అవసరమైన శాస్త్రీయ పరిశోధన కష్టాలను కనుగొనవచ్చు.

## 4. యూదా మత అభిప్రాయం

మానవ క్లోనింగ్‌ని అనుమతించగల నాలుగు ఆధారాలు ఉన్నాయి: 1. ఇజ్రాయెల్ లిప్షిట్జ్ అనే మత బోధకుడు 19వ శతాబ్ధంలో పేర్కొన్న విషయం: “నిషేధించడానికి ఒక కారణం కనుగొనలేని; దేనిని సమర్ధనీయం లేకుండా అనుమతించవచ్చు. “దీని ప్రకారం, మానవ నిగూఢ అనే ప్రక్రియకు ఒక ప్రత్యేక కారణాన్ని కనుగొనే వరకు అది అనుమతించబడుతుంది. 2. ఆదికాండము 2:21-23 ప్రకారం ఆదాము యొక్క ప్రక్కటి ఎముక నుండి లైంగిక సంబంధాలు లేకుండానే ఏవమ్మ సృష్టించబడింది. బహుశా మనం మానవ క్లోనింగ్ ద్వారా దేవున్ని అనుకరించవచ్చు. 3). మెనాహెకు హమీరి తాల్మొడ్ 14వ శతాబ్దంలో పరిపాలించిన మత భోదకులు, తన వ్యాఖ్యానంలో “ఒక ప్రకృతి పద్ధతి ద్వారా చేయబడినా ఏదైనా మాయాజాలం కాదు. కనుక విజ్ఞానం అనే పుస్తకం ద్వారా లైంగిక సంబంధాలు లేని అందమైన జీవులను ఎలా సృష్టించాలో తెలుస్తుంది. కావున మానవులను క్లోనింగ్ చేయుడానికి ‘‘సహజ పద్ధతి’’ ద్వారా అనుమతించవచ్చు” అని పేర్కొన్నారు. 4) శ్లోమో జాల్‌మీన్ అనే మత బోధకుడు 1958లో పరిపాలించాడు కానీ ఇది “మమ్‌జెరుట్” నివారించడానికి వైద్య పర్యవేక్షణలో ఉంచాలి. ఎందుకంటే “బాధ్యతారహిత ప్రజల కారణంగా మంచిని చేసే ప్రలను నిషేదించకూడదు గనుక, క్లోనింగ్ అనేది అనుమతించదగినదే అయినప్పటికి, దుష్ట ప్రజలు దుర్వినియోగం కారణంగా, మనం మంచి ప్రజలను నిరోధించకూడదు.

## ముగింపు

ఈ క్లోనింగ్ వల్ల కొద్దిపాటి ప్రయోజనాలు మానవులకు ఉన్నప్పటికి, అవి చేసే చిన్న లాభాలు కంటే దాని వలన కలుగుతున్న దుష్ట ప్రభావాలపై మనం దృష్టి సారించినప్పుడే అది మానవ జాతికి చేస్తున్న అపాయాలను మనం గుర్తించగలం. మానవ జీవితాన్ని ఈ క్లోనింగ్ ఒక ఫ్యాక్టరీ తయారీ పదార్థంగా మార్చి మానవ జీవిత విలువను చెరిపివేసింది కాబట్టే తిరుసభ దీనిని తీవ్రంగా ఖండించింది. ప్రపంచంలో ఎంతోమంది విద్యావేత్తలు మరియు నైతిక వాదులు భావిస్తున్నట్లే నేను కూడా ఈ క్లోనింగ్‌ను ప్రపంచ దేశాలు ఏమాత్రం ప్రోత్సాహించరాదనీ వాటిపైన చర్యలు తీసుకొని నిషేధించాలని అభిప్రాయపడుతున్నాను. ఇదే అన్ని మతాల నాయకులు ఆశించేది. క్లోనింగ్ మనపై తెస్తున్న ముప్పును గురించి అప్రమత్తులమై అందరినీ విద్యావంతులను చేసి వికాసంలోకి తెచ్చి క్లోనింగ్‌కు వ్యతిరేకంగా మన ప్రయత్నాలను సాగించాలి.

❊ ❊ ❊ ❊

# 8. మనిషి మీద శస్త్ర ప్రయోగాలు

- బ్రదర్ మాదాను అజిత్ కుమార్

## ఉపోద్ఘాతం



శాస్త్ర సాంకేతిక యుగంలో రోజురోజుకి పెరుగుతున్న వైద్య ప్రయోగాలే నిదర్శనాలు. వైద్యశాస్త్రం ఎట్టి పరిస్థితుల్లోను మనిషిని ఓ వస్తువుగా లేదా జ్ఞానార్జనకు ఓ కారణంగా చూడకూడదు. జ్ఞానం అంచెలంచెలుగా పెరుగుతున్న ఈ సమాజంలో న్యాయ ప్రణాళికబద్ధమైన ప్రయోగాల వలన సమాజ సభ్యులు మానవ పురోభివృద్ధికి తోడ్పడతారు. ఇప్పటికి ఏ విధముగా కూడ తగిన అణచివేత చేసి జాగ్రత్తలు తీసుకోవడం జరుగలేదు. ఇంకా తీసుకోవలసిన ఆవశ్యకత ఉంది. ఏ ప్రయోగమైనప్పటికి అది నిష్కపటమైనదై, తక్కువ హాని లేక బాధ్యతతో ఎక్కువ సమాచారాన్ని అందించగలిగే ప్రయోగంగా ఉండాలి. అంతేకాక ఆ ప్రయోగానికి సంబంధిత వ్యక్తికి మరియు వ్యక్తులకు ముందుగానే వారికి అర్థమయ్యేలా పూర్తి సమాచారం ఇవ్వాలి.

## 2. మానవునిపై వైద్య ప్రయోగం ఆవశ్యకము

అందరు ఒప్పుకోవలసినది, అందరికి ఎరుకైన విషయం "మనిషి ఎల్లపుడు ఓ పరిశోధకుడు". ఎప్పుడూ తరిస్తు, ప్రశ్నించే మేధస్సు కలిగిన పునీత అగుస్తీను గారు అనిశ్చలమైన మానవ హృదయాన్ని గూర్చి వ్రాస్తు దానిని మానవ మేధస్సుతో జతచేయడం జరిగింది. పరిశోధనాసక్తి లేని వ్యక్తి మనిషిగా పిలువబడడానికి అనర్హుడు అని అరిస్టాటిల్ అనే తత్త్వవేత్త చెబుతున్నాడు. మనిషి సృష్టిలో పైచేయి అయినప్పటికి మనిషి కూడా సృష్టిలో భాగమే. ప్రకృతిలో వివిధ ప్రమాణాలకు

విభిన్నమైన మనిషి మరియు మనిషి అవయవాల పనితీరు తదితర విషయాలే ప్రయోగాత్మక పరిశోధనకు పాఠ్యాంశాలుగా మారాయి. అయినప్పటికి దీనికి ఎన్నో షరతులు, హద్దులు అనుసంధానం చేయబడ్డాయి. ప్రయోగాత్మక పరిశోధనపై ఆధారపడిన నాటి ఆధునిక వైద్యశాస్త్రం ప్రకారం మనషి ఓ రోగిగా మరియు ప్రోగాత్మక పరిశోధనకు అనువైన ఉత్ప్రేరకంగా మారాడు. కావున వైద్యుడు తనకు సంబంధించిన రోగి బాగోగును చూసుకునేవాడు మాత్రమేకాక, అనేక పరిశీలనలు ప్రతిపాదనలపై దృష్టినిసారిస్తూ, జ్ఞానాన్ని సంపాదిస్తు, అనేక కళలను అభివృద్ధి చేయడానికి కారణమయ్యే ఓ ప్రయోగాత్మక పరిశోధకుడుగా మారుతున్నాడు. రోగులందరికి ఏదో ఒక కోణంలో ప్రత్యేకత ఉంటుంది. కావున ప్రతీ వైద్య చికిత్స ఎంతో సులువైనప్పటికి ప్రయోగానికి వెళ్లాల్సి ఉంటుంది. అనేకమార్లు వైద్యులు చేసే ప్రయోగాలలో తప్పులు, ప్రయత్నాల వలన రోగికి కావలసిన అత్యవసర చికిత్స పట్ల వైద్యునికి ఓ మంచి అవగాహన వస్తుంది. అంతేగాక తాను నేర్చుకున్న ఈ విషయాల వలన తన జ్ఞానంతో ఇంకా ఎంతోమంది రోగులను నయం చేయవచ్చు, మరెంతోమందిని రోగాల బారిన పడకుండా కాపాడవచ్చు. ఇదియే నేటి వైద్యుల యొక్క సాధనాంశాలు. వీటి ద్వారానే నేటి ప్రపంచంలో కళలు, నైపుణ్యాలు ఎంతగానో అభివృద్ధి చెందాయి మరియు చెందుతున్నాయి.

## చిన్న పిల్లలపై ప్రయోగాలు

చిరుప్రాయంలో ఉన్న వైద్యశాస్త్రం ఎడతెగక, ఒక క్రమంలో ప్రగతిని సాధించాలంటే ఖచ్చితంగా ప్రయోగాలు అవసరమే అని అనేక పరిశోధన సమూహాల ఉద్దేశం. ఖచ్చితంగా ప్రయోగాలు అవసరం అని పరిశోధకుల (అన్వేషకుల) ఉద్దేశం ఒకదానికి ఒకటి అనుసంధానం చేయబడిన రెండు సత్యాలపై ఆధారపడడం జరుగుతుంది. మొట్టమొదటగా వైద్యశాస్త్రంలోని ఓ శాఖను ఫార్మకాలజికల్ని ఆధారం చేసుకుని పిల్లలను మరింత తక్కువగా పరిగణించకూడదు. వారి జీవక్రియ ఎంజైము స్థితి, విసర్జన స్థితి, ఎముకల ఎదుగుదల అన్ని కూడా పెద్ద వారితో పోల్చి చూస్తే చాలా వ్యత్యాసం ఉంటుంది. మాత్రలు తీసుకోవసిన మోతాదు, దాని విలువ, దాని ఫలితం, మత్తు లాంటివి

ఎన్నో పిల్లలకు మరియు పెద్ద వారికి చాలా వ్యత్యాసం ఉంటుంది. రెండవదిగా ఈ విధమైన ప్రయోగాలు పిల్లలపై చేయడం వలన జంతువులపై పెద్దవారిపై చేసే ప్రయోగాలకు నియంత్రణ ఏర్పడుతుంది. ఇక ఒకానొక సమయంలో పిల్లలపై ప్రయోగాలు తప్పనిసరిగా మారుతాయి. వైద్య చికిత్సకు అవసరమయ్యే మందులను అభివృద్ధి చేసే మార్గంలో జరిగే అనేక అనవసర ప్రయోగాలకు నియంత్రణ లేదు. జాతీయ ఆరోగ్య సంస్థలలో (ఎన్.ఐ.హెచ్) జరిగే ప్రయోగాలలో మానవాంగాలచే తీర్చి దిద్దబడిన మనిషి ఎదుగుదల నిర్మాణ కణం (హార్మోను) ను సూది (ఇంజెక్షన్) ద్వారా పొట్టిగా ఆరోగ్యంగా ఉన్న పిల్లల శరీరంలో పంపడం జరుగుతుంది. తల్లిదండ్రుల నుండి అనుమతిని, పిల్లల వద్ద నుండి అంగీకారాన్ని పొందిన తర్వాతనే ఈ క్రియ జరుపబడును. ఈ విధంగా పిల్లలు ఎత్తుగా పెరగాలనే ఆశతో ఒక సంవత్సరంలో 156 సూదిమందు (ఇంజక్షన్‌లు) తీసుకోవడం జరుగుతుంది. ఈ విధమైన పెరుగుదల (నిర్మాణ) కణం (గ్రోత్ హార్మోన్) అనేది కేవలం నిర్మాణ కణం (హార్మోన్) లోపంలో అతి పొట్టిగా ఉన్న వారికి మాత్రమే.

1980 సంవత్సరం వరకు అతి పొట్టిగా ఉన్నవారు మాత్రమే ఈ నిర్మాణ కణం (గ్రోత్ హార్మోన్) స్వీకరణకు అర్హులు. ఎందుకనగా ఈ ఎదుగుదల, నిర్మాణ కణంను మృతదేహాలనుండి వృద్ధి చేయించడం జరిగేది. దీని వలన పంపకం తక్కువగా ఉండేది. ఇప్పుడు అవయవ యాంత్రికరణలో (జెనెటిక్ ఇంజనీరింగ్) మార్పు చెందింది. ఇప్పుడు ఈ ఎదుగుదల నిర్మాణ కణం (గ్రోత్ హార్మోన్) ను పెద్ద యెత్తులో ఉత్పత్తి చేయవచ్చు. ఈ విధానం ఇప్పుడు చికిత్స గృహాలు మరియు మందుల నిలయాలకు ఎంతో భరోసాను కల్పిస్తు అతి పొట్టిగా ఉన్న వారిపై దృష్టిసారిస్తూ పెద్ద యెత్తులో వ్యాపారాన్ని సాగేలా దోహదం చేస్తున్నాయి.

ఓ వ్యక్తి పొట్టిగా ఉండటం నిజానికి అది అసలు రోగం కానే కాదు. పొట్టిగా ఉన్న వారి సమస్య ఒక్కటే. అది ఏమనగా పొట్టిగా ఉంటే వారి పట్ల ఇతరులు ఏ విధంగా స్పందిస్తారో, వారి భావాలు ఏ విధంగా ఉంటాయో అనేది వారికున్న ఏకైక సమస్య. మరోవైపు మనం గమనిస్తే ఈ ఎదుగుదల నిర్మాణ కణం (గ్రోత్ హార్మోన్) ను సూది ద్వారా మనిషి శరీరంలోకి పంపడం వలన ఆ వ్యక్తి అనేక మానసిక, శారీరక రోగాల బారినపడుతున్నాడు.

## 2.2 గర్భపిండముపై ప్రయోగాలు

పిల్లలపైన మరియు గర్భపిండంపైన జరిగే ప్రయోగాలలో అనేక లాభాలతో కొనసాగుతుంటే మరోవైపు అనేక అనర్థాలు కూడా లేకపోలేదు. గర్భాశయ పిండముపై జరిగే ప్రయోగాలు నైతికము మరియు అంగీకరించదగ్గవి అని ఒక వ్యక్తి తీర్పు చేస్తే ఆ తీర్పు ముఖ్యంగా ఆ వ్యక్తికి గర్భాశయ పిండముపై ఉన్న జ్ఞానం, అవగాహన మరియు గర్భాశయ పిండముపై తాను చేసిన నైతిక విశ్లేషణపై ఎంతగానో ఆధారపడి ఉండును. ఇక్కడ రెండు విధానాల ఆలోచనలు, అభిప్రాయాలు కలిగిన శాఖలు ఉన్నవి. మొదటి శాఖ ప్రకారం ఈ పిండము రక్షించబడవలసిన మానవ జాతియని, తనకు సర్వహక్కులు కలవని చెబుతుంది. ఈ శాఖనందే మరొక మూడు ఉపశాఖలు కలవు:

1. గర్భంలో ఉన్న పిండముకు రక్షణ ఎంతైనా అవసరము కాని పుట్టిన బిడ్డకంటే ఎక్కువ విలువనీయనవసరం లేదు. ఈ మొదటి తరగతి శాఖ ప్రకారం ఫలితాలు అద్భుతంగా ఉండే పిండముపై ప్రయోగాలకు అభ్యంతరం లేదు. నిజానికి ఏ పాండిత్యము కూడా దీనిని బహిరంగముగా వ్యక్తపరచలేదు.

2. గర్భాశయ పిండము కూడా తోటి మనిషి కావున ఎక్కడ ఏ విధమైన ప్రయోగం పిండముపై జరిగినా ఒక చిన్న శిశువుపై జరిగినట్లు జాగ్రత్త వహించాలి. ఒక పిల్లవాడు ఏ విధంగా అపాయానికి ఎండకు, వేడికి మొదలగు వాటికి గురిఅవుతాడో అదే విధంగా గర్భాశయ పిండము కూడా అలాంటి బాధకు గురి అవుతుంది.

3. గర్భాశయ పిండము కూడా తోటి మనిషి కావున ఎక్కడ ఏ విధమైన ప్రయోగం పిండంపై జరిగినా పిల్లవాడిపై జరిగినట్లు అని భావించాలి. కొన్ని కొన్నిసార్లు పిల్లలపై జరుపు ఈ ప్రయోగాల వలన తలంచని అపాయాలు గాని సమస్యలుగాని ముందుగా గుర్తించలేకపోయినా సరైన అనుమతితో ఇటువంటి ప్రయోగాలను నైతికంగా అనుమతించవచ్చు. ఎందుకంటే ఇది ఖచ్చితంగా అవసరమై ఉండడం. (జంతువులపై జరుపు ప్రయోగాలు అసంపూర్ణం కనుక) అంతేగాక ఇవి పిల్లలు లేక గర్భాశయ పిండముల శ్రేయస్సుకు ఎంతో సహకరిస్తాయి కూడ.

మరొక ఆలోచన విధానం కలిగిన రెండవ శాఖ ఈ గర్భాశయ పిండాన్ని ఒక వ్యక్తిగా కాక 'మానవ జీవ కారణపు శక్తి'గా పరిగణిస్తుంది. ఒక వ్యక్తి

జీవిగానే పరిగణించబడనపుడు అతడు నైతిక జీవి కాలేడు. అటువంటి వ్యక్తికి ఏ విధమైన అర్హతలు, హక్కులు ఉండవు. కనుక ఈ విధమైన స్థితిలో ఉన్న గర్భాశయ పిండముపై జరుపు ప్రయోగాల వలన అధిక సమస్యలుండవు. ఈ విధమైన ఆలోచన దృక్పధంతో ఏకీభవించేవారి వాదన ఏమనగా గర్భాశయ పిండముపై ప్రయోగాలు అంగీకరించవచ్చు, అనుమతించవచ్చు. అట్లా స్వేచ్ఛగా కొన్ని విధములైన షరతులు ఉంటే అవి అనేక విలువలపై ఆధారపడి ఉండాల్సి వస్తుంది. ఆ స్థితిలో ఉన్న గర్భాశయ పిండాలపై ప్రయోగాలు జరుపకూడదు.

ఏ విధమైన అనుమానం లేకుండా గర్భాశయ పిండముకు జీవమున్నది. ఇది ఖచ్చితంగా మానవుని ద్వారా ఉద్భవించాలి. అవసరమైన స్థితిగతులను, దాని అభివృద్ధికి మార్గాన్ని సంసిద్ధపరచగలిగితే అతివేగంగానే ఆత్మబంధయుతమైన జీవి అనగా ఓ మానవ జీవి తయారగును. కావున కనిపించని స్వతంత్ర శక్తితో నింపబడిన ఈ గర్భాశయ పిండము మానవ శరీరంలోని ఓ చిన్న భాగముతో సమానం చేసి చూడకూడదు. కాబట్టి ఈ గర్భాశయ పిండము పట్ల మన ఆశ్చర్యాన్ని వెల్లడి చేస్తు తగినంత గౌరవం ఇవ్వాలి.

## అనుభవ ప్రాథమిక విధానం

అక్కడ అనేక రకముల స్థానాలు ఉన్నాయి కాని నీతి విభాగ విధానం నుండి ప్రధానమైన రెండు విధానాలు అనగా, చికిత్స చేయడం మరియు చికిత్స చేయకపోవడం లేక స్వచ్ఛమైన అనుభవ పరిశోధన అనేవి ఉన్నాయి. వాటిలో మొదటిగా అనుభవమును క్రోడీకరిస్తూ జతచేయడం, వారి యొక్క ఉద్దేశం. అనగా;

1) లక్షణములను బట్టి ఎలాంటి రోగమో నిర్ణయించడం లేక వ్యక్తి యొక్క స్థితిని ప్రభావితం చేయడం.

2) ఏ రోగములో ఒక వ్యక్తి బాధపడుతున్నాడో ఆ రోగము లేక జబ్బును బాగు చేయడం లేక రోగ తీవ్రతను తగ్గించడం మరియు ప్రత్యేకమైన రోగములో వ్యాప్తి చెందబడుతున్న వ్యక్తిని నిలువరించడం. క్లుప్తంగా చెప్పాలంటే, చికిత్స అనుభవాలు అనేవి చికిత్సపరమైనవి, బాగు చేయగలిగేవి లేక రోగ తీవ్రతను తగ్గించేవి లేక

రోగమును ఆపు చేయగలిగేవి. ఈ రకమైన అనుభవము కలిగిన వ్యక్తి వైద్య ఔషధ సంబంధమైన లాభాలు పొందడంపై ఆధారపడటం వారి యొక్క ఉద్దేశం. కొన్ని చికిత్సపరమైన అనుభవములు అనేవి పరిశోధన అనుభవములు. అనగా వారు సాధారణ ఔషధ సాధన నుండి రోగములను నిలిపివేయగల విధానాలు లేక చికిత్స చేయడం, మరియు చికిత్స ఉపయోగ 'ప్రభావితం' అనే దానిని అధ్యయనం చేస్తారు. కాకపోయినట్లు అయితే వారు ఆలోచించదగిన ఆశయ విజయాన్ని తెలియజేస్తారు. హామీ ఇస్తారు. చికిత్స చేయలేకపోవడం లేక స్వచ్ఛమైన అనుభవ పరిశోధనలు అనేవి వారికి లాభాన్ని చేకూర్చలేవు. దానికంటే ఎక్కువగా ముందు ఉన్న వైద్యజ్ఞానం కలిగిన వారిని అధిగమించడానికి, జీవుల సంబంధమైన మరియు ప్రవర్తన పరిశోధన మీద దృష్టి సాగిస్తారు. ఆ విధంగా మామూలుగా మంచిని పెంచడానికి మరియు మనిషి ఎదుర్కొంటున్న వివిధ రోగములకు క్రొత్త సాంకేతిక విధానాలను అభివృద్ధి చేయడానికి కృషి చేస్తారు. కొన్నిసార్లు వ్యక్తులకు చికిత్స చేయని అనుభవాలు ఆధ్యాత్మిక మరియు ఆత్మీయ మార్గాలలో లాభాన్ని చేసుకోవడం అనేది వాస్తవం కాని ఇలా లాభాన్ని చూసుకోవడం అనేది అరుదు. వైద్యజ్ఞానాన్ని సంపాదించి ప్రయోగాలు చేసేంతవరకు రోగులు వారికి భవిష్యత్తులో కూడా లాభదాయంకం కాని చికిత్సా ప్రయోగం అనేది లాభదాయకమైన ఒక వ్యక్తి ప్రయోగం మీద ఆధారపడుతుంది.

**మనిషి మీద శాస్త్ర ప్రయోగాలు మరియు నష్టాలు లాభాలు:**

(i) ఈ ప్రయోగాల వైద్య పరీక్ష విధానాల ద్వారా మనకు ఖచ్చితమైన మరియు త్వరితమైన సమాధానం దొరుకుతుంది.

(ii) ఈ ప్రయోగాలు / పరిశోధనలు వ్యాధులతో పోరాడుటకు మరియు ప్రజల ప్రాణాలు నిలుపుటకు దోహదపడతాయి.

(iii) 50 సంవత్సరాల క్రితం వింత రోగాల ద్వారా చనిపోవాల్సిన పిల్లలు, ఈ వైద్య పరిశోధనల ద్వారా, వారు జీవించేలాగ, వారికి సహాయం లభిస్తుంది.

(iv) మనకు లభించే సమాధానం సరియైన వైద్య విధానాన్ని సూచిస్తుంది.

(v) గడచిన కాలములో, వైద్యులు, ప్రధమంగా పాస్ట్యుర్‌లాంటివారు, క్షయ, పోలియో, ఢిప్తిరియా, తట్టు వ్యాధులకు మరియు రేబిస్‌లకి టీకాలు కనుగొనడం ద్వారా చాలా మరణాలు అదుపులోకి వచ్చాయి. మరణాల రేటు గణనీయంగా తగ్గింది. చాలామంది వైద్యులకు ఋణపడి ఉన్నారు.

(vi) వైద్య పరీక్షలు ఇచ్చే నివేదికల ద్వారా మన ఆరోగ్య పరిస్థితిని గూర్చి ముందే తెలుసుకోవచ్చు.

(vii) వైద్య పరీక్షల ద్వారా తెలియని, అసాధ్యమనిపించే జబ్బులును, గుర్తించవచ్చు.

(viii) తద్వారా, ఇంకా కొన్ని ముఖ్యమైన పరీక్షలు కూడా నిర్వహించుకోవచ్చు.

(ix) ఈ రోజులలో ముఖ్యంగా వైద్యులు మరియు శాస్త్రవేత్తలు, ప్రాణాంతకమైన, క్యాన్సర్, ఎయిడ్స్ మరియు వంశపారంపర్యంగా వచ్చే వ్యాధులకు మందులను మరియు చికిత్సలను కనుగొనే పనిలో ఉన్నారు. ఈ క్రమంలో వారి పరిశోధనలను మానవులపై ప్రయోగించాల్సి వస్తుంది. కొందరు దానికి కూడా సిద్ధపడి వారి వ్యాధుల నుండి విముక్తి పొందుతున్నారు.

## నష్టాలు

(i) కొన్నిసార్లు ఈ పరీక్ష విధానాలు ఆరోగ్యవంతమైన ప్రజలకు కూడా (ఫాల్స్–పాజిటీవ్) తప్పుడు ఫలితాలను సూచిస్తున్నాయి. తద్వారా అతనికి/ఆమెకు లేని వ్యాధిని సూచిస్తుంది.

(ii) ఇది దుర్వినియోగం చేయబడుతుంది కాబట్టి, ఇది చాలా ప్రమాదకరమైనది.

(iii) కొన్ని ప్రయోగశాలలు కొంత ఆశ చూపించి వైద్య పరీక్షలకు ప్రజలకు డబ్బులు చెల్లించి వారిపై ప్రయోగిస్తారు. ఇలాంటి ప్రయోగాలకు ఒప్పుకొనే ప్రజలు ఎవరంటే కనీస అవసరాలు తీర్చుకోలేనటువంటివారు, గత్యంతరంలేక వలసకు వచ్చినవారు లేక ఉద్యోగం లేనటువంటివారు. కాని ఈ ప్రయోగాల వల్ల తర్వాత వారు దయనీయమైన జీవితం జీవించాల్సి వస్తుంది. ఎందుకంటే ఆ ప్రయోగాల వల్ల వారి యొక్క ఆరోగ్యం క్షీణిస్తుంది, మందుల దుష్ప్రభావాలకు గురి అవుతారు.

(iv) కొన్నిసార్లు ఈ వైద్య విధానాల/పరీక్షల ద్వారా వ్యాధులు ఉన్న వారికి వ్యాధి/లు లేవు అనే ఫలితాలు (ఫాల్స్-నెగెటీవ్) వచ్చే ఆస్కారం ఉంది.

(v) ఈ విధానాల ద్వారా చాలా వ్యాపారము జరుగుతుంది. దీనిని మీడియా కూడా/ వార్తా పత్రికలు ఖండిస్తుంది. ప్రజలను అక్రమంగా అపహరించబడి వారి అవయవాలను అమ్మేస్తూ చాలా వ్యాపారం చేస్తున్నారు. ఇది ఖండించాల్సినటు వంటి నైతిక పని.

(vi) కొన్నిసార్లు ఈ పరీక్షా విధానం అసౌకర్యమౌతుంది.

(vii) కొన్నిసార్లు ఈ పరీక్ష విధానాలు అత్యంత విషపూరితమైనవి. రేడియేషన్‌కు గురి అవుతారు.

(viii) కొన్నిసార్లు ఈ పరీక్ష విధానాలు క్రొత్త జ్ఞానాన్ని సమాచారాన్ని ఇవ్వవు. ఉదాహరణకు ఎక్స్‌రే కాలివాపును చూపిస్తుంది. కాని అది అంతకుముందే వైద్యునికి తెలిసిన విషయమే.

(ix) ప్రయోగాలు ప్రమాదకర పరిస్థితులకు దారి తీస్తాయి. ముఖ్యంగా అవి సరిగా ఉపయోగించనప్పుడు.

## మనిషి మీద శస్త్ర ప్రయోగాలు – శ్రీసభ బోధలు

దేవా నాలో నిర్మల హృదయమును సృజింపుము. నూతనమును, స్థిరమునైన మనస్సును నాలో నెలకొల్పుము (కీర్తన 51:10). కతోలికులుగా, మానవాళికి వ్యాపిస్తున్న రోగములు మరియు గాయాలకు తగిన చికిత్సలను కనుగొనడానికి, ఔషధ పరిశోధనలు చేస్తాము. ఏదేమైనా అంతిమం అనేది మార్గానికి సమాధానం కాదు (జీవితాలను కాపాడేది కాదు) రోగము నయము చేసేటువంటి అవకాశము లేదా గాయాన్ని నయము చేసేటువంటి అవకాశము అనేది ఔషధ పరిశోధనే సమాధానం కాదు.

అన్ని ఔషధ పరిశోధనలు కూడా మానవ మనుగడను గౌరవించాలి. మనిషి గౌరవించడం గర్భ ఆరంభ దశ నుండి మొదలువుతుంది. అది చాలా

వరకు కొనసాగుతుంది మరియు చావు తరువాత కూడా కొనసాగుతుంది. భవిష్యత్తులో రోగములు రాకుండా ఉండటానికి చికిత్స కోసం చనిపోయిన మనిషి భాగాల సేకరణపై శరీరంపై గాయాలు చేసేటువంటి ఔషధ పరివోధనలు వాటి యొక్క విలువను శ్రీసభ గుర్తిస్తుంది. శరీర రోగములకు పాలైన వారిని గౌరవించాలన్నదే శ్రీసభ యొక్క గట్టి విశ్వాసం. శరీరంపై పరిశోధనలు చేస్తుండగా దానిని గౌరవంతో చూడాలని అంటుంది. ఒకసారి పరిశోధన ముగిసిన తరువాత సరియైన రీతిలో పూడ్చవలెను.

"ఔషధ పరిశోధన" లేదా 'ప్రయోగము' అనే అంశాలకు వస్తే మనిషి యొక్క రోగ పరిస్థితిని చూడవలసిన బాధ్యత ఉంది. మనిషి యొక్క శరీరమును జీవితమును గౌరవించాలి. గునియ పిగ్స్‌గా వారిని భావింపకూడదు. వ్యక్తి ఇక కోలుకోలేడు అన్న ఆశ లేనప్పుడు కూడా మనము మంచి జరిగితే జరుగుతది లేకుంటే లేదు అనే పద్ధతికి పోకూడదు. ఇలాంటి ఔషధ పరిశోధకులను అడ్డుకోవలసిన అవసరము ఉంది. అది ఏ విధమైన ప్రభావాలను చూపుతుందో చూడడానికి కొత్త మరియు తెలియని చికిత్సలను తెలుసుకోవడానికి ఒక అవకాశముగా చూడకూడదు.

1987లో 'విశ్వాస సిద్ధాంత సమూహము' ఔషధ పరిశోధన అన్న ప్రశ్న మీద ఇలా అంది: 'మానవ జీవితం, వాటి యొక్క ప్రారంభం, వాటి యొక్క గౌరవము అనేది ప్రాధాన్యము" ఈ యొక్క పత్రికలో సరియైన అర్థాన్ని తెలియజేయడానికి "పరిశోధన మరియు ప్రయోగాము" అనే పదములను తరచుగా వాడడం జరిగింది. పరిశోధన అనగా, ఏదైనా అనుమానము మినహాయింపు పద్ధతులపై కృషిని సారిస్తూ, పరిశోధన రంగంలో గ్రహించిన అంశాలను, జ్ఞానాన్ని వరుసక్రమంగా తెలియజేయడం అనేది వారి యొక్క లక్ష్యం. లేక ఇంతకుముందు జరిగిన, "ప్రయోగం" అనగా సరిగా తెలియకపోవం వలన పరిశోధకులు శరీరమును తిరిగి పరిశీలించి తెలుసుకునేటువంటి పరిశీలన ఏదైనా ప్రయోగము. మానవుని యొక్క స్థితి ఏదైనా గర్భధారణ, చిన్నారులు లేక పెద్దలు వారిపై పరిశోధనలు చేయవచ్చు. ఉదా: శరీరము దాని సంబంధమైన శస్త్ర చికిత్స.

## దోనుమ్ వీతే (మానవ జీవితానికి గౌరవం)

మానవుని అభివృద్ధికి శాస్త్ర పరిజ్ఞానము ఎంతగానో దోహదపడుతుంది. కాని వాటంతట అవి ఏమీ సాధించలేవు. మానవుడు వాటిని ఉపయోగించి, విజయాలను పొందుతున్నాడు. సాధారణంగా శాస్త్రీయ పరిశోధనలకు, నైతిక విలువలకు సంబంధం లేదు. కాని ఏదో సాధించాలి అన్న దృక్పథంతో పరిశోధనల పేరుతో ఇతరుల ప్రాణాలను బలి చేయకూడదు. ఏ పరిశోధన అయినా మానవులకు సేవ చేయడానికి ఉపయోగపడాలే కాని వారిని అనైతికంగా కష్టాలపాలు చేయకూడదు. ఒకరి ప్రాణమైన వేయిమంది ప్రాణాలైన, ప్రాణం విలువైనది. దానిని ప్రతి ఒక్కరు గౌరవించాలి. అనేకమందిని రక్షించడానికి ఒకరి ప్రాణంపోతే ఏమౌతుంది అని కొందరు వాదిస్తుంటారు, అది సరియైన ధోరణి కాదు.

జన్యుపరమైన వ్యాధులను అరికట్టడానికి, పిండాల మీద జన్యుపరిశోధనలు మరియు ప్రయోగాలు చేస్తుంటారు. దీనిలో ప్రాణహాని కలుగనంత వరకు తప్పులేదు. జన్యు పరిశోధకులు శిశువు అన్ని రకాలుగా ఆరోగ్యంగా ఉన్నప్పుడే ఆ జీవితం విలువైనది అని భావించి, మిగిలిన పిండాలను నశింపజేస్తారు. ఏ పరిశోధన అయినా ఉపయోగపడుటకే చేయాలికానీ, ప్రాణాలు తీయుటకు కాదు లేదా ప్రాణాలు తీసి కాదు.

## ముగింపు

క్రీస్తు నామములో మీ అందరకు శుభములు. ఇప్పటి వరకు మనము మనిషి మీద శాస్త్ర ప్రయోగాలు గురించి తెలుసుకున్నాము. మానవుడు ఏ విధంగా జీవము పొంది బ్రతుకుచున్నాడో, మానవునిపై ప్రయోగ అవసరతలు ఏమి? చిన్న పిల్లలపై వాటి అవసరతలు ఏమిటి? గర్భ పిండముపై ప్రయోగాలు ఇలా ఎన్నో విజయాలపై మనం మానవునిపై శస్త్ర పరిజ్ఞానాన్ని క్లుప్తంగా తెలుసుకున్నాము.

అయితే ఈనాటి సమాజం ఎంతకైనా తెగిస్తుంది, ఏమైనా చేస్తుంది. మనం సమాజ పౌరులుగా క్రీస్తు అనుచరులుగా, నైతికతను దెబ్బతీసే విషయాలపై

తగిన విధంగా స్పందించాలి. అసలు మానవునిపై ప్రయోగాలు చేయడం నేరం, నైతికంగా చూస్తే సృష్టికర్తనే నిందించే విధంగా ప్రయత్నిస్తుంది నేటి సమాజం. మానవత విలువలను, మానవ హక్కులను మనం భంగపరిచే విధంగా ఉండకూడదు, అలా చేసేవారు ఉంటే గనుక మనకు తెలిసిన విధంగా, మనకు సాధ్యమైనంత వరకు వారిని మంచి దారిలో నడిపించడం మన బాధ్యత. క్రైస్తవులుగా, క్రీస్తును ప్రేమించే వారిగా మనం ఇతరులను ప్రేమించాలి, వారి హక్కులను రక్షించాలి. వారికి సరియైన తోడ్పాటును ఇచ్చి మంచి మార్గంలో నడిపించాలని మిమ్మందరిని ప్రార్థిస్తున్నాను.

❊ ❊ ❊ ❊

# 9. మానవ జన్యు శాస్త్రము - చికిత్సలు

**- బ్రదర్ వాసుపల్లి రాజేష్**

## 1. ఉపోద్ఘాతం



రోబోలాంటి బలమైన దేహం, పొట్టి, పొడుగు, మంచి రంగు రూపం, బుర్ర నిండ తెలివితేటలు ఉన్న లక్షణాలతో మనిషిని తయారు చేయవచ్చా?

మన ప్రపంచంలో ఏ వ్యాధిగాని, లోపంగాని ఏ సమస్య లేనివారు ఉంటే ఎలా వుంటుంది? అందరికి పుట్టుకతోనే అనేక నైపుణ్యాలు కలిగివుంటే!

అనేక సమస్యలను మానవుడు ఛేదించి తన విజ్ఞానానికి అందని ఎన్నో నిజాలు ఇంకా తన భౌతిక కాయంలోనే ఇమిడి వున్నాయి. వాటిలో తన సృష్టికి మరియు తన ప్రతి సృష్టికి ఉన్న నిజాలను చేదించే, అన్వేశించే ప్రయత్నం చేస్తున్నాడు.

మన ప్రపంచం అంతా వేలకోట్లు మనుషుల చేత నిండబడినది. కాని ప్రతి మనిషి తనకు లాగా కాకుండా విభిన్నంగా వుండగల్గుతున్నాడు. దీనికి కారణం ఏమిటో ఈ పాటికే మీకు తేలిసి ఉండాలి... “మానవ జన్యువు”. ఇంకా సూటిగా చెప్పాలంటే మన కణ నిర్మాణతత్వం (డిఎన్ఏ) అని చెప్పవచ్చు.

మానవ జన్యువు అనేది ఒక జీవి తాలుక సర్వజన్యు సమాచార సమాహారం. సాధారణంగా మానవ జీనోమ్ 23 జతల క్రోమోజోముతోను నిక్షిప్తమై ఉంటుంది. ప్రతి క్రోమోజోములోను డి.ఎన్.ఎ ఉంటుంది.

## 2. జన్యువు అంటే ఏమిటి?

జన్యువు అనేది ఒక జీవి తాలుక సర్వ జన్యు సమాచార సమాహారం అది ప్రతి మానవ కణ నిర్మాణానికి ఒక వివరణాత్మక బ్ల్యూప్రింట్ లాగా ఉండే మాన్యువల్. జన్యువు ఒక చరిత్ర పుస్తకం లాంటిది. అది మన పూర్వికుల అడుగుజాడలను తెలుపుతుంది.

## ఫ్రాన్సిస్ కోలిన్ గారి ప్రకారం

"ఇది వైద్య పాఠ్యపుస్తక సహాయిని – ఇది ఆరోగ్యరీత్యా మరియు భౌతిక మార్పులను తెలియజేస్తు రోగాలను సైతం రాకుండ ఉండేందుకు తోడ్పడుతుంది."

## మానవ జన్యువు

– మూడు బిలియన్ల బెస్ జతల డి.ఎన్.ఎ లను కలిగి వుంటుంది.

– ప్రతి డి.ఎన్.ఎలో 20,000 నుంచి 40,000 ప్రోటిన్, కోడింగ్ జన్యువులు మరియు అణువులు వుంటాయి.

జన్యువు గురించి తెలుసుకోవాలంటే డి.ఎన్.ఎ గురించి కూడా తెలుసుకోవల్సిన అవసరం ఎంతైన మనకు వుంటుంది.

## డి.ఎన్.ఎ (డిమోక్సీరిబో న్యూక్లియిక్ ఆసిడ్)

మన భూమి అంత ఎన్నో జీవులతో నిండిపోయింది. లోతైన సముద్ర గర్భం నుండి ఎతైన పర్వతాల వరకు ఎక్కడ చూచిన ఎదో ఒక జీవం కనబడుతూ తిమింగలాల వరకు, చిన్న గడ్డి మొక్క నుండి మహావృక్షాల వరకు ఇలా ఇప్పటి వరకు సుమారుగా 16 లక్షల జీవరాశులను మన శాస్త్రవేత్తలు కనుగొన్నారు. ఈ సంఖ్య 87 లక్షల వరకు వుండవచ్చు. ఇలా ప్రాణం వున్న ప్రతి జీవరాశిలో వుండి మొత్తాన్ని ఒక క్రమ పద్ధతిలో నడిపిస్తున్నది ఏమిటి? ప్రపంచంలో ఇన్ని వందల కోట్లు ప్రజలు వున్న ఒకరు ఉన్నట్లు మరోకరు లేకుండ వుండగలగడానికి కారణం ఏమిటి? ఒక మనిషి ఎంత ఎత్తు వుండాలి, అతని రూపు ఏవిధంగా వుండాలి? ఒక మామిడి పండు ఎంత రుచికరంగా ఉండాలి. దానిలో ఎన్ని విటమిన్లు, ప్రోటిన్లు వుండాలి? చివరికి ఒక పువ్వు ఏ రంగులో ఉండాలి, దాని

నుండి ఎటువంటి సువాసన రావాలి ఇలా భూమి మీద ప్రతి జీవి భవిష్యత్తును నిర్ణయించేది ఒకటుంది, అదే డి.ఎన్.ఎ.

ప్రతి మనిషి జీవితం కూడా ఒకేలా మొదువుతుంది. తల్లి నుండి ఒకటి, తండ్రి నుండి ఒకటి వచ్చిన రెండు కణాలు కలిసి ఒక కణంగా మారుతుంది. తర్వాత ఈ కణం రెండుగ, నాల్గుగ ఇలా 10 ట్రిలియన్ కణాలు అయ్యే వరకు విభజన జరుగుతుంది. ఈ విధంగా ఈ కణాలు అన్ని కళ్ళుగా, కాళ్ళుగా, చెవిగా, ముక్కుగా వివిధ శరీర భాగాలుగా తయారు కావడానికి అన్నింటిని నియంత్రించేది డి.ఎన్.ఎ. ఇది సుమారు 20,000 నుండి 40,000 డి.ఎన్.ఎ లను కల్గివుంటుంది.

డి.ఎన్.ఎ నాలుగు ముఖ్యమైన అణువుల చేత నిర్మించడి వుంటుంది.

1. అడెనైన్
2. త్రైమైన్
3. గ్వానైన్
4. సైటోసైన్

సాధారణంగా వీటిని ఎ.టి.జి.సి లతో సూచిస్తారు. దీనిలో 'ఎ' ఎప్పుడు 'టి'తో, 'జి' ఎప్పుడు 'సి'తో జతగా వుంటాయి. మన జన్యు సమాచారం మొత్తం వీటి అమరికల ఆధారంగ భద్రపరచబడి వుంటుంది.

**4. క్రోమోజోమ్**

మానవ శరీరంలోని ఒక అణువు లేదా జన్యువు 46 క్రోమోజోమ్‌లను కల్గి వుంటుంది. ప్రతి క్రోమోజోమ్ రెండు జన్యువులను కలిగి వుంటుంది.

1. ఒకటి తల్లి నుండి వస్తే
2. రెండది తండ్రి నుండి వస్తుంది.

ఇలా రెండు రకాల వ్యత్యాసాలను కలిగి వుంటాయి. కాని విభిన్నంగా కాకుండా రెండు క్రోమోజోములు ఒకే లాగా ఉంటే ఆ క్రోమోజోమ్‌ని "హోమోలోగోస్" క్రోమోజోమ్ అంటారు.

**5. జన్యు సవరణ**

ప్రస్తుతం మన ప్రపంచం మొత్తం కూడ తనలో వున్న వివిధ భాగాలను లోతుగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాడు. ఇలా ప్రయత్నించగా వచ్చిందే జన్యు సవరణ.

పిండంలోని జన్యువులను మార్పిడి చేయగలిగే విధానాన్ని అమెరికాకు చెందిన శాస్త్రవేత్తలు మొట్టమొదటిసారిగా ఆవిష్కరించారు. దక్షిణ కోరియా, చైనా, సమ్యుక్తంగ జరిపిన ఈ పరిశోధనలో భారత సంతతికి చెందిన డా॥ సంజీవ్ కౌల్ ప్రధాన పాత్ర పోషించారు. వీరు వంశపారంపర్య వ్యాధులకు కారణమైన జన్యువులను పసిగట్టి వాటిలో ఉత్తరివర్తనాల ద్వారా భవిష్యత్ తరాలు ఆయా వ్యాధుల భారిన పడుకుండా కాపడగలిగే విధానాన్ని రూపొందించారు.

ఆయన ప్రయోగశాలలో ఓ పిండాన్ని పెంచి గుండె పోటును తర్వాత తరానికి మోసుకువెల్లే జన్యువులో అనే విధానం ద్వారా ఉత్పరివర్తనాలను తీసుకోచ్చారు. కాని ఈ విధానం ఇంకా అమల్లోనికి రాలేదు.

ఒక వేళ ఈ జన్యు సవరణ జరిగితే ఎన్నో అంతుచిక్కని వ్యాధులకు బాధాలకు పరిష్కార మార్గం మన వ్రేల్ల మీదనే అందరికి అందుబాటులో వుంటుంది.

**6. జన్యు చికిత్స లేదా జీన్ థెరఫి**

జన్యు చికిత్స అనేది ముందుగా విన్నట్లుగా "ఒక మనిషి జీవ కణాలలోకి జన్యువులను ప్రవేశపెట్టి వ్యాధికి చికిత్స చేయడాన్ని 'జన్యు చికిత్స' లేదా 'జీన్ థెరఫి అంటారు. ఈ జన్యు చికిత్స జీన్ ఎటిడింగ్ చేసి నిద్రాణంగా లేదా చనిపోయిన జన్యువులను సవరించడం జరుగుతుంది. అలా చేయడానికి ప్రస్తుతం అనేక సాంకేతిక పద్ధతులు వున్నాయి. వాటిలో జీన్ ఎడిటింగ్ మరియు సవరణ, జీన్ రిప్లేస్‌మెంట్ పద్ధతి వంటివి అనేకమైనవి వున్నాయి.

కాని ఈ జీన్ థెరఫి లేదా చికిత్సలో ఎక్కువగా ప్రమోగత్మకంగా జరిపిన పరిశోధనలు చాలా తక్కువ. ఎందుకంటే ఇది సాధారణ శరీర క్రమ పద్ధతికి విరుద్ధం కనుక ముందుకు వెళ్ళడానికి సాధ్యపడదు.

ఈ జన్యు చికిత్స లేదా జీన్ థెరఫి ప్రక్రియలో వైద్యుడు ముందుగా అనేక విషయాలను చికిత్సను పొందబోవుచున్న వ్యక్తికి క్షుణ్ణంగా వివరించాలి. మరిముఖ్యంగా ఎటువంటి విషయాలను కూడా దాచకుండా ముందుగానే వివరించాలి. దీని వల్లన భవిష్యత్‌లో ఎటువంటి సమస్య వచ్చిన వైద్యుని పరంగా ఎటువంటి తప్పు వుండబోదు.

**జన్యు చికిత్స లేదా జీన్ థెరఫి వల్ల వచ్చే ఇబ్బందులు మరియు లాభాలు**

– జన్యు చికిత్సలో మనకు మొట్టమొదటిగా తెలుసుకోవాల్సిన విషయం అల్ప ఆయుస్సు. జన్యు చికిత్స చేసిన తరువాత సాధారణంగా రోగి లేదా వ్యక్తికి జీవితకాలం తగ్గించబడుతుంది.

– రోగ నిరోధక ప్రతిస్పందన – ఏ సమయంలోనైన ఒక అన్య వస్తువు మానవ కణజాలంలోకి ప్రవేశపెట్టబడితే, ఆ ఆక్రమదారులను అడ్డుకోవడానికి నిరోధక వ్యవస్థ అభివృద్ధి చెందుతుంది. ఒక్కసారిగా నిరోధక వ్యవస్థ ప్రవేశించడం వల్ల జన్యు చికిత్స యొక్క ప్రభావం క్షీణించే అవకాశం వుంది.

– వైరల్ ఆరోహకాలతో ఇబ్బందులు – అనేక జన్యు చికిత్స అధ్యయనాలలో వాహకాలైన, వైరసులు, బ్యాక్టీరియాలు, పరాన్నువులు రోగులలో మైకం నిరోధక మరియు తాపజనక ప్రతిస్పందనలు, జన్యు నియంత్రణ మరియు లక్ష్య అంశాలు మొదలైన గొప్ప ఇబ్బంధులను ఘోరంగా కలిగిస్తాయి.

– ఒకవేళ డి.ఎన్.ఎ జన్యు పదార్థంలో తప్పు స్థానంలో ప్రవేశపెట్టబడితే, జన్యువులలో మార్పు మొదలై చివరకు జన్యు మరణానికి లేదా విఫలానికి దారితీస్తుంది. ఇది ఎక్–లింక్ట్ సేవేర్ కంబైండ్ ఇమ్యునోటేషిపి ఎన్ని గా మార్పు చెందుతుంది.

– జన్యు చికిత్స మరియు థెరఫి వల్ల ఏ వ్యాధినైన క్షణంలో తీసివేయడానికి అవకాశం ఉంది.

– జన్యు చికిత్స ఒకవేళ విజయవంతం అయితే తరతరాల వరకు ఏ వ్యాధిగాని సమస్యగాని పూర్తిగా దూరం చేయవచ్చు.

– దీని ద్వార పూర్తిగా ఒకేసారి ప్రపంచ మేధస్సులను పండితులను సృష్టించవచ్చు.

– ఒక వేళ ఈ జన్యు చికిత్స విఫలం అయితే వేలకోట్లలో మరణాల రేటు వుంటుంది. అనేక శరీరక, మానసిక ఇబ్బందులను చూడవల్సి వస్తుంది. ఇలా చాలా మంది ప్రపంచానికి తెలియకుండా మరణాన్ని చవిచూచారు. 'జేస్సే గెల్సింగేర్' మరణం కూడా వీటిలో ఒకటి.

## మన కతోలిక శ్రీసభ భోధన

ఆరవ పౌలు పాపుగారు శ్రీసభ అధికార పత్రికలు కథోలిక శ్రీసభకు మరియు మానవ జీవిత మనుగడ రక్షణకు ఒక మైలురాయి. ఆయన రచించిన 'హుమానా విత్ లో (మానవ జీవితం అనే విషయంపైన) వివరిస్తూ 'ఇది ముఖ్యంగా శాస్త్రీయ పరిశోధన ముఖ్యమైనదే కాని అది మనలో మనలను బలహీనపరిచే మార్పులను తీసుకురాకూడదని, మానవ జీవితం ఎల్లపుడు గౌరవ ప్రధంగ ఉండాలని అందరు ఉంచాలని గట్టిగా ప్రబోధిస్తుంది.

వైద్య శాస్త్రవేత్తలు అనేక సంవత్సరాల తరపడి పరిశోధన చేస్తున్నా ఏకైక అంశం జన్యు – మార్పిడి లేదా స్టెమ్ కణాల నూతన సృష్టి. అవి (స్టెమ్ కణాలు) సాధారణంగా కొత్త కణాలను సృష్టించడానికి, విభజించడానికి పూర్తి సత్తాను కల్గివున్నాయి. ఇవి ముఖ్యంగా ఎముక మజ్జ, బొడ్డు తాడులో ఉన్న రక్తం, గర్భంలో శిశివును చుట్టుముట్టే అమ్నియోటిక్ ద్రవంలో ఉంటాయి.

కాని ఎందుకు కతోలిక శ్రీసభ ఎంబ్రియోనిక్ స్టెమ్–సెల్ రీసర్చ్‌ను వ్యతిరేకిస్తుంది?

– ఆగష్టు 25, 2000 న పొంటిఫెషియల్ అకాడెమి ఫర్ లెఫ్ అనే సంస్థ 'మానవుల ఎంబ్రియోనిక్ స్టెమ్ కణాల యొక్క సైంటిఫిక్ అండ్ ధెరాప్యూటిక్ యూజ్ "అనే పేరుతో పత్రికను విడుదల చేసింది. దీన్ని క్యాథలిక్ చర్చి వ్యతిరేకిస్తుంది, దానికి కారణాలు

– ప్రధమంగా : జీవన పిండము మరియు దానిపై చేసే ప్రతి పరిశోధన అనైతిక చర్య ఎందుకంటే పిండము అనేది దాని జననం నుండే జీవం కలిగి వుంటుంది కనుక.

– రెండవదిగా : కొందరు శాస్త్రవేత్తలు మూల కణాలు పెంపొందించుకొనేందుకు పిండాలను కృత్రిమంగా సృష్టిస్తున్నారు. సాధారణ పరిస్థితులలో ఈ మూల కణాలు సృష్టింపబడలేదు. కాబట్టి ఇది కూడ అనైతిక లేదా ఆసాధారణ చర్య.

– మూడోవది : క్రొత్త సృష్టిని కలిగించాలనే ఉద్ధేశంతో మనం చేసే ఈ పద్ధతులు అమాయక మానవ జీవులకు, పూర్తి మనుగడకు వినాశనాన్ని తెస్తుంది. కావున కతోలిక శ్రీసభ దీనికి పూర్తిగా వ్యతిరేకం. అదే విధంగా 2008లో శ్రీసభ అనే విశ్వ శ్రీసభ అధికార పత్రంలో వివరస్తూ, మానవ జీవితంలో తను తీసుకొను ఏ నిర్ణయాలు దైవ తలంపులకు, దైవ సృష్టికి విరుద్ధంగా లేదా వ్యతిరేఖంగ ఉండకుడదని వివరిస్తుంది.

కతోలిక శ్రీసభ సత్యోపదేశంలో శాస్త్రీయ పరిశోధనల గూర్చి ఈ విధంగా వివరిస్తుంది. “విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలు మనిషి సేవలో నిమగ్నమైనప్పుడు, అందరి ప్రయోజన నిమిత్తం సమగ్ర అభివృద్ధిని పోషించినపుడు అవి ప్రశస్తమైన సాధన సంపత్తులు అవుతాయి. విజ్ఞాన సాంకేతిక శాస్త్రాలు మనిషి కోసం నిర్ధేశింపబడ్డాయి. (సి.సి.సి. 2293).

పునీత తోమాస్ ఆక్వినాస్ గారు కూడా అతని రచనలలో ఒకటైన సుమ్మ తీయలోజికలో నైతిక విలువలు అనేవి ఎప్పటికి దైవ ఆజ్ఞాలకు మరియు దైవ సృష్టికి వెంబడినడుస్తాయని” తెలిపారు.

1953లో 12వ భక్తినాధ పాపుగారు కూడా వివరిస్తూ “జన్యు శాస్త్రంలో అనుసరించవల్సిన ఆచరణాత్మక లక్ష్యాలను మొట్టమొదటిసారిగా వివరించారు. ఆయన వివరిస్తూ “ఆచరణాత్మకంగా జన్యుశాస్త్రం అభివృద్ధిని పెంచాలనే ఉద్దేశంతో ఉండాలని అది సమూహికంగా ప్రజల బాగును కోరాలే తప్ప ఏ చిన్న జీవికి హాని కలిగించకూడదని” పేర్కొన్నారు.

“దేవుడు స్థాపించిన లేదా సృష్టించిన సృష్టిలో అన్నింటి మీద అధికారాన్ని దేవుడు ఇచ్చాడని కాని తనకు (మానవుడు) తాను నాశనం చేసుకోవడం కాని ఏ ఇతర కార్యాలను చేసుకోవడానికి అధికారం ఇవ్వలేదని” అన్నారు.

ఆ తర్వాత డిసెంబర్ 3, 1997న "మానవ జన్యు మీద మరియు మానవ హక్కుల మీద సార్వత్రిక ప్రకటనలో యు.ఎన్.ఈ.ఎస్.సి.ఓ తెల్పింది.

23వ జాన్‌పాపుగారు మాట్లాడుతూ "మానవున్ని కించపరిచే ఏ సాంకేతిక పద్ధతి లేదా పరిశోధనలైన అడ్డుకోవాలని చట్ట సాంకేతిక రీత్య ఎల్లపుడు ఈ విషయంపై రూడిగా సూటిగా నిర్వర్తించాలని తెలిపారు".

తత్వవేత్త ప్లేటో కూడా నరవంశశుద్ధి అనే అంశంపై మాట్లాడుతూ 'సహజ సిద్ధ సంతాన విధానం అనే విషయంపై మాట్లాడారు.

పునీత రెండవ జాన్ పాల్ పాపుగారి ప్రకారం "ప్రతి వైద్య విధానం మనిషిని మరింత బలపరిచే వాడిలా తయారు చేయడానికే తప్ప, తన ఆత్మ విశ్వాసాన్ని తన శరీరాన్ని కించపరిచే విధంగా చేయకుడదని విమర్శించారు. ఇదంత పాపుగారు అక్టోబర్ 1983లో 'డేంజర్ ఆఫ్ జేనిటిక్ మ్యానుక్యలేషన్" అనే మెడికల్ సంఘానికి పిలుపునిచ్చారు.

ఆయన ప్రకారం మనిషి అనేవాడు ఒక వస్తు విలువను కలిగి వుండకూడదని అతని ఆత్మ శరీరాలు దేవుని ప్రేమ, మానవ తోడ్పాటుల కలయిక (సి.సి.సి 1699) అని వ్యక్తిగా మనిషి ఘనత, దేవుని రూపురేఖల్లో తాను దిద్దుకున్న సృష్టిలో నెలకొని వుంది" అని తెలిపారు. దేవుని రూపం మనిషిలో దాగి వుంది (సి.సి.సి 1702).

**ముగింపు**

దైవాత్మ వెలుగులోను, శక్తిలోను మనిషి పాల్గొంటాడు. అందుచేతనే సృష్టికర్త స్థాపించిన వస్తు క్రమాన్ని అర్థం చేసికోనే సామర్థ్యం అతనికి ఉంది. స్వేచ్ఛ సంకల్ప బలంతో తన నిజ గమ్యంవైపు నడవగలడు (సి.సి.సి 1704). అందుచేతనే, మంచిని చేయమని, చెడును మానమని అందరిని దేవుడు కోరుతున్నాడు (సి.సి.సి. 1706).

ఇందుకే సాంకేతిక, బయోమెడికల్ వ్యవస్థ మానవ జన్యువుల మీద ఏ ఇతర మానవ శరీర భాగాల మీద తన పరిశోధనలను జరుపకూడదని శ్రీసభ

చెబుతుంది. ఎందుకంటే ప్రతి మానవుడు దైవ సృష్టికి నిదర్శనంగా మరియు దైవానికే ప్రతిబింబంగా ఉంటున్నాడు కనుక అతని నైతిక విలువలను భంగం చేయకూడదు.

చివరిగా మన విశ్వశ్రీసభ తెలిపేది ఏంటంటే "దేవుని బిడ్డలైన నీవు నేను, నీకున్న అన్నింటిని సమగ్రంగా అంగీకరిస్తూ, అర్థం చేసుకుంటూ దైవానుగ్రహాలను పొందాలని" కోరుకుంటుంది.

దేవుడు మానవున్ని తన సొంత పోలికలల్లో సృజించెను (ఆది 1:27), చివరకు మానవున్ని సృజించిన తర్వాత ఆయన ఇది చాలా బాగుందని పలికెను (ఆది 1:31).

అందుకే ప్రతి ఒక్కరు మన శరీరాన్ని ఒక వస్తువులా కాకుండా దేవుని ప్రతిమగా చూద్దాం. ఎందుకంటే మనం అందరం కూడా దేవుని ఆలయాలమే (1 కొరింతీ 6:19-20).

❊ ❊ ❊ ❊

# 10. అవయవదానం - మార్పిడి

**- బ్రదర్ మాదాసు అజిత్ కుమార్**

## ఉపోద్ఘాతం



'ఒకటే జననం... ఒకటే మరణం' ఈ మాట ఎవరన్నారో కానీ.. మంచి మనసుంటే మాత్రం ఒక్కసారి పుట్టి కలకాలం బతకొచ్చు. మనం చచ్చినా పదిమంది ప్రాణంలో ప్రాణంగా బతకొచ్చు. అవును.. అందుకు మనం కోట్లు ఖర్చు చేయాల్సిన అవసరం లేదు. మనం చనిపోయిన తర్వాత మన శరీరంలోని అవయవాలు ఇతరులకు ఇవ్వడానికి సంకల్పించుకుంటే చాలు. వారి శరీరాల్లో అమర్చిన మన అవయవాల రూపంలో మనం చనిపోయిన తర్వాత కూడా బతకొచ్చు. చాలామంది పుడతారు.. చచ్చిపోతారు.. కాని చచ్చినా బతికేలా బతుకుదాం.. అందుకే.. అవయవదానం చేద్దాం. అన్నదానమే దానాలలోకెల్లా మిన్న అన్నారు పెద్దలు. ఇప్పుడు ఆ దానాన్నే మించిపోయిన మహా దానాన్ని మనకిచ్చింది ఆధునిక వైద్యం. బతికున్నపుడైనా, చనిపోయాకైనా, కొన్ని అవయవాలను అవసరమైన వారికి దానం చేసే మహత్తరమైన అవకాశం అది. ఆ విధంగా ఎదుటి వారి ప్రాణాన్ని, జీవితాన్నే నిలబెట్టొచ్చు. అయితే అవయవదానంపై పూర్తి స్థాయి అవగాహన ప్రజల్లో రాలేదు. ఇప్పటికే చాలా కొద్దిమంది మాత్రమే, చనిపోయాక తమ అవయవాలను వేరే వారికి అమర్చేందుకు ఒప్పుకుంటూ ముందుకొస్తున్నారు. అవయవదాన గొప్పతనాన్ని తెలియజేసేందుకు పలు స్వచ్ఛంద సంస్థలు అవగాహనా సదస్సులు నిర్వహి స్తున్నాయి. కనుక, ఈ అవయవ దానం/మార్పిడి గురించి కొన్ని విషయాల ద్వారా లోతుగా తెలుసుకుందాం.

## 1. అవయవ దానం

చనిపోయాక మనిషి తన శరీరంలోంచి 200 అవయవాలు, టిష్యూలను దానం చేయవచ్చు. కళ్లు, గుండె, కాలేయం, మూత్రపిండాలు, ఊపిరి తిత్తులు, క్లోమం, పెద్ద చిన్న పేగులు, ఎముకలు, మూలుగను దానం చేయవచ్చు. ఒక వ్యక్తి చనిపోయిన తరువాత సగటు ఆరేడుగురికి బతుకు ఇవ్వొచ్చు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన 'జీవనదానం' కార్యక్రమం మార్గదర్శకాలు రూపొందించే దశలో ఉంది.

## 2. అవయవదానం – మరో జీవితం

మనిషి చనిపోయాక తనతోపాటే శరీరంలోని అవయవాలన్నీ మట్టిలో కలిసిపోతాయి లేదా చితిలో కాలి బూడిదవుతాయి. అయితే అవయవ దానం చేయడం వల్ల మరణం తర్వాత జీవించవచ్చు. అవయవాలన్నీ వేరొకరి శరీరంలో ఉండటం వల్ల చనిపోయినా జీవించినట్లే లెక్క. విశ్వాసాలు, మూఢ నమ్మకాలు ఎలా ఉన్నా, అవయవ దానంపై రోజురోజుకూ విస్తృతంగా ప్రచారం జరుగుతోంది. అంతకన్నా ఎక్కువగా దాని ప్రాముఖ్యాన్ని గురించి చర్చ జరుగుతోంది. ఆధునిక శాస్త్ర సాంకేతిక రంగాల అభివృద్ధి, దానిలో భాగంగా పెరిగిన వైద్యశాస్త్ర పరిజ్ఞానం వెలుగులో ఎన్నో అసాధ్యమనుకున్న వాటిని సుసాధ్యం చేసి మనిషి ప్రాణం నిలుపుతున్నారు, లేదా ప్రాణం పోస్తున్నారు. ఈ నేపథ్యంలో అవయవదానం గురించి, దాని ప్రాధాన్యం గురించి ప్రతి సంవత్సరం వేలాదిమంది అవయవాల మార్పిడి కోసం ప్రయత్నించి విఫలం చెంది మరణిస్తున్నారు. కారణం అవయవాలు కావాల్సిన వారికన్నా అవయవాలు దానం చేసే వారి సంఖ్య చాలా తక్కువ ఉండటమే. అయితే ఏ అవయవాలు దానం చేయవచ్చు, ఎవరు చేయవచ్చు అనే సమస్యలున్నాయి. ఎవరైనా తాము చనిపోయిన తర్వాత కూడా అవయవ దానం చేసే వీలున్న అవయవాలు కూడా ఉంటాయి. అలాంటి వారు తమ రక్త సంబంధీకులు, బంధువులు అనుమతి అంగీకరారంతో అవయవదానం పత్రంపై సంతకాలు చేసి సంబంధిత అధికారులకు సమర్పించవచ్చు. అలాగే, బ్రేన్ డెత్‌కు గురైన వారి విషయంలో చాలా అవయవాలు అవయవ మార్పిడికి అనువుగా ఉంటాయి. మానవ శరీరంలో ముఖ్యమైన అవయవాలుగా చెప్పుకునే గుండె,

లివర్, ఊపిరితిత్తులు, కిడ్నీలు, పాంక్రియాస్, చిన్న పెద్ద ప్రేగులు, గుండెకవాటాలు, చర్మం, ఎముకలు, నరాలు తదితర అవయవాలన్నీ అవయవ మార్పిడికి ఉపయోగించవచ్చు.

### ఎంత సమయం పడుతుంది?

బ్రెయిన్ డెత్ వ్యక్తి నుంచి అవయవాలు బయటకు తీసేందుకు సుమారు ఐదు గంటల పడుతుంది. గుండె, లంగ్స్‌ను మూడు గంటల్లోగా అమర్చాలి. లివర్‌ను ఐదు నుండి 8 గంటల లోపు, కిడ్నీలను 15 నుంచి 18 గంటల్లోపు అమర్చాల్సి ఉంటుంది. అలాకాని పక్షంలో సేకరించిన అవయవాలు పని చేయకుండాపోతాయి. కండ్లు (కార్నియా) చాలా కాలం నిల్వ చేయవచ్చు. శరీరం నుంచి సేకరించిన అవయవ భాగాలను 'యూడబ్లూ – యూ సొల్యూషన్' అనే చల్లని ద్రావకంలో ఉంచి ఐస్ బాక్సుల్లో భద్రం చేసి అవసరమైన వారికి అమర్చుతారు.

### బ్రెయిన్ డెడ్ ఎలా నిర్ధారిస్తారు?

ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు తలకు దెబ్బ తగిలి మెదడు పనితీరు పూర్తిగా ఆగిపోయినా, శరీరం కొద్దిసేపు జీవంతోనే ఉంటుంది. ఆ సమయంలో గుండె స్పందనలు, ఊపిరితిత్తులు పనితీరు, కిడ్నీలు, కాలేయం సజీవంగానే ఉంటాయి. అయితే రోగి ఎట్టి పరిస్థితుల్లోను బతికే అవకాశం ఉండదు. ఆ పరిస్థితినే బ్రెయిన్‌డెడ్ కండీషన్‌గా పేర్కొంటారు. ఒకరు జీవన్మృతుడని నిర్ణయించాలంటే కొన్ని నిర్దిష్ట నిబంధనలు ఉన్నాయి. న్యూరాలజీ, నూరోసర్జరీ, అనస్థిసిస్ట్, జనరల్ ఫిజీషియన్లతో పాటు సదరు ఆస్పత్రి సూపరింటెండెంట్లతో కూడిన ఐదుగురు సభ్యులతో కూడిన బృందం కొన్ని నిర్దిష్ట మార్గదర్శకాల ద్వారా బ్రెయిన్‌డెత్‌కు గురైన వారి బంధువులతో ప్రభుత్వం ఏర్పాటు చేసిన ప్రత్యేక విభాగమైన 'జీవన్‌దాన్' బృందం సభ్యులు కలిసి, మాట్లాడి వారిని అవయవదానానికి ఒప్పిస్తారు.

### దానం చేయగలిగే కణజాలం

**కంటి కణజాలం:** కంటి కణజాల దానంలో కార్నియా, స్లేరా మార్పిడికి అనుమతి

ఉంది. కార్నియా కంటి రంగు భాగంలో ఉండే స్పష్టమైన కణజాలం. ఇది కాంతిని రెటీనా గుండా అనుమతిస్తుంది. కార్నియా మార్పిడి జన్యుపరంగా, అనారోగ్యం లేదా గాయం వల్ల లేదా పాక్షికంగా లేదా పూర్తిగా గుడ్డివారైన వారికి దృష్టి పునరుద్ధరించడానికి ఉపయోగపడుతుంది. శ్వేత పటలం కంటి చుట్టూ తెల్లని భాగం. నేత్రపటలం గాయం కారణంగా లేదా క్యాన్సర్ కారణంగా కంటి నుండి తొలగించబడిన వ్యక్తుల అంధత్వాన్ని నిరోధించడానికి మార్పిడిని నిర్వహిస్తారు.

**చర్మం:** పెద్ద గాయం నాశనం లేదా తీవ్రంగా కాలిన వారికి మళ్లీ ఆరోగ్యంగా మారటానికి చర్మం దానం అవసరం. చర్మం దానం చేసినప్పుడు, ఎందుకు ఎండినప్పుడుపోయే చర్మం అంత ఒక పలుచని పొరను సేకరిస్తున్నారు. ఇది సాధారణంగా వ్యక్తి వీపు, వారి కాళ్ల వెనుక నుంచి సేకరిస్తున్నారు. సగటున, ముగ్గురు దాతల చర్మం ఒక్క గ్రహీతకు అవసరమవుతుంది.

**గుండె కణజాలం:** గుండె మొత్తం అవయవదానం చేయవచ్చు. అలాగే, గుండె కణజాలం కూడా విడివిడిగా దానం చేయవచ్చు. గుండె కవాటాలు, గుండె కణజాలాన్ని ప్రధానంగా పిల్లలకు పుట్టుకతో వచ్చిన లోపాలు సరి చేయడానికి ఉపయోగిస్తారు. పెద్దవారిలో వ్యాధికి గురైన కవాటాల స్థానంలో ఉపయోగిస్తారు.

## దానం చేయగలిగే అవయవాలు

**గుండె**: గుండె శరీరంలో రక్తాన్ని సరఫరా చేస్తుంది. రక్తం అన్ని ఇతర అవయవాలకు ఆక్సిజన్ చేరవేస్తుంది. గుండె సరిగా రక్తం సరఫరా చేయలేకపోతే, మిగిలిన శరీరం తొందరగా జబ్బుపడొచ్చు. గుండె వైఫల్యం, వైరల్ సంక్రమణ, లేదా గుండె లోపం కలవారికి గుండె మార్పిడి అవసరం. ఇతర రకాల వైద్య చికిత్సలు అన్ని విఫలమయితే గుండె మార్పిడి నిర్వహిస్తారు. ఒక మానవ గుండె లభించేదాకా కృత్రిమ హృదయాన్ని తాత్కాలికంగా ఉపయోగించవచ్చు. మొత్తం గుండె మార్పిడికి వీలు కాకపోతే గుండెలోని వాల్వులను దానం చేయవచ్చు.

**ఊపిరితిత్తులు**: ఊపిరితిత్తులు రక్తానికి ఆక్సిజన్ అందించి, కార్బన్‌డైయాక్సైడ్‌ను తొలగిస్తారు. నిస్టిక్ ఫైబ్రొసిస్ లేదా ఎంఫిసెమా ఉన్న వారి ఊపిరితిత్తులు వారి

శరీరాలకు తగినంత ఆక్సిజన్ ఇవ్వలేకపోతే ఊపిరితిత్తులు మార్పిడి అవసరమవుతుంది. రెండు ఊపిరితిత్తులను ఒక గ్రహీతకు లేదా ఇద్దరు గ్రహీతలకు వేరువేరుగా మార్పిడి చేయవచ్చు. చాలామంది ధూమపానం వలన ఊపిరితిత్తుల దానం చేయలేరని నమ్మకం. అయితే, ఇది నిజం కాదు. ఊపిరితిత్తులు పని తీరు, ఫలితాలను అత్యవసర సేవలో తనిఖీ చేసి ఉపయోగించవచ్చు.

**మూత్రపిండాలు:** మూత్రపిండాల ప్రధాన విధి రక్తం నుంచి వచ్చే వ్యర్ధపదార్థాలను వడబోయడం. ఆహారంలోని వ్యర్థాలు రక్తంలో కలుస్తాయి. ఇవి తరువాత మూత్రపిండాల ద్వారా వడబోయబడి, మూత్రం ద్వారా శరీరం నుంచి బయటకు పంపిస్తాయి. మూత్రపిండాలు సరిగా రక్తాన్ని వడపోయకపోతే లేదా దెబ్బతిని ఉంటే, రక్తంలో చేరిన వ్యర్థాలు శరీరాన్ని పాడు చేయడం ప్రారంభిస్తాయి. తీవ్రమైన మూత్ర పిండవ్యాధి ఉన్న వ్యక్తులకు డయాలసిస్ చేయబడుతుంది. అయితే, అనేకమంది సజీవంగా ఉండడానికి మూత్రపిండ మార్పిడి అవసరం. రెండు మూత్రపిండాలు ఒక గ్రహీతకు లేదా ఇద్దరు వ్యక్తులకు విడివిడిగా మార్చవచ్చు.

**కాలేయం:** కాలేయం అనేక విధులు నిర్వహించే ఒక క్లిష్టమైన అవయవం. దీని ప్రధాన విధులు పోషకాల (ఉదా: గ్లూకోజ్, విటమిన్లు, కొవ్వులు) సంతులనం కొనసాగించడం, రక్తం గడ్డకట్టడాన్ని నియంత్రించటం, వృధా ఉత్పత్తులు తొలగించడం. మెటాబాలిక్ కాలేయ వ్యాధి, హెపటైటిస్ బీ లేదా సి, పిత్తాశయంలో పుట్టుకతోనే రంధ్రము మూసుకొని ఉండడం వంటి పుట్టుకతో వచ్చిన కాలేయ అవలక్షణాల ప్రజలు అందరు సజీవంగా ఉండడానికి కాలేయం మార్పిడి అవసరం కావచ్చు. కాలేయం ఒక ప్రత్యేకమైన అంగం. అది తిరిగి పెరుగుతుంది. ఒక మధ్య వయస్సు కాలేయ పరిమాణం తగ్గించి దాన్ని చిన్న పిల్లలకు మార్చితే అది పిల్లలతో పాటు పెరుగుతుంది. ప్రత్యామ్నాయంగా కాలేయాన్ని విభజించి ఇద్దరు గ్రహీతలకు మార్పిడి చేయవచ్చు.

**క్లోమం:** క్లోమం రక్తంలోని చెక్కెర స్థాయిలను ఇసాలెట్ అనే కణాల ద్వారా ఇన్సులిన్ ఉత్పత్తి చేసి నియంత్రిస్తుంది. రకం–1 డయాబెటిస్ ఉన్న వారికి, క్లోమం కొద్ధిగా లేదా అసలు ఇన్సులిను ఉత్పత్తి చేయదు. ఇన్సులిన్ ఇంజెక్షన్లతో

రక్తంలోని చెక్కర స్థాయిలను నియంత్రిచడం చాలా కష్టం. ప్రస్తుతం, క్లోమం మార్పిడులు ఎక్కువగా మూత్రపిండాల వైఫల్యానికి కూడా కారణమయ్యే టైప్-1 డయాబెటిస్ కలిగిన వారికి నిర్వహిస్తారు. ఈ కారణంగా క్లోమం, మూత్రపిండం ఒకే దాత నుంచి తీసుకుంటారు.

## ఎలా రిజిస్టర్ చేసుకోవాలి

అవయవదానం చేయాలనుకునేవారు ముందస్తుగా కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, తనకు తెలిసినవారందరికి విషయాన్ని తెలియజేయాలి. దీనివల్ల అతను చనిపోయాక అవయవదానం చేసేందుకు వీలు కలుగుతుంది. ప్రభుత్వం జీవన్‌దాన్ అనే పథకాన్ని 2014లో ప్రవేశపెట్టింది. ఈ పథకం ద్వారా బ్రెయిన్ డెత్ కేసుల నుంచి అవయవాలు సేకరిస్తారు. వెబ్‌సైట్‌లో డోనర్లు తమ పేర్లు నమోదు చేసుకోవాలి. వారికి ప్రభుత్వం ఆర్గాన్ డోనర్ కార్డును అందజేస్తుంది.

## అవయవాలు కావాల్సివస్తే

అవయవాలు కావాల్సిన రోగులు కూడా ప్రభుత్వ జీవన్‌దాన్ వెబ్‌సైట్‌లో పేర్లు నమోదు చేయించుకోవాలి. వారికి సీరియల్ నెంబరు ఇస్తారు. అవయవ దానం చేసే కేసులు వచ్చినపుడు సీరియల్ నెంబరు ప్రకారం అవకాశం కల్పిస్తారు.

## 3. అవయవదానంపై అవగాహన ఎంత?

మహాదానాల్లో 'అవయవదానం' కూడా ఒకటి. ఇటీవల కాలంలో అవయవదానం చేసే వారి సంఖ్య పెరుగుతున్నా, మన దేశంలో ఈ విషయమై అవగాహన పెరగాల్సిన ఆవశ్యకత ఉందని నిపుణులు చెబుతున్నారు. మరణానికి చేరువలో ఉన్న వ్యక్తుల (రోడ్డు ప్రమాదాలు, ఇతర కారణాలతో 'బ్రెయిన్ డెడ్' అయినవారు) నుంచి అవయవాలు సేకరించి మరికొందరికి ప్రాణదానం చేసే అవకాశం ఉంది. చనిపోయిన వారిని ఎలాగూ బతికించలేము గనుక వారిలోని ఆరోగ్యకర అవయవాలు అనారోగ్యంతో ఉన్న ఇతరులకు ఆరోగ్యాన్ని చేకూరుస్తాయి. ఇది చెప్పడానికి బాగున్నా, అవయవ దానం చేసేందుకు చైతన్యం ఇంకా పెరగాలి. మంచి దృష్టితో ఆలోచిస్తే, 'పరోపకారం ఇదం శరీరం' అన్నట్లుగా ఉంటుంది. అవయవ మార్పిడి అవసరమైన వ్యక్తులకన్నా అవయవ దాతలు

చాలా తక్కువ సంఖ్యలో మన దేశంలో ఉన్నారు. అభివృద్ధి చెందిన కొన్ని దేశాలలో 70 శాతం వరకు ప్రజలు అవయవ దానానికి స్వచ్ఛందంగా ముందుకు వస్తున్నారట. స్పెయిన్‌లో 2011 నాటికి ప్రతి 10 లక్షల జనాభాకు 35 మంది అవయవ దాతలున్నారని తేలింది. అవయవ దానం పట్ల ఐరోపా దేశాల్లో ఉన్నంత అవగాహన ఆసియా దేశాలలో లేదు. ప్రపంచ జనాభాలో ఆసియన్ల సంఖ్య 60% ఉంటే అవయవ దానాల్లో ఆసియా వాటా 4% మాత్రమే. భారతదేశంలో 2012లో భారత్‌లో ప్రతి 10 లక్షల మందికి అవయవదాన రేటు కేవలం 01.6 మాత్రమేనని నిపుణులు చెబుతున్నారు.

రహదారి ప్రమాదాల్లో తీవ్రంగా గాయపడి కోమాలోకి వెళ్లి ఇక బతకరనుకునే వారికి కొన్ని పరీక్షలు జరిపి బ్రెయిన్ డెత్‌గా నిర్ధారించిన తరువాత వారి నుంచి అవయవాలను సేకరిస్తారు. ఇందుకు మన దేశంలో అయితే సంబంధిత వ్యక్తి కుటుంబ సభ్యుల అంగీకారం అవసరం. ఇక, రెండు మూత్రపిండాలూ పని చేయని రోగికి రక్తమార్పిడి (డయాలసిస్) చేస్తుండాలి. అతను సాధారణ జీవితం గడపాలంటే అవయవ మార్పిడే పరిష్కారం. మనిషి ఒక మూత్రపిండంతోను బతకవచ్చు. బాగా కావలసినవారు, సమీప బంధువులు ఇలాంటి సమస్యతో బాధపడితే అవయవ దాతల నుంచి మూత్రపిండం సేకరించి ఆరోగ్యవంతులుగా చేయవచ్చు. మృత్యువు ఒడిలో ఉన్న వ్యక్తికి చెందిన మూత్రపిండాలు, కాలేయం, గుండె, ఊపిరితిత్తులు, క్లోమగ్రంధి, కళ్లు, ఎముక మజ్జ, చర్మం వంటివి వేరొకరికి అమర్చవచ్చు. క్లోమం, చర్మం, ఎముక మజ్జ వంటివి మార్పిడి చేయడానికి, ఎంతో నైపుణ్యం గల వైద్యులు అవసరం. ఇలాంటి చికిత్సలు పరిమితంగా జరుగుతున్నాయి. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి నుంచి 10 అవయవాలు తీసి ఒకేసారి శస్త్ర చికిత్సలు చేయగల ప్రభుత్వాసుపత్రులు తక్కువగా ఉన్నాయి. అవయవ దానానికి అవసరమైన సౌకర్యాలను ప్రభుత్వ ఆసుపత్రుల్లో పెంచాలి. 1990 వరకు రక్తదానంపై ప్రజలలో అనేక అపోహలుండేవి. ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల కృషి వలన రక్తదాన ఉద్యమం ఎంతగానో ఊపందుకుంది. ఎందరి ప్రాణాలనో నిలబెడుతుంది. అలాగే అవయవ దానంపైనా చైతన్యం పెరగాలి. స్పెయిన్‌లో 'బ్రెయిన్ డెడ్' అయినవారి నుంచి అవయవాలు

సేకరించడానికి సంబంధిత కుటుంబీకుల అవసరం ఉండదు. అక్కడి ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తారు. సింగపూర్, బ్రిటన్, కెనడా, ఆస్ట్రేలియా వంటి దేశాలలో అవయవ దానం ఆశాజనకంగా ఉంది. చైనాలో అయితే అవయవాలు కావలసిన వారికి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్‌ను ప్రారంభించారు. 'సేవ్ లైఫ్ డాట్ ఓఆర్‌జి' పేరిట చైనాలో ఓ వెబ్‌సైట్‌ను అందుబాటులోకి తెచ్చారు. ఇందులో స్వచ్ఛందంగా పేరు నమోదు చేసుకోవచ్చు. 2012లో అమెరికాలో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ 10.9 కోట్లమంది అవయవదాతలు నమోదయ్యారు. బ్రిటన్‌లో 2 కోట్ల మంది వరకు నమోదయ్యారు. మన దేశంలో 2013 మే నెలలో అప్పటి యు.పి.ఎ ప్రభుత్వం 'జాతీయ అవయవ, కణజాల మార్పిడి సంస్థ'ను ఏర్పాటు చేసింది. దేశంలోనే ఇది మొదటిదని, ఢిల్లీలోని 24 అవయవ సేకరణ, మార్పిడి కేంద్రాలతో దీనిని ఆన్‌లైన్‌తో అనుసంధానం చేస్తామని కేంద్రం ప్రకటించింది. ఢిల్లీలో మరో నాలుగు ప్రాంతీయ కేంద్రాలను ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది. తాము ప్రవేశపెట్టిన సర్వజన ఆరోగ్య బీమా పథకం'లో అవయవ మార్పిడికి అవకాశం ఉందని, దీనికి తగినన్ని నిధులు కేటాయించనున్నట్లు మోదీ ప్రభుత్వం స్పష్టం చేసింది. మిగతా రాష్ట్రాలతో పోల్చితే తమిళనాడు ప్రభుత్వం అవయవదానంపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచింది. దక్షిణాది రాష్ట్రాలన్నిటికి ప్రాంతీయ అవయవ మార్పిడి సమన్వయ కేంద్రంగా తమిళనాడు పని చేస్తోంది. మృతదేహాల నుంచి సకాలంలో అవయవాలు తీసి అవసరమైన వారికి మార్పిడి చేయడం ఇందులో ప్రధానాంశం. ఓ అంచనా ప్రకారం అవయవ మార్పిడిలో తమిళనాడు, భారత్‌లోనే అగ్రగామిగా ఉంది. ఆ తర్వాతి స్థానాల్లో మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, కేరళ, ఢిల్లీ, పంజాబులున్నాయి.

దేశవ్యాప్తంగా అధిక జనాభాతో పాటు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోయాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఒక్క 2013 సంవత్సరంలోనే 31,228 మంది చనిపోయారు. ఇందులో సుమారు 800-900 మంది దాకా వెంటిలేటర్‌పై చికిత్స పొంది కొద్దిరోజుల తరువాత చనిపోయారని అంచనా. 'జీవన్ దాన్' రికార్డుల ప్రకారం 2013 జనవరి నుంచి ఆగష్టు 2014 వరకు మొత్తం 297 (మూత్రపిండాలు-123, కాలేయం-60, గుండె-2, గుండె కవాటాలు-62,

కళ్ళు-47, ఊపిరితిత్తులు-3). అవయవమార్పిడి శస్త్ర చికిత్సలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో జరిగాయి. రాష్ట్ర విభజన తర్వాత జీవన్‌దాన్ శాఖను విజయవాడలో ఏర్పాటు చేశారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 81 వేలమంది డయాలసిస్‌పై కాలం వెళ్లబుచ్చుతున్నారు. దీర్ఘరోగాలు పెరిగి జీవనం దుర్భరమవుతుంది. అవయవదాన అవసరాలు పెరుగుతున్నాయి కాని తగినంతగా చైతన్యంలేక అవసరమైన వారందరికి అవయవాలు సమకూర్చలేకపోతున్నాయి. 'బ్రెయిన్ డెడ్' కేసుల్లో కుటుంబం లేదా కుటుంబ సభ్యుల అంగీకారం లేకుండా సకాలంలో అవయవాలను సేకరించేందుకు నిబంధనలను సవరించాలి. 'మరణానంతరం అవయవదానానికి' అభ్యంతరం లేదని ముందుగానే కొందరు తమ నిర్ణయాన్ని ప్రకటిస్తున్నారు. నేత్రదానానికి సంసిద్ధత వ్యక్తం చేసేవారి సంఖ్య పెరుగుతుంది. అయితే అవయవదాతలు చనిపోయేముందు వరకు ఆరోగ్యవంతుడై ఉండాలి. అంటే ఎయిడ్స్ (దానినికి పని), ఇన్‌ఫెక్షన్లు, ఇతర వ్యాధులతో బాధపడేవారు అవయవ దానానికి పనికిరారు. అలాగే బాగా వయస్సు మీరి అవయవ సామర్థ్యం తగ్గినవాళ్లు ఇందుకు అనర్హులేనని చెప్పాలి.

## 3.1. ఎప్పుడు సేకరిస్తారు?

చనిపోయాక అవయవాల మార్పిడి గంటల్లో జరిగిపోవాలి. గుండె ఆగి చనిపోతే కళ్లు, గుండె కవాటాలు వంటి వాటిని 6 నుంచి 24 గంటల్లోపు సేకరించవచ్చు. రోడ్డు ప్రమాదాల్లో చనిపోయిన కేసుల్లో ఎక్కువగా బ్రెయిన్ డెత్‌గా ప్రకటిస్తారు. వీరిని వెంటిలేటర్ నుంచి బయటకు తీసుకొచ్చేలోపు అవయవాలు సేకరించవచ్చు. బయటకు తీసుకొచ్చాక గుండె అయితే నాలుగైదు గంటలు, కాలేయం 10-12 గంటలు, మూత్రపిండాలు-24 గంటల్లోపు సేకరించాల్సి ఉంటుంది.

## 3.2. ఎవరు ఇవ్వొచ్చు?

బ్రతికుండగానే అవయవాలు రక్త సంబంధీకులకు దానం చేయవచ్చు. రక్త సంబంధీకులు అంటే అమ్మానాన్న, సోదరి, పాప, బాబు, భార్య ఇందుకు ప్రభుత్వ అనుమతి అక్కర్లేదు. బతికుండగానే, బంధుమిత్రులకు అవయవదానం

చేసేటప్పుడు మాత్రం ప్రభుత్వం నుంచి అనుమతి తప్పనిసరి. ఆరోగ్యవంతులైన అన్ని వయస్సులవారు అవయవదానానికి అర్హులే. తన మరణానంతరం శరీరంలోని భాగాలు ఉపయోగించుకునేలా అంగీకారం తెలుపవచ్చు. బంధుమిత్రుల ఆమోదంతో వీరి శరీరంలోని అవయవాలకు/మార్పిడి కోసం సేకరిస్తారు. జీవులు, నిర్జీవులు అవయవ దానం చేయవచ్చు.

### 3.3. అవయవ దానం గురించి తరచు అడిగే ప్రశ్నలు?

**1. అవయవదానం అంటే ఏమిటి?**

చనిపోయే దశలో ఉన్న వ్యక్తికి అవయవ మార్పిడి పునర్జన్మను బహుమతిగా ఇస్తుంది.

**2. అవయవదానంలో రకాలు ఏమిటి?**

అవయవదానం రెండు రకాలు:

(ఎ) బ్రతికి ఉన్న దాత అవయవదానం: తన జీవితంలో ఒక వ్యక్తి ఒక మూత్ర పిండంను దానం చేయవచ్చు (రెండవ మూత్రపిండం దాత శరీర విధులు నిర్వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుంది (క్లోమం యొక్క భాగం, (సగం క్లోమ విధులకు సరిపోతుంది) మరియు దాత ఇద్దరిలోను కొంతకాలం తర్వాత పునరుత్పత్తి అవుతాయి).

(బి) చనిపోయిన దాత అవయవదానం, ఒక వ్యక్తి ((బ్రెయిన్-స్టెమ్/హృదయ) మరణం తర్వాత చాలా అవయవాలు మరియు కణజాలాలను దానం చేయవచ్చు. అతని/ఆమె అవయవాలను మరో వ్యక్తి శరీరంలో జీవించి ఉంటాయి.

**3. అవయవ దానానికి వయస్సు పరిమితి ఉందా?**

అవయవ దాన వయస్సు పరిమితి బ్రతికి ఉన్న దాతలకు మరియు చనిపోయిన దాతలకు వేరుగా ఉంటుంది; బ్రతికి ఉన్న దాత, ఉదాహరణకు వయస్సు 18 సంవత్సరాల కంటే ఎక్కువ ఉండాలి, మరియు మరణించిన దాత అవయవాల శారీరక స్థితి ముఖ్యం, వయస్సు కాదు. ప్రత్యేక ఆరోగ్య నిపుణులు కేసును బట్టి అవయవాల మార్పిడిపై నిర్ణయం తీసుకుంటారు. వారు 70 మరియు

80 లో ప్రజలు నుండి అవయవాలు మరియు కణజాలాలు ప్రపంచ వ్యాప్తంగా విజయవంతంగా మార్పిడి చేసారు. కణజాలాలు మరియు కళ్లు విషయంలో వయస్సు పట్టింపులేదు.

మరణించిన దాత సాధారణంగా అవయవాలు మరియు కణజాలంలో దానం చేయడానికి వయో పరిమితి:
మూత్ర పిండాలు, కాలేయం: 70 సంవత్సరాలు వరకు
గుండె, ఊపిరితిత్తులు: 50 సంవత్సరాల వరకు
క్లోమం, పేగు : 60-65 సంవత్సరాల వరకు
గుండె కవాటాలు: 50 సంవత్సరాల వరకు
కార్నియా, చర్మం: 100 సంవత్సరాల వరకు
బోన్: 70 సంవత్సరాల వరకు

**4. ఎవరు దాత కావచ్చు?**

జీవించి ఉన్న దాత: 18 సంవత్సరాలు నిండిన ఎవరైన వ్యక్తి స్వచ్ఛందంగా చికిత్సా ప్రయోజనాల కోసం అతను లేదా ఆమె జీవితకాలంలో తన అవయవాలు మరియు కణజాలాలు తొలగించడానికి అనుమతించవచ్చు.

మరణించిన దాత: ఎవరైన, వయస్సు, జాతి లేదా లింగ సంబంధం లేకుండా అతని లేదా ఆమె మరణం (బెయిన్స్ట్రమ్/కార్డియాక్) తర్వాత అవయవాలు మరియు కణజాల దాత కావచ్చు. సమీప బంధువు లేదా మృతదేహం చట్టబద్ధంగా స్వాధీనంలో ఉన్న వ్యక్తి యొక్క సమ్మతి అవసరం. మరణించిన దాత 18 సంవత్సరాల వయస్సు కంటే తక్కువ ఉంటే, అప్పుడు తల్లిదండ్రులు లేదా తల్లిదండ్రుల ద్వారా అధికారం పొందిన సంబంధిత వ్యక్తి సమ్మతి అవసరం. వైద్య సామీప్యాన్ని మరణం సమయంలో నిర్ణయిస్తారు.

5. నేను ఎల్లప్పుడు దాత కార్డును వెంటపెట్టుకోవలసి ఉంటుందా? అవును, అది ఆరోగ్య నిపుణులు మరియు మీ కుటుంబానికి సహకారిగా ఉంటుంది.

6. నేను ఒకటి కంటే ఎక్కువ సంస్థలలో నా ప్రతిజ్ఞ నమోదు చేయవలసి ఉంటుందా? లేదు, మీరు ఇప్పటికే ఒక సంస్థతో ప్రతిజ్ఞ చేసి దాతగా కార్డ్ అందుకుంటే, మీకు ఏ ఇతర సంస్థ ద్వారా నమోదు అవసరం లేదు.

### 7. ఒక వ్యక్తి, కుటుంబం లేకుండా, ప్రతిజ్ఞ కోసం నమోదు చేసుకోవచ్చా?

అవును, మీరు ప్రతిజ్ఞ తీసుకోవచ్చు, కాని మీరు మీ దగ్గరి వ్యక్తికి తెలియజేయటం అవసరం. దీర్ఘకాలం లేదా దగ్గరి సహోద్యోగి మిత్రుడు వంటివారికి మీ ప్రతిజ్ఞ నిర్ణయం గురించి చెప్పండి. మీ దానం ఆకాంక్ష నెరవేర్చడానికి, ఆరోగ్య నిపుణులు మీ మరణం సమయంలో ఎవరో ఒకరి సమ్మతి కోసం మాట్లాడే అవసరం ఉంటుంది.

### 8. నేను ముందు హామీ ఇచ్చి, తరువాత ప్రతిజ్ఞపైన మనస్సుని మార్చుకోవచ్చా?

అవును మీరు ఎన్.ఒ.టి.టి.ఒ. కార్యాలయానికి కాల్ చేయడం ద్వారా లేదా మీ ఖాతా లాగిన్ ద్వారా ఎన్.ఒ.టి.టి.ఒ. వెబ్‌సైట్‌లో www.notto.nic.in అన్–ప్లెడ్జ్‌ను ఎంపిక చేసుకోవచ్చు. అలాగే, మీ కుటుంబానికి మీరు అవయవ దానం ప్రతిజ్ఞ గురించి మీ మనస్సు మార్చుకున్నట్లు తెలియజేయండి.

### 9. దాతలకు అంటు వ్యాధి ఉంటే దానిని గుర్తిస్తారా?

అవును, అందరు సంభావ్య దాతల నుండి తీసిన రక్తాన్ని హెచ్.ఐ.వి. మరియు హెపటైటిస్ వంటి వ్యాధుల వైరస్ల పరీక్ష చేస్తారు. దాతల కుటుంబానికి ఈ విధానం తెలియజేయడం అవసరం.

### 10. నేను ఇప్పటికే జబ్బుపడి ఉంటే నేను దాత కావచ్చా?

అవును, చాలా సందర్భములలో మీరు దాతగా ఉండవచ్చు. జబ్బుపడి ఉండటం అవయవాన్ని లేదా కణజాలాన్ని దానం చేయడాన్ని నిరోధించలేదు. కొన్ని లేదా అన్ని అవయవాలు లేదా కణజాలం మార్పిడికి అనుకూలంగా ఉన్నాయనే నిర్ణయం మీ వైద్య చరిత్ర పరిగణంలోకి తీసుకొని ఒక ఆరోగ్య నిపుణుడు చేస్తాడు. చాలా అరుదైన సందర్భాలలో, హెచ్.ఐ.వి. లేదా హెపటైటిస్–సి దాతలు అవయవాలను అదే పరిస్థితిలోని ఇతర రోగులకు ఉపయోగిస్తున్నారు. రెండు పార్టీలు జబ్బుతో ఉన్నపుడు ఏమాత్రం నిర్వహించరు. అందరు దాతలను చాలా తనిఖీలను చేస్తారు.

### 11. నేను రక్తదానానికి తిరస్కరించబడ్డాను అయినా నేను అవయవదాతగా ఉండవచ్చా?

అవును కొన్ని లేదా అన్ని అవయవాలు లేదా కణజాలం మార్పిడికి అనుకూలంగా ఉన్నాయనే నిర్ణయం ఎల్లపుడూ ఒక నిపుణుడి ద్వారా, మీ వైద్య చరిత్ర తీసుకొని తయారు చేస్తారు. రక్తహీనత లేదా రక్త మార్పిడి కలిగి లేదా గతంలో హెపటైటిస్ కలిగి ఉండి లేదా ఆ సమయంలో మీ ఆరోగ్యం వల్ల కొన్ని సార్లు రక్తదానం సాధ్యం కాకపోవచ్చు. కొన్నిసార్లు మీకు జలుబు ఉంటే లేదా ఏవైనా మందులు వాడుతూ ఉంటే రక్తదానానికి అనుమతించరు.

### 12. మొత్తం శరీర దానం మరియు అవయవ దానానికి భేదం ఏమిటి?

చికిత్సా ప్రయోజనాల కోసం అవయవదానం మానవ అవయవాల మార్పిడి చట్టం (టి.హెచ్.ఒ.ఎ.1994) క్రింద ఉంటుంది. మొత్తం శరీర దానం అనాటమీ చట్టం 1984 క్రింద ఉంది. చనిపోతున్న దశలో అవయవ వైఫల్యంతో బాధపడుతున్న వారికి అతని/ఆమె అవయవాల దానం ద్వారా మరణం తర్వాత ఇతరులకు జీవితం ఇచ్చేదిగా అవయవ మరియు కణజాల దానాన్ని నిర్వహిస్తారు. శరీర దానం వైద్య పరిశోధన మరియు విద్య కొరకు మరణం తరువాత శరీరాన్ని ఇవ్వడంగా నిర్వహిస్తారు. ఆ దానం శవాల శరీర నిర్మాణ వైద్యుల మరియు వైద్య విద్యావేత్తలు స్థూల శరీర నిర్మాణాన్ని బోధించేందుకు ఒక ప్రధాన శిక్షణా సాధనంగా ఉంటుంది.

### 13. అవయవాలు దానం చేసిన తర్వాత మృతదేహం వైద్య విద్య లేదా పరిశోధన కోసం ఇవ్వవచ్చా?

లేదు, అవయవాలు దానం చేసిన శరీరాలు లేదా పోస్టుమార్టం నిర్వహించిన శరీరాలు బోధనా ప్రయోజనాల కోసం అగీకరించరు. కాని, కేవలం కార్నియా దానంగా ఉంటే, శరీరం పరిశోధనకు వాడతారు.

## 3.4. అవయవ దానం - కొన్ని వాస్తవాలు!

మన దేశంలో (13 ఆగష్టు, 2018) అయిన ఈ రోజును అవయవ దాన (ఆర్గాన్ డొనేషన్) దినోత్సవంగా జరుపుకుంటున్నాం. అవయవ దానం

చేయడం వల్ల మరొక వ్యక్తికి రెండో జన్మనిచ్చినట్లే అవుతుంది. ఆరోగ్య నిపుణుల ప్రకారం, కేవలం 0.08% మంది భారతీయులు మాత్రమే తమ అవయవాలను దానం చేస్తున్నారట. అదే, స్పానియార్డులు, బెల్జియన్ల విషయానికొస్తే 70–80 శాతం మంది ఆర్గాన్ డొనేషన్ చేస్తున్నారని తెలిపారు. ప్రతి ఏడాది భారత్‌లో 2 లక్షల మందికి కిడ్నీలు, లక్ష మందికి లివర్లు అవసరమని పేర్కొన్నారు. దీనికి తగినట్లుగా ఇండియన్స్ ఆర్గాన్ డొనేషన్ జరుగడం లేదన్నారు. దాని గురించి అవగాహన లేకపోవడం, అమాయకత్వం, మూఢ నమ్మకాలు తదితర కారణాలున్నాయన్నారు. ప్రజలను చైతన్యపరచడం, మీడియా ద్వారా ప్రచారం చేయడం వంటి వాటితో ప్రజలను, అవయవదానం వైపు మళ్లించవచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. 13 ఆగష్టు, 2018 ఆయన ఈ రోజు ఆర్గాన్ డొనేషన్ సందర్భంగా ఇందుకు సంబంధించి తప్పకుండా తెలుసుకోవాల్సిన కొన్ని వాస్తవాలు..

ఒక వ్యక్తి తన అవయవాలను దానం చేయడం ద్వారా సుమారు 50 మందికి కొత్త జీవితం ప్రసాదించవచ్చు.

మానవ శరీరంలో దరిదాపు ప్రతి ముఖ్యమైన భాగాలను దానం చేయవచ్చు. గుండె కిడ్నీలు, లివర్, ఊపిరితిత్తులు, పాంక్రియాస్, బ్లడ్, బ్లడ్ వెసల్స్ (రక్తనాళాలు) మొదలైనవి.

అవయవ దానానికి సంబంధించి ఎటువంటి ఏజ్ లిమిట్ లేదు. కొత్తగా జన్మించిన శిశువు నుంచి 75 సంవత్సరాల వారి వరకు అర్హులే.

అవయవ దానమనేది మూడు రకాలు... లివింగ్ డొనేషన్, డిసీజ్డ్ డొనేషన్, వాస్క్యులర్ కంపోజీట్ అలోగ్రాఫ్ట్స్ (వీసీఏ).

ఎవరైనా అవయవదానం చేయాలంటే ముఖ్యంగా కావాల్సింది, వైద్యుల అనుమతి. ఆయా అవయవాలను వైద్యులు పరీక్షించి బాగున్నాయని నిర్ధారించుకోవడంతో పాటు సదరు రోగికి ఆ అవయవాలు సరిపోతాయనుకున్నప్పుడే వాటిని అమరుస్తారు.

అవయవదానం చేయదలచుకున్న వారి కోసం ప్రతి రాష్ట్రంలోని సంబంధిత విభాగాల్లో తమ పేర్లు రిజిస్టర్ చేయించుకోవాల్సి ఉంటుంది.

## 4. మానవ అవయవదానం సంబంధించిన చట్టాలు

మానవ అవయవాలు మార్పిడి చట్టం 1994. మానవ అవయవాలు చట్టం, 1994లో పార్లమెంటు ఆమోదించిన చట్టం. ఇది గోవా, హిమాచల్ ప్రదేశ్, మహారాష్ట్ర రాష్ట్రాలలో మరియు అన్ని కేంద్రపాలిత ప్రాంతాలలో ఫిబ్రవరి 4,1995లో అమలులోకి వచ్చింది. ఆ తరువాత ఇది మానవ అవయవాలు మర్పిడిని నియంత్రించేందుకు, సొంత చట్టాలు కలిగిన జమ్మూ కాశ్మీర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో తప్ప, అన్ని రాష్ట్రాలు అమలుపరుస్తున్నాయి.

## చట్టం యొక్క ఉద్దేశ్యం

చట్టం యొక్క ప్రధాన ఉద్దేశ్యం నిల్వ మరియు చికిత్సా ప్రయోజనాల కోసం మానవ అవయవాల మార్పిడిని నియంత్రణ చట్టం మరియు మానవ అవయవాలతో వాణిజ్య వ్యవహారాలను నివారించడం.

ఈ చట్టం మానవ అవయవాల సంరక్షణ, తొలగింపు, నిల్వకు సంబంధించిన వాటి గురించిన వివరణాత్మక నిబంధనలను కలిగి ఉంది. ఆస్పత్రుల అవయవాల సంరక్షణ, తొలగింపు, నిల్వకు సంబంధించిన నిబంధనలు ఇందులో ఉన్నాయి. ఇది ఆసుపత్రుల రిజిస్ట్రేషన్ మరియు సంబంధించిన అధికారాలు ఇంకా శిక్ష/జరిమానాల నిబంధనలను కలిగి ఉంది.

## మానవ అవయవాల మార్పిడి (సవరణ) చట్టం, 2011

1. మరణించిన దాతలు నుండి, అవయవాలను తీయడానికి 'రిట్రీవల్ కేంద్రాల' కల్పన మరియు సవరించిన చట్టం క్రింద వారి రిజిస్ట్రేషను చేయాలి.

2. సమీప బంధువులు అనే నిర్వచనంలో వారి తాతలు మరియు మనవళ్లను చేర్చారు.

3. బ్రెయిన్ మరణం సర్టిఫికేషన్ బోర్డును సరళీకృతం చేశారు మరియు మరింతమంది నిపుణులను ఈ ధ్రువీకరణ చేయడానికి అనుమతించారు.

4. ఐసీయూ రోగి మెదడు కణాలు మరణించిన సంఘటన విషయంలో 'తప్పనిసరి' విచారణ మరియు సమాచారాన్ని ఇవ్వాలి.

5. 'పారదర్శక సమన్వయకర్త' మానవ అవయవాలను తొలగించడం లేదా మార్పిడికి సంబంధించిన అన్ని విషయాలపై తప్పనిసరిగా సమన్వయం చేయాలి.

6. జాతీయ మానవ అవయవాలు మరియు కణజాలాల తొలగింపు మరియు నిల్వ నెట్వర్క్ ఒకటి లేదా మరిన్ని ప్రదేశాలలో కల్పన మరియు ప్రాంతీయ నెట్వర్క్ కల్పన.

7. దాతలు మరియు స్వీకర్తల జాతీయ నమోదు ఏర్పాటు.

8. కంటి దానాన్ని సులభం చేయడానికి శిక్షన పొందిన నిపుణులు దాత కంటిని తొలగించడానికి అనుమతించబడ్డారు. మానవ అవయవాలు మరియు కణజాలాల మార్పిడి నియమాలు (టి.హెచ్.ఒ.టి.),2014. ఇందులో నియమాల దుర్వినియోగం/అపోహలను తగ్గించడానికి మరియు అవయవదానం లోపాలను తొలగించడానికి అనేక నిబంధనలు ఉన్నాయి.

## 5. భారతదేశంలో అవయవ దానముల యొక్క గణాంకములు

| అవయవాలు | 2013 | 2014 | 2015 | 2016 | 2017 | 2018 | 2019 |
|---|---|---|---|---|---|---|---|
| **గుండె** | 2 | 1 | 11 | 15 | 33 | 22 | 6 |
| **ఊపిరితిత్తులు** | 3 | 0 | 12 | 2 | 8 | 5 | 2 |
| **కాలేయం** | 35 | 51 | 92 | 100 | 137 | 149 | 22 |
| **కిడ్నీలు** | 76 | 90 | 150 | 182 | 221 | 243 | 36 |
| **హృదయ నాళాలు** | 32 | 52 | 64 | 18 | 0 | 4 | 0 |
| **కార్నియా** | 38 | 37 | 48 | 90 | 170 | 146 | 20 |
| **పాంక్రీస్** (జఠర గ్రంథి) | 2 | 1 | 0 | 4 | 1 | 1 | 0 |
| **మొత్తం** | **188** | **232** | **366** | **411** | **564** | **573** | **89** |

## 6. కతోలిక వ్యూహం - అవయవాలు దానము

పునీత రెండవ జాన్‌పాల్ గారు: జీవన శుభ సందేశం (ఎవాంజలియుమ్ వీతే నె. 86). ఈ విధంగా తెలియజేస్తుంది, "అవయవదానము ఒకరి ఆరోగ్యమును మంచిగా చేయడానికి ఇతరుల అవయవాలను ఇచ్చేముందు వారు అనారోగ్యులు కాకుండా చూసుకోవాలని తెలియజేస్తుంది. మరియు అవయవదానము జరిగిన తర్వాత కూడా, ఆ వ్యక్తి అనారోగ్యంతో ఉంటాడు అని తెలిస్తే అవయవదానం చేయొద్దని తెలియజేస్తుంది". ఈ జీవన శుభసందేశం అనే శ్రీసభ అధికారపత్రము; అవయవ మార్పిడి గురించి మరియు అవయవదానము గురించి తెలియజేస్తుంది.

## కతోలిక శ్రీసభ సత్యోపదేశం నె. 2296

"దాతను అతని తరపున న్యాయబద్ధంగా మాట్లాడువారు స్పష్టంగా తెలిసిన సమ్మతి లేకపోతే అవయవ మార్పిడులు నైతికంగా యోగ్యం కావు. దాత పొందు శారీరక మానసిక అపాయాలు, గండాలు గ్రహీతకు ఆశించిన మేలుకు అనుగుణంగా ఉన్న యెడల అవయవ మార్పిడి, నైతికమైందేనని భావించాలి. ఒక మనిషి మరణాన్ని గాని దేహాంగాల నశింపునుగాని నేరుగా చేయటం ఇతర వ్యక్తుల మరణాన్ని ఆపే ఉద్దేశమున్నా నైతికంగా అంగీకార యోగ్యం కావు.

## నైతికంగా మరియు మతపరమైన ఆరోగ్య పరిరక్షణ సూచనలు

ఇందులో కూడా ఒక వ్యక్తి తన అవయవాన్ని దానం చేసినప్పుడు అతను కోలుకొని మరలా మంచిగా జీవించగలిగితేనే అవయవదానాన్ని ఇతర వ్యక్తి స్వీకరించవచ్చు లేదంటే దీనిని నేరంగా భావిస్తారు. అవయవ దానం చేసిన వ్యక్తి మరణానికి దగ్గరకు చేరుతాడనుకుంటే తీసుకోకూడదు.

## 7. అత్యంత ప్రాముఖ్యమైన అవయవాల దానం - దానం చేసిన వ్యక్తి జీవిత విషమయం

రెండవ జాన్‌పాల్ జగద్గురువులు (1991): అవయవాలను మార్పిడి చేసే సంఘములో మాట్లాడుతూ ఈ విధంగా చెప్పారు: ఒక వ్యక్తి అత్యంత ప్రముఖమైన లేదా అత్యవసరమైన శరీర అవయవాలను ఇతరులకు బ్రతికి ఉండగా ఇవ్వడం నేరం అని చెప్పారు. మరియు ఇలా అత్యవసర అవయవాలను మంచిగా మరణించినా వారి నుండి సేకరించవచ్చని తెలియజేశారు.

రెండవ జాన్‌పాల్ జగద్గురువులు (1989): జగద్గురువు సంస్థానంలో శాస్త్రీయపరమైన అంశాలపై మాట్లాడుతున్నప్పుడు ఈ విధంగా అక్కడ హాజరు అయిన ప్రజలకు బోధించారు; స్వతహాగా అవయవాన్ని దానం, చేసేవారు దొరకవచ్చు కాని ఇది తమ జీవిత మనుగడకే ముప్పు అని వైద్యులు తెలియజేయాలి. ఇలా ప్రాముఖ్యమైన అవయవాల మార్పిడి జరిగేటప్పుడు 100% మనిషి జీవితానికి మేలు చేస్తుంది అని వైద్యులు గ్యారెంటీ ఇవ్వలేరు. ఇలా మార్పిడి జరిగేటప్పుడు ప్రాణహాని జరుగుతుందని తద్వారా దీనిని వ్యతిరేకించాలని బోధించారు. ఒకవేళ ఇలా గుండె వంటివి మరణించినా వ్యక్తి నుండి స్వీకరించవచ్చునని సంజాయిషీ ఇచ్చారు.

## 8. జీవితులు చేసే అవయవ దానములు

జీవితులుగా ఉండి వారి జీవనానికి ముప్పు రాకుండా చూసుకొని కొన్ని కొన్ని అవయవాలను దానం చేయవచ్చు. ఇలా దానం చేసే ముందు వారి వారి ఆరోగ్యం దానం చేసినా తర్వాత కూడ బాగుంటుంది అని వైద్యులు నిర్ధారించిన తర్వాతనే అవయవదానం చేయాలి.

కిడ్నీ మరియు మనిషి శరీరంలో రెండు రెండుగా ఉన్నవాటిని ఒకటి ఇచ్చి మరొక దానితో జీవితాన్ని ఆరోగ్యవంతంగా గడపగలను అనుకుంటే దానం చేయవచ్చు. కాని మనిషి జీవితానికి ప్రాముఖ్యమైన అవయవాలను దానం చేయవద్దు. దానం చేసే ముందు దాత యొక్క ఆరోగ్య విధివిధానాలను సక్రమంగా పరిశీలించి, దాతకు శస్త్ర చికిత్స చేసి అవయవాన్ని స్వీకరించాలి.

## 9. మన కతోలిక శ్రీసభ – అవయవాల దానం గురించి

పన్నెండవ భక్తినాథ పాపుగారు మరియు రెండవ జాన్‌పాల్ జగద్గురువులు ఈ అవయవ దానములపై అనేకమార్లు మాట్లాడారు. ముఖ్యంగా అనైతికంగా జరిగే ప్రతి క్రియను జగద్గురువులు విశదీకరించారు మరియు దండించారు. మనిషి సహజ మరణాన్ని వారు పొందాలి. ఈ మరణాన్ని పొగిడించడం మరియు తగ్గించడం లాంటివి చెయ్యొద్దని వైద్యులకు సూచించారు. ఈ అవయవ దానముల యొక్క ప్రక్రియ ద్వారా ఇచ్చే వ్యక్తికి (దాతకు) గాని మరియు స్వీకరించే వ్యక్తులకు

ఎటువంటి ప్రాణహాని మరియు ఆరోగ్యంపై ప్రభావాలను చూపకూడదని తెలియజేశారు. కాని అవయవాల స్వీకరణ మరణించిన వ్యక్తుల నుండి స్వీకరించవచ్చునని స్పష్టం చేశారు. ఇవాంజలియుమ్ వీతే నెం.86లో రెండవ జాన్‌పాల్ పాపుగారు: “నైతికంగా అవయవాలను దానం చేయడం స్వీకరించడం మంచిగా భావించారు. ఇలా దానం చేయడం ద్వారా వేరొక వ్యక్తిని మరణం నుండి రక్షిస్తున్నామని ఆయన వ్యక్తపరిచారు. ఒక వ్యక్తికి ఆరోగ్య ప్రాప్తిని దయచేస్తున్నామని సమర్థించారు.

## 10. అవయవాలను అమ్ముకోవడం

భారతదేశంలో, ఇతర సమస్యలైన బాల్య శ్రామికులు మరియు వ్యభిచారము వలె అవయవ అమ్మకం అనేది కూడా ఒక సాంఘికపరమైన సమస్యయే. ఈ అవయవ అమ్మకం అనేది ఆర్థికపరమైన చిన్న చిన్న అవసరములను కొన్నిసార్లు పెద్ద అవసరములను తీర్చుకొనడానికి పేదరికాన్ని (దారిద్ర్యం) అనుభవిస్తున్న వారు, డబ్బును సంపాదించుకోవాలని ఆకర్షణతో, స్వలాభం కోసం ఉపయోగించబడుతుంది. ఇతరుల స్వలాభం కోసం ఉపయోగించబడుతుంది. స్వలాభం కోసం సామాజిక వ్యవహార విధానం వలేగాక, అవయవదానం అనేది శారీరక మరియు మానసిక పరిణామాలను గుర్తించే ఒక శస్త్ర వైద్యునిచే నిర్ధారించబడే విధానం మీద ఆధారపడుతుంది.

1997 మరియు 1998 మధ్యలో బ్రెజిల్, భారతదేశం మరియు దక్షిణ ఆఫ్రికా దేశనగరాలలో, మానవ శాస్త్ర ప్రత్యేక విభాగం నుండి బెల్లజియో (కాలిఫోర్నియ విశ్వ విద్యాలయం) మరియు ఓపెన్ సొసైటీ ఇన్‌స్టిట్యూట్ నుండి వచ్చిన సహకారంతో బర్క్‌లీ, వేరు వేరు వ్యవహారాలున్న జాతులు, తెగలు మనుగడ గురించి అధ్యాయనం చేయటం అనేది నిర్వహించారు.

ఈ క్రింది వారు కనుగొన్న విషయాలు:

1. గట్టి మరియు మూర్ఖపు పట్టు కలిగిన జాతి, వర్గం, కులం, తెగ మరియు లింగ వివక్షలు మరియు అవినీతి అనేది సంపాదించటంతో వృక్షేతరాలను సేకరించడం (పంటకోత) మరియు అవయవ దానంలోను ఉంటాయి.

2. జాతీయ చట్ట ఉల్లంఘున ప్రకారం అవయవ అమ్మకాలను నిషేధిస్తుంది.

3. సాంఘిక మరియు మతపరమైన ఆమోదాలు, వ్యాపారాలు లాభం కోసం మరియు శరీర భాగాలని విభజనకు వ్యతిరేకంగా భారీ వర్తక వ్యాపార వృత్తులలో అవయవ మార్పిడి చేసే పరిశ్రమలలో ఉంటుంది.

4. మూర్ఖపు పట్టుగల వ్యక్తులు మరియు మానవ హక్కుల ఉల్లంఘున మరియు వ్యక్తి శవాలను పరిశీలన అనేది వ్యతిరేకతను చూపిస్తు, వర్తక వ్యాపారం చేసే వారిలో ఉంటాయి మరియు అవయవాలలో ఎవరి ప్రమేయం లేకుండా ఉంటాయి.

5. అలజడులు వ్యాప్తి చేయడంలోను వాటిని అధికమించటంలోను మరియు దొంగతనం చేయడంలోను మరియు మానవ శరీరము కనిపించకపోవడం అనేవి ప్రపంచవ్యాప్తంగా ఉంటుంది.

ఈ అవయవ మార్పిడి అనేది, సామాజిక సంప్రదింపులు మరియు సామాజిక నమ్మకంపై ఆధారపడుతుంది. జాతీయ మరియు అంతర్జాతీయ హక్కుల చట్ట సంరక్షణ అనేది ఇచ్చి పుచ్చుకునేవాలకు అవసరం. (డబ్ల్యూ.హెచ్.ఒ.) వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ సంస్థ, "అవయవ అమ్మకం" అనే అంశముపై మాట్లాడుతూ, అది ప్రపంచ మానవ హక్కుల చట్టాన్ని మరియు వాటి యొక్క రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తుంది అని పేర్కొంది. మానవ శరీరాలు మరియు వాటి యొక్క విభాగాలు వ్యాపారానికి ప్రధానం కాకూడదు. అలాగే ఇచ్చి పుచ్చుకునే చెల్లింపులు నిషేధించాలి అని వాపోయింది. ఈ సంస్థ (డబ్ల్యూ.హెచ్.ఒ.) ఇలాంటి అవయవాలతో వ్యాపారం చేసేవారలను గురించి వారికి అవయవం మార్చుట చేయవద్దు అని వైద్యులకు తెలియజేయుచున్నారు. ఈ కాలములోనే ప్రపంచ అవయవ మార్పిడి సంస్థల ప్రతినిధులు (ఇస్తాంబుల్)లో పెరిగిపోతున్న దాన వ్యాపారం మరియు మార్పిడి గురించి అందరు గుమికూడారు. అందులో అవయవ వ్యాపారం అనేది ఒక విధానం. కౌశలం లేక ఒక వర్తక సరుకులుగా భావింపబడిన సాధనంగా మరియు వస్తువుల లాభం కోసం ఉపయోగించబడుతుంది.

లాన్‌సెట్ పత్రికలో అవయవ మార్పిడి విజయం అనేది ఒక జీవితాన్ని కాపాడగలది అనే భావన. ప్రపంచంలో వున్న పేదలను బాధామయులుగా చేయడాన్ని మరియు ధనవంతులకు అది ఒక బాసటగా మారుతుందని సమర్ధించుకోవటం జరుగుతుంది.

భారతదేశంలో రోగుల అవయవదానం ఇవ్వడం అనేది తక్కువే కాబట్టి దీన్ని గురించి మనము అధ్యయనం చేయడం, ఎంతైనా అవసరం ఉంది మరియు ఈ సమస్యకు అవయవ కొరతకు ఒక మార్గాన్ని తయారు చేయడం మరియు వ్యాపారాన్ని మానివేయడం అంతేకాని, జీవవంతులుగా ఇచ్చి పుచ్చుకోవడం అనేది శక్యమైనదిగా నమ్మదగినదిగా ఉండాలని తెలియజేస్తుంది.

**ముగింపు**

అవయవ దానంను ఎవరు చేయాలో ఏవిధంగా చేయాలో, ఏయే పరిస్థితుల్లో స్వీకరించవచ్చునో ఎవరు ఈ అవయవ దానములను చేయవచ్చునో మనం నేర్చుకున్నాం. మరి ముఖ్యంగా మన కతోలిక సిద్ధాంతాలు ఏమిటో, ఈ అవయవ దానంపై మన జగద్గురువులు ఏ విధమైన మార్గాలలో నడవాలో వాటి గురించి మనం స్పష్టంగా తెలుసుకున్నాం. కాబట్టి ప్రియ క్రైస్తవులారా దైవచిత్తానికి వ్యతిరేకంగా ఉన్న విధివిధానాలను వదిలివేసి, మనం నైతికత కలిగిన దైవ సంఘము కోసం పాటుపడుదాం. కాబట్టి మనం అవయవ దానమును మరణించిన వారి నుండి స్వీకరించుదాం. ఆవేదనలో ఉన్న ప్రతి ఒక్కరిని బాగు చేద్దాం. మనం కూడా సాధ్యమైనంత వరకు మరణం బారిన పడ్డ మనం కూడా అవయవాలను దానం చేద్దాం. ఇతర కుటుంబాలకు బాసటగా తయారవుదాం! ఈనాటి సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రతి ఒక్కరు రక్షింపబడాలంటే మనమందరం సహకరించాలి. కాబట్టి ఇతరులకు శరీరకంగా మరియు ఆత్మీయంగా రక్షణ ఇచ్చి తోడ్పడుదాం.

❋ ❋ ❋ ❋

# 11. అనాయాస మరణం - సుఖ మరణం

- బ్రదర్ కంగారు రాజశేఖర్

**ఉపోద్ఘాతం**



ఒక రోగి భరించలేని లేదా పూర్తిగా కోమాలో ఉన్న మరియు భయంకరమైన లేదా బాధాకరమైన వ్యాధితో బాధపడుతున్నప్పుడు ఆ రోగిని చంపడం. ఈనాటి సమాజంలో "అనాయాస మరణం" అనేది సాధారణంగా "ఓ మంచి మరణం, కరుణ చూపి చంపడం" అనే ఉద్దేశ్యంతో అర్థం అవుతుంది. దీనిని సహాయక ఆత్మహత్య, వైద్యుడు సహాయక ఆత్మహత్య, దయగల విడుదల, మరియు సంతోషంగా విడుదల అని వివిధ రకాలుగా పిలుస్తున్నారు.

## 1. అనాయాస మరణం పదం యొక్క మూలార్థం

అనాయాస మరణం అనే పదం గ్రీకు నుండి వచ్చింది. "ఎథానాసియా" అనగా "మంచి మరణం" అని అర్థం. "ఈ.వి. అనగా మంచి అనగా మరణం అనాయాస మరణం ఉద్దేశం నొప్పి మరియు బాధ నుండి ఉపశమనం పొందటానికి ఒక జీవితాన్ని ముగించే పద్ధతి. అనాయాస మరణం అనేది "ఒక రోగి యొక్క జీవితాన్ని ఒక వైద్యుడు రద్దు చేయటం". ఆరోగ్య నైతిక విలువలో అనాయాస మరణం అనగా "జీవితాన్ని అంతం చేసే ఉద్దేశంతో చేపట్టిన ఉద్దేశ పూర్వక జోక్యం, మరియు భరించలేని బాధ నుండి ఉపశమనం పొందడం".

## 2. అనాయాస మరణం చరిత్ర

పురాతన కాలం నుండి మరణాల నుండి తీవ్రమైన నొప్పిని ఎదుర్కొన్న నిస్సహాయ రోగులకు సులభంగా మరణించే చర్యలు అమలు చేయబడ్డాయి. ఈ

చర్యలు ఎప్పటికప్పుడు నిషేదించబడుతున్నది. ప్రాచీన కాలంలో స్పార్టా అను ప్రాంతంలో ప్రతి శిశువుకు సంబందించిన వైకల్య లేదా అనారోగ్య యొక్క సంకేతాలను పరీక్షించడం జరుగుతుంది. ఒక వేళ ఆ శిశువు వైకల్యంతోను లేదా అనారోగ్యంతో వుంటే ఆ శిశువును వారే చంపివేస్తారు. ఇది ఒక ఆచారం ఆ శిశువు సమాజాన్ని కాపాడే విధంగా వుండాలని, ఇతరలకు ముఖ్యముగా తన కుటుంబ సభ్యులకు తన జీవితం భారం కాకూడదు అనివారు అలా చేస్తారు. ప్లేటో ఇలా వ్రాశాడు. "మానసికంగా మరియు భౌతికంగా అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తులు మరణించాలి, వారికి జీవించడానికి హక్కు లేదు. "ఫెథాగరస్ మరియు అతని విద్యార్థులు తమ విశ్వాసాల కారణంగా ఆత్మహత్యకు పూర్తిగా వ్యతిరేకంగా ఉన్నారు. అనాయాస మరణం మొట్టమొదట హిపోక్రటిక్ ప్రమాణం నుండి వచ్చినది అని చెప్పవచ్చును. హిపోక్రటిక్ ఈ విధంగా ప్రమాణం చేస్తాడు. "ఒకవేళ ఎవరైన మరణమును సంభవించేటట్లు చేయి అని అడిగితే నేను వారికి ఎలాంటి విషపూరితం అయిన మందులు ఇవ్వను లేదా అలాంటి కోర్కును, ఆలోచనలను సూచించను. "పురాతన రోమా కాలంలో అనాయాస మరణం ఒక నేరం మరియు హత్యగా భావించేవారు. కావున కొన్ని ప్రాంతంలో ఏమైన వ్యాధిగ్రస్తులుగా పుట్టిన శిశువులను ఎవరికి తెలయకుండ అర్ధరాత్రిపూట నగర వీధులలో వదలివేసి వెళ్ళేవారు అని మనకు చరిత్ర వివరిస్తుంది. ప్రాచీన కాలంలో వైద్యులు ద్వంద్వ పాత్రలు కలిగివున్నారు. ఒకటి నయం చేయటం, రెండు చంపడం కాని హిప్పోక్రాటు ఈ విధంగా వున్న వైద్యులను వేరు చేస్తాడు.

పందొమ్మిదవ శతాబ్దంలో ప్రబలమైన సామాజిక పరిస్థితులు చురుకుగా అనాయాస మరణమునకు అనుకూలంగా మారాయి. 1933లో హిట్లర్ తన దేశంలో వున్న ఆనారోగ్యులకు మరియు యుద్ధంలో అంగ వైకల్యంగా అయిన వారందరిని అనాయస మరనం ద్వారా చంపించాడు. ఈ విధంగా చేయడానికి ఆయన ప్రత్యేక ఆధికారులను మరియు స్థలాలను నియమించాడు. దేశమునకు ఉపయోగం లేని వారిని మరియు కొంత మంది పేదవాళ్ళని నాజీ క్యాంపుల్ చంపించాడు. ఈ అనాయాస మరణమునకు గురియైన వారి సంఖ్య రమారమి లక్షపైగానే వున్నారు. కాని, ప్రచారం కేవలం 40,000 (నాలుబంది వేలు) అని తెలియజేస్తారు.

20వ శతబ్దం మొదట్లో అమెరికాలో అనాయాస మరణపు చట్టబద్ధత యొక్క ప్రయత్నాలు ప్రారంభమయ్యాయి. న్యూయార్క్ స్టేట్ మెడికల్ అసోసియేషన్ సున్నితమైన మరియు సులభమైన మరణాన్ని సిపార్సు చేసింది. మరింత చురుకైన అనాయాస మరణం ప్రతి పాదనలను బహిమో మరియు ఐయోవా రాష్ట్ర శాసన సభలకు 1906 మరియు 1907లో వచ్చాయి. కాని ఈ ప్రతి పాదనలు తిరస్కరించబడ్డాయి.

**3. అనాయాస మరణం విధానాలు**

**ఎ. స్వచ్ఛందం విధానం**

ఒక రోగి సమ్మతితో అనాయాస మరణాన్ని నిర్వహించడం. తానే స్వయంగా కోరుకుంటున్నప్పుడు ఈ విధానాన్ని ఉపయోగిస్తారు. ఇది రోగి సమ్మతితో జరుగుతుంది. కానుక దీనిని స్వేచ్ఛంద విధానం అంటారు.

**బి. స్వచ్ఛందం కానిది**

రోగి యొక్క ప్రస్తుత ఆరోగ్య పరిస్థితి కారణంగా అంగీకారం లేని వ్యక్తిపై అనాయాస మరణాన్ని నిర్వహించడం. ఈ దృష్టాంతంలో ఈ నిర్ణయం మరొక వ్యక్తి ద్వారా, రోగి తరపున వారి జీవిత నాణ్యత మరియు బాధ ఆధారంగా ఉంటుంది.

**సి. అసంకల్పితమైనది**

ఒక వ్యక్తికి అనాయాస మరణం సంభవించినప్పుడు తన సమ్మతిని ఇవ్వగలరు. కాని వారి సమ్మతి లేకుండా లేదా వారి యొక్క కుటుంబ సభ్యులు ఇబ్బందికరముగా ఉన్నదని, లేదా వారు చనిపోవాలని తన కుటుంబ సభ్యులే కోరుకుంటూ వైద్యుడిని అడిగి అనాయాస మరణంకు గురి చేయడం. ఇది రోగులకు విరుద్ధంగా ఉంటుంది. ఎందుకంటే ఇది హత్యతో సమానంగా అవుతుంది.

**4. నిష్క్రియ మరియు క్రియాశీల అనాయాస మరణం**

**ఎ. నిష్క్రియాత్మక అనాయాస మరణం**

నిష్క్రియాత్మక అనాయాస మరణం అనేది జీవిత నిరంతర చికిత్సలు నిలిపివేసినప్పుడు జరిగే క్రియ. ఒక రోగిపడుతున్న నొప్పిని లేదా బాధను

తగ్గించడానికి వైద్యుడు అధిక మోతాదులో నొప్పి నివారణ మందులు ఇచ్చినప్పుడు అది కొన్నిసార్లు విషపూరితమై ఆ రోగి ప్రాణము వీడవచ్చు. లేదా మరణించవచ్చు. ఇది నిష్క్రియ అనాయాస మరణం అని వాదిస్తారు. మరికొందరు ఇది అనాయాస మరణం కాదు ఎందుకంటే ఈ ప్రక్రియలో ఆరోగి ప్రాణమును లేదా జీవితమును తీసివేయాలి లేదా చంపాలి అనే ఉద్దేశం లేదు. కాబట్టి ఇది అనాయాస మరణం కాదు అని అంటున్నారు.

**బి. క్రీయాశీల అనాయాస మరణం**

క్రీయాశీల అనాయాస మరణం అనేది రోగి లేదా వేరే రోగి జీవీతాన్ని ముగించడానికి ఉద్దేశ పూర్వకంగా ప్రాణాంతకరమైన పదార్థాలను వాడి తన జీవితాన్ని లేదా వేరే రోగి జీవితాన్ని ముగించడం ప్రస్తుత సమాజంలో క్రీయాశీల అనాయాస మరణం వివాదాస్పదంగా ఉంది. ఇది మతపరముగాను, నైతిక విలువలకు వ్యతిరేకంగాను ఉందని వాదనలు జరుగుతున్నవి.

**5. ప్రజలకు అనాయాస మరణం ఎందుకు కావాలి? ఎవరు కోరుకుంటారు?**

చాలా మంది ప్రజలు తమ నొప్పిని భరించలేని వారు ఈ అనాయాస మరణమును కోరుకుంటున్నారు అని ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఎక్కువగా అనారోగ్యంతో బాధపడుతు ఉండటం, వికారం మరియు వాంతులు, శ్వాస ఇబ్బంది, పక్షవాతం భోజన పదార్థాలను స్వీకరించడంలో ఇబ్బంది వంటి భౌతిక పరిస్థితులకు తీవ్రంగా బాధపడుతున్న వ్యక్తులు అనాయాస మరణాన్ని కోరుకుంటారు. మరియు వారి అనారోగ్యం ద్వారా తనను ప్రేమించిన వ్యక్తులు అనగా కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్నేహితులు ఇబ్బంది పడుతున్నప్పుడు మానసిక అనారోగ్యం వచ్చినప్పుడు మరియు జీవితంపై విరక్తి, అవమానములు ఎదురైనప్పుడు, భయంతో తాను ఏమి సాధించలేదు అని బాధపడుతున్నప్పుడు వ్యక్తులు అనాయాస మరణమును కోరుకుంటారు అని అధ్యాయం తెలియజేస్తుంది.

**6. మానవుని శరీరంలో అనాయాస మరణం ఏ విధంగా జరుగుతుంది.**

ఒక రోగికి అనాయాస మరణమునకు గురి చేసేటప్పుడు ఆధునిక మందులు ఉపయోగిస్తారు. ఈ క్రియ చాలా సులభంగా ఉంటుంది. ఒక రోగికి

ఇంజెక్షన్ ఇవ్వడం లేదా నిద్ర మందు తన నోటి ద్వారా ఎక్కువ మోతదులో ప్రాణాంతకరమైనదిగా ఇవ్వడం జరుగుతుంది. లేదా ఒక రోగి తీసుకుంటున్న వైద్యాన్ని అపివేయడం లేదా నియంత్రిచడం. ఇలా చేయడం ద్వారా తనకు కావలసిన వైద్యం సరిగ్గా అందక సహజంగా మరణిస్తాడు. ఎక్కువ మోతదులో నిద్రమందులు లేదా ఇంజెక్షన్‌ల ద్వారా ఎక్కువ మోతదులో మందులు ఇవ్వడం ద్వారా ఆ రోగి శ్వాస కేంద్రం నెమ్మదిగా లేదా ఎక్కువ అవుతుంది. తద్వారా ఆరోగి శ్వాస కేంద్రం శ్వాసను పీల్చుకోవడానికి ఇబ్బందిపడుతాడు. ఇలా కొంత సమయం తరువాత ఆ రోగి శ్వాసను పూర్తిగా ఆపివేసి మరణిస్తాడు.

**7. అనాయాస మరణం యొక్క ప్రయోజనాలు**

ఎ. అనాయాస మరణం బాధను మరిచేలా చేస్తుంది.

బి. ఇది ఒక వ్యక్తి మరణిస్తున్నందుకు గౌరవంగా భావింపబడుతుంది.

సి. ఇది మానవత్వ హక్కు.

**8. అనాయాస మరణం యొక్క ప్రతికూలతలు**

**ఎ.** ఇది నీతికి, నైతిక విలువలకు వ్యతిరేకంగా జరుగుతుంది.

బి. ఇది వైద్యుల ప్రమాణమునకు వ్యతిరేకంగా ఉంది.

సి. ఇతర వ్యక్తులను చెడు మార్గంలో నడుపుతుంది.

**9. అనాయాస మరణమునకు వాదనలు**

**ఎ. స్వేచ్ఛగా ఎంపిక చేసుకోవడం**

ఎవరి మరణమును వారే స్వేచ్ఛగా ఎంపిక చేసుకొనవచ్చు. వారి ఏ విధంగా చనిపోవాలి అని అనుకుంటారో అలా చనిపోవచ్చు. ఎవరి శరీరంపై వాళ్ళకు అధికారం కలిగి వుంటుంది. కావున వాళ్ళు మరణమును వారే ఎంపిక చేసుకొనే అధికారం వాళ్ళకు ఉంది.

**బి. గౌరవమైన జీవితం**

సమాజంలో జీవించిన వ్యక్తికి మరియు ఉన్నత స్థాయిలో జీవించిన వ్యక్తులు వాళ్ళ మరణము ఒక ఉన్నతమైనదిగాను మరియు గౌరవించే విధంగా ఉండాలి అని కోరుకుంటారు. కాబట్టి వారు భౌతికంగా మరియు మానసికంగా

బాధపడుతున్నప్పుడు వారి జీవితానికి అర్థం లేదు అని మరియు నాణ్యమైన జీవితం కాదు అని భావించేవాళ్ళకు ఇది అనుకులంగా ఉంది. ఇలాంటి వ్యక్తులు ఏదైన వ్యాధితో బాధపడుతున్నప్పుడు వారి గౌరవం కించపరచబడుతుంది అని భావిస్తారు. ఇలాంటి బాధలను భరించలేక ఈ అనాయాస మరణం కావాలి అని కోరుకుంటారు.

**సి. వనరులు**

అనాయాస మరణమును కొంతమంది ఒక అత్యంత నైపుణ్యం కలిగిన ప్రక్రియ అని వాదిస్తున్నారు. ఎందుకనగా? ఈ అనాయస మరణం వలన ఆసుత్రిలో సిబ్బందికి మరియు పడకలు మరియు పరికరాలు ఉపయోగం తగ్గుతాయి. అనవసరమైన పనులు మరియు ఔషధములు మరియు చికిత్సకు కావలసిన వనరులు తగ్గుతాయి. అందువలన ఈ పరికరాలు ఇతరులకు ఉపయోగించవచ్చు.

**డి. తోటివారికి సహాయం**

సమాజంలో ఒక వ్యక్తి బాధపడుతుంటే ఆ వ్యక్తికి మనకు తగిన సహాయం చేస్తాము. తను పడుతున్న బాధలనుండి విముక్తి కావాలి అని దేవునికి ప్రార్థనలు, పూజలు చేస్తాము. అదే విధంగా ఒక వ్యక్తి ఒక వ్యాధితో మరియు భరించలేని రోగముతో బాధపడుతున్నప్పుడు తనను ఆ బాధ నుండి విముక్తి చేయడం మానవత్వం అని కొందరు వాదిస్తున్నారు. అనుదిన జీవితంలో ఏవిధంగా మనము ఇతర కష్టాలలో సహయం చేసి ఆ వ్యక్తిని కాపాడుతామో అదే విధంగా తను పడుతున్న నొప్పినుండి ఉపశమనం చేయడం తప్పుకాదు అని కొంతమంది అనాయాస మరణం వాదులు వాదిస్తున్నారు. మనకు నచ్చినవారు లేదా మనకు ప్రియమైనవారు బాధపడుతున్నప్పుడు మనము వాళ్ళను చూసి మనము కూడా బాధపడుతాము. మరియు మానసిక పరిస్థితికి కూడా ఇబ్బంది కలుగుతుంది. కావున వారి బాధను తగ్గించడం ద్వారా వారికి విముక్తి కలిగినట్లు అవుతుంది మరియు మనకు కొంతవరకు శాంతి కలుగుతుంది.

## 10. అనాయాస మరణమునకు వ్యతిరేఖంగా వాదనలు

### ఎ. డాక్టర్ యొక్క పాత్ర

ప్రతి యొక్క డాక్టర్ తన వృత్తిలో ప్రవేశించినప్పుడు వారు ఒక ప్రమాణాన్ని తీసుకుంటారు. సాధ్యమైనంత వరకు రోగిని బ్రతికించిడానికి ప్రయత్నించాలి అని వారు హిపోక్రటిక్ యొక్క ప్రమాణం చేస్తారు. కావున ఇది డాక్టర్‌లకు మరియు ఆరోగ్య వృత్తికి వ్యతిరేకంగా ఉంటుంది. ఏ డాక్టర్ కూడా తన రోగికి ఇలాంటి సలహ కాని లేదా ఆలోచన కాని రాకుండా తన వృత్తి ద్వారా రోగిని బాగుచేయాలి. కాబట్టి అనాయాస మరణం డాక్టర్ వృత్తికి వ్యతిరేకం.

### బి. నైతిక మరియు మతపరమైన వాదనలు

అనేక విశ్వాసాలు అనాయాస మరణాన్ని ఒక హత్యరూపంగా మరియు నైతిక ఆమోద యోగ్యంకానివిగా ఉన్నాయి. కొన్ని మతాలలో ఆత్మహత్య మత విరుద్ధం. నైతికంగా, అనాయాస మరణం జీవితం యొక్క పవిత్రతకు సమాజం యొక్క గౌవరం బలహీనపడుతుంది అని వాదిస్తున్నారు.

### సి. సాధ్యమైనంత వరకు ప్రయత్నం

ఒక వ్యక్తి నొప్పితో బాధపడుతున్నప్పుడు వెంటనే ఆయన యొక్క భావనను తెలుసుకోకుండా ఆయనకు అనాయాస మరణమునకు గురిచేయడం తప్పు. ఒక వ్యక్తికి కావలసినంత వైద్య పరీక్ష చేయించి సాధ్యమైనంత వరకు ఆయనను బ్రతికించడానికి ప్రయత్నించాలి. కొన్ని సందర్భాలలో ఆరోగి తన బాధను భరించవచ్చు లేదా వైద్య మందుల ద్వారా లేదా అక్కడ ఉన్న ప్రకృతి వలన ఆ రోగి మరల జీవించవచ్చు. కాబట్టి సాధ్యమైనంత వరకు రోగి ప్రాణమును కాపాడడానికి ప్రయత్నం చేయాలి.

### డి. కుటుంబ పరిస్థితి

మామూలుగా ఒక కుటుంబంలో ఒక వ్యక్తి చనిపోతే ఆ కుటుంబం చాలా బాధపడతారు. ఒకవేళ వారు ప్రియమైనవారు అయితే మానసికంగా భౌతికంగా లోతైన భావనకు గురి అవుతారు. అలాంటిప్పుడు ఈ యొక్క అనాయాస మరణం ద్వారా రోగి చనిపోతే ఆ కుటుంబ పరిస్థితి ఏ విధంగా వుంటుందో

ఆలోచించవచ్చు. తన కుటుంబం ద్వారానే ఆరోగి చనిపోయాడు. అన్న ఆలోచన వారిని ఎప్పుడు వేదిస్తుంది. ఈ ఆలోచనల ద్వారా వారు కూడా మరణించవచ్చు. మరియు అనాయాస మరణమునకు గురి చేసేటప్పుడు ఆరోగి యొక్క మానసిక పరిస్థితి ఎలా ఉందో ఎవరికి తెలియదు. ఆయన ఏ భావనతో మరణించాడో, బాధతో వున్నాడా లేదా సంతోషంగా వున్నాడా అని తెలియదు. ఆయొక్క భావన మరియు పాప భారం తన కుటుంబంపై సమాజంలో ఎప్పుడు ఉంటుంది.

**ఈ. నియంత్రణ**

చాలాసార్లు మనము అనుకున్నట్లు రోగిని నొప్పినుండి ఉపశమనం చేయడం అనాయాస మరణం అంటున్నాం. కాని కొన్ని సందర్భాలలో అనాయాస మరణమును నిర్వహించే విధానం సరిగ్గా నియత్రించబడదు. ఆ వ్యక్తి మరింత నొప్పిని కలిగి మరణించవచ్చు. లేదా అనాయస మరణమును సరిగ్గా నియంత్రించబడినప్పుడు ఆవ్యక్తి వెంటనే మరణించకపోవచ్చు. అలాంటి సమయంలో తను పడుతున్న నొప్పికంటే ఇది అధికంగా వుంటుంది. తీవ్రమైన బాధను అనుభవించి మరణిస్తాడు. ఇది సహజంగా మరణించడానికి కంటే అధికంగా ఉంటుంది.

## 11. ఇతర దేశాలలో అనాయాస మరణం

ఈ యొక్క అనాయాస మరణం ప్రస్తుతం బెల్జియం, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, స్విట్జర్లాండ్ మరియు సంయుక్త రాష్ట్రాలలో బరెగాన్ మరియు వాషింక్టన్ రాష్ట్రాలలో అనాయస మరణం చట్టబద్ధమైనది. కొన్ని దేశాలలో నిష్క్రియాత్మక అనాయాస మరణం మరియు కొన్ని దేశాలలో క్రియాశీల అనాయాస మరణం చట్టబద్ధమైనది. ఎక్కువ శాతం క్రియాశీల అనాయాస మరణమును వ్యతిరేకిస్తున్నారు. 1935 సంవత్సరంలో ఇంగ్లాండ్‌లో అనాయాస మరణమును ప్రోత్సహించడానికి ఒక అనాయాస మరణ సోసైటి ఏర్పరచినది.

## 12. భారతీయ చట్టం

భారతదేశం మతం మరియు సనాతన విశ్వాసాలచే ప్రభావితమైన దేశం. భారత రాజ్యాంగం ప్రకారం ఆర్టికల్-21 ఒక ప్రాథమిక హక్కును అందిస్తుంది.

వ్యక్తిగత స్వేచ్ఛ హక్కు. ఈ హక్కు చాలా భావం కలిగి వుంది. ఒక పౌరుడు తనకు ఇష్టమైన మతాన్ని, ప్రదేశాలలో ఇతరులకు ఇబ్బంది కలుగకుండా జీవించవచ్చు. ఇది జీవిత హక్కులలో ప్రధానమైనది. హింస లేదా అవమానకరమైన చికిత్స లేదా శిక్ష నుండి స్వేచ్ఛ, బానిసత్వం, దాస్యం మరియు నిర్బందిత కార్మికుల నుండి స్వేచ్ఛ, ఉచిత ఉద్యమం హక్కు మరియు ఆహారహక్కు, అభివృద్ధి హక్కు ఒక మానవునిగా పరిగణించబడుతుంది.

ఈ సందర్భంలో ఒక వ్యక్తి యొక్క జీవితంపైన పేర్కొన్న సందర్భాలలో నిర్వహించిన విధులను కొనసాగించ లేకపోతే అతని జీవిత హక్కు అర్ధరహితంగా ఉంటుంది. ఇలాంటివి ఎక్కువగా ఆనారోగ్యంతో వున్నవారి గూర్చి వాదిస్తుంది. వారు వారి యొక్క హక్కును ఉపయోగించరు. మరియు అలాంటి వారికి ఎలాంటి హక్కు వర్తించదు. అలాంటి సందర్భంలో ఈ యొక్క ప్రాథమిక హక్కు ఉల్లంఘించబడుతుంది. ప్రతి భారతీయ పౌరుడు కూడా భారతీయ రాజ్యాంగం ప్రకారం తనకు ఉన్న హక్కులను వినియోగించాలి. మరి కొందరు, ఏవిధంగా అయితే "జీవన హక్కు" ఉన్నదో అదేవిధంగా "మరణించేహక్కు" ఉన్నది అని వాదిస్తున్నారు. భారత చట్టం ప్రతిపౌరుని మరియు తన వ్యక్తిగత అభిప్రాయాన్ని గౌరవిస్తుంది. కాని ఆ యొక్క ఆలోచనలు ఇతరులకు ఇబ్బందిగా ఉండకూడదు. మన భారతీయ చట్టం కేవలం నిష్క్రియాత్మక అనాయాస మరణమును ప్రస్తుతానికి ఉంచారు. అది కూడా ఆయొక్క రోగి మరియు రోగి కుటుంబం వైద్యుడు కూడా ఆప్రక్రియకు సంబంధించిన వివరాలను పూర్తిగా న్యాయవాదులకు అప్పగించాలి. ఆవివరాలు అనుకూలంగా లేనిచో అనాయాస మరణమును రద్దు చేయడం జరుగుతుంది. ఈ యొక్క అనాయాస మరణం గూర్చి ప్రస్తుతం భారతదేశంలో చాలా చర్చలు జరుగుతున్నాయి.

## 13. కతోలిక శ్రీసభ బోధనలు

### ఎ. కతోలిక శ్రీసభ సత్యోపదేశంలో అనాయాస మరణం

కతోలిక శ్రీసభ సత్యోపదేశంలో అనాయాస మరణం గూర్చి వివరించారు. దీనిని సుఖమరణం అని మరో పేరుతో వివరించారు. 2276-2280లో పూర్తి వివరణ ఉంది. కతోలిక శ్రీసభ దీనికి పూర్తి వ్యతిరేకం.

– 2276 దుర్భర జీవులు, బలహీనులు ప్రత్యేక గౌరవానికి అర్హులు. అనారోగ్యంతో, అంగవైకల్యంతో జీవించే వారిని సాధ్యమైనంత సాధారణ జీవితం జీవించేలా సాయం అందించాలి.

– 2277 ఏ ఉద్దేశం ఏమార్గం ఎన్నుకొన్న మరణావస్థలో వున్న వారిని అంతం చేయటం నైతికంగా అంగీకారం కానేకాదు. ఉద్దేశపూర్వకంగా చేయడం ద్వారా ఇది హత్య అవుతుంది. ఇది మనిషి పరువుకి, సృష్టికర్త అయిన సజీవ దేవునికి చెందాల్సిన గౌరవానికి తీవ్రంగా విరుద్ధమైన చర్య అవుతుంది. ఇలాంటి చర్యలు సదా నిషిద్ధం; పూర్తిగా, శాశ్వతంగా బహిష్కరించాలి.

– 2278 రోగిని ఎప్పుడు న్యాయబద్ధమైన ప్రయోజనానికి మరియు అతని బాగుకోసం, స్వస్థత కోసం, ప్రయత్నించాలి ఇంకా దేవుని ప్రార్థించాలి.

– 2279 త్వరలో చనిపోబోతున్నాడని తెలిసినా, రోగికి ఇవ్వవలసిన సాధారణ వైద్య సదుపాయాన్ని చట్ట పూర్వకంగా నిలిపివేయకూడదు.

–2280 దేవుడు తనకు ఇచ్చిన ప్రాణం విషయంలో ప్రతి మనిషి దేవునికి బాధ్యత వహించాలి. దేవుడు మనిషికి ఇచ్చిన ప్రాణంపై ఆయనే సార్వభౌమ యాజమాని. ఈ జీవానికి మనం కార్యనిర్వాహకులమే గాని యాజమానులం కాదు. మనకు దేవుడు ఈ జీవితాన్ని ఇచ్చాడు. కావున నాశనం చేసేహక్కు మనకు లేదు.

**బి. కతోలిక పవిత్ర గ్రంథము**

కతోలిక విశ్వాసులు అనాయాస మరణమునకు వ్యతిరేకంగా వున్నారు. మానవుడు దేవుని స్వరూపంలో చేయబడ్డాడు. (ఆదికాండము 1:26). జననం మరియు మరణం దేవుడు సృష్టించిన జీవన విధానంలో భాగము. కాబట్టి మానవులుగా మనము గౌరవించాలి. బైబులు గ్రంథంలో చెప్పబడినట్లు హత్య చేయడం పాపము. దేవుడు ఇచ్చిన పది ఆజ్ఞలలో ఐదవ ఆజ్ఞ “నరహత్య చేయరాదు” (నిర్గమ 20:13). ఈ యొక్క అనాయాస మరణం ఈ ఆజ్ఞకు వ్యతిరేకంగా ఉంది. కతోలికులకు పది ఆజ్ఞలు చాలా ముఖ్యమైనది. ఎందుకనగా దేవుడు మెషే ప్రవక్త ద్వారా మానవునికి ఇవ్వబడిన మరియు పాటించవవలసిన ఆజ్ఞలు. పునీత పౌలుగారు ఈ విధంగా అన్నారు. “మనుషుల కన్నా దేవునికి విధేయులై

వుండుము" (అపోస్తుల 5:29). ఎందుకంటే "దేవుడే ఈ సృష్టికి అధిపతి. మన దేహము దేవునికి ఆలయం, కావున మన దేహముతో దేవుని మహిమ పరుపుడు" (1 కొరింతీ 6:19-20).

పునీత రెండవ జాన్ పాల్ పోపుగారు తన విశ్వలేఖలో "ఎవాంజలియం వీతే" లో అనాయాస మరణములకు సంబంధించి ఈ విధంగా అన్నారు. "అనాయాస మరణం ఒక వ్యక్తిని ఉద్ధేశ పూర్వకంగా నైతిక విలువలకు వ్యతిరేకంగా చంపుతుంది. ఇది దేవుని చట్టానికి చాలా వ్యతిరేకం. ఇదే లేఖలో మరోచోట ఈ విధంగా అన్నారు. "మనుష్యులందరూ ఎల్లప్పుడు సహజ మరణం వరకు జీవన మార్గన్ని కోరుకోవాలి. కాని దానిని మధ్యలో తీసుకొనకూడదు". కతోలికులు ఎప్పుడు కూడా దేవుడు మనకు ఇచ్చిన జీవం చాలా ప్రాముఖ్యమైన బహుమానంగా భావిస్తారు. ఆ జీవంపై నాయకత్వం మరియు పూర్తిగా ఆధిపత్యం మనకు లేదు.

### సి. కతోలిక శ్రీసభ అధికార పత్రాలు

ద్వితీయ వాటికన్ మహాసభ అధికార పత్రంలో "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ నాలుగువ అధ్యాయం 51వ సంఖ్యలో ప్రేమ బంధం మరియు ప్రాణం విలువ గూర్చి వివరించినది. ఉద్దేశ పూర్వకంగా ఒక వ్యక్తి అనాయాస మరణమునకు పోయిన లేదా ఆత్మహత్య చేసుకున్న అది "నరహత్య" అవుతుంది అని "అనాయస మరణంపై ప్రకటన"లో మే 5వ తేదిన 1980 సంవత్సరంలో ప్రకటించింది". ఒక విశ్వాసపాత్రుడు అనగా భక్తిపరుడు దేవుని కోసం ఎన్ని ఇబ్బందులు పడినా లేదా తన ఆత్మను శరీరమును సమర్పించినా (వేదసాక్షిగా) మరణించడం అనాయాస మరణం లేదా ఆత్మహత్యకాదు. అందుకే అనాయాస మరణం పై ప్రకటన లో ఈవిధంగా వ్రాయబడినది. మనము క్లుప్తంగా తెలుసుకోవలసిన విషయం ఆత్మహత్యకు మరియు త్యాగానికి లేదా సమర్పణకు భేదం. ఆత్మహత్య అనగా ఒక వ్యక్తి తన శరీరక మరియు మానసిక బాధను భరించలేక తన జీవితాన్ని అంతం చేసుకోవడం త్యాగం లేదా సమర్పణం అనగా తన జీవితాన్ని సర్వం దేవునికి అర్పించటం. మానసికంగా లేదా శరీరకంగా ఎన్నో ఇబ్బందులు, కష్టాలు, బాధలు తన జీవితంలో వస్తాయి. కాని దేవునిపై విశ్వాసం ద్వారా వాటిని అధికమించి, తన జీవితం ద్వారా దేవున్ని మహిమపరచి

నాశనం చేయటం తప్పు. కొంతమంది బాధపడుతున్నప్పుడు కొంత సమయం తరువాత బాగు అవుతారు. లేదా ఒక వ్యక్తి ఒక వ్యాధితో ఇబ్బంది పడుతున్నప్పుడు ఏదో ఒక రోజు స్వస్థత కావచ్చు. ఎందుకనగా ఈనాటి ఆధునిక పరిజ్ఞానంలో ఎన్నో రకాల రోగ నివారణ మందులు తయారు చేయబడుతున్నాయి. కావున ఒక వ్యక్తి నొప్పితో బాధపడుతున్నాడని లేదా కుటుంబానికి ఇబ్బందిగా ఉన్నాడని అనాయాస మరణంకు మ్రొగ్గుచూపటం తప్పు. మనము కొంత సమయం ఓపికతో వుంటే ఆ వ్యక్తి స్వస్థత కావడమో లేదా సహజంగా మరణించడమో జరుగుతుంది. మానవునికి ఆ ఓపిక లేక మరో వ్యక్తిని చంపి హంతకుడు అవుతున్నాడు. ఆ యొక్క ముద్ర తనపై సమాజంలో ఎప్పుడు ఉంటుంది. తద్వారా తను కూడా సమాజాన్ని చేడు మార్గంలో నడిపిస్తాడు.

ఆదికాండంలో దేవుడు చేప్పినట్లు మానవుడు మట్టిలో కలసిపోవు వరకు కష్టపడాలి (ఆది 3:17,19). ఎన్ని ఇబ్బందులు, కష్టాలు అయిన ఎదుర్కొని తను జీవించినంత కాలము గడపాలి. ఎందుకనగా మానవుడు దేవుని స్వరూపం. మానవునికి ఈ భూమిపై సమస్త వస్తువులపై మరియు సకల జంతు, పక్షులపైన అధికారం ఉంది, కాని తన ప్రాణంపై ఆయనకు ఎటువంటి అధికారం లేదు. దేవుడు ఇచ్చిన ఈ జీవం దేవుని కొరకు జీవించాలి. దేవుని మహిమపరచాలి కాని మలినపరచరాదు. ఈ జీవం దేవుని ప్రణాళిక ప్రకారం జీవించాలి. మన ఆత్మశరీర క్రియలు ద్వారా దేవున్ని ఆనందపరచాలి ఆరాధించాలి.

“మానవ జీవితం – మహా జీవితం
మానవ జీవితం – మహా హోమం
మానవ జీవితం – మహా రహస్యం
మానవ జీవితాన్ని అర్థం చేసుకోవాలి, వ్యర్థం చేసుకోకూడదు”.

❊ ❊ ❊ ❊

మరియు దేవునికి ప్రీతిపాత్రులౌతారు. క్రైస్తవత్వంలో శ్రమలు మరియు ఇబ్బందులు ఒక భాగం. యేసుక్రీస్తు మానవాలి రక్షణ కొరకు ఎన్నో శ్రమలు పడి సిలువలో తన ప్రాణమును వీడనాడు. కావున దేవుని కొరకు ఈ లోకంలో శ్రమలు అనుభవించిన వాళ్ళను పునీతులుగా కతోలిక శ్రీసభ పరిగణిస్తుంది. మానవుడు దేవుని కొరకు శ్రమలు అనుభవించడం అంటే దేవుని ప్రణాళికలో భాగస్వామ్యం కావడం. ద్వితీయ వాటికన్ మహసభలు అధికార పత్రం "ఆధునిక ప్రపంచంలో శ్రీసభ" మొదటి అధ్యాయంలో 18వ సంఖ్య "మరణం ఒక పరమ రహస్యం" అని తెలుపుతుంది. కావున మానవుడు మరణాన్ని అతి దారుణంగా లేదా తేలికగా చూడకూడదు.

## 14. హిందుమతం

హిందుమతంలో రెండు అభిప్రాయాలు ఉన్నాయి.

– బాధకరమైన జీవితాన్ని ముగించేందుకు సహయం చేయడం ద్వారా ఒక వ్యక్తి నైతిక బాధ్యతలను నెరవేరుస్తాడు.

– జీవితాన్ని అంతం చేయడానికి సహాయం చేయటం ద్వారా ఆవ్యక్తి మరణం, పునర్జన్మ చక్రం యొక్క సమయాన్ని చెడగొడతాడు. తాను అనుభవించవలసిన కార్మాన్ని నిలుపుతాడు, అడ్డు వేస్తాడు.

## 15. ఇస్లాం మతం


ముస్లింలు అనాయాస మరణమునకు పూర్తిగా వ్యతిరేకంగా వున్నారు. ప్రతి వ్యక్తి ఎంతకాలం జీవిస్తాడో అల్లాహ్ నిర్ణయిస్తాడని వారు విశ్వసిస్తారు. ఈ విషయంలో మానవులు జోక్యం చేసుకోకూడదు. ప్రతి ఒక్కరి జీవితం పవిత్రమైనది. అల్లాహ్ ఆజ్ఞ లేనిదే ఎవరు కూడా మరణం నుండి తప్పించుకొనరు. వారి మరణ సమయం వచ్చినప్పుడు ఒక గంట అలస్యం చేయలేరు లేదా ఒక గంట ముందుకు రాలేరు. ఇది ముస్లింలు విశ్వసిస్తారు.

## ముగింపు

ప్రస్తుత సమాజంలో అనాయాస మరణం ఒక సాధారణ ప్రక్రియ అయింది. మానవుని జీవితం ఒక పరమ రహస్యం. అలాంటి జీవితాన్ని మనం



శిశువు రూపకల్పన (BABY DESIGNED)



డి.ఎన్.ఏ శిశువులు (DNA BABIES)




నిరోధకాలు (CONTRACEPTIVES)





గర్భస్రావం (ABORTION)



టెస్ట్ ట్యూబ్ పిల్లలు (TEST TUBE BABIES)



క్లోనింగ్ (CLONING)



ఇన్ విట్రో ఫెర్టిలైజేషన్ (IVF)




సరోగసీ (SURROGACY)




**భక్త యోహాను ప్రచురణలు**

భక్త యోహాను ప్రాంతీయ గురువిద్యాలయం
రామాంతపురం, హైదరాబాదు-500 013.
ఫోన్ : 040-27201427, 27200370
e-mail : stjohnshyd2@gmail.com
www.stjohnseminaryhyd.org

*Holycrossprinters 9848145417*